# ఆంధ్రప్రదేశ్
# ఆదిమజాతులు



# ఆంధ్రప్రదేశ్

# ఆ ది మ జా తు లు

డి. ఆర్. ప్ర తా ప్

డై రెక్టరు

ఆదివాసి సాంస్కృతిక పరిశోధన

శిక్షణ సంస్థ

హై ద రా బా దు

ఆదివాసి సాంస్కృతిక పరిశోధన

మరియు శిక్షణ సంస్థ

హైదరాబాదు.

PRINTED AT SRI VARALAKSHMI PRESS, KHAIRATABAD, HYDERABAD-4. PHONE : 34711.

# ఉపోద్ఘాతము

1971 సంవత్సర జనాభా లెక్కల ప్రకారము ఆంధ్రప్రదేశ్‌లోని ముప్పదిమూడు గిరిజన జాతుల జనాభా 16.57 లక్షలు. వీరి జీవిత విధానము, సంస్కృతి, ఆంధ్రావనిలోని ప్రజల విభిన్న సంస్కృతికి ఒక విశిష్టతను చేకూర్చు చున్నది. ఈ గిరిజనులు రాష్ట్రములోని అన్నిమండలము లందు నివసించు చున్నారు. అయితే శ్రీకాకుళము, విశాఖపట్టణము, తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి, ఖమ్మము , వరంగల్లు, అదిలాబాదు, మహబూబ్‌నగరు జిల్లాలలో 11,595 చదరపు మైళ్ళ విస్తీర్ణముగల అనుసూచిత "ప్రదేశములోని మన్య ప్రాంతములలో యించుమించు ఎనిమిది లక్షల జనాభాగలిగిన గిరిజనులు నివ సించుచున్నారు. మిగిలిన గిరిజనులు అనగా ఎరుకుల, యానాది, సుగాళి మొద లగు తెగలవారు మైదానము ప్రాంతపుగ్రామాదులలో అభివృద్ధి చెందుచున్న గిరిజనేతర జాతులమధ్య నివసించుచున్నారు. ఎరుకులవారు పందులను పెంచుట యీత పుల్లలతోను, వెదురు బద్దలతో బుట్టలు చాపలల్లుట మొదలగు సాంప్ర దాయ వృత్తులతో జీవనము గడుపుచున్నారు. యానాది జాతిలో కొందరు చేపలుపట్టుకొని, ఎలుకలను త్రవ్వుకొని జీవనము చేయుచున్నారు. మరికొందరు యానాదులు వున్నత కులమువారి యిండ్లలో పనిచేయుటకు గ్రామములందు పైరులకు కావలికాయుటద్వారా జీవనోపాది గడించుచున్నారు. ఆవులను పెంచుట, చిన్నచిన్న వ్యాపారము, వ్యవసాయము కూలిద్వార సుగాళీలు జీవ నము గడపుచున్నారు.

సామాన్యముగా వృత్తి, జీవిత విధానమునుబట్టి ఆంధ్రప్రదేశ్ లోని గిరిజన తెగలను యీ క్రింది విధముగా విభజింపవచ్చును :—

1. అడవిలో ఆకులలములు యేరుకొనువారు, మైదాన ప్రదేశములందు చేపలు, ఎలుకలు పట్టుకొని జీవించువారు.
2. పశువులను కాచుకొని జీవించువారు.
3. అడవి నరకి. కాల్చి, పోడువ్యవసాయము ద్వారా జీవించువారు.

4. నాగలితో వ్యవసాయముచేసి జీవించువారు

ముఖ్యముగా, మహబూబ్ నగరుజిల్లాలోని అమరాబాదు పీఠభూమి నందును, కర్నూలు, ప్రకాశము జిల్లాలలోని నల్లమలలందు నివసించు చెంచులు, ఆకులలములు ప్రోగుచేసుకొని జీవించు తెగకు చెందినవారు. ప్రస్తుతము వీరు అడవిపనియందును, వెదురు నరకుటయందును, చాల ప్రవీణులు. కొన్ని చెంచు గూడెములందు తేనెపట్టులను వారిలో కొన్ని గోత్రములకు చెందిన సాంప్రదాయ స్థిరాస్థిగా చెంచులు గౌరవించెదరు. తెలంగాణ ప్రాంతపు బంజారులు (సుగాళీలు) విశాఖపట్టణము జిల్లాలో మన్యప్రాంతములో నివసించు గౌడులు అనాదినుండి పశువులను పెంచుటయందు నైపుణ్యతగల జాతులు. అయితే ప్రస్తుతము వీరు నాగలి వ్యవసాయమునే ముఖ్యవృత్తిగా చేయుచున్నారు. మైదాన గ్రామములలో నివసించు ఎరకుల వారికి పందులపెంపకము ముఖ్యవృత్తి బుట్టలల్లుట, చాపలు నేయుట వీరి ముఖ్య ఉపవృత్తి. ముఖ్యవృత్తి ద్వార గడించు ఆదాయమునకు వుప ముఖ్యవృత్తిలో సంపాదించు ఆదాయము తోడు పడును. నాగలి వ్యవసాయమును ప్రదానవృత్తి గా గలిగిన అదిలాబాదు జిల్లాలో నివసించు గోండులు, ప్రధానులు, ఆంధులు, వరంగల్, ఖమ్మము, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో నివసించు కోయలు విశాఖపట్ణణము జిల్లాలోని భగత, వాల్మీకి, కోటియా, మూకదొర జాతులకు చెందినవారు. శ్రీకాకుళము జిల్లాలో నివసించు జాతపు దొరలు వారి నివాస స్థలములందు స్థిరపడి నాగలితో వ్యవసాయము ముఖ్యవృత్తిగా చేయుచున్నారు. ఖమ్మము, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలో నివసించు కొండరెడ్డి విశాఖపట్టణము, శ్రీకాకుళము జిల్లాలో నివసించు కోడులు (కోందు) కొండదొరలు, సవరలు, పోడు వ్యవసాయము చేసి జీవించుచున్నారు. సవరులు కొండవాగులందు గట్టులు కట్టి శలపటిద్వారా నీటిని మరలించి మాగాణి వ్యవసాయమును సాగించుచున్నారు. విశాఖపట్టణము జిల్లాలోని మాలీలు తోటపనియందు నిపుణతగలవారు మన్యప్రాంతములో నివసించు అన్ని తెగల గిరిజనులకు అల్పమైన అటవీ ఫలసాయమును (M. F. P.) ప్రోగుచేసి అమ్ముకొనుట వుప ముఖ్యవృత్తి. అయితే మైదాన ప్రాంతమందు నివసించు యితర గిరిజన తెగలకు వ్యవసాయకూలి వుప ప్రధానవృత్తి. ఇదివరలో, యీ సంస్థ జరిపిన పరిశీలనద్వారా, కొన్ని గిరిజను జాతులయొక్క ఆదాయ వ్యయములు వారి జీవనస్థాయిలోని మార్పులను చూపించుచున్నవని తెలియ పరచబడి యున్నది. అదిలాబాదు జిల్లాలోని గోండు వ్యవసాయదారుని సాలుసరటు ఆదాయము రు. 209-00 అయితే అతనిసాలుసగటువ్యయము రు. 349-61. నల్ల

మల లందు నివసించు చెంచువాని ఆదాయము రు. 198-00. అతని సరాసరి సాలు వ్యయము రూ. 267-00. పోడు వ్యవసాయంమీద నాధారపడి జీవించు కొండరెడ్డి సాలుసగటు ఆదాయము రు. 170-67. అయితే అతని సాలు వ్యయము రు. 226-71. వ్యాపారరీత్యా జీవించు వాల్మీకి సగటు సాలు ఆదాయము రు. 292-00 అతని సాలు వ్యవము రు. 361-00. ఒక జాతి ఆర్థికస్థితి యెంత ఎక్కువగయుండునో వారి పరపతిగూడ అంత ఎక్కువ స్థాయిలో వున్నట్లు యీ దిగువ నుదహరింపబడిన వారి కుటుంబ ఋణ పరిస్థితి తెలుపు చున్నది

| | | |
|---|---|---|
| వాల్మీకి | ... | రూ. 594-89 |
| గోండు | ... | ,, 226-52 |
| చెంచు | ... | ,, 117-19 |
| కొండరెడ్డి | ... | ,, 2-92 |

గిరిజనుల ఆర్థిక వ్యవస్థలో తారతమ్యములున్నట్లుగానే వారి సాంఘిక పద్ధతులందుగూడ ఎన్నో తేడాలున్నవి. వారి సామాజిక నిర్మాణము (Social structure) ఒక విధమైన "ప్రాంతీయ సమానత (Regional homogeonity), పలు విధములైన స్థానిక విభేదములుగల్గియుండుట గమనార్హము. అదిలాబాదు జిల్లాలో నివసించు గోండు. ప్రధాను, కొలాము, తోటీలయొక్క సామాజిక జీవిత విధానము వారి "చతుర్గోత్రవర్గ" విధానముమీద నాధారపడియున్నది. అయితే అదే భూవిభాగమందు నివసించు నాయకపోడులు, ఆంధ్రుల సాంఘిక వ్యవస్థవారి "గోత్ర" విధానముమీదనే ఆధారపడియున్నది. కొద్దితేడాతో గోండుభాషను మాట్లాడు కోయజాతికి గూడా యిదే రకమయినగోండు సామాజిక వ్యవస్థ యున్నది. గోదావరి నది కిరుప్రక్కల పర్వత ప్రాంతమందుండు కొండరెడ్లకు, విశాఖ పట్టణము జిల్లాలోని గిరిజన తెగలకు గోత్రవిధానము గలదు. వీరందరికి ఒకే రకమైన గోత్రనామములుగూడా కలవు. సామంతులు (కోదలు) జాతపు దొరలకు ఖండితమైన గోత్రవర్గములు లేవు. సవరులకు గోత్ర విధానములేక వారియింటిపేరులద్వార మాత్రమే వివాహ సంబంధము లేర్పాటు చేసుకొనుచున్నారు. కాని పార్వతీపురము ప్రాంతములోని కొందరు సవరులు వారి పొరుగువారైన జాతపుదొరలు, గిరిజనేతరుల యింటిపేరులను సవరించు చున్నారు సవరసాంఘిక వ్యవస్థలో వారి కుటుంబమేనొక ముఖ్య విభాగముగా పరిగణింపబడుచు వివాహ బంధుత్వములు, మేనరికము మరియు స్వల్పవిధమైన

వారి వంశాక్రమములద్వార చట్టబద్ధమై యున్నది. వీరి ఆచార వ్యవహారము లన్నియు యించుమించు నొకటిగ నుండి స్థానిక తేడాలతో వ్యవహరించబడు చున్నవి. సంప్రదాయములద్వార జరుగు వివాహము, బలవంతముగ ఆడపిల్లను బంధించి వివాహమాడుట, ఊడిగముద్వారా వివాహమాడుట, ప్రేమించుకొని లేచిపోయి వివాహమాడుట, మొదలగు వివాహపద్ధతులు ప్రతి గిరిజన సాంఘిక వ్యవస్థలో క్రమబద్ధములై యున్నవి. వితంతు వివాహములుగూడా సాంఘికముగు ర్తింపబడి యున్నది. వరకట్నము వారికి అంగీకారముకాదు. అయితే "కన్యాశుల్కము" (ఓలి) అన్ని తెగలందు ఆచారము. అన్న తర్వాత ఆయన వితంతువును భార్యగా స్వీకరించుట, భార్యానంతరము అవివాహితయిన ఆమె చెల్లెలను పెండ్లాడు పద్ధతులన్ని గిరిజన జాతుల కంగీకారము. వీరు గొప్ప దేవుళ్లను, క్షుద్రదేవతలను పూజింతురు. ఆ దేవతల కోపోద్రేకముద్వారా అన్ని రకములైన వ్యాధులు సంభవించునని వారి విశ్వాసము. రక్తబలులర్పణద్వారా దేవతలను సంతృప్తి పరచుదురు. వనమూలికల నుపయోగించి, మంత్ర తంత్రములద్వారా రోగములను బాగుచేసుకొందురు.

గిరిజనుల సాంఘిక వ్యవస్థలో వారికుటుంబము మాత్రము ప్రాథమిక విభాగముగ పరిగణింపబడుచున్నది. పరిమిత కుటుంబములు ఎక్కువగా నున్నవి. వ్యవసాయ దారులైన గోండు జాతిలో మాత్రము ''ఊడిగము" పద్ధతి ఆచరణలో నుండుటవలన ఉమ్మడి కుటుంబములు గుర్తింపబడు చున్నవి. చెంచు తెగలో ముగ్గురునుండి నలుగురుగల పరిమిత కుటుంబమును, గోండుజాతిలో అయిదుగురునుండి ఎనమండుగురు దాకగల ఉమ్మడి కుటుంబములు గుర్తింపబడుచున్నవి.

గ్రామ పంచాయితీతోబాటు ప్రతి గిరిజన తెగకు వారి సాంప్రదాయకులపంచాయితి యుండును. జాతి నాయకుడు కుల పంచాయితీకి నాయకుడు. ప్రతి జాతి నాయకుడు గ్రామ పంచాయితీలో సభ్యునిగా నెంచబడును. కోయ జాతికి "సముతు" లేక ఉమ్మడి గ్రామ పంచాయితి యుండును. సముతు నాయకున్ని సముతు దొరందురు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోను, విశాఖ పట్టణము జిల్లాలలోని ముఠాదారులు గ్రామ పంచాయితీలకు, ఉమ్మడి గ్రామ పంచాయితీలకు నాయకుడుగ పరిగణింపబడును.

ప్రజా సామ్యములో చట్టబద్ధమైన గ్రామ పంచాయితీలు అనుసూచిత ప్రదేశములో 1962 సంవత్సరములో ప్రవేశపెట్టుట ద్వారా నూతన నాయ

కత్వము మొలకెత్తినది. కాని సాంప్రదాయకముగ వస్తున్న పెత్తనదారులే ప్రజాస్వామ్య నాయకత్వమును స్వీకరించుటద్వార ఏ విధమైన సంఘటనకు తావులేదు.

ముప్పదిమూడు గిరిజన తెగలలో తొమ్మిది తెగలకు చెందినవారు. ద్రవిడ, ఆస్ట్రిక్ భాషా కుటుంబములకు చెందిన, వారి స్వభాషను మాట్లాడు చున్నారు. సవరులు, గదబ జాతిలో నొక తెగవారు "ఆస్ట్రిక్ లేక మోంక్ మిర్" భాషాకుటుంబమునకు చెందిన వారి స్వభాషను మాట్లాడుదురు గోండు, సవర భాషలను యితర తెగలవారు గూడా మాట్లాడుట వలన ఆ రెండు భాషలకు ఒక విధమైన ప్రాంతీయ హోదా లభించినది. కోయలలో కొందరు తమ స్వభాషను మాట్లాడుదురు కాని రంప చోడవరము ప్రాంతములోని వారు తమ స్వభాషను మరచి పోయి ప్రాంతీయభాషగ పరిగణింపబడుచున్న తెలుగు భాషనే మాట్లాడు చున్నారు. స్వంత భాషలేని గిరిజన తెగలవారు తెలుగునే మాతృభాషగ మాట్లాడుచున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని గిరిజన సాంస్కృతి, సాంఘిక భాషా పెద్దలు భిన్నత్వములో నేకత్వముగలిగి, ప్రాంతీయ, దేశీయ సాంస్కృతియొక్క గుణగణములను తెలియ పరచు చున్నది.

# ఆంధ్

| | | |
|---|---|---|
| తెగ | : | ఆంధ్ |
| ఉపతెగలు | : | ఆంధ్, సాధు ఆంధ్ |
| నివసించు ప్రదేశములు | : | అదిలాబాద్ జిల్లా |
| జనాభా | : | 1468 |
| పురుషులు | : | 775 |
| స్త్రీలు | : | 693 |

అదిలాభాద్ జిల్లాలోని పశ్చిమ అరణ్యప్రాంత మీ ఆంధుల నివాస స్థానము. 1961 జనాభాలెక్కలప్రకారము వీరి జనాభా 1468. వ్యవసాయము, వేట, ముఖ్యావృత్తులు. శరీరకముగ నలుపురంగు, దళసరి పెదవులు, ఉన్నతమైన దవుడ ఎముకలు - వీరి ప్రధాన లక్షణములు. ప్రాచీన ఆర్యులు ఆంధ్రప్రదేశములో నివసించు నొక ఆదిమజాతిని "ఆంధ్ర" అని వ్యవహరించిరి. కనుక "ఆంధ్ర" అను సంస్కృతపదపు అపశబ్దమే "ఆంధ్" అయివుండవచ్చును.

వీరిలో "ఆంధ్" సాధుఆంధ్ అని రెండుఉపతెగలున్నవి. సాధూఆంధ్‌లు ఆంధ్‌లయొక్క సంతతివారని విశ్వసించబడుచున్నది. ఈ రెండు తెగలమధ్య అంతర్వివాహము నిషేధము. అయితే భోజనములకు మాత్రము అభ్యంతరము లేదు. మరాఠీ కుంభీలవలే యీరెండు తెగలు అనేక బంధుత్వవర్గాలుగా లేక శాఖలుగా విభజించబడినవి. అన్యవర్గవివాహము ప్రాతిపదికగా పితృక్రమనుగతమైన యీశాఖలు చాలవరకు ప్రాచీన స్వభావముగలవి. వీటిలో కొన్నింటికి వృక్షజంతుసంబంధమైన గోత్రపుపేర్లుగలవు. ఒకేవర్గములోని సభ్యులమధ్య వివాహమునిషిద్ధము. ఒక బంధుత్వవర్గము అనేక పితృపాదిక కుటుంబములుగా విభజించబడివుండును. / కుటుంబములో వయస్సులో పెద్దయగు పురుషునియందే వ్యవహారములు నడుపుట కధికారముండును. ఉమ్మడి కుటుంబములకంటె చిన్న కుటుంబములే ఎక్కువగా నుండును. ఇరువైపుల మేనరికపు వివాహములను వీరనుమతించెదరు. ఒక కుటుంబములోని యిద్దరు సోదరులు వేరొక కుటుంబము లోని అప్పచెల్లెండ్లను పెద్దదానిని పెద్దవాడును, చిన్నదానిని చిన్నవాడును వివాహము చేసికొన వచ్చును. వివాహములు, ఆడపిల్ల పెద్దమనిషి యైనను కాకపోయిననూ జరుగును. తల్లితండ్రులులేని ఆడపిల్ల తాను కోరినవానిని పెండ్లిచేసుకొనును. వివాహమునకు పూర్వమే బాలిక గర్భవతియైన ఎడల, దానికి కారకుడైనవానిని "ఆంధ్" పంచాయితి వారు పిలిపించి, ఆమెను వెంటనే వివాహము చేసికొనమని ఆజ్ఞాపింతురు. బహు

భార్యత్వము నిషిద్ధముకాదు. విధివా పునర్వివాహము వీరియందు గలదు. స్త్రీ చెడునడత, లేక భర్త భార్యను పోషించలేనివాడను కారణముపై "ఆంధ్" పంచాయితి విడాకులను పొందుట కనుమతించును. విడాకులను పుచ్చుకున్న స్త్రీ పురుషు లిరువురును మరల వివాహమును చేసికొనవచ్చును.

మరాఠీభాష మాట్లాడువారికి చాల సన్నిహితులుగా నుండుటచే ఆంధ్లపై వారి సాంస్కృతిక ప్రభావ మెక్కువగా కన్పించును. ఆంధ్ల మత సంప్రదాయములు, యీ మరాఠీల సంప్రదాయములను పోలియుండును. వీరు పూజించు దేవతల సంఖ్య అధికము. తమ గృహదేవతయైన కండోబా, జిగారీ, భవానీలనే గాక, లోహములపై చెక్కబడిన తమ పూర్వీకుల విగ్రహములను గూడ ఆరాధింతురు. చైత్రమాసం శుక్లపక్షము 12 వ రోజైన ద్వాదశినాడు, వీరు మహాదేవుని పూజించి, జొన్నఅంబలితో స్వామినర్చించెదరు. ఈ ముఖ్య దేవతలేగాక, కలరా మొదలైన వ్యాధులనుండి రక్షించుటకు మారిఅలిని, మసూచికమునుండి తప్పించుటకు సీతలాదేవతను, యింకా చిన్న చిన్న దేవత లను, దయ్యములను, భూతములను జంతు బలులతో పూజింతురు.

వివాహితులై చనిపోయిన వారిని దహన పరుతురు. అవివాహితుల చనిపోయిన, శిరస్సు దక్షిణముగానుంచి పండుకొనబెట్టి భూ స్థాపితము చేయు దురు. దహనపరచిన వారి అస్థికలను, మూడవదినమున ప్రోగుచేసి నదీజలము లందు కలిపెదరు. పెద్దవారు చనిపోయిన ఎడల పదిదినములు, పిన్నవార పోయిన ఎడల మూడుదినములు సంతాపదినములుగ పరిగణించి, ఆ రోజులలో పప్పు, రొట్టి తప్ప యింకా ఏమియు భుజించరు. 13 (పదమూడవ) రోజున పెద్దకర్మ జరిపెదరు.

ఆంధ్ల ముఖ్యవృత్తులు వ్యవసాయము, వ్యవసాయపు కూలిపని వీరిని పుట్టుకతోనే మంచి వేటకాండ్రుగా పరిగణించుట వలన, షికారీలు, వీరి చిన్న, పెద్ద జంతువుల వేటలో తమకు సహాయముగా నుంచుకొందురు, వీరు అడవియందు దొరుకు కట్టెలను, తేనెను అమ్మి తమ ఆదాయమును వృద్ధిచే కొందురు. వీరు మంచి కాపలాదారులుగా పనికివత్తురు. వీరి ముఖ్యాహారవ జొన్న, పందిమాంసము, పిట్టలు, మాంసము, అన్నిరకముల చేపలు, దుప్పి బల్లులు, కుందేళ్ళు, పీతలను తినెదరు. సారాయిని త్రాగుటకు వీరు బాగ అ వాటు పడినవారు.

ఈ ఆంధ్లు తెలుగువారితోను, మరాఠీలతోను కలసి యున్నను ఆర్థికముగాను, విద్యలోను, వారికంటె చాల వెనుకబడి యున్నారు.

# ఎరుకుల

| | | |
|---|---|---|
| తెగ | : | ఎరుకుల |
| పర్యాయపదములు | : | కొర్వన లేక కొర్వ, కొరచకైకడి |
| ఉపతెగలు | : | 1. దబ్బఎరుకుల, |
| | | 2. ఈతపుల్లలఎరుకుల, |
| | | 3. కుంచపురి ఎరుకుల |
| | | 4. ఉప్ప ఎరుకుల |
| | | 5. ఎద్దు ఎరుకుల |
| | | 6. కరివేపాకుఎరుకుల, |
| | | 7, కావలిఎరుకుల |
| | | 8. వూర ఎరుకుల, |
| | | 9. పరిగముగ్గుల ఎరుకుల |
| | | 10. నార ఎరుకుల. |
| | | 11. కోతుల ఎరుకుల |
| | | 12. కూటు ఎరుకుల, |
| | | 13. బంజత్రి ఎరుకుల. |
| | | 14. పెద్దేటి గొల్లలు. |
| నివసించుప్రదేశములు | : | ఆంధ్రప్రదేశ్ అంతటను నివసించుచున్నారు |
| జనాభా | : | 1 28,024 |
| పురుషులు | : | 65,011 |
| స్త్రీలు | ; | 63,013, |

జనాభాసంఖ్య ప్రకారము ఎరుకులజాతి ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిమ జాతులలో పెద్దవగు తెగలలో నొకటి. 1961 వ సం॥ జనాభా లెక్కలప్రకారం వీరు 1,28,024 మంది వుండి ఆంధ్రప్రదేశ్ మొత్తం ఆదిమజాతుల జనాభాలో 9.7 శాతమైయున్నారు. ఎరుకులవారు గ్రామనగరప్రాంతములందుజీవించువారు. వీరు ఉత్తరముననున్న గోదావరి దక్షిణమున పినాకినీ నదులమధ్యనున్న విశాల ప్రదేశమంతటను కన్పింతురు. ఎక్కువగా గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాలలోను, ఒకమాదిరిగా మిగతాజిల్లాలలోను ఆంధ్రప్రదేశ్ అంతటను వీరు కన్పింతురు.


ఈ ఎరుకులవారు అంతర రాష్ట్రసంచారజాతుల వారగుటచే ఒక్కొక్క రాష్ట్రమందొక్కొక్క పేరుతో పిలువబడుచున్నారు. మద్రాసు రాష్ట్రమందు కొరవన్ అనియు, చిత్తూరుజిల్లాలోని దక్షిణపువైపు గ్రామము

భార్యత్వము నిషిద్ధముకాదు. మద్రాసురాష్ట్రములోని ఉత్తరఆర్కాటు
చెడునడత, లేక భర్త రాయలసీమలోను, (కడప, కర్నూలు,
పంచాయితి విడాకుల రాష్ట్రమందలి బళ్ళారిజిల్లాయందును యీ ఎరుకుల
స్త్రీ పురుషు లిరు "కొరచవాండ్ల"ని పిలచుచున్నారు ఆంధ్రప్రదేశ్
ప్రక్కనున్న మహారాష్ట్ర రాష్ట్రములోను వీరు "కైకా
ముచున్నారు. ఈ తెగ వారివారి వృత్తులప్రకార మెనో
ఆంధ్లపై విభజించబడినది.
సంప్రద
పూ

| | విభాగపు పేరు | | పూర్వమునుండి అవలంబించిన వృత్తి |
|---|---|---|---|
| 1. | దబ్బఎరుకుల | — | వెదురుతో బుట్టలు అల్లుట. స్త్రీలు సోదిచెప్పుట. |
| 2. | ఈతపుల్లల ఎరుకుల | — | ఈతాకులతో చాపలు బుట్టలు అల్లుట స్త్రీలు సాముద్రికముచెప్పుట |
| 3. | కుంచపురి ఎరుకలు | — | నేతపనివారికుపయోగించు కుంచెలను తయారుచేయుట, స్త్రీలు మేలు జెప్పుట, మంచిచేయుట |
| 4. | ఉప్పుఎరుకలు | — | ఉప్పువ్యాపారము. |
| 5. | ఎద్దు ఎరుకలు | — | పూర్వము ఎడ్లపై సరుకులను రవాణాచేసిరి |
| 6. | కరివేపాకు ఎరుకుల | — | అడవియందు కరివేపాకును ప్రోగుచేసి గింజలకమ్ముకొనుట స్త్రీలు సోది చెప్పుట, |
| 7. | కావలి ఎరుకుల | — | పొలములందు పంటకాలమున కాపలాగాచి వ్యవసాయదారులనుండి గింజలను జీతాలుగా పొందువారు. |
| 8. | వూర ఎరుకుల | — | గ్రామములలో స్థిరనివాస మేర్పరచు కొని వ్యవసాయము, పందులను పెంచువారు. |
| 9. | పరిగముగ్గుల లేక పరిక ముక్కుల ఎరుకుల | — | స్త్రీలు సోది చెప్పుట, యాచించుట పురుషులు పాటలుపాడుట. కాని రిప్పుడు కూలిపనిచేయుచున్నారు. |
| 10. | నార ఎరుకుల | — | నారతో త్రాళ్ళను, డోలునుతయా చేసి గ్రామవాసుల కమ్ముకొనువా |

| | | | |
|---|---|---|---|
| 11. | కోతుల ఎరుకుల | ... | కోతుల<br>స్త్రీలు అ |
| 12. | కూటు ఎరుకుల | ... | స్త్రీలు పచ్చ<br>పురుషులు కూలి |
| 13. | బజింతిరీ ఎరుకుల | ... | పురుషులు మొగ్గలు<br>వ్యాయామపు ఆటలన<br>స్త్రీలు నృత్యముచేయు<br>మును వినిపింతురు. వీరు జిప్సి<br>జీవితమును గడిపెదురు. |
| 14. | పెద్దిటి గొల్లలు | ... | వీరు సరుకులమోయు పశువులతో<br>ఒకచోటినుండి యింకొకచోటికి<br>పోవుచు దొంగతనములు చేయుచూ<br>జీవింతురు. |





ఈ ఎరుకలజాతి యితిహాస పురాణమైన మహాభారతం ఎంత పూరాతన మైనదో అంతటిది. మహాభారతపు కాలములో వీరు అడవులలో రాజ్యాలు గలిగి విలువిద్యలో మంచి నేర్పరులై యుండిరి. ఇప్పటి ఎరుకులవారు విల్లంబుల నుపయోగించుటలో నేర్పరులుకారు. అసలు వీటినుపయోగించుట లేదు. వీరు యీ విల్లంబులను విసర్జించుటకు కారణ మేమనగా, పాండవులకు, కౌరవులకు గురువైన ద్రోణాచార్యుడు, ఎరుకలవాడైన ఏకలవ్యుడు అర్జునునిమించి

లందు కొరవాసులని వీరినిపిలిచెదరు. మద్రాసురాష్ట్రములోని ఉత్తరఆర్కాటు జిల్లానుండి ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమలోను, (కడప, కర్నూలు, అనంతపూర్) మైసూరు రాష్ట్రమందలి బళ్లారిజిల్లాయందును యీ ఎరుకుల వారిని "కొరచ"లని లేక "కొరచవాండ్ల"ని పిలచుచున్నారు ఆంధ్రప్రదేశ్ ఉత్తరభాగములోను, ప్రక్కనున్న మహారాష్ట్ర రాష్ట్రములోను వీరు "కైకాడీసు"అని పిలువబడుచున్నారు. ఈ తెగ వారివారి వృత్తులప్రకార మెనో్న చిన్న జాతులుగ విభజించబడినది.

| వరుస నెం. | విభాగపు పేరు | | పూర్వమునుండి అవలంబించిన వృత్తి |
|---|---|---|---|
| 1. | దబ్బఎరుకుల | — | వెదురుతో బుట్టలు అల్లుట. స్త్రీలు సోదిచెప్పుట. |
| 2. | ఈతపుల్లల ఎరుకుల | — | ఈతాకులతో చాపలు బుట్టలు అల్లుట స్త్రీలు సాముద్రికముచెప్పుట |
| 3. | కుంచపురి ఎరుకలు | — | నేతపనివారికుపయోగించు కుంచెలను తయారుచేయుట, స్త్రీలు మేలు జెప్పుట, మంచిచేయుట |
| 4. | ఉప్పుఎరుకలు | — | ఉప్పువ్యాపారము. |
| 5. | ఎద్దు ఎరుకలు | — | పూర్వము ఎడ్లపై సరుకులను రవాణాచేసిరి |
| 6. | కరివేపాకు ఎరుకుల | — | అడవియందు కరివేపాకును ప్రోగుచేసి గింజలకమ్ముకొనుట స్త్రీలు సోది చెప్పుట. |
| 7. | కావలి ఎరుకుల | — | పొలములందు పంటకాలమున కాపలాగాచి వ్యవసాయదారులనుండి గింజలను జీతాలుగా పొందువారు. |
| 8. | వూర ఎరుకుల | — | గ్రామములలో స్థిరనివాస మేర్పరచుకొని వ్యవసాయము, పందులను పెంచువారు. |
| 9. | పరిగముగ్గుల లేక పరిక ముక్కుల ఎరుకుల | — | స్త్రీలు సోది చెప్పుట, యాచించుట పురుషులు పాటలుపాడుట. కానివారిప్పుడు కూలిపనిచేయుచున్నారు. |
| 10. | నార ఎరుకుల | — | నారతో త్రాళ్ళను, డోలునుతయారు చేసి గ్రామవాసుల కమ్ముకొనువారు. |

11. కోతుల ఎరుకుల ... కోతుల ఎరుకులవారి యందుగలదు.
స్త్రీలు అ..పాతృక కుటుంబ వ్యవస్థ

12. కూటు ఎరుకుల ... స్త్రీలు పచ్చ.. కుంచిపూరి, యాత
పురుషులు కూలి..ంటనుండు పద్ధతి

13. బజింతిరీ ఎరుకుల ... పురుషులు మొగ్గలు..మయింట పెరు
వ్యాయామపు ఆటలనక ప్రత్యేక
స్త్రీలు నృత్యముచేయు.. ఏకపత్ని
మును వినిపింతురు. వీరు జీ..లదు.
జీవితమును గడిపెదురు.

14. పెద్దిటి గొల్లలు ... వీరు సరుకులమోయు పశువులతో ఒకచోటినుండి యింకొకచోటికి పోవుచు దొంగతనములు చేయుచూ జీవింతురు.



ఈ ఎరుకలజాతి యితిహాస పురాణమైన మహాభారతం ఎంత పూరాతన మైనదో అంతటిది. మహాభారతపు కాలములో వీరు అడవులలో రాజ్యాలు గలిగి విలువిద్యలో మంచి నేర్పరులై యుండిరి. ఇప్పటి ఎరుకులవారు విల్లంబుల నుపయోగించుటలో నేర్పరులుకారు. అసలు వీటినుపయోగించుట లేదు. వీరు యీ విల్లంబులను విసర్జించుటకు కారణ మేమనగా, పాండవులకు, కౌరవులకు గురువైన ద్రోణాచార్యుడు, ఎరుకలవాడైన ఏకలవ్యుడు అర్జునునిమించి

గురించి చెప్పుకొందురు. దతి, బొటనవ్రేలు తీసుకొనుట. ఆ కాలమునుంచి వేసి ఉండిలు బద్దతో రాళ్ళతో పక్షులను వేటాడి

మందు కుల సభ్యులంద

నిందుతుడిని కొన్ని వారు తెలుగు, తమిళము, కన్నడము గలసిన ఒకరకపు

కనుగొనెదరు. ల్కిరు. దీనిని వీరు ఎరుకల భాషయని పిలుతురు. తెలుగుకూడా

చున్న నూనెలో గా మాట్లాడుతారు.

పడకుండ ని ప్రతి ఉపతెగ మరి నాలుగు చిన్నవర్గములు విభజించబడి, సాతుపతి, అయిన శ్రీహంప్సితి, మెంద్రగూతి అని పిలువబడు చున్నవి. ఈ నాలుగు వర్గములో వేరేజ్యా పెక్కు శాఖలుగా విభజించబడి యింటిపేర్లుతో వ్యవహరించబడు చున్నవి. వాక వర్గములో వారు మరొకవర్గము వారిని ఒక శాఖవారు మరొక శాఖవారిని వివాహము చేసుకొందురు. ఈ వర్గ వ్యవస్థ వీరికి వివాహ విషయముల నమలు చేయుటకు తోడ్పడుచున్నది. మిగిలిన వర్గములకన్నా సాతుపతి వర్గము మిన్నగా నెంచుట గలదు. వీరు తమకు రెండవవారైన కవతివర్గము వారికి పిల్లల నిచ్చుట, వారినుంచి తెచ్చుకొనుట చేయుదురు. తమకు మూడవవారైన మనపతివర్గపు వారినుండి పిల్లలను తెచ్చుకొనుటయే గాని యిచ్చుట వాడుకలో లేదు. మెంద్రుగుతి వర్గము వారితో వివాహ భాంధవ్యములు సతుపతి వర్గము వారు జరుపరు. ఎందుచేత ననగా అన్ని వర్గములకంటె వీరు తక్కువ. మిగిలిన వర్గములవారైన కవతి, మనపతి, మెంద్రగుతివారు వివాహ సంబందములను ఒకరితో నొకరు గలిగి యున్నారు.



తండ్రినుంచి ఆస్తి సక్రమించుపద్ధతి యీ నాడించుచు యాచించువారు.
ఆస్తిపై అన్ని అధికారము లు పురుషులదే వీరిది, పితృ ృష్టమును చెప్పువారు.
మామూలుగా తండ్రియింట నివాసమే వీరిపద్ధతి అయినను, గొట్టు పొడియుదుర.
పుల్లల ఎరుకలందు వివాహమైన తార్వాత వీరుడు అత్తవా పనిచేయుదురు.
గులదు. కాని అన్ని వర్గములలోను తండ్రి లేనివారు మేనమా వేయుచూ
గుట, నివసించుట గలదు. మేనమామయింట వుండటం అనునదొ ాడుదురు.
మైన పద్ధతిగా ఎరుకుల వారి సమాజిక వ్యవహారములలో నున్నది. హా సంగీత
వ్రతులైననూ, పురుషులు ఒకరికంటె ఎక్కువ భార్యనుగలిగి యుండుట గ
స్త్రీ ఏడుసార్ల వరకు పునర్వివాహము చేసుకొనుటకు వీరి సమాజ మంగీక
చును. స్త్రీ సోది చెప్పియో, మంచి చెడులను చెప్పియో పురుషుని కంటె ఎక్కువ ధనము సంపాదించుటచే ఆమె తన భర్తనువదలి తన యిష్టము వచ్చిన వానితో నుండవచ్చును. రెండవభర్త, మొదటి భర్తకు కొంత రొక్కమించి ఉపశయనింపజేసి వాని భార్యను తీసుకొనును. మేనరికపు వివాహములు ఎరుకలెందెక్కువ. మేనమామ వీరి వివాహములందు ఎక్కువ ప్రాముఖ్యత పాత్రను వహించును. పిల్లతండ్రి వివాహ కాలమందు మేనమామకు కన్యా శుల్కము నుండి కొంతభాగము యిచ్చివేయవలెను. తనభాగము ముట్టగనే మేనమామ "అవిరిని కుండ" నుండి నేరేడుకొమ్మను తీసివేసి వివాహమైనదని సూచించును. ఇతను తన సోదరినుండి యిద్దరు ఆడపిల్లలను తీసుకొని తన కుమారులకు గాని, లేక తన యిష్టము వచ్చిన వారికిచ్చి వివాహముజేసి కన్యా శుల్కమును పొందవచ్చును. ఈ పద్ధతి తన సోదరి కామె వివాహకాల మందిచ్చిన "పుట్టినింట రూకకు" బదులు పుచ్చుకొనును. సోదరిగనుక ఆడ పిల్లలులేనిదైన ఎడల తన జీవితకాలములో ఎప్పుడో ఒకప్పుడన్నగారి యింటికి పోయి తనకు ఆ కుటుంబమువారు కన్యాశుల్క మిచ్చినందులకు రూ. 25-లు ముట్టజెప్పును.

ఎరుకలవారి కుల పంచాయితులు తెగపై ఎంతయో అధికారము గలదై వచ్చు వివాదములను సర్దుబాటు చేయుచూ నేరస్థులకు శిక్షలువిధించును. కాని శరీరకపు శిక్షలు విధించక, రొక్కము జరిమానాగా విధించి జాతికంతకు విందుచేయు నిమిత్తం ఖర్చుచేయును. ఈ పంచాయితీ నందు అయిదుగురు సభ్యులుందురు, వీరిని ''బెరో మనుసమ''ని పిలుతురు. నిందితుడు, అభియోగము తెచ్చినవాడు యీ బెరో మనోసమ ఎదుట తమకు జరిగిన అన్యాయములను

విలుకాడు కాగూడదని వానితే పంచాయితీ "ఒకస్థలము" అను న్యాయస్థాన
వీరు విల్లునుబట్టటం మానితె ముందును జరుగును. కుల పంచాయితీ వారు
జీవించు చున్నారు. కమ్మైన పరిక్షలకు గురిచేసి అతను నేరముచేసినదీ లేదా

ఎరుకులవా 1. ఎర్రగా కాల్చిన గునపము పట్టుకొనుట. 2. త్రెళ్ళు
భాషను మాట్లాడు చెయిపెట్టుట. 3. నిప్పులపై నడచుట. 4. నీరు ఒక్క చుక్క
వీరు ధారళముండు కుండుతో నడచుట మొదలైనవి. అన్నిటికంటె మిన్న

కు కులబహిష్కరణ ఈ కుల బహిష్కరణ మను శిక్ష ఏ మనిషియైనను
కవతి, వ్య స్త్రీతో లేచిపోయి నివసించుట జరిగిన విధించబడును. ఒక్కొక్కప్పుడు
మరని వర్గము వారందరినిగూడ వెలివేయుట జరుగును. ఈ నేరస్థుని నాలుకపై
బంగారపు ఉంగరముతో కాల్చిగాని తిరిగి జాతియందు చేర్చుకొనరు. శిక్షా
పూర్వకమైన విందునొక దానిని నేరస్థుడు జాతి వారందరికి ఏర్పాటు
చేయును.

# కమ్మర

| | | | | |
|---|---|---|---|---|
| తెగ | : | కమ్మర | | |
| పర్యాయ పదములు | : | 1. మెట్టుశరబులు, | | |
| | | 2. కబ్బడి, | | |
| | | 3. అరెకమ్మర, | | |
| | | 4. కొండ కమ్మర, | | |
| | | 5. ఓజులు. | | |
| నివసించు ప్రదేశములు | : | 1. శ్రీకాకుళం జిల్లా | | |
| | | 2. విశాఖపట్నం జిల్లా | | |
| | | 3 తూర్పుగోదావరి జిల్లా | | |
| | | 4. పశ్చిమగోదావరి జిల్లా. | | |
| జనాభా | : | పురుషులు | స్త్రీలు | మొత్తము |
| | | 12,885 | 12,244 | 24,629 |

కమ్మరులు ఎక్కువగా శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలలోని అనుసూచితప్రదేశములందు కన్పడుచుందురు. వీరి నివాస స్థావరములు మిశ్రమగ్రామము అన్నింటను గన్పించును. మెట్టుశబరలు, కబ్బడి, అరెకమ్మర, కొండకమ్మర మరియు ఓజులు అను పేర్లన్నియు కమ్మర అను ఒకే జాతికి చెందిన పర్యాయపదములు. ఈ కమ్మర అనుమాట వారి సాంప్రదాయక వృత్తియైన కమ్మరము అనుమాట (ఇనుపపని) నుండి పుట్టినది.

అనుసూచిత ప్రదేశములందు నివసించు యీ కమ్మరులు, అన్యజాతి వివాహప్రాతిపదిక పై పెక్కువర్గములుగా విభజించబడినారు. ఈ వర్గములను వంశములని పిలుచుటవాడుకలోనున్నది. సురభి (ఆవు), హనుమాన్ (కోతి), నాగ (పాము), భల్లు (ఎలుగుబంటి , కొర్ర (సూర్యుడు), బాగ్ (పులి) అనునవి కమ్మరజాతిలోని వర్గనామములు. ప్రతివర్గము యింటిపేర్లతో మరల కొన్ని విభాగములుగా విభజించబడినది. అవి 1. సంకొగి, 2. సగిన, 3. పంగి, 4. జల్లి, 5. నర్సి, 6. బుడి, 5. దుక్కెలి, 6. మువ్వలి, 7. ఎరోగి, 8. తెడ్లు, 9. కామోగి, 10. కాకర, 11. హంసారి, 12. వసుందర అనునవి.


---

1961 వ సంవత్సర జనాభా లెక్కల ప్రకారం.

సంప్రదింపులద్వారా వివాహము జేసుకొనుట, ప్రేమించి లేచిపోయి పెండ్లిచేసుకొనుట, అత్తవారింటసేవజేసి పెండ్లియాడుట బంధించితీసుకొని పోయి వివాహము గావించుకొను పద్ధతులను యీ కమ్మరుల సమాజ మంగీకరించినది. సంప్రదింపుల వివాహమునందు (పెద్దపెండ్లి) పిల్లవాని తరుపువారు, పిల్ల యింటికి సారాయిని గొనిపోయెదరు వారు తాము వచ్చిన పనిని మాటల సందర్భముగా చెప్పెదరు. పిల్ల తల్లిదండ్రులు గనుక యీ సంబంధము నంగీకరించిన ఎడల, యిరుపక్షములవారు కలసి యీ తెచ్చిన సారాయిని త్రాగెదరు. పిల్లవాని తరుపువారు వచ్చివెళ్ళిన పది లేక పదునైదు రోజులకు వివాహనిశ్చయకార్యము జరుపబడును. ఆరోజున పిల్లవాని పక్షమువారు ఒక మేకను, పదిశేర్ల బియ్యం, రెండుచీరలు, రవికెలు, ఒక వెండిఉంగరము, వడికిన నూలుతో తయారయిన దండను బహుమతిగా నిత్తురు. పిల్లకు వెండి వుంగరము బహుమతిగా నిత్తురు. వరునితరుపు పెద్ద లేక పురోహితుడు యీ నూలుదండను ఆమె మెడలో వేయును. మేకనుకోసి యిరుపక్షములవారును విందుచేసికొందురు, విందుజరిగినపిమ్మట యిరుపక్షములవారు కన్యాశుల్కమును నిర్ణయించెదరు. సంవత్సరమో లేక ఆరుమాసముల తర్వాతనో తమ పురోహితునితో ఆలోచించి, వివాహదినమును నిర్ణయించి వరునిపక్షమువారు పిల్ల తల్లిదండ్రులకు తెలియజేసెదరు. పెండ్లిముందురోజున బియ్యము, మేకను తీసుకొని వరుని తరుపువారు పిల్లయింటికి వచ్చెదరు. మరల యిరుపక్షములవారును విందారగించెదరు. పిల్లవాని పక్షమువారు పిల్లను తమయింటికి తెచ్చెదరు. వారి సంప్రదాయక పురోహితుడు శుభలగ్నమున పిల్లవానియింట వివాహము జరిపించును. వివాహమందున పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె కుల, లింగ, వయోభేదముల నిమిత్తము లేకుండా సాంప్రదాయక నేస్తము కట్టును. వివాహకార్యమైన తర్వాత నలుగురు మనుష్యులు, పెండ్లికుమారుని, పెండ్లికుమార్తెను, నేస్తుడను, నేస్తురాలును, భాజాభజంత్రీలతోను, పాటలతోను తమభుజములపై నెక్కించుకొని మోసుకొనిపోయెదరు. అప్పుడు బంధువులకు, గ్రామస్థులకు విందుచేయుదురు. భోజనమునకు వేరుగా ఒక భగతమనిషిచే వంట చేయించి, పెద్దకులములైన, భగతలకు, మూకదొరలకు లేక రెడ్డిదొరలకు, కోటియాలు మొదలైనవారికి వడ్డింతురు. వివాహ కార్యక్రమమంతయు అయినతర్వాత బంధువులందరు వధూవరులకు ధనమును బహుమతిగా నిచ్చి తమతమ గ్రామములకు తిరిగిపోవుదురు.

ప్రేమించి లేచిపోయి వివాహము జేసుకొను పద్ధతిని కమ్మరులు యాత్రవెళ్ళుట అని అందురు. యువతీయువకులు ప్రేమించుకొని, పెండ్లిచేసి

కొందుమని తమ నిర్ణయమును పెద్దలకు తెలియజేసినప్పుడు, దానికి వారలంగీక రింపని ఎడల, దూరప్రాంతములకు పారిపోవుదురు. అచ్చట కొంతకాల ముండిన తర్వాత, తమ గ్రామమునకు తిరిగి వత్తురు. వరుడు కన్యాశుల్కమును, వధువు తల్లిదండ్రులకు పంపించును. దీనితో వీరు జాతికంతకు విందుచేయుదురు. ఇది అయిన పిమ్మట సమాజము; పిల్లను, పిల్లవానిని, భార్యాభర్తలుగా నంగీకరిం చును. వరుడు సంప్రదింపుల వివాహములోనున్న ఖర్చులు భరించలేనివాడైన ఎడల, బంధించి తీసుకొనిపోయి వివాహము చేసుకొను పద్ధతిని అవలంభించును. పిల్లవాని పక్షమువారు ముందుజేసుకొన్న ఏర్పాటు ప్రకారము, పిల్లను ఒంటరిగాచూచి బంధించి పిల్లవాని యింటికితీసుకొని పోయెదరు. పిల్ల వివాహ మున కిష్టపడిన ఎడల వారి సంప్రదాయక పురోహితుడు ఆ రాత్రియే వివాహ మును గావించును. ఈ వివాహమును రాత్రియందే, పూసలదండ పిల్ల మేడలో కట్టుట, కాలిబొటన వ్రేళ్ళకు మట్లుతొడుగు కార్యక్రమములు జరిపించి



పూర్తిచేయ బడును. వివాహము రాత్రియందు జరుగుటచే దీనిని ఏకరాత్రి పెండ్లి అనుట వాడుక నందున్నది.


అత్తవారింట సేవజేసి పెండ్లి జేసుకొను పద్ధతినిగూడ కమ్మర్లయందు గలదు. అన్ని పద్ధతులకంటే సంప్రదింపుల వివాహములో ఖర్చు ఎక్కువగుటచే దీనిని భరించలేనివారు అసలు కన్యాశుల్కమును గూడ నిచ్చుకోలేని వారు యీ పద్ధతిని వివాహము జేసికొందురు. వరుడు మామగారింట, నిర్ణయించిన

గడువువరకు సేవజేయును. మామగారు ముందుగా నిర్ణయించుకున్న ప్రకారము రెండు మూడేడ్ల తర్వాత వివాహము జరిపించి వధూవరులను, వరుని యింటికి పంపివేయును. తనకు పురుష సంతానము లేనిఎడల అల్లుని, కూతురును తన యింట నుంచుకొనును. కాని ఆస్తిమాత్రము కూతురుకే చెందును.

మామూలుగా ఏకపత్నీవ్రతమే కమ్మర్లయందు ఆచారముగా నున్ననూ, ఒకరికంటే ఎక్కువ భార్యలు గలవారు లేకపోలేదు. భర్త మరణించిన నప్పుడు అతని సోదరుని నివాహము జేసుకొను మారు మనువను పద్ధతి వీరి యందు గలదు. భార్య విశ్వాసహీనురాలై వ్యభిచరించుచున్నదని రుజువై నప్పుడు విడాకులు పుచ్చుకొందురు.

అనుసూచిత ప్రదేశములందున్న కమ్మర్ల సంప్రదాయక వృత్తి కమ్మరము, వడ్రంగము. వీరు ముడిరకపు వ్యవసాయపు పనిముట్లను, చవుక రకపు యిత్తడినగలను తయారు చేయుదురు. చాలమంది కమ్మర్లు వారి సంప్ర దాయక వృత్తులను మానివేసి, వ్యయసాయము చేయుచునూ, లేక వ్యవసాయ కూలీలగా పనిజేయుచును జీవించుచున్నారు. అడవులకు దగ్గరగా నివసించుచున్న కమ్మరులు పోడు వ్యవసాయము జేసుకొనుచున్నారు, కరువు రోజులలో వీరు వృక్షపు వ్రేళ్ళను, దుంపలను, ఆకులను తిని జీవించెదరు. రాకపోకల అవకాశము లెక్కువై, వాహన సౌకర్యములు పెరిగిన తర్వాత, బయట వర్తకు లన్ని రకముల వ్యవసాయపు పనిముట్లను, చవుకరకపు నగలను వీరికి వారపు సంత లందమ్ముట మొదలు పెట్టినారు. దీనివలన కమ్మరులు తాముచేసిన ముడికరపు పనిముట్లనమ్మలేక తమ సంప్రదాయక వృత్తులను మానివేసినారు. మిగిలిన ఆదివాసుల వలెనే వీరును, అడవులందలి చిన్నతరహా అటవీ పదార్థములను ప్రోగుచేసి, వారపు సంతలందమ్ముకొనుచున్నారు. సంప్రదాయక వృత్తులతోనే జీవించు కొద్దిమంది కమ్మరులకు గ్రామస్థులు ప్రతిఫలమును ధాన్యరూపమున యిచ్చెదరు.

కమ్మరులు, గంగదేవి పండుగ లేక యిటుకల పండుగ, నందిపండుగ, మరియు వ్యవసాయపు పండుగలైన కొర్రకోత, బుడమకోత, పండుగలను జరుపు కొందురు. వీరికి గంగదేవి పండుగ చాల ముఖ్యమైనది. ఈ పండుగనే అరకు, పాడేరు, సమితి ప్రాంతములందు చైత్రపురబు లేక యిటుకల పండు గనియు, చింతపల్లి, గంగరాజు మాడుగల ఏజెన్సీ ప్రాంతములందు గంగదేవి పండుగ, లేక గంగాలమ్మ పండుగనియు పిలుచుట వాడుకలోనున్నది. దీనిని వీరు చైత్రమాసంలో (మార్చి, ఏప్రిల్) "గంధ అమావాస్య" రోజున జరిపె



జానపద నృత్యము చేసెదరు. రాత్రియంతయూ యీ చెట్టువద్ద నృత్యములు చేయుచూ గడిపెదరు. మరుసటి దినమున యీ దేవతకు ఒక మేకను బలి యిచ్చెదరు. తలను, కాళ్ళను "గురవలు" అను పూజారికిచ్చి, మాంసము నంతయు గ్రామస్థు లందరికి సమానముగా పంచెదరు. మూడవదినమున గ్రామస్థు లందరును వేటకై బయలుదేరెదరు. వారు ఒక పనసకాయను తెచ్చి, దానికి చిన్నకర్రలు కాళ్ళుమాదిరిగా గ్రుచ్చి సాంబరు మృగము మాదిరిగా నిలువ బెట్టెదరు. తర్వాత ఒక గ్రుడ్డును తెచ్చి దానిపై బెట్టెదరు. పూజారి భార్య విల్లంబులను దీసుకొని యీ గ్రుడ్డును బాణముతో గొట్టుటకు ప్రయత్నించును.

దరు. ఆదిమవాసుల గ్రామములలో నెక్కడను గంగదేవికి గుడిలేదు. ఈమెకు విగ్రహ స్వరూపముగూడ లేక మట్టికుండ నొకదానిని గ్రామము వెలుపల నొకచెట్టు క్రిందవుంచి కొలుతురు. ఈ మట్టికుండనే పండుగ దినమున గ్రామములోనికి తెచ్చి, పసుపుపూసి, పూలదండలతో నలంకరించెదరు. గంగదేవతను సూచించు యీ అలంకరించబడిన మట్టికుండను, ఒక అవివాహిత కన్యశిరస్సుపై నుంచి గ్రామములో నూరేగించెదరు. ప్రతి కుటుంబమును, పసుపు కుంకుమలతో గంగాలమ్మ దేవతను పూజింతురు. తర్వాత యీ దేవతను మొదట వుంచిన చెట్టుదగ్గరకు తీసుకొనిపోయి అక్కడ వుంచెదరు. సాయంకాలమందు "గంగ చలియత" అను జానపద నృత్యమును గ్రామములోని స్త్రీలందరు, యీ చెట్టువద్ద చేసెదరు. పురుషులందరు కూడా కోలాటమును వేయుచూ,



# కొండదొర

| | | |
|---|---|---|
| తెగ | : | కొండదొర |
| పర్యాయపదములు | . | 1. కొండపొరజ<br>2. కుబింగు<br>3 కొండంగి |
| ఉపతెగలు | . | 1, చిన్నకొండలు<br>2. పెద్దకొండలు |
| నివసించు ప్రదేశములు | . | శ్రీకాకుళంజిల్లా,<br>విశాఖపట్నం జిల్లా,<br>తూర్పుగోదావరి,<br>పశ్చిమ గోదావరి జిల్లాలు |

జనాభా

| | | పురుషులు | స్త్రీలు | మొత్త |
|---|---|---|---|---|
| 1. కొండదొర | . | 43,426 | 43,485 | 86,911 |
| 2. కొండకాపు | . | 15,158 | 14,665 | 29,8[illegible] |

ఈ కొండదొరలు ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖపట్నం, తూరు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలోని అనుసూచిత ప్రదేశములందు నివశిం చున్నారు. ఈ ప్రదేశములలోని మారుమూలలందు యితర ఆదిమ జాతులతో గలసి నివసించు కొండదొరలను "కుబింగు" అని, "కొండంగి" అని పిలుచు గలదు. కొండదొరలు ద్రావిడ భాషావర్గమునకు చెందిన "కుబి" అను భాష మాట్లాడెదరు. దగ్గరగానుండు నగరప్రాంతముల నివసించు కొండదొరలు, య కుబి భాషను మాట్లాడుట మానివేసి తెలుగు మాట్లాడుచూ కొండకాపులవ చెప్పుకొందురు. కొండదొరలు, కొండకాపులు కూడా ఒకే జాతికి చెందిన రనుటకు నిదర్శనముగా విశాఖజిల్లాలోని అరకు లోయలోని కొండదొ కును, పాడేరు ప్రాంతములోనుండు కొండకాపులకును వివాహసంబంధము గలవు. కొండదొరల, కొండకాపులమధ్య వివాహ సంబంధములను సామాజిక వ్యవస్థ అంగీకరించినది. అరకులోయలోని వారు కొండదొరలని కొండ పొరజలని, పాడేరు సమితిలోనుండువారు కొండ కాపులని వ్యవహ బడుదురు. ఈ పాడేరు ప్రాంతములో తెలుగు మాట్లాడువారి ప్రభావ మె వగా నున్నది. అరకు ప్రాంతమునుండి పాడేరు ప్రాంతమునకు తరలివచ్చి

సము లేర్పరచుకొన్న కొండదొరలు, అచ్చటి కొండకాపుల పిల్లలను వివాహము జేసుకొనుచున్నారు. ఉదాహరణకు, గడ్డిబోయి మల్లన్న అరకునుండి వచ్చి పాడేరులో నివాస మేర్పరుచుకొని అచ్చటి కొండకాపుస్త్రీని వివాహ మాడెను. ఇదేవిధముగా శిరిగాము (అరకు లోయలోనిది) గ్రామవాసి ఒంతల భీమన్న (కొండదొర) పాడేరునందు నివాస మేర్పరుచుకొని ఒక కొండకాపు స్త్రీని వివాహము జేసుకొనెను. పాడేరుసమితి ప్రాంతములో సేకరించిన వివరములను బట్టి చాలమంది కొండకాపులు తాము కొండదొరల మనియు, యీ రెండు కులము లొకటేననియు చెప్పుచున్నట్లు తెలియుచున్నది.

కొండదొరలు తాము పాండవుల సంతతివారమని చెప్పుకొనుచూ పాండవదొరలనికూడా పిలిపించుకొందురు. పాడేరుసమితి ప్రాంతమందు కొండ దొరలలో కొంతమంది తాము జనకమహారాజు (సీతాదేవి తండ్రి) సంతతివార మనియు ఆయన తమకొక ("పులవ") పారనిచ్చి పొందువ్యవసాయము చేసు కొని బ్రతకమని చెప్పెననియు చెప్పదరు. ఈ కొండదొరలు, కొండకాపులు సమాజము పెక్కు వర్గములుగా విభజింపబడినది. అవి: 1. పరలెక్ (సూర్యుడు) 2. మండలిక్ (పులి), 3. బిదలాల్ (పాము), 4. సొమిలుంగెర్ (చేప), 5. స్రెక్ (గ్రద్ద), 6. గూలోరిగుని (కోతి), 7. ఓల్జుకుల (ఎలుగుబంటి) మొదలైనవి.

వీరి సామాజిక వ్యవస్థయందు కుటుంబమే ప్రాతిపధికగానున్నది. ఇది పితృవంశ పరంపరమై, ఆస్థి పురుషులకే చెందును. అత్తవారింట సేవజేసి పెండ్లి యాడుట వీరిసంఘ మంగీకరించినందున, అత్తవారియింట నివాసముండుటగూడ గన్పించును వీరిలో ఉమ్మడి కుటుంబ విధానములేదు. చిన్న కుటుంబములే ఎక్కువగా నున్నవి.

కొండదొరలు తమ వర్గవిభేధములనెంతో ఖచ్చితముగా పాటించెదరు. మిగిలిన ఆదిమజాతులవలెనే వీరును బంధించి తీసుకొనిపోయి పెండ్లియాడుట అత్తవారింట సేవజేసి వివాహము చేసుకొనుట, సంప్రదింపులద్వారా వివాహము జేసుకొనుట, ప్రేమించుకొని లేచిపోయి పెండ్లియాడుట మొదలగు పద్దతుల లోనే తమ జీవిత భాగస్వాములను తెచ్చుకొందురు.

బాల్య వివాహములను వీరింకను జరిపించుచున్నారు. ఈ బాల్య వివాహములను "సరిపెండ్లి" అని పిలుతులు. ఈ వివాహము, దగ్గర బంధువుల మధ్య, రక్తసంబధమును మరింత పెంపొందించుటకై బాలుర, బాలికల వయస్సు మూడు సంవత్సరములు కూడ నిండక పోయిననూ, ఏవియో కొన్ని కర్మ

తండ్రి తన యింట వివాహమును జరిపించును. అప్పుడు పిల్లవాడు, పిల్లను దీసుకొని తన గ్రామమునకు బోయి, బంధువులతో గలసి నివసించుట మొదలు పెట్టును. మామగారు గనుక పురుష సంతానము లేనివాడైనచో కూతురును అల్లుని తన యింట నుంచుకొనును. కాని కుమార్తెయే ఆర్థిక హక్కు దారు అగును గాని, అల్లుడు కానేరడు.

కొండ దొరలు జాతి యందు చనిపోయిన సోదరుని భార్యను పెండ్లి యాడు పద్ధతి గలదు. చని పోయిన వాని తమ్ముడు, విధవరాలుకు చీరతో గప్పి, గాజుల నిచ్చును. ఈ కార్యములైన తర్వాత ఆమె అతని భార్య అగును.

**జననము - కర్మకాండలు - మరియు నిషేధములు**

సాధారణముగా స్త్రీ మొదటి కాన్పు పుట్టినింట జరుగును. తర్వా వచ్చిన కాన్పులన్నియు భర్తయింటనే జరుగును. మొగపిల్లవాడు పుట్టిన ఎడ బాణముతోను ఆడపిల్ల అయిన కొడవలితోనూ బొడ్డు తాడును కోసి పె పెట్టెదరు. ఇది బిడ్డల యొక్క భావి జీవితమును, అనగా పిల్లవాడైన బాణము పయోగించు ననియు, పిల్లయయిన కొడవలి నుపయోగించి, పొలములం పని చేయుననియు తెలియ జేయును. అయిదవ రోజు తర్వాత గాని తొమ్మి రోజు తర్వాత గాని, గ్రామములోని యిండ్లన్నింటి నుంచి స్త్రీలు దెచ్చిన తో తల్లి బిడ్డలకు స్నానము చేయించెదరు.

**నిషేదములు**

1. కొండ దొరల జాతియందు, గర్భిణీ స్త్రీలు చిరిగిన బ కుట్టుట గాని, తెగిపోయిన పూసల దండలను బాగు చేయుట గాని దించ బడినది. ఎవరైన యీ నిషేధముునుల్లఘించి అట్లు చేసిన ఎడల మందున్నపిండము చని పోవునని వీరి నమ్మకము.

2. కాన్పు అయిన తర్వాత తల్లి బిడ్డలు ప్రసవకలుషితమై దురని వీరి నమ్మకము. వీరిని వేరొక గది యందుంచి ఎవరిని తాక ని తల్లిని ఏటి నీటిని గూడ ముట్టనివ్వరు. శుద్ధి స్నానమైన తర్వాత తల్లి నున్న ఏటి వద్దకు పోయి తన బిడ్డల బట్టలనుతుకును. తర్వాత ఆమె, దో నరి కట్టుటకై ఒక చేతి గాజు ముక్కను, ఒక నల్ల పూసను, తాటాకు ను, నీటియందు విసిరి యింటికి తిరిగి వచ్చును. అదే రోజున వీరి బిడ్డ యొక్క బొడ్డు, తదితరమైన మలినములు పాతినచోట, రావి అ

పరిచి వాటిపై చోడి పిండితో బొమ్మలు గీచి, నాలుగు ప్రమ్మిదలను వెలిగించి నాలుగు మూలలందుంచును. అప్పుడు పూజారి, జాగ్రత్తగా యీ ఆకుల నెత్తి పట్టుకుని, తల్లి బిడ్డల చుట్టు మూడుసార్లు తిరిగి, యీ ఆకులను మంచమునకు దక్షిణపు వైపున విసరి వేయును జనన కలుషితములనుండి తల్లి బిడ్డలను విముక్తులను చేయుటకై వీరొక కోడిని బలి పెట్టెదరు. పెద్ద మనిషి అయిన పిల్లను అయిదు రోజులు వేరుగ నుంచి, శుద్ధి స్నానము చేయించిన తర్వాత ఆమెను తమలో తిరుగ నిత్తురు. పిల్ల గనుక చెడుకాలమందు పెద్ద మనిషి అయిన ఎడల, వారి పూజారి గ్రామము వెలుపల, దారిలో ఒక చిన్న మొక్కను పాతి పెట్టును. తర్వాత అతను మంత్రించిన రక రకములైన వస్తువులను దెచ్చి పిల్ల తలపైనుండి మూడు సార్లు దిష్టి దీయును పిల్ల యొక్క చేతి గాజులు నా మొక్కపై పగుల గొట్టును. ఈ కర్మకాండ చెడు భూతముల యొక్క ప్రభావమును పారదోలుటకై జరిపించును.

విశాఖ పట్నం జిల్లాలోని అనుసూచిత ప్రాంతములలో నివసించు యితర ఆదిమ జాతుల వలెనే యీ కొండ దొరలు, ఎన్నో రకముల పండుగలను జరుపుకొందురు. జనవరి మాసమందు (పూస నెల) "పూస పండోయి" అనుపండుగను చేయుదురు, ఈ పండుగ సమయమందు, వీరి సంప్రదాయక పూజారి, గ్రామ శివార్లలో, గ్రామమునకు వచ్చు మార్గములో, చోడి పిండితో బొమ్మను వేయును. అడ్డకాయల నేరుకొచ్చి యీ బొమ్మపై నుంచి కోడి నొక దానిని బలిచేయుదురు. ప్రతి కుటుంబము తమకిష్టమైన వంటకములను తయారుచేసి, యితర గృహస్తులను తమ యింటి విందారగించుటకు పిలిచెదరు. ఈ విధముగా ప్రతివారు మరియొకరి యింట విందారగించెదరు ప్రతికుటుంబమును చోడి పిండి రొట్టెలతో దండలను తయారుచేసి తమపశువుల మెడలో వేసెదరు. పశువులను గూడ యీవండిన ఆహారముతోను, అడ్డ ఆకులతోను, ఎండు చేపలతోను మేపెదరు. ఈ కర్మకాండలు ముగిసినతరువాత ఆదివాసు అడ్డకాయలను తినెదరు. ఈ పండుగ చేయుటకుముందు అడ్డకాయలను దినుట నిషేదించబడినది.

కొండ దొరలకు అన్ని పండుగల కన్న ముఖ్యమైనది "కడకు పండోయి" అనుపండుగ. దీనిని సాధారణముగా ఏప్రిల్ నెల యందు జరిపెదరు ఈ కడకు పండోయి పండుగ మొదటి రోజున, వారికున్న వ్యవసాయపు పనిముట్లన్నింటిని కడిగి శుభ్రము చేసి కోడి నొకదానిని బలిచేసి దాని రక్తమును దానిపై చల్లెదరు. సాయంకాలము గ్రామదేవతలను గుడివద్ద గ్రామస్థులందరును గుమిగూడెదరు వారి పూజారి ఎర్రని కోడి పుంజు నొకదానిని బలియిచ్చి

పగులగొట్టి లోనున్న భీజమును నలుగగొట్టి పొడిచేయుదురు. ఈ పిండి నొక బుట్టలోనుంచి వానియందుండు గట్టిపదార్థములు పోవుటకై ఆవిరిపైనుంచెదరు దానిని చోడిపిండితో కలిపి చలిమిడి తయారు చేయుదురు. ఇతర ఆదివాసుల వలెనే, వీరుగూడ మడ్డికల్లును తయారుచేసి పండగ సమయములందును, వారపు సంతరోజుననూ, త్రాగెదరు. కార్యోటా చెట్టునుండి తీసినకల్లు (జీలుగకల్లు)ను గూడ త్రాగెదరు. ఈచెట్టునందు కల్లు ఎండిపోవగానే, కొట్టివేసి దానినుండి తీసిన దూటను, ఎండబెట్టి పొడిచేసి గంజి కాచుకొనుట కుపయోగింతురు. పాడేరు ప్రాంతములనుండు కొండదొరలు, కొండకాపులు, గొడ్డుమాంసమును, పంది మాంసమును తినెదరు. కాని చింతపల్లి ప్రాంతములోనివారు గొడ్డు మాంసమును తినరు.

శాసనాత్మకమైన పంచాయితీలను ప్రవేశపెట్టినప్పటినుంచి ఎంతో మార్పువచ్చి, కొండదొరలు తమ హక్కులను, బాధ్యతలను గుర్తించుచున్నారు వారు తమకు జరుగుచున్న అన్యాయములను గురించి బాహాటముగా తెలియ జేయ గలుగుచున్నారు. చాలమంది సర్‌పంచ్‌లు, రెవిన్యూఅధికారులను కలుసుకొని అన్యాక్రాంతములైన భూములను, ఆదివాస వ్యవసాయదారులకు తిరిగి వశపరుచుటకు కృషిచేయు చున్నారు.

బయట ప్రాంతముల కాపులు కొందరు దొంగ పత్రములతో తాము కొండ కాపులమని, కొండదొరలమని(పెద్యూలు, తెగలు)చెప్పుకొనుచూ, అసలు కొండకాపుల కుండు సదుపాయములను, హక్కులను అనుభవించుచున్నారు. ఈ కొండ కాపులకును, నగర ప్రాంతముల కాపులకును ఏ విధమైన పోలికయును లేదు. ఈ కొండ కాపుల జాతి కొర్ర(సూర్యుడు), కిముడు(ఎలుగుబంటి), కింతలు (పాము)మొదలైన జంతు సంబంధపు గోత్రములు, పేర్లతో పెక్కువర్గములుగా విభజితమై యున్నది. నగరప్రాంతపు కాపులందిటువంటి వర్గములు గనబడవు. వీరు రాష్ట్రమందు వేర్వేరు ప్రాంతములలో తెలగాలు, నాయుడులు మున్నూరు కాపులు, బలిజీలుమొదలైన పేర్లతో వ్యవహరించబడు చున్నారు. ఇవియన్నియూ కాపుల కూడు పర్యాయ పదములు మాత్రమే కొండదొరలలోగాని, కొండకాపు లందుగాని, చనిపోయిన వానిభార్యను వానితమ్ముడు పెండ్లియాడు నాచారము గలదు. ప్రేమించి పెండ్లిచేసుకొనుట బంధించి పెడ్లిచేసికొనుట కొండ దొరలలో నున్నది. కాని పురాతనముగా పరిగణించబడిన యీ పద్ధతులు నగరపు ప్రాంత కాపులందు లేవు. కొండకాపులందు, విడాకులు, విధవా పునర్వివాహములు చాల తేలికగా జరుగును. కాని నగర ప్రాంతపు కాపులు వీటి నెన్నడూ

సంప్రదాయకముగ నంగీకరించరు. ఇంకొక ముఖ్య విభేదమే మన, కొండకాపులు, కొండదొరలు గొడ్డు మాంసము తినెదరు. కాని నగర ప్రాంతపు కాపులు యీమాంసము ను ముట్టరు.

తూర్పుగోదావరి మన్యప్రాంతములో నున్న కొండకాపులకు కొండదొరలకు సంబంధములు లేవనియు. యీ రెండు జాతులు వేర్వేరు జాతులనియు భావించబడుచున్నది తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల మన్య ప్రాంతము లలో మైదానపు కాపులు అధిక సంఖ్యలో జీవించుచున్నారు. మైదాన ప్రాంతమునకు మన్యప్రాంతమునకును రవాణా సౌకర్యములు అభివృద్ధి చెందుచున్న ఈ రోజులలో మన్యప్రాంతపు ప్రజలుకూడ వారియొక్క సాంఘిక జీవన స్థాయి పెంచుకొనుటకు దిగువ జాతులపేర్లను పెట్టుకొనుచున్నారు. మైదానపు ప్రజలుకూడ గిరిజన ప్రాంతములో భూములను సంపాదించు దృష్టితో గిరిజనస్త్రీలను పెండ్లాడి గిరిజన జాతుల పేర్లు పెట్టుకొనుచున్నారు. గిరిజనుల సాంఘిక వ్యవస్థ మైదాన ప్రజల ప్రభావమువలన చాల మార్పు చెందుచున్నది ఈ కారణము వలన కొండకాపులు, కొండ దొరల విషయంలో కొంత సందిగ్ధమున్న మాట వాస్తవం.

# కొండరెడ్డి

| | | |
|---|---|---|
| తెగ | . | కొండరెడ్డి |
| పర్యాయపదములు | , | హిల్‌రెడ్డి, పాండవరెడ్డి |
| నివసించు ప్రదేశములు | . | 1, పశ్చిమగోదావరిజిల్లా |
| | . | 2. తూర్పుగోదావరిజిల్లా |
| | . | 3. ఖమ్మంజిల్లా |
| జనాభా కొండరెడ్లు | . | 35,439 మొత్తం |
| పురుషులు | . | 17,546 |
| స్త్రీలు | . | 17,893 |
| పాండవరెడ్డి లేక హిల్‌రెడ్డి | . | 3,894 |
| పురుషులు | . | 1943 |
| స్త్రీలు | . | 1951 |

హిల్‌రెడ్లు స్థానికముగా కొండరెడ్లగా వ్యవహరించబడు చున్నారు. వారు తాము పాండవ రెడ్లమని చెప్పుకొనెదరు. 1961 వ జనాభాలెక్కల ప్రకారము వీరి సంఖ్య 39,333. వీరి నివాసము చాలవరకు గోదావరినది కిరు వైపుల, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలు. ఖమ్మం జిల్లాలోని కొండ ప్రాంతములకు పరిమితమై యున్నది. వరంగల్, విశాఖ జిల్లాలలోకూడ అక్క డక్కడ కొద్దిమంది కన్పించుదురు. వీరుండు ప్రదేశములన్నియు కొండచరియ లందును, అడవులు కొట్టివేసిన ప్రదేశము లందును గన్పించును, లోతట్టు ప్రాం తములలో నివసించువారి స్థావరములు చాలచిన్నవిగాయుండి కేవలం యీ రెడ్ల పరిమితమై ఉన్నవి. కాని యితర ప్రదేశములలో నివసించువారు కోయలతోను యితర గ్రామీణులతోను గలిసి జీవింతురు. వీరియిండ్లు నలుచతురస్రముగాగాని దీర్ఘ చతుర స్రాకారముగాగాని ఉండును. వీటిని తడికలతోగాని, లేక వ గోడలతో, పూరి కప్పుతోను కట్టుదురు. వీరు యితర జాతులతో నివసిం ప్రదేశములలో, తమ గుంపును వేరుగావుంచి ఒకే ప్రదేశములో అందరి గు లను నిర్మింతురు. కాని కోయలను తమకంటె తక్కువజాతిగా పరిగణింత అందుచేత వారినుంచి కొంచెము దూరముగా నుందురు,

హిల్ రెడ్ల ప్రధాన లక్షణములు:—స్వల్ప దృఢకాయములు, కాళ్ళు, వీరి దేహవర్ణములు రాగి లేక లేత చాకొలేటురంగును బోలియుండ ఈ తెగ అతి పురాతనమైన జాతికి చెందినది. విశాలమై గుండెకాయను పోలి ముఖము, చిన్నదై మొనదేరిన గడ్డము, ప్రస్ఫుటమైన దవడ ఎముకలు, విశాలమైన రంధ్రములతో చురుకుగా గన్పించు నాసికములను గలిగి యుందురు. అసంపూర్ణమైన పెదవులు. చిన్న నోరు దట్టముగా ఉండని మీసము, గడ్డము, నిడుపాటి తలవెంట్రుకలును వీరి యితర లక్షణములు.

వీరికి తెలుగుతప్ప వేరు మాతృభాష లేదు. దీనినే కొంత యాసగా మాట్లాడుచుందురు. విద్యా విషయములలో వీరు చాల వెనుకబడియున్నారు. వీరిలో అక్షరాస్యులసంఖ్య నూటికి 1.93. మాత్రమే. అనగా నూటికి యిద్దరు గూడ లేరు ఈరెడ్ల ఆర్థిక సామాజిక వ్యవస్థ అతి ప్రాచీన నాగరికతకు చెందినట్టిది, ప్రస్తుతము పోడు లేక మార్పిడి సాగుగా వ్యవహరించ బడుచున్న వారి ప్రాచీన వ్యవసాయ విధానమునకు పార, కర్ర ప్రధాన ఉపకరణములు. కొండరెడ్ల సామాజిక వ్యవస్థ అన్యజాతి వివాహప్రాతిపదికగా గల పెక్కు తెగలు లేక ఇంటిపేర్లతోనుండి ప్రకృతి ఆరాధనలేదు. కొండరెడ్ల ఆస్థులపై అధికారము, నివాసము మొదలైనవన్ని పితృ పాదిక సంక్రమణమై మగసంతతికి మాత్రమే చెందును. అచ్చటచ్చట సేవజేసి పెండ్లి చేసుకొను పద్ధతిక్రింద జరిగిన వివాహములలో భర్త మామయింట నివాస మేర్పర్చుకొనుట గలదు. నిర్బంధ వివాహము, సంప్రదింపుల ద్వారా వివాహము, లేచిపోయి పెండ్లియాడుపద్ధతి వీరియందు జీవిత భాగస్వాములను సంపాదించు ముఖ్య పద్ధతులుగా నెంచబడుచున్నది. విధివా పునర్వివాహములు, విడాకులు, సాంఘికముగా ననుమతించ బడియున్నవి. చనిపోయిన అన్నభార్యను గాని, భార్య సోదరినిగాని పెండ్లి చేసుకొను ఆచారము కూడ వీరియందుకలదు. ఓలి లేక కన్యాశుల్క ఆచారము వీరియందుగలదు. వివాహితయైన స్త్రీ మరొకనితో లేచిపోయిన ఎడల, అతను ఆమె పూర్వపు భర్తకు అతనిచ్చిన కన్యాశుల్కము, వివాహమున కయినఖర్చుల నిచ్చుకొని గ్రామపెద్ద లందరకు సారాయినిచ్చి విందుచేయనలెను. కొండరెడ్లలో మంచి పరిపాలన దక్షతయే కాక ఉత్తమ ప్రజాస్వామ్యవ్యవస్థ ఉన్నది. దీనిని పంచాయతీ అందురు గ్రామములోని ప్రతి కుటుంబపెద్దకూడా యిందొక సభ్యునిగా నుండును. అందుండు పెద్దలకు ఎక్కువ గౌరవము ండును. ప్రతీ గ్రామమునకు ''పెద్దకాపు'' అను ఒక గ్రామపెద్ద ఉండును. ఇతను యీ పంచాయతీ కార్యక్రమములకు అధ్యక్షత వహించును. కాని యీతని నిర్ణయమే సమాజము

యొక్క అంగీకారమును పొందవలసి యుండును. ఈ గ్రామపెద్ద అధికారము వంశపారం పర్యముగా వచ్చుచూ గ్రామవ్యవస్థాపకుని కుటుంబమునకు చెందినదై యుండును. ఈతని అధికారము ముఖ్యముగా మతసంబంధమైన దగుటచే, యీతను ముఖ్యపూజారిగాకూడ వ్యవహరించును. ఈపెద్దకాపుయొక్క తమ్ముడు లేక దగ్గిరబంధువు అయనకు సహాయకునిగా నుండును పెద్దకాపు గనుక ఏదైన కారణముచే గ్రామములో లేనిఎడల, వీరే ఆయనయొక్క విధులు, బాధ్యతలు నిర్వహింతురు, వీనిని "చిన్నపెద్ద" అని పిలుతురు. వ్యభిచారము, వరుసకాని వారితో వ్యభిచారము, విడాకులు, అనర్హులతో సహపంక్తి భోజనము మొదలైన సమాజనేరములన్నియూ, యీపంచాయతీచే విచారింపబడి తగినరీతిని తీర్పులు చెప్పబడును. గ్రామముల మధ్య తగాదాలు, గ్రామపంచాయితీల వలన తీర్చ



బడని నేరములు కులపెద్ద లేక జాతిపెద్దకు నివేదించబడును ఆయనయొక్క అధికారముగాని, మాటగాని, గ్రామపెద్దకన్న మిన్నగా చెల్లుబడి అవును.

ఈ కొండరెడ్ల ముఖ్యోపాధి వ్యవసాయము, దానికి సంబంధించిన పనులు. వీరు స్థిర వ్యవసాయము, పోడువ్యవసాయముల రెండింటిని అవలంబింతురు. గోదావరినది కిరువైపుల కొండ చరియలోని వీరిమార్పిడి వ్యవసాయము ఎంతో ప్రసిద్ధిచెందినది. అటవీ కూలిపని, చేపలుపట్టుట చిన్నతరహా అటవీఫల సాయమును సేకరించి అమ్ముకొనుట వీరి యితర జీవనోపాధులు. అడవిప్రాంత

ములో దొరకు వివిధరకములైన ఫలములు, దుంపలు, వృక్షువేళ్ళు. ఆకులను వీరు తిండికై ఉపయోగింతురు. పందిమాంసమనిన వీరికెంతో యిష్టము. జీలుగుచెట్ల నుండి కల్లునుతీసి త్రాగుదురు, జీలుగుబెండును, మామిడి టెంకలను, ఆహార పదార్ధములుగకూడ ఉపయోగింతురు. పురాతనమైన నాగలి, యినుపముల్లుతో త్రవ్వుటకుపయోగించు కర్ర, ఇనపపార రకరకములైన కత్తులు, గొడ్డలి, విల్లంబులు, వీరి ముఖ్యగృహ పరికరములు.

కొండరెడ్లు పకృతికి అతీతమైన శక్తుల ఆశిస్సులతో సుఖజీవనమును గడుపుటకుగాను, దేవతలను పూజింతురు. విత్తులు చల్లిన తర్వాత పంటకోయు వరకు ఉన్న కార్యక్రమము లన్నియూ, ఆయా దేవతలకు ఉత్సవములు చేయనిదే మొదలు పెట్టరు. వారి ముఖ్యమైన పండుగలలో కొన్నియైన మామిడి కోత, భూదేవి పండుగ, గంగమ్మ దేవత పండుగ, వనా దేవుడు పండుగ దినములలో విశేషమైన జంతు బలులుతో గ్రామ దేవత ముత్యాలమ్మ, భూదేవి, గంగమ్మ దేవి, పాండవుల దేవత, గంటమ్మ సరలెమ్మలను ఎంతో భక్తి శ్రద్ధలతో సేవించెదరు, వ్యాదులకు, మరణములకు, సహజ దేహారుగ్మతకు, దైవ గ్రహము, చేతబడి, మంత్ర తంత్రములను మూడు కారణములను వీరు గట్టిగా నమ్మెదరు. ఎవరైన జబ్బు పడిన వెంటనే వెజ్జును లేక మాంత్రికుడుని పిలిపించి, రోగమునకుగల కారణము తెలిసికొని, దానిని నివారించు పద్ధతులను తెలిసుకొందురు.

కొండరెడ్లు ఆర్థిక, సాంఘిక రంగములలో అభివృద్ధి చెందలేదనుటకు వారి పురాతనమైన సాంఘిక, వ్యవస్థ ప్రాచీన భౌతిక సంస్కృతి, మూఢ నమ్మకములు, రక్తపాతములతోకూడిన ఆచారకర్మలు, పర్వతచరియలు, అరణ్య నివాసము, ఆనతృరకము వ్యర్థము అంబున వ్యవసాయ పద్ధతులు నిదర్శనములు. కనుక యీ కొండ రెడ్లు ఆంధ్రప్రదేశ్ లోని వెనుకబడిన ఆదివాసులలో ఒకరిని చెప్పవచ్చును.


1956 లో దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖావారి ఆదేశానుసారము షెడ్యూలు కులాల, తెగల జాబితాలలో మార్పు జరిగి, 1961వ జనాభా లెక్కల ప్రకారము కొండరెడ్లు, పాండవ రెడ్లు అను రెండు విడి విడి తెగులుగా ప్రకటించ బడినవి. లేని జాతి పరంగాను, సాంస్కృతికంగాను కొండరెడ్లు, పాండవరెడ్లు ఒకేజాతివారు. హిల్ అను మాటకు తెలుగులో కొండ అను మాటకు ఒకటే అర్థము గనుక యీ గందరగోళము ఏర్పడినట్లు కనిపించుచున్నది. కాని వీరిని మొత్తము మీద కొండరెడ్లని సంభోదించుచున్నారు.

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావారి, ఖమ్మం విశాఖ జిల్లాలలోని అను సూచిత ప్రదేశములలోని నివసించు కొండ రెడ్లకును, యితర ప్రదేశముల లో నుండు రెడ్డి జాతికి, ఏవిధమైన పోలిక లేదు మామూలు రెడ్లు, పంట, పాకనాటి, ముదురు, పెదకంటి, ఏలనాటి, మురికి, దిశరు, పోకనాటి అను పెక్కుశాఖలుగా విభజించబడి యుండగా, కొండరెడ్లలో అటువంటి విభజనలు లేనే లేవు. కొండరెడ్లలో నిర్బంద వివాహములు, సేవించి భార్యను తెచ్చు కొను పద్దతులు ఎంతో ప్రాముఖ్యత వహించి యుండగా, ఆటువంటి పద్ధతు లెవ్వియు మామూలు రెడ్లయందు గానరావు. చనిపోయిన సోదరుని భార్యను వివాహమాడుట. విధి వాపు నిర్వవాహము, విడాకులు మొదలైన పద్ధతులు కొండరెడ్ల ఆచారముగా ఉన్నవి. కాని యీ పద్ధతులు మామూలు రెడ్ల యందు నిషిద్ధములు. కొండ రెడ్ల బుట్టలల్లుటలోను, విసనకర్రలల్లుటలోనూ ప్రావీణ్యులు. వీరు కొండ చరియలందు నివసించుచూ పోడువ్యవసాయము చేసుకొన చున్నారు. మామూలు రెడ్ల యందు సలీవృత్తులు గన్పించవు. మరోక వ్యత్యాస మేమనగా పందులను పెంచుట, పందిమాంసము నెంతో యిష్టముతో భుజించుట, కొండ రెడ్ల కలవాలై యుండగా, యివి మామూలు రెడ్ల యందునిషేదించబడినవి పై తెలిపిన వివరములను బట్టి కొండరెడ్ల మామూలు ప్రదేశములలో నివసించు రెడ్డి కులస్థులు శాస్త్రీయముగను, సాంస్కృతీ పరముగాను రెండు పరస్పర భిన్నమైన వర్గములకు చెందిన వారిని స్పష్టమగుచున్నవి.

# కోలాము

| | | |
|---|---|---|
| తెగ | . | కోలాము |
| పర్యాయపదములు | . | కోలవర్, మన్నెవారు |
| నివసించు ప్రదేశము | . | అదిలాబాద్ జిల్లా |
| జనాభా | . | 16,781 |
| పురుషులు | . | 8346 |
| స్త్రీలు | . | 8385 |

ఈ కొలాములు, కోలవారు, మన్నెవారు అను పర్యాయ పదము లతో పిలువ బడుచూ, 1961 వ జనాభా లెక్కల ప్రకారము 16,731 మంది జనాభా కలిగి ఎక్కువగా ఆదిలాద్ జిల్లాలోని కొండ ప్రాంతములోను, కొద్ది మంది వరంగల్ జిల్లాలోను నివసించుచున్నారు. వీరు తెలుగు, తమిళము లను బోలియుండు కోలమి అను ద్రవిడ భాషా వర్గమునకు చెందిన భాషలో మాట్లాడుదురు. వీరు యీ మాతృ భాషనే గాక, తెలుగు, మరాటీ, గోండి కూడా మాట్లాడెదరు. విధ్యాభ్యాసములో వీరు చాల వెనుక బడి యుండి అక్షరాస్యుల సంఖ్య 0.9 శాతము మాత్రమె అయియున్నది.




శారీరక లక్షణములలో వీరు గోండు వారిని పోలియున్ననూ, కురుచయైన స్థూల కాయమును, ముదురు గోధుమ వర్ణమును బట్టియు వీరిని పోల్చ వచ్చును. వీరి నుదురు చాల క్రిందికి యుండి పుష్టిగా వెడల్పుగా నుండును. నోరు మాత్రము సమగ్రమైనదిగా నుండి, చిన్నదై సూటిగా నుండు గడ్డముతో నుందురు. మెలి తిరిగిన కేశములతో ముఖముపైన, శరీరముపైన విస్తారముగా వెంట్రుకలను గలిగి యుందురు. ఈ విధముగా వీరిని చూచిన అతి పురాతనమైన జాతులలో నొకటిగ గుర్తింప వచ్చును.

ఈ కోలములు పోడు పొలముల మధ్యగాని, అడవిని కొట్టి వేసిన ప్రదేశము లందు గాని, నాలుగైదు కుటీరములు వేసుకొని నివసింతురు. కాని కొన్ని సమయములలో పన్నెండు లేక పదునైదు గృహములలో గోండు గ్రామములకు, నూరు లేక రెండు వందల అడుగుల ఎత్తున కొండ చరియలలో నివసించుటయు గలదు. ఇప్పుడిప్పుడే వీరు సమతల ప్రదేశములందు నివసించుట మొదలు పెట్టినారు. ఇండ్లకు కర్రలతో గోడలను పెట్టి ఆకులతోగాని, గడ్డితో గాని కప్పు నమర్చెదరు. ఈ గోడలను నలు చదురపు దిమ్మలపై మూడు ప్రక్కల నమర్చెదరు

ఇతర విషయములలో మాదిరిగనే కోలముల సామాజిక వ్యవస్థ గోండు వారివలెనే యుండును. వీరికిని గోండు వారివలె సప్త సోదర, షట్ సోదర, పంచ సోదర చతుర్ సోదరవర్గములుగలవు. వర్గము లకును, జాతుల పేర్లకునువ్యత్యాసము లేదు. తెలుగు వారి మధ్యను మరాటీల మధ్యను నివసించు కోలములు వారి యింటి పేర్ల ననుకరించుచున్నారు. వర్గములలో మాదిరిగనే, వివాహ వ్యవహారములు గూడ ఏవో కొన్ని స్వల్ప భేదములు తప్ప, అన్ని గోండు వారి వలెనే యుండును. కాని వివాహ కార్యములలో గోండువారి కార్యముల వలెనే గాక, శవ సంస్కార కార్యములలో గోండువారికి వీరికి వ్యత్యాసము గలదు. వీరు శవములను పూడ్చిన తర్వాత మరల శ్మశానమున కెన్నడును పోరు కాని చనిపోయిన వారి ఆత్మను వీరప్పుడప్పుడు తలచుకొనుచు శక్తి యున్నవారు బలులు పెట్టుదురు. స్మృతి చిహ్నముగా ముండా అను కొయ్య స్తంభమును వారి ప్రార్థనా కేంద్రము అయిన అయాకు అను (భీమదేవుడు) దేవుని గుడిముందు ఏర్పాటు చేయుదురు.

మొన్న మొన్నటివరకు యీ కోలములు అసలైన వన్యసరాచతివలె పోడు వ్యవసాయము చేయుచూ చిన్నతరహా అటవీ సంపదను ప్రోగు చేసుకొని జీవించు చుండెడివారు. కాని అటవీ శాఖవారి శాసనము లమలులోనికి వచ్చిన

తర్వాత వారు తమ స్థావరములను వీడి వెలుపలకు వచ్చి భూమి దున్ని వ్యవసాయము చేయుట ప్రారంభించినారు. కాని యింకను కొంతమంది రిజర్వుడు అడవుల కొండ వాలులందు చిన్నచిన్న ప్రదేశములలో జొన్న నాటి పోడు వ్యవసాయము జేసికొని జీవించు చున్నారు. వీరి కుండు ఆస్తులు చాల స్వల్పము. వీరి ముఖ్య పరికరములు త్రవ్వుట కుపయోగించు పార; నాగలి, ఒకటి రెండు కొడవళ్ళు కత్తులును. వీటితోనే వీరు స్థిరలేక పోడు వ్యవసాయములను చేసికొనియు, చిన్నతరహా అటవీ సంపద నేరికొనియు, బుట్టల నల్లుకొనియు జీవింతురు, తమ దైనిక వస్తుసంపద యింత తక్కువ యుండుట చేతనే కోలములు తరచూ ఒక చోటనుండి యింకొక అనుకూల ప్రదేశమునకు తమ నివాసములను మార్చుచుందురు. ప్రస్తుతము వారు జీవనోపాధికొరకు నవలంభించు చున్న వృత్తులనుబట్టి,



దేశదిమ్మర తనమునుండి స్థిరమైన వ్యవసాయ జీవనమునకు మార్పుచెందు దశలో నున్నారని తలంచవచ్చును.

అయాకు అనునది వీరియొక్క ఆదిదేవత ఇదిగాక పోలకమ్మ అను గ్రామ తల్లిగాను కూడ కొలతురు. వ్యాధులు సంభవించి నప్పుడామెకు బలుల నిత్తురు. గబురాతి దేవత గ్రామమును దుష్ట శక్తులనుండి రక్షించునని ఆమెను కూడా కొలుతురు. పైరులు నాట్లు వేయుటకు ముందు భూదేవిని పూజించి ఒక పందిని గాని కోడినిగాని బలి నిచ్చెదరు.

పురాతనాచారములు, చాలీచాలని ఆర్థిక వ్యవస్థ, అటవీ నివాసము, చిరకాల అజ్ఞానము, నిరక్షరాస్యత, నూతన పద్ధతుల నవలంభించకపోవుట, యీ కోలముల ఆదిమజాతి సాంస్కృతికి ప్రబల నిదర్శనములుగా నున్నవి.

# కోయ

తెగ : కోయ

పర్యాయ పదములు : దొరల చట్టము, కోయిటూరు, పుట్టకోయ పుట్టదొర.

ఉపతెగలు :
1. గుట్టకోయ, లేక కుట్టకోయ, లేక కొ
   రాజులు, రాచకోయ, లేక కొండరాజు
2. గొమ్ముకోయ
3. కమ్మరకోయ
4. ముసరకోయ
5. గంపకోయ
6. ఒడ్డికోయ
7. పత్తిడికోయ
8. దోలికోయ
9. కాకకోయ
10. మట్టకోయ
11. లింగకోయ
12. పుట్టకోయ.

నివసించు ప్రదేశములు :
1. తూర్పు గోదావరి జిల్లా
2. పశ్చిమ గోదావరి జిల్లా
3. ఖమ్మం జిల్లా
4. వరంగల్ జిల్లా.

పురుషులు : 1,10 185
స్త్రీలు : 1,09,961
మొత్తము జనాభా : 2,20,146

ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యంత ప్రధానమైన ఆదివాసి జాతులలో జాతి ఒకటి. వీరెక్కువగా గోదావరి నది కిరువైపుల గట్లపైనివసించుచున 1961 వ సం॥ జనాభా లెక్కల ప్రకారము కోయల యొక్క జనాభా 2,2 తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్లు జిల్లాలలోని ప్రాంతములందును, వాటి పరిసర ప్రాంతములందును యీ కోయ లెకు

నివసించుచున్నారు. వీరు సాధారణముగా కొండల దిగువననూ వాని కానుకొని యుండు మైదానములందును, కొన్నికొన్నిచోట్ల అడవుల లోపలను నివసించు చున్నారు. గోదావరి ప్రాంతములో వీరు కొండ రెడ్లు (హిల్ రెడ్లు) తో గలసి నివసించుచున్నారు. పెక్కు గ్రామములలో చాలమంది యితర్లు గూడ కోయల తోను, కొండరెడ్లతోను, నివసించుటగలదు. కోయలు తమను 'దొరల సత్తము'



లని పిలిపించుకొనుచున్నారు శారీరక లక్షణములను బట్టియు, యీ కోయలు భాషా సాంప్రదాయములను బట్టియూ ''గోండు'' భాష మాట్లాడు ఒక తరగతి జాతికి చెందిన వారిగా పరిగణించ బడుచున్నారు.

కోయవారు విద్యారంగములో చాలవెనుకబడి యున్నారు. వీరిలో అక్షరాస్యులు 2.9 శాతము మాత్రమే. కోయవారికి ఒక సొంత ప్రత్యేక బాష

గలదు. ఈ భాష గోండు భాషను బోలియుండి ద్రావిడ భాషల సమూహాముస
చెందినదై యున్నది. భాషాపరముగా యీ కోయలను తెలుగు మాట్లాడువా
కోయ భాషను మాతృభాష గాగలవారు అను రెండు తరగతులుగా విభజి
వచ్చును. వీరు తెలుగు భాషను ఒక ప్రత్యేకమైన కొండ యాసతో మాట్ల
దరు. వీరు గ్రామములకు చుట్టుప్రక్కల నుండు పల్లెలలో నివసించుచున్నా
వీరి యిండ్లు నలు చతురస్రముగను, దీర్ఘ చతురస్రముగాను యుండి య
కప్పులు పూరివై యుండును. మట్టితోగాని, తడికలతోగాని గోడలను పెట్ట
ఇంటికి చుట్టుసు తడికలతో ప్రహరీని కట్టెదరు

కోయవారు జీవనమునకై ముఖ్యముగా స్థిరవ్యవసాయముపై న
పడియున్నారు వ్యవసాయపు కూలిపని, అటవీ కూలిపని, అడవులందు ద
చిన్నతరహా అటవీసంపద నేరుకొని అమ్మట అనునవి వీరికి యితర వృత్తు
న్నవి. కొండలపై నివసించు కొంతమంది కోయవారింకను పోడు
సాయమును జేయుచున్నారు ప్రభుత్వమువారు వీరికి సేద్యము చేసుకొన
భూములనిచ్చిననూ, బయటినుంచివచ్చి అటవీప్రదేశములందు నివాసమేర
కున్నవారి పరమగుటచేత, కోయలు చాల పేదరికముగా జీవనము
చున్నారు. కోయలు ముఖ్యాహారము జొన్నలు. దీనితోబాటు వీరు అడ
దొరకు వృక్షపువ్రేళ్ళు, దుంపలు, ఎరుకొనియు, వన్యమృగములను వేట
జీవించుచున్నారు, వీరికి చేపలు. మాంసమనిన చాల యిష్టము. వీరికి
ప్రీతిపాత్రమైనది పందిమాంసము.

ఈ కోయజాతి, గుత్తకోయ. వేకరాచకోయ, గొము
కమ్మరకోయ, ముసరకోయ, గంపకోయ, ఒడ్డికోయ, డోలికోయ, కా
మట్టకోయ, మరియు లింగకోయ అను వివిధరకములైన చిన్నచిన్న
లుగా విభజించబడియున్నది వాటిలో కొన్నియైన కమ్మరకోయ, (
చేయువారు), ముసరకోయ, (డప్పులను వాయించువారు), కాపుకో
సాయముచేయువారు) మొదలైనవి వారి వృత్తులనుబట్టి నాయకరణమ
బడినవి. ఈ ఉపతెగలు మరల అన్యజాతి వివాహ ప్రాతిపదికపై వెకు
లుగా విభజించబడి పెరుమబోయడు, అయిదుగిట్ట, యీడొగిట్ట.
నావిగట్ట మొదలైన నామములను గలిగియున్నవి. సంప్రదింపులద్వా
హాము జేవికొనుట. బంధించి, లేచిపోయి, సేవజేసి వివాహాము
అను పద్ధతులే వీరియందు వాడుకగానున్నవి. విడాకులు, విధవా
ములు, వీరికి సమ్మతమైయున్నవి. వివాహిత అయిన స్త్రీగనుక మ

లేచిపోయిన ఎడల రెండవవాడు, మొదటి భర్తకు "మగనాలి" యను తప్పును నష్టపరిహారముగా నిచ్చుకొనవలెను.

కోయలు మత సంస్కృతక పరమైన మూఢనమ్మకముల వలన యింకనూ, పురాతన రక్తదాహముగల మామిలి, కోమాలమ్మ, కాతురుడు, కొర్రరాజు, ముత్యాలమ్మ, కడిదేవర మొదలగు దేవతలను కొలుచుచున్నారు. 19వ శతాబ్దమువరకును, వీరి పంటలను రక్షించునను నమ్మకముతో మామిలి దేవతకు నరబలినిచ్చెడివారు, కాని యీ పద్ధతినిప్పుడు మానివేసి జంతుబలుల నిచ్చుచున్నారు. ప్రతి పండగరోజునను, తమ పూర్వీకుల ఆత్మలను తృప్తిపరచి వానినుండి ఏమి హాని జరుగకుండుటకై శాంతి చేసెదరు. చేతబడులు, మంత్ర



తంత్రములనిన యీ కోయలకు చాల నమ్మకము. చావులు, అంగవైకల్యములు, శత్రుమాంత్రికుల దుష్ప్రయత్నముల వలన సంభవించునని నమ్మెదరు.

గ్రామస్థాయిలోను, అంతర్ గ్రామస్థాయిలోనూ, సామాజిక వ్యవహారములను చక్కజేయుచూ, కోయల సంప్రదాయకపు పంచాయితీలు సాంఘిక కట్టుబాటుల నమలుచేయుచూ, జాతుల, తెగల మధ్యశాంతిభద్రతలను గాపాడుచుండును. గ్రామస్థాయిలో కులపంచాయితీ "పిన్న పెద్ద" ఆద్వర్యమున పనిచేయును. ఈ పిన్నపెద్ద పదవి వంశ పారంపరముగా వచ్చును. ప్రభుత్వముచే గుర్తించబడిన కులపెద్ద లేక పట్రేలు యీతనిపైనుండును. అంతర్ గ్రామ

స్థాయిలో, అనగా, పదిలేక పదునైదు గ్రామములు ఒక "సముతు"గా నేర్ప
డును. సముతు దొర లేక కులపెద్ద లేక పెద్దకాపు అరునతడే సముతునకు అధ్య
క్షత వహించును కుల గౌరవభంగము గలిగించు, వావివరుసలు లేని స్త్రీపురుష
సంబంధములు, లేచిపోవుట, మొదలైన సాంఘికా పచారములును యీకులపెద్ద
విచారించి, పరిష్కరించి. జులిమానాలు విధించివసూలు చేయును. ఈ విధముగా
విధించబడి వసూలు చేయబడిన జరిమానాలనుండి వచ్చు రొక్కమును, జా
విందులకు, త్రాగుడుకు వుపయోగింతురు. గ్రామస్థాయిలోగనుక తగువులు ప
ష్కారముగాని ఎడల, అంతిమ నిర్ణయము కొరకువాటిని సముతులకు పం
దరు గ్రామములమధ్య వచ్చు తగాయిదాలను, సంప్రదాయకమైన అంతర్
గ్రామ పంచాయితీ (సముతు) పరిష్కరించును. కోయగ్రామములందు ప్రజా
సామ్య వికేంద్రీకరణమును ప్రవేశపెట్టిననూ, సంప్రదాయక పంచాయితీలే వీ
సాంఘీ జీవనములపై ప్రభావము గలిగి ఉండి, సమాజము యొక్క ఆచారమ
లను। సాంప్రదాయము లను, జానపద రీతులను, రక్షించ ప్రయత్నించు చున్నవి

# కోండు

| | | |
|---|---|---|
| తెగ | : | కోందు |
| పర్యాయ పదములు | : | సామంత, జాతపు, జాతపుదొర, కోదు, కొండకోదు, కోందు, కువింగ. |
| ఉపతెగలు | : | 1. కుటియ<br>2. దుంగిర<br>3. దేశియ |
| నివసించు ప్రదేశములు | : | విశాఖపట్టణం జిల్లా<br>శ్రీకాకుళం జిల్లా |
| పురుషులు | : | 11,441 + 31,437 |
| స్త్రీలు | : | 10,318 + 31 357 |
| మొత్తం జనాభా | : | 21 754 + 62 794 |

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖ పట్టణంజిల్లాలలోని అనుసూచిత ప్రదేశములో దట్టమైన అడవులతో నిండిన తూర్పుకనుమల శిఖరాగ్రములు, కొండచరియలు వీరుండు స్థానములు. శ్రీకాకుళం, విశాఖజిల్లాలలోని కొండల పైనను, కొండచరియలందును, సామంతులుండు స్థావరములు కాననగును. వీరి స్థావరములు, యిళ్ళుకట్టుకొను పద్ధతి ఒక వరుసక్రమములోనుండును. మామూలుగా ఒక్కొక్క స్థావరములో మూడు యిళ్ళుండును వాటిలో రెండు ఇళ్ళు ఒకదానికొకటి ఎదురుగాను. మూడవది మూడవవైపున మిగిలిన రెండిళ్ళచివరల కెదురుగాను ఉండును, ఒక్కొక్కయింటిలో అయిదు లేక ఆరు గదులుండును. ఆ గదులు మట్టిపూయబడిన తడికలతోగాని, మట్టి గోడలతోనో వేరు చేయబడి యుండును, ఒక్కొక్క గదియందొక్కొక్క కుటుంబము నివసించును

కొండకోదు, సామంత, జాతపు, కువింగ అనుపేర్లన్నియు ఒకటే జాతికి అనగా ఖాండుజాతికి చెందినవి. శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలోని వివిధ ప్రాంతములనందు నివసించు ఖాండ్లకు యీపేర్లు వర్తించును. వీరు "కుయి" లేక "కువి" అనుమధ్య ద్రావిడ జాతికి చెందిన భాషలలోనొకదానిని మాట్లా

డెదరు ఇది కొండదొరలు మాట్లాడు "కబి" భాషవలెనుండను. కాని శ్రీకా కుళం జిల్లాలో నివసించువారు తెలుగు మాట్లాడుటయందుగూడ సమాన ప్రతిభ గలవారు విశాఖజిల్లాలోని అరకులోయలోనుండు వారును, రాష్ట్ర సరిహద్దులలో నుండువారును పెకు భాషలను మాట్లాడెదరు.

సామంతులు శారీరక లక్షణములలో ఒకరికొకరేమాత్రము తీసిపోరు. చామనచాయ దేహము, పొట్టిముక్కు నల్లటి తలవెంట్రుకలతో శక్తివంతులైన ప్రజలు వీరు. వీరి నేత్రములు సమానముగ నుండును. ఉడుపులను, నగలను ధరించుటలో వీరు యితర ఆదివాసి తెగలకన్న భిన్నముగ నుందురు. పురుషులు గోచీని మాత్రము ఉపయోగింతురు. స్త్రీలయొక్క బట్టలు రెండు ముక్కల వస్త్రములు. ఇందులో ఒకటి నడుము నకుచుట్టి మోకాళ్ళవరకు వ్రేలాడ దీయు దురు రెండవముక్కను తమ ఎడమ చేతిక్రిందనుండి, చాతికి చుట్టి, కుడిచేతి మీదుగా జారవిడుతురు. రహస్య స్థానమును గప్పుటకు చీరక్రింద గోచీని పెట్టు కొందురు వీరు ధరించునగలలో పూసల కంఠహారములు, అల్యూమినపు అందెలు, కడియములు, చెవిపోగులు, ముక్కుపోగులు మరియు (కుప్పెంగు బరువైన జుట్టుపిన్నులు ఉన్నవి.

సామంతులలోని ప్రతీ ఉపతెగ పెక్కు పితృవర్గములుగా విభజించబడినవి ఒకవర్గసభ్యులు ఒకేపూర్వీకునికి చెందినవారని భావించబడుచున్నది. ప్రతీవర్గమున నకు ఒక పేరు, యిలవేలుపు ఉన్నవి. కొన్ని వర్గములు, వాటి యిలవేలుపుల 1. మల్లెక (గంగపేను), 2 మండిగ (సన్యులపేను), 3. హూయిక (దొ పేను), 4. కల్లేక (దొడిపేను). 5, హోల్క (సీతపేను), వర్గము పితృసం మణపారంపర్యమగుటచే ఆస్థి మొదలగునవి, యింటిపేరులు పురుషులకేచెందు ఈ వర్గములు అన్యవర్గవివాహము ప్రాతిపదికగాగలవైనను, వివాహ బంధవ కొన్ని వర్గములమధ్య నిషేదించగా, కొన్ని వానిమధ్య అనుమతించబడి వివాహబంధములేని వర్గములను "టయింగా" లేక సోదర వర్గములు వివాహ బందములుగల వర్గములను సండిగ వర్గము అందురు. ఒక్కొక్క ములో పెక్కుకుటుంబములుండును. ఉమ్మడికుటుంబములకన్న ఎక్కు చిన్న చిన్నకుటుంబములే ఉండును. కుటుంబములో వయస్సులో పెద్ద పురుషుని మాటయే అన్ని విషయములందు అనగా సామాజిక, ఆర్థిక రములన్నింటియందును చెల్లును. వీరు ఏకపత్నీకులు కాని బహుభా మక్కడక్కడ నున్ననూ, ఒకే స్త్రీ ఒకరికంటె నెక్కువ భర్తలను గలి డుట వీరియందులేదు. తండ్రి యింట నివసించుటయే వీరి ఆచారము.

పురుషులతో సమానహక్కు లేదు. కుటుంబ వ్యవహారములందు ఆమెమాట చెల్లుబడి కాకపోయిననూ, ముఖ్యమైన వ్యవహారములందామె మాటకు గౌరవమున్నది. స్త్రీలకు విడాకులు పుచ్చుకొనుటయందును, భర్తను ఎన్నిక చేసికొనుటకును. పురుషునితో సమాన హక్కుగలదు ఆ స్త్రీగనుక మరియొకనిని పెండ్లియాడిన ఎడల కన్యాసుల్కమును తిరిగి యిచ్చివేయవలెను ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అతని భార్య అతని రక్తసంబంధపు లేక పార్శ్విక సోదరులలో ఒకనిని గాక బయటివానిని పెండ్లియాడినప్పుడు వారు కన్యాశుల్కమును ఆ క్రొత్తభర్తనుండి వసూలు చేయుదురు. స్త్రీకి తండ్రి ఆస్తిగాని భర్త ఆస్తిగాని సంక్రమించదు. వ్యభిచారమునందు పురుషులనేగాని, స్త్రీలనుశిక్షించరు. సామంత స్త్రీ గర్భవతిగా నున్నప్పుడు, నెలసరి ముట్టునందున్నప్పుడు లేక బిడ్డను ప్రసవించిన సమయములో తప్ప, ఆమె సామాజిక, మతసంబంధమైన కార్యములందు పాల్గొనరాదను నిషేదము లేదు స్త్రీలు "పేజ్జుని" అను పూజారిణులుగాకూడా వ్యవహరింతురు. ఇరుపక్షముల మేనరికపు వివాహములను వీరు ఒప్పుకొనెదరు. మేనమామ మేనకోడలు వివాహములుగూడ వీరియందుగలవు. భార్యచెల్లెలను పెండ్లియాడుట, చనిపోయిన సోదరుని భార్యను వివాహము చేసికొనుటకు వీరి సమాజ మొప్పుకొనును ఇచ్చి పుచ్చుకొను వివాహములు గూడ గలవు. లేచిపోయి పెండ్లియాడుట, సేవజేసి పెండ్లియాడుటయను అను రెండు పద్దతులు వీరి సామాజిక ఆమోదమును బడిసినవి. వరుడు, వధువు తల్లి దండ్రులకు కన్యాశుల్కమునివ్వవలెను. ఈ కన్యాశుల్కమెక్కువగానుండును. అందులో కొంత ధనము, సారాయి, బియ్యము, పప్పు, పశువులు, పంది లేక కోళ్ళు ఉండును. వాటిని వధువు తల్లిదండ్రులిచ్చు విందున కుపయోగింతురు. ఇవిగాక పెండ్లి రోజున వరుడు తన యిండియందు ఖరీదైన విందు నివ్వవలెను. అక్రమ వివాహములవలన యీసామంతుల కుటుంబములు ఆర్ధికముగా చాల దెబ్బతినుచున్నవి. కన్యాశుల్కము లేక పూర్వపు భర్తలిచ్చుకొను రొక్కము శిక్షాపూర్వకములైన విందులు, తర్వాత జాతిపెద్దలకు తమ వివాహమునుసరిజేయుటకిచ్చు విందుల వలనగు ఖర్చులు ఎక్కువగా ఉండుటయే యిందుకు కారణము. విధివా పునర్వివాహముల ననుమతించెదరు. భార్యాభర్తలు సర్దుకుపోలేనప్పుడు వారిలో ఎవరైనా వ్యభిచారము చేయుచున్నప్పుడు విడాకులు పుచ్చుకొందురు.

సామంతులు బంధుత్వమును సూచించుటకు నిర్ణీతమైన పేరులనేకాక, వర్గనాత్మకమైన పేర్లనుగూడ ఉపయోగింతురు. ప్రతీబంధువునకు వారురెండు రకములైన పేర్లనువయోగింతురు. అందొకటి వారిని సూచించుటకునూ

రెండవది వారిని సంభోదించుటకును ఉపయోగంతురు. వేళాకోళము చేయు
టకుపయోగించు పతములు వారిమధ్యగల సమానబంధుత్వమును, ముందు
జరగబోవు స్త్రీ పురుష సంబంధములను గురించి తెలియజేయును. ఇవి
మామూలుగా ఒక పురుషునకు, మేనత్త మేనమామ బిడ్డలమధ్యను, భార్య
చిన్నచెల్లెలు, చిన్నతమ్ములతోను, సోదరి భర్తయొక్క సోదరితోను, వానికి
వాని మనుమరాళ్ళకు మధ్యనఉండును.

సామంతుల జీవితము పెక్కు ఆచారక్రమములతోను, కర్మలతోను
నిండియుండును. లైంగిక సంపర్కమువలన గర్భదారణము జరుగునని తెలిసి



యున్ననూ, వారు సంతానమును దేవుడిచ్చుననియు, తమ పూర్వీకులు తి
తమ కుటుంబమున జన్మింతురనియు నమ్ముదురు. గర్భవతులు, వారి భర్త
గర్భదారణ కాలమందుకొన్ని నిషేదములను పాటించవలెను. నిషేధము
నములుచేయనిఎడల పుట్టుశిశువునకపకారము జరుగును. ప్రసవించుటకుగా
ప్రత్యేకముగా వేయబడిన పాకయందే స్త్రీ బిడ్డనుగనును. "ఇయువ
యియుది" అను వారి మంత్రసానిని కాన్పుచేయుటకు పిలుతురు. తల్లిగర
నుండి బిడ్డతోవచ్చు యితరములను యింటికి కొంత దూరముగా పాతిపెట్టె
ప్రసవించినస్త్రీ పదురోజులువరకు అంటరానిదిగా నుండి ప్రతిరోజు బిడ్డ,
మూడు సార్లు స్నానము చేయుచూ బట్టలను ప్రవాహపు నీటియందుదు

ఏడవరోజునగాని, పదవరోజునగాని, ఆ స్త్రీ స్నానముచేసి శుచియై అన్నము వ డి బంధువులకు పెట్టును. ప్రతీ సామంతస్త్రీ తనబిడ్డకు మూడుసంవత్సరములు వచ్చువరకుగాని లేక బిడ్డ చనుపాలు త్రాగుట మానివేయు సమయమువరకు గాని, ఏది ముందయిన: ఆ కాలమువరకు పురుషసంభంధమున కిష్టపడదు. నామ కరణము, పుట్టువెంట్రుకలను దీయుట, ముక్కు చెవులు గుట్టుట మొదలైన ఉత్సవములు ఆచారప్రకారము చేయబడును. సామంతడు పిల్లలకు పుట్టిన రెండవరోజున పేరుపెట్టెదరు. బాలిక పెద్దమనిషి అయినతర్వాత మూడుదినము లామెను వేరుగా నుంచెదరు. ఈ మూడు రోజులామె శాస్త్రప్రకారము అశుచిగా నుండును తర్వాతప్రతీనెలసరి ముట్టుకాలమందురోజు స్నానము చేయుచూ నేలపైపరుండును. ఈ కాలమందు స్త్రీలు కొన్ని నిషేదములను పాటించవలెను.

సాధారణముగా వీరు చనిపోయిన వారిని పాతిపెట్టుటో లేక దహన పరుచుటయో జరిపింతురు. కాని అకాల మరణము పొందినవారిని మాత్రము దహనపరిచెదరు. ఈ మరణము సంభవించినవారికే కర్మల జరుపరు. కాని సహా జముగా చనిపోయిన వారికి ఎన్నో కర్మల చేసిగాని వారి శవములను పాతి పెట్టరు. మృతుని కుటుంబమంతయు "యిల్లుభూది" అను శుద్ధికర్మ జేయు వరకు అశుచిగానుందురు. అ రోజు మృతునికొరకు ఒక పందిని బలిచేసి, ఆ స్థల మాను, అక్కడ ఉన్నవారందరు పసుపుతో స్పృశించెదరు. వచ్చినవారందరికి పందిమాంసము అన్నముతో విందు చేసెదరు. ఇల్లు శుద్ధి అయిన తర్వాత ఏ బుధవారం నాడైనా "కజ్జశుద్ది" అనునది జరిపి ఖరీదైన విందు చేసెదరు.

సామంతులు రకరకములైన దేవతలను కొలుతురు. వీరి దేవ సమూ హము పెద్దదై, దేవుళ్ళపేర్లకు చివర పెను అను నామముగలదు. ఈ దేవతలు ఒక్కొక్క శాఖకు చెందినవారు. ఈ దేవతల సమూహమువరుసక్రమముగా నీ దిగువ నీయబడినది.

| | | |
|---|---|---|
| 1. భీమపెను | : | వర్షములదేవుడు |
| 2. జకిరిపెను లేక శంకుపెను | : | గ్రామదేవత |
| 3. ఇల్లుపెను | : | ఇంటిదేవత |
| 4. హోరుపెను లేక హోస్పపెను | : | కొండలదేవుడు |
| 5. జొల్లపెను | : | ఏరులదేవుడు (ప్రవాహములు) |
| 6. రోగపెను | : | రోగములదేవత |
| 7, పోతురాజు | : | అడవిదేవుడు |
| 8. తొక్కిపెను | : | భూమాత |

ఒక్క జకిరిదేవతకు మాత్రము గుడిగలదు. ప్రతీ సంవత్సరము వేరు, వేరు నెలలో జరుపుటకు గాను, సామంతులకు పది ముఖ్యపండుగలు గలవు పండుగను పరబు అని పిలుతురు. హిరపరబు, మహాపరబు, టక్కుపరబు, జులంగ పరబు, కుమడ పరబు, సైరకపరబు, బలుక్స, భీమపరబు, మహాబొందపరబు, భీకపరబు మరియు రోగపెనుపరబు అను పండుగలు వీరికి గలవు ఈ పండుగసమయములందు వీరు సంప్రదాయకముగా మామిడిపండ్లను, ఆనపగాయలను, చిరుధాన్యములను, తమదేవతలకు నైవేద్యముబెట్టి తర్వాత తినెదరు మతము నకు సంబంధించిన కార్యములందొక్కొక్క దానికి ఒక్కొక్క పూజారి ఉండును. దిసరి అను వీరి పురోహితుడు జరుగనున్న సంగతులను చెప్పును. ''పెజ్జిని'' గా అవివాహిత స్త్రీగాని. లేక విధివరాలుగాని వ్యవహరించుచూ, సామంతుల కర్మకాండలన్నింటిని చేయించును. ''త్రోంబ'' అను నతడు పండుగ సమయము లందు వాయిద్యము లను వాయించును. మహిని పూజారి చావుకు సంబందించిన కర్మకాండలన్నింటిని చేయించుసు. క్రిందటి శతాబ్దము వరకు వీరు మానవులనేతకరిపెనుకు బలియిచ్చు చుండెడివారు.

సామంతుల కులపంచాయితీయందు నలుగురు లేక అయిదుగురు సభ్యులుందురు. "హవంత" అను పెద్ద దీనికి అధ్యక్షుడుగా నుండును. ఇతని అధికారము వంశపారంపర్యముగా వచ్చుచున్నది. ఈ పంచాయతీ సభ్యుల నెంపిక చేయుదురు. దీని ముఖ్య కర్తవ్యము లేవనగా. భూమికి, వివాహమునకు, ఆస్తికి సంబంధించిన తగాయిదాలను విచారించుట. పరిష్కరించుట, తర్వాత సాంఘిక, యితర నిషేధముల నుల్లంఘించిన వారిని శిక్షించుట, ఈ పంచాయతీ తమ జాతి శ్రేయస్సును కాపాడుటకు, వారిమధ్య సమైక్యత పెంపొందించుటకు పాటు బడును.

వీరు ముఖ్యముగా వ్యవసాయముపై నాధారపడి యున్నారు. పోడు వ్యవసాయము జేయుటయందు వీరికెక్కువ ప్రతిభగలదు. వీరి మార్పుడు వ్యవసాయము వలననే దేశద్రిమ్మరులుగానున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలలో గల తూర్పుకనుమల మిట్టలయందీ పోడు వ్యవసాయ మును చేయుచున్నారు. వీరు రాగి, సామలు, కొర్రలు మొదలగు ... ధాన్యములను, అవిసెలు, ఆముదాలు, మొదలగు నూనెగింజలు, కం...లు మొదలగు పప్పుగింజలను పండించుచున్నారు. వేటాడుటలోను, చేపలను ...లు యందును, వీరు ప్రవీణత గలవారు, చేతిపనులందును, బుట్టలను నే...ట ...టం

దును, నూనె తీయుటందును నేర్పరులు ఆటవీశాఖవారి క్రిందను అడవి గుత్తదార్ల వద్దను కూలీలుగా కూడా వీరు పనిచేయు చున్నారు.

వీరి ముఖ్యాహారము రాగులు, సామలు, దగ్గరనుండు అడవులందు దొరకు వృక్షపు వేరులు, దుంపలు, అకులనుగూడ వీరు తినెదరు. అడవులందు విస్తారముగా దొరకు మామిడిపండ్లు పనసపండ్లు, అడ్డిపండ్లన్న వీరి కిష్టము, వాటి గింజలను కొట్టి పొడిచేసి, గంజికాచుకొనుట కుపయోగింతురు. వీరు పంది మాంసము, గొడ్డు మాంసములనే గాక పెంపుడు జంతువుల, అడవి జంతువుల మాంసమునుగూడ భుజింతురు. పుగాకును గాల్చుచూ, కార్యోటాకల్లును, సారాయిని త్రాగెదరు. భగతలు. నూకదొరలు, మన్నెదొరలు, కొండదొరలు, పొరజలు, ములియాలు, రెడ్డిదొరలు, కమ్మరులు. వీరు వండిన ఆహారమును స్వీకరించరు. ఎందుకనగా గొడ్డుమాంసము, పందిమాంసమును దిను సామంతులు తమకంటె సాంఘికముగా తక్కువవారని భావించెదరు.

ఖాండులు లేక సామంతులు ప్రధానముగా పోడు వ్యవసాయముపై ఆధారపడి, కొండలమధ్యన దట్టమైన అటవీప్రాంతములలో నివసించుచుండుట చేత వారు. శ్రీకాకుళం, విశాఖపట్టణంజిల్లా ప్రాంతయిలలోనున్న ఆదివాసి తెగలన్నింటికంటె, చాల పురాతనమైన వారుగాను, వెనుకబడిన వారుగాను పరిగణించబడు చున్నారు.

# కోటియా

| | | |
|---|---|---|
| తెగ | : | కోటియా |
| ఉప తెగలు | : | 1. బొడో కోటియా<br>2. సోనో కోటియా |
| అంతర తెగలు | : | 1. బొడి కోటియా<br>(ఎ) కోటియా-బెంస్తు<br>(బి) బర్తిక-కోటియా<br>(సి) బూరియా-కోటియా<br>(డి) సన్ దోనా-కోటియా<br>ii సోనో-కోటియా<br>(ఎ) హోర్వ పాయికో<br>(బి) పుటియా పాయికో<br>(సి) ముంజ పాయికో<br>(డి) సిద్దాంతి పాయికో |
| నివసించు ప్రదేశములు | : | (ఎ) విశాఖ మరియు శ్రీకాకుళం జిల్లా ప్రాంతములు. |
| పురుషులు | : | 5621. |
| స్త్రీలు | : | 5387. |
| మొత్తం జనాభా | : | 11,008 |

కోటియాలు ముఖ్యముగా విశాఖజిల్లా యందుగల అనుసూచిత ప్రదేశములలోనున్న అడవులలోను, అందలి కొండచరియలయందును నివశించు చున్నారు. 1961 జనాభా లెక్కల ప్రకారము కోటియాల మొత్తం జనాభా 11,008 లో 10,737 మంది విశాఖజిల్లాలోను మిగిలిన 231 మంది శ్రీకాకుళం జిల్లాయందును నివసించుచున్నట్లు తెలియు చున్నది. వీరు మొదట ఒరిస్సా రాష్ట్రమునందుగల కోటపాడి అనే ప్రదేశమునకు చెందినవారని తర్వాత యీ ప్రాంతములకు వలస వచ్చినారని కొన్ని ఆధారములు మూలంగా తెలియు చున్నవి. వీరు యీ ప్రాంతములందుగల భగతలు, మూక దొరలను తప్పించి

తదితర కొండజాతులుకంటె తాము మిన్నయని చెప్పుకొనెదరు. ఈజాతిలో కొందరు జంధ్యమును, తులిసిమాలలను ధరింతురు.

కోటియాజాతి ముందు రెండు ముఖ్య విభాగములుగా విభజింపబడి అందుండి మరికొన్ని చిన్నవిభాగములు ఉద్భవించెను ముఖ్యవిభాగములలో మొదటిదైన బొడొకోటియావారు రెండవ విభాగమైన హానోకోటియావారి కంటె మిన్నయని చెప్పుకొనెదరు.

కోటియ తెగనందలి ప్రతీవిభాగము యీక్రింద సూచింపబడిన రీతిగా ఆన్యవర్గ వివాహ ప్రాతిపదికపై ప్రకృతి నామములలో పెక్కు వర్గములుగా విభజించబడినది.

| | గోత్ర దైవము | ఆంగ్లమునందు సరియైన పదములు |
|---|---|---|
| 1. | కిల్లో | Tiger |
| 2 | కొంర | Sun |
| 3 | భల్లు | Bear |
| 4, | ఒంతలు తేక నాగు | Snake |
| 5. | పంగి | Kite |
| 6. | గొల్లోరి | Monkey |
| 7. | మత్య | Fish |
| 8. | గంబి | A beed of Bird |

వర్గదైవమునకు సంబంధించు జంతువులయందు వారికుండు పూజ్య భావము ꠰డలుచున్ననూ వానియందు వారిలో నమ్రత, గౌరవములను యిప్ప టికిని వారు చూపించుచున్నారు. సాధారణముగా పంగివర్గమువారు గ్రద్దలకు హాని చేయ్యరుకదా, వారు తిరుగు ప్రదేశమునందెచ్చట నయినా చచ్చినగ్రద్ద కన్పించినచో సగోత్రకుల శవముల నేవిధముగా ఖననము చేయుదురో అట్టి విధానముగనే వానినిగూడ ఖననము చేయుదురు. పెద్దపులిని వర్గదైవము గాగల వారు. తాము ఎదురైనను పెద్దపులిని తమను చంపదను నమ్మకముతో నుందురు. దైవముగా నెంచబడు జంతువునందు వీరికి గల నమ్మకము, భక్తి ఎంతయో చెప్పుకొనదగ్గవి.

అనాదినుంచి వచ్చుచున్న "దంగిడి బస" అను అవి వివాహిత యువ తుల వసతి గృహములింకను యీ తెగలనందు యిప్పటికిని కన్పడుచున్నవి.

దంగిరి అను పదము అవివాహిత యువతిని సంబోధించుటకు బస అనునది గృహమునకు చెందుచున్నది. ఇందు నిమిత్తమై ప్రత్యేకమైన యిళ్ళు వీరికి లేవు. తెగలోని పెండ్లికాని యువతులంతా ఒక పెద్దయింటి బాలిక గృహము నందు సాధారణముగా ప్రతీ సాయంకాలము సమావేశమై పండుగలకు అనువగు నృత్యములు చేయుచూ వానికి తగిన పాటలను సాధనము చేయుచుందురు. కొన్నికొన్ని సమయములందు పెండ్లికాని యువతీయువకు లందరు సమావేశమై రెండు జట్లుగా చీలి పాటలుపాడుచూ "కందకూన", "బాగేచెల్లి" అను ఆటల నాడుచుందురు. కందకూన ఆటయందు ఒక యువతిని మధ్యనఉంచి మిగిలిన యువతులంతా ఆమె చుట్టూచేరి కూర్చుందురు. ఆ సమయమున యువకు



డొకడు యీ గుంపునుండి ఆ బాలికను తీసుకొని పోవుటకు ప్రయత్నించును. యువతులంతా యువకుని ప్రయత్నము వమ్ముచేయుటకై సర్వ విధముల ప్రయ త్నింతురు. ఆయువకుడు గనుక ఆపిల్లను తీసుకొనిపోయిన ఎడల అతనిని అమిత సాహసిఅని ప్రశంసిస్తుగ. రెండవదైన 'బాగ్‌చెల్లి'' ఆటయందు యువతులంతా ఒకరినితినొకరు పట్టుకొని గొలుసుకట్టుగా వృత్తాకారములో నిలుచుందురు. ఒక యువతి యీ వృత్తాకారము మధ్యలో నుండును. ఈ బాలిక మొక పాత్ర దారిణి. యువకులనుంచి ఒకరు పులిపాత్ర వహించి యీ యువతి (మేకను) తీసుకొని పోవుటకై యీ వృత్తాకారమును ప్రవేశించుటకు ప్రయత్నించును. యువకుడు వృత్తాకారమును ప్రవేశించిన ఎడల యువతులందరును వాని బయ

టకు పోనివ్వకుండ ప్రయత్నించుదురు. బాలబాలికలీ విధమైన ఆటలాడుటవలన ఒకరినొకరు. తెలిసుకొని సన్నిహితులవుచు తను జీవిత భాగస్వాముల నెంచు కొందురు. ఇట్లే దంగిడబసలు కేవలం వినోద కాలక్షేపమునకాక యువతీ యువ కులు జీవిత భాగస్వాములను ఎంచుకొను స్థలములుగా కూడ యుపయోగించు చున్నవి.

ఈ కోటియా జాతివారు మిగిలిన కొండజాతివారివలనే నాలుగు విధ ములగా తమ జీవితభాగస్వాములను తెచ్చుకొందురు. సాధారణముగా వివాహ బందములన్నియు రక్తసంబంధపు బాంధవ్యములద్వారానే ఏర్పరచ బడును. మేనరికపు వివాహము లెక్కువగా వాడుకలోనున్నవి. సోదర సోదరిలలో సోదరునకు కొడుకు పుట్టినయెడల వాని సోదరి తనకుగాని పెండ్లికాని కూతు రున్నట్లయితే యీ పిల్లవానికి కనీసం ఏడేండ్లు వచ్చువరకైనను ఆమెకు వివా హము చేయకుండనూ చూచుకొని ఆంధ్రప్రదేశ్‌లోని మిగతా హైందవ కుల ములలో వాడుకలోనుండు పద్ధతి ప్రకారము సోదరుడు సోదరి కుమార్తెను పెండ్లిచేసుకొను నలవాటును వీరు చాల తప్పుగా పరిగణింతురు.

పూర్వపు రోజులలో కోటియాలలో పెండ్లికాని ఆడపిల్లలను దారి కాచి బంధించి తీసుకొనిపోయి పెండ్లి చేసుకొనిడి గికియనాబార్ లేక ట్రోళ్ళి ఆబార్ అనుపద్ధతి ఎంతయో ప్రముఖ్యత గాంచినది. మామూలుగా కన్యలందరు వారి సాంప్రదాయాల ప్రకారము అలంకారములు చేసుకొని వారపుసంతలకు వచ్చెదరు. పెండ్లి చేసుకొనగోరు యువకుడు తానెంచుకున్న యువతిని గురించి తన స్నేహితులకు చెప్పి వారి సహాయ మర్ధించును. తర్వాత యీ యువకుని తరపువారు ఆ యువతి నివసించు గ్రామపెద్దకు తమ నిర్ణయము తెలియజేసి వారపుసంత దినముగాని లేక ఆమె అటవియందు ఒంటరిగానున్న సమయమందు గాని నిర్భందించి యువకుని యింటికి తీసుకొని పోయెదరు. నిర్బందించబడిన ఏ యువతికూడా తన యిష్టమునకు వ్యతిరేకముగా వివాహము చేసికొనబడదు. అయిష్టత ప్రకటించిన యువతిని నిర్భందించినందులకుగాను రూ. 12/– జరి మానా విధించబడి, అందు సగము పిల్ల తల్లిదండ్రులకు నష్టపరిహారముగను మిగిలిన సగము జాతికిని చెల్లింప చేయుదురు.


ఒకరినొకరు ప్రేమించి పారిపోయి పెండ్లి చేసుకొను "ఉదలియ జిబార్'' అను పద్ధతికూడ కోటియలలో జీవితభాగగ్వాములను సంపాదించు పద్ధతిలో ముఖ్యమైన వానియందొకటి.

ఈ పద్ధతి ప్రకారము యువకుడు తన నిర్ణయమును ఆ పిల్లకు వారపు సంత దినమునగాని లేక సాంఘిక కార్యకలాపాలయందుగాని తెలియజేయును. ఆ యువతి పెండ్లి కంగీకరించిన ఎడల ముందుగా ఒకరికొకరు బహుమతుల నిచ్చు కొనుచు "గోతుబందరు" అనెడి స్నేహబంధమును చేసుకొందురు. వీరు తమ నిర్ణ యములను తల్లిదండ్రులకు తెలియజేయుదురు. వీరి తల్లిదండ్రులు గనుక అంగీక రించని యెడల వీరిద్దరు దూరప్రాంతములకు పారిపోయి, తమ తల్లిదండ్రుల కోపము తగ్గిన తర్వాత తిరిగి గ్రామమునకు వచ్చెదరు.

పెండ్లికొరకై పిల్ల తండ్రియింట కొంత కాలము జీతములేకుండ పనిచేయు పద్ధతి ఒక్క కోటియాలలోనేకాక ఆంధ్రప్రదేశ్‌లోని అనుసూచి ప్రదేశములనందుగల అన్ని కొండజాతులయందును గలదు. ఈ పద్ధతిలో వి హాము గోరు యువకుడు పెండ్లికి ముందు అత్తమామలకు ఇచ్చు కట్నరుసు లేనియెడల వారియింటియందు రెండుమూడు సంవత్సరములు ఏ జీతములేక సేవచేయును. అనుకున్న ప్రకారము కాలపరిమితి దాటిన తర్వాత పిల్లతండ్రి యీయువకునకు పిల్లనిచ్చి తన సొంయింటియందు వివాహము జరిపించు వివాహమైన తర్వాత పెండ్లి కుమార్డు తన భార్యతో స్వగ్రామమునకు తిరిగి తన యింటియందు నివసించును.

కొటియా జాతియందుగల ఐశ్వర్యవంతులు తమ వివాహ కార లను సంప్రదింపులద్వారా కావించుకొంటారు సాధారణముగా యీ సం పులు పిల్లవాని తల్లిదండ్రులచే మొదట ప్రారంభించబడును. తమ సంప్ర లంగీకరింపబడిన ఎడల పిల్లవాని తల్లిదండ్రులతో కలసి మద్యము సేవిం ఇది జరిగిన కొన్నాళ్ళకు పిల్లవాని తల్లిదండ్రులు, పిల్లకియవలసిన కట (వోలి) లేక ఒక చీర, మిఠాయిలు, ఒక మేక, యిరువదిశేర్ల బియ్య ఆమె తల్లిదండ్రుల కందజేయుదురు. నిర్ణయించబడిన ముహూర్తదినవ పిల్ల, ఆమె తల్లిదండ్రులు ఆ దినము పిల్లవాని యింటికి తరలివచ్చెదరు. హాము వారియొక్క పురోహితునిచే పిల్లవాని యింటియందు జరుప బంధువులు, స్నేహితులు, తదితర జాతులవారు యీ వివాహములో ప దిమిశా నృత్యము, యింక అనేక రకములైన వేడుకలను చేసి ఆనంద మరుచటిరోజున తమ యింట భోజనము చేయని యితర తెగలవారికి కుమార్డు, బియ్యము, మేకలను యిచ్చి వారి విందునకేర్పాట్లు సంతృప్తి చేయును.

కోటియా లందు చనిపోయినవాని భార్యను వాని సోదరుడు పెండ్లి చేసుకొను పద్ధతికూడ వివాహపద్ధతులలో నొకటిగా నెంచబడుచున్నది, వీరి యందు, పరపురష సంభంధము కలిగిన స్త్రీకిగాని, లేక వలచినవానితో లేచి పోయిన వివాహిత స్త్రీకిగాని విడాకులనిచ్చు పద్ధతిగలదు. ఇటువంటి నేరములు జరిగినప్పుడు యిందుకు సంబధించి పురుషుడు ఆ స్త్రీ యొక్క చర్యకు కొంత



నష్టపరిహారమును ముట్టజెప్పవలెను. తర్వాత అతను ఆమెతో యధేచ్చగా సంచరించవచ్చును. ఇది జరిగిన తర్వాత ఆ స్త్రీ మొదటిభర్త, యీ రెండవవాడు కలసి సహపంక్తిన భుజించి వారిద్దరు యికముందు సోదరులుగా మెలగెదమని ప్రకటించుకొంటారు, ఈ పద్ధతిని కొటియాలు "బై మిసాయిబార్" అని పిలిచెదరు కోటియాలలో నెవరైన తమకన్న తక్కువ జాతివారిని పెండ్లి చేసి

కొనిన యెడల జాతివారందరు కలసి యీ పని చేసినవాని కుటుంబమును వెలి వేయుదురు. కులతప్పు చెల్లించినసిమ్మట కుటుంబసభ్యులందరిని నాలుకలపై బంగారముతో వాతపెట్టి వారిని శుభ్రపరచి తిరిగి కులమునందు చేర్చుకొందురు.

వీరు స్వతహాగా మంచి వ్యవసాయదారులై యుండి కూడా చాలి నంత భూమి దొరకనందున కాలపరిమితి ననుసరించి ఒకచోటనుండి యింకొక చోటకు వీరు వ్యవసాయ రంగాలను మార్పు చేసుకొని జీవించుచున్నారు. విశాఖజిల్లాలోని అరకు సమితి ప్రాంతములోని వారు కాబేజి, బంగాళాదుంప, బటానీలు మొదలైన కూరగాయలేగాక ఎక్కువ దిగుబడినిచ్చు వరిని కూడా సాగుచేయుచున్నారు. ఇప్పుడిప్పుడే వీరు మార్పిడి పద్ధతి వ్యవసాయమునుంచి మామూలు పద్ధతిలో ఒకే స్థలములో సేద్యము చేయుట మొదలుపెట్టినారు అటవీశాఖవారు, వ్యవసాయశాఖవారు, వరి భూములను సారవంతము చేయుట కును, అందలి సారము వృథా పోనివ్వకుండా ఎన్నియో భూసార రక్షిత కల్ప. నలను ప్రవేశపెట్టి వీరికెంతయో తోడ్పడుచున్నారు. వీరిలో చాలమంది డి. బి. కె, రైలు మార్గపు పనియందు ఉపాధిని సంపాదించుకొని బ్రతుకు చున్నారు.

కడుపేదవారైన యీ కోటియాలకు చెప్పుకోదగ్గ అస్థిఅంటూ ఏమీ లేదు, వీరి ఆస్థి అనగా వ్యవసాయమునకు పనికివచ్చు కొద్దిపాటి భూమి, ఉండు టకై నిర్మించుకున్న తాటియాకుల గుడిసె, ఇంకా వీరికి నిత్య జీవితంలో పనికి వచ్చెడి కొద్దిపాటి పనిముట్లు వ్యవసాయ క్షేత్రములపైగల హక్కులను గురించి భూమిగలవారిని గౌరవింతురు. లేని మార్పిడి వ్యవసాయమునకుపయోగించు భూమి ప్రభుత్వమువారిదని, దానిని, ఆయాసమయములలో ఎవరైతే ఉపయో గింతురో వారే దానికి హక్కుదార్లని వీరి నమ్మకము కుటుంబమునకు చెందిన యావదాస్థియు, యింటి పెద్దకు చెందియుండును, చనిపోయిన వాని ఆస్థి వాని కుమాళ్ళకును, వారు లేనిఎడల, అతని సోదరులకును, చెందును. కొడుకులు గాని, సోదరులుగాని యీ ఆస్థిని అందరూ సమానముగా పంచుకొనెదరు. కుటుంబపెద్దయే గనుక ఆస్దిని పంపకము చేసినఎడల. తనకుగాను ఒక భాగము నుంచుకొని, చిన్న కొడుకుతో తన స్వగృహములో నివసించును. మిగిలిన కుమార్లు తమకుగాను వేరుగా యిళ్ళను నిర్మించుకొనుట ఆచారమైనది. కాని భూమిని సాగుచేయుటలో అందరు పాల్గొని, పండిన పంటను తామంతయు సమానముగా పంచుకొనెదరు, చనిపోయిన భర్త ఆస్థిపై స్త్రీకి ఎట్టి హక్కు లను వీరంగీకరించరు. ఆమెను ఆమె కుమార్లుగాని, వారులేనియెడల భర్త

తమ్ములుగాని పోషింతురు. వీరిలో ఎవరైనను ఆమెను పెండ్లి చేసుకొనుట కంగీకరించిన ఎడల, అప్పుడామెకు భర్త ఆస్థినందుభాగము లభించును. ఇప్పుడైనను ఆమెకా ఆస్థియంటూ పూర్తి హక్కులు లభించవు. ఆమె బ్రతికున్నంత కాలమూ ఆస్థిపై వచ్చు ఆదాయము ననుభవించవచ్చును. ఆమె గనుక పునర్వివాహము చేసుకొనినఎడల, యీ ఆస్థి తిరిగి ఆమె భర్త సోదరులకు చెందును.

"బారోబాయి" అనెడి వీరి పంచాయితి యందు 12 మంది సభ్యులుందురు. అసలు యీ పిలుకూడా 12మంది సోదరులని సూచించును. అందు చేతనే వీరు వారైననూ అందరు సోదరులవలే కలసిపోయి, వచ్చిన అభియోగములను న్యాయముగ విచారించి సరియైన తీర్పు నిచ్చెదరు గ్రామములోని కోటియాజాతి పెద్దలందరుకలిసి యీ 12 మందిని ఎన్నిక చేసెదరు. గ్రామపెద్ద నాయిలు గనుక వీరి జాతికి చెందినయెడల, అమెనీ యీ పంచాయితికి కూడ పెద్దగా వ్యవహరించును–. జాతికి సంబంధించిన అన్ని అభియోగములు యీ పెద్దలు సంఘముచే విచారించబడి సరిచేయబడును. నిర్బంద వివాహములు, విడాకులు, రంకు తనము, దొంగతనము, మరియు కుటుంబ వ్యవహారములు తగువులు మొదలైనవి యీ పంచాయితి విచారించి, తీర్పులనిచ్చును. బారోబాయి విచారణ జరిపి తీర్పు ప్రకారము కేవలం జరిమానాలు మాత్రమె విధించి న్యాయము చేయుటకు ప్రయత్నించును. నేరస్థులందరును యీ బారోబాయి పంచాయితి జరుపు నేరపరిశోధన పరీక్షల అన్నింటి యందు పాల్గొని తమ మంచి చెడ్డలను ఋజువు చేసుకొనవలెను. ఎవరైన దొంగతనము చేసినట్లయిన, పంచాయితి వానికి గ్రామ నౌకరైన చల్లానిద్వారా కబురంపి రప్పింతురు. మరగగాచిన నూనెను, యీ దొంగతనము చేసినట్లు నేరారోపణ చేయబడిన వాని దోసిట పోయుదురు, దీనివలన వాని చేతులుకనుక కాలిన ఎడల వాడు దొంగతనము చేసినట్లు నిర్ధారణలు చేయబడును. కాని యిప్పుడిప్పుడే పద్దతికి చాలవలకు స్వస్తి చెప్పుచున్నారు,

ప్రతి సంవత్సరము చైత్రపురబ్, పొడుపూజ అమ్మి సునువ, నంది పొరబు మొదలైన పండుగలనీ కోటియా లెంతో వేడుకలతో చేసికొందురు. చైత్ర పురబు అనెడి యీపండుగ చైత్రమాసములో అనగా మార్చి-ఏప్రెల్ నెలలో వచ్చును. ఈ పండుగ దినమున వీరు తమకున్న వ్యవసాయ పనిముట్లు, వేట పరికరములను శుభ్రపరచి, ఒక కోడిని బలిచేసి దాని రక్తమును. యీ పరికరములపైనను, చల్లెదరు. ఆరోజు సాయంకాలము గ్రామపెద్ద యింటివద్దనుండి రకరకములైన విత్తనములను తెచ్చి ఊరిమధ్యనున్న స్థలమునందుంచెదరు,

గ్రామపెద్ద (నాయులు) ఒక దరి కోడిని యీ విత్తనములకు ఉపాహారముచేసి బలిచేసి దాని రక్తమునీ విత్తనములందు కలుపును. ఈ విధముగా తయారు చేయబడి మంత్రోక్తమైన విత్తనములనీ గ్రామపెద్ద ఒక ఎత్తయిన ప్రదేశము నుండి గ్రామస్తులపైన విసురును. ప్రతివారు తమపై ఉత్తరీయమును పట్టి దొరికినన్ని గింజలను సమకూర్చుకొని యిండ్లకుపోయి తాము ఆ సంవత్సరము విత్తులకై ఉంచుకున్న విత్తనములందివి కలపి దాచి వానలు మొదలైన వెంటనే తమ భూములలో చల్లెదరు. ఇది జరిగిన మరుచటి రోజున కోటియాలలోని పురుషులందరు వేటకు పోయెదరు ఆడువారు గడకర్రలతోచేసిన ఉయ్యాలలో ఊగుచూ ప్రేమపాటలు, లైంగిక పాటలు పాడుచూ ఆనందింతురు. బాలురు అవిటివారుతప్ప ఏపురుషుని ఇళ్ళయందుండుటకి స్త్రీలు అంగీకరించరు. బయట ఊరివారువులుకూడా మరికొంత డబ్బు ముట్టచెప్పకుండా యీ గ్రామద్వారా పోవుటకూడా వీరులంగీకరించరు. వేటాడబోయిన వారందరు తమతో ఆహారము నకు కావలసిన సరుకులన్నింటిని తీసుకొనిపోయి అటవియందు వంట చేసి కొందురు. కొన్నికొన్ని సమయములలో వారు ఏదైన పెద్ద మృగమునకై కొద్ది రోజులుకూడ అడవియందు మకాము చేయుటగలదు. వీరుగనుక ఏ మృగ మును పట్టిగాని, కొట్టిగాని తేలేని ఎడల, ఆడువారందరు వీరిని పిరికిపందలుగన ఆడంగివాళ్ళుగనుచూచి ఎంతయో అవమానింతురు ఇట్ల అవమానము పొంది వారు తిరిగి అడవికిపోయి ప్రయత్నించి, ఏదోఒక మృగమును పట్టి ఎంతో ఘ ముగా గ్రామమునకు తెచ్చెదరు. తర్వాత వీరు తమ నవమానించిన స్త్రీల మాటలతో పరుష వాక్యములతో కించపరిచెదరు. వేటనుంచి తేబడిన మృగ యొక్క మాంసము గ్రామీను లందరికి పంచబడును. ఈ జంతువును చం వానికి మాత్రము వానికోరిక ప్రకారము మాంస ఖండము లీయబడును. అరి సాయంకాలము వీరందరుచేరి దిమిసా నృత్యముచేసి ఆనందింతురు. ఈ విధము యీపండుగ ఒక నెలరోజులు ఎంతోఘనమైన వేడుకలతోజరుగును.

వైశాఖ మాసమునందు (మే నెలలో) వీరు బొడదేవత గౌరవా బొడ పూజ చేయుదురు, ఒక నల్ల మేకను, ఒక దున్నపోతును. యీ దేవ బలిచేయుదురు. ఈ జంతువుల రక్తము నొక కుండయందు పట్టి ఈ దేవత యందుంచి గ్రామస్థులు వారి వారి యిండ్లకు తిరిగి వచ్చెదరు. బొడ్డదేవత, ఎ రూపముతో వచ్చి ఈ రక్తమును త్రాగునని వీరి నమ్మిక. ఈ ఆచార లైన వెంటనే గ్రామపెద్దగాని, లేక వ్యవసాయములో మంచి పేరుగా గ్రామస్థులుకాని విత్తులను నాటును. గ్రామపెద్ద విత్తులు నాటకుండా గ్రా

లెవ్వరూ ముందుగా విత్తులను నాటకూడదు. అట్లు చేసిన వారిని తగిన విధముగా శిక్షించెదరు. ఏ కారణము చేతనైనను సకాలములో వానలు కురియనిచో వీరు "పనిపొరబు" అను ఆచార కర్మను వానదేవుని సంతృప్తికై చేయుదురు. దీని కొరకై గ్రామస్థులందరూ చందాలువేసి ఒక నల్ల మేకను, నల్ల ఆవును కొనెదరు గ్రామ పూజారి గ్రామస్థులందరినుండి బియ్యమును సేకరించును. తర్వాత గ్రామం వెలుపల ఒక పందిరను ఏర్పాటుచేసి దాని క్రింద ఈ నల్ల మేకను, నల్ల ఆవును వానదేవునకు బలిచేయుదురు, పూజారి అన్నమువండి, చంపబడిన జంతువులనుండి వాటి కాలేయములను తీసి, మేక కాలేయము, భగితలు కొటియాలుకిచ్చి, ఆవునుండి తీసినది కొండదొరలకు, వాల్మికులకు పొరజలికిచ్చును.

అమ్మి ప్రవయను మామిడికొట్టి యను ఆచార కర్మను కూడ వైశాఖ మాసములోనే గ్రామములోని అన్నియిండ్లవారు జరుపుకుందురు. ప్రతి యింటియందు కుటుంబ పెద్దయే పూజారిగా వ్యవహరించును. దీనిని మాత్రము మామిడి తోటనుండి కాయ పండ్లనుతెచ్చి ఒక కోడిని చంపి వీనితో కలిపి కూర చేయుదురు. దీనినివారి పూర్వీకులకు ఉపాహారము చేసి బుజించెదరు. ఈ ఆచారకర్మ చేసిన తర్వాతనే వీరు మామిడి పండ్లను తినుట ప్రారంభింతురు. మాఘమాసంలో నందిదేవతనుపాసించుచూ పండుగ చేయుదురు. గ్రామ పూజారి నంది దేవత గుడినుంచి కొద్దిగా మట్టిని తెచ్చి నంది విగ్రహమును తయారుచేసి బొడిపిండి రొట్టెను చేసి దానిపై ఈ నంది విగ్రహమునుంచి యింటింటికి ఊరేగింపుతోను డప్పులను మోగించుతూ భాకాలూదుతూ తెచ్చెదరు. ప్రతి కుటుంబము నందిని పూజించి తమ శక్తికొలది కానుకలిచ్చెదరు. ఈ విధముగా పండుగలు రెండు రోజులు జరిపి ఈ నంది విగ్రహమును నంది గుడికి తీసుకొనిపోయి, గ్రామస్తులిచ్చిన కానుకలతోపాటు అందుంచెదరు. ఈ ఆచార కర్మ జరిపిన తర్వాతనే ఏగ్రామస్తుడైనను గడ్డి కోయుట కొండ చీపురులను కట్టుట మొదలగు పనులను మొదలుపెట్టును.

# కులియా

| | | |
|---|---|---|
| తెగ | : | కులియా. |
| పర్యాయ పదములు | : | ములియా |
| నివసించు ప్రదేశములు | : | విశాఖపట్నంజిల్లా |
| పురుషులు | : | 40 |
| స్త్రీలు | : | 45 |
| జనాభా | : | 85 |

ఈ కులియాలువిశాఖపట్నం జిల్లా అను సూచిత ప్రదేశములందు ని సించు ఆదిమవాసులు. ఈ జిల్లాలోని అరకులోయ, పాడేరు, పెదచాయల మరియు ముంచింగపుట్టు బ్లాకులలో దట్టమైన అరణ్యప్రాంతములు వీరిస్థిరనివ సస్థానములు. వీరు తమకు తాము ప్రత్యేక గ్రామములు నేర్పరుచుకొని, తె యితర ఆదివాసులతోపాటు మిశ్రమ గ్రామములందు నివసించుచుందురు.

కులియాలు శారీరక లక్షణములందు సామంతులు, కొండదొరల గదబల కంటే వేలుగానుండి పొడవైన ముఖములు, సన్నని ముక్కులతో బక్కపలుచగ నుందురు. రుద్రాక్షమాలలను కంఠములను ధరింతురు. ఇం యందు ఒరియా మాట్లాడు కొనుచున్ననూ, వారికి తెలుగు బాగావచ్చు వీరు విద్యలో చాలవెనుకబడియున్నారు.

వ్యవసాయము, గాజులు, పూసలు, మురుగులు అమ్ముట వీరికిము వృత్తులు. ఖాతాదార్లకు గాజులు తొడుగుటలో మరియు స్త్రీ పురుషు మంచి నేర్పుగలదు. వీరి కుటుంబములలో పెద్దవారెవరైననూ, గాజు మురుగులును వారపు సంతలకు తీసుకొనిపోయి అమ్మెదరు. కాని అం నాగలి వ్యవసాయము, పోడువ్యవసాయము రెంటియందు మంచినేర్పును యున్నారు. వీరిలో కొంతమంది చిన్నతరహా అటవిసంపదను సేకరించి వా సంతలలో నమ్మి డబ్బుసంపాదించెదరు. మిగతా ఆదిమ జాతులవలె ఆర్దికముగా చాలవెనుకబడియుండి చాలతక్కువ సంపాదనతో పూరిళ్ళలో సించుచున్నారు.

ఈ మురియా సమాజము అన్యజాతి వివాహప్రాతిపదికపై పెక్కు వర్గములుగా విభజించబడియున్నది. వీనిలో ముఖ్య వర్గములేవన. 1. సాతిలేక నాగుల(పాము). 2. సురజో (సూర్యుడు). 3. మత్స్య(చేప). 4. కిల్లో (పులి). 5. హనుమాన్ లేక గొల్లెర(కోతి). 6. పంగి(గ్రద్ద). ఒకేవర్గములోని వారి మధ్య వివాహము నిషిద్ధము. ఈ జాతులలో "నేస్తము" అను స్నేహ బంధము గలదు. ఈ పద్ధతిననుసరించి ఒకవర్గములోని వారింకొక వర్గము వారితో శాశ్వత స్నేహబంధమేర్పరుచుకొనవచ్చును. ఉదాహరణకు నాగ వర్గములో ఒకరు తన వివాహ కాలమందు, సరుజు వర్గములోని వానితో స్నేహబంధము నేర్పరుచుకొన వచ్చును. ఈ నేస్తమను స్నేహబంధము జీవిత కాలమంతయు నుండి ఒకరికొకరు అన్ని ముఖ్యవిషయములలోను, ఆర్ధికవ్యవ హారములలోను సాయపడుచుందురు. నేస్తములోనున్న వారి బిడ్డలమధ్య వివాహములు మాతృదోషముగా నెంచి నిషేదించబడినవి. గోత్ బంద్ బార్ అను సంప్రదాయ పూర్వక స్నేహము గూడ వీరియందు గలదు. ఈ నేస్తము, గోత్ బంద్ బార్ అనునవి, అంతర్వర్గ సమయిక్యతను పెంపొందించుటకు రూపొం దించబడియుండును.

మూలియాలలో సమిష్టి కుటుంబములు, వ్యష్టి కుటుంబములను రెండు రకములు గలవు. కాని చిన్న కుటుంబములే ఎక్కువగా నున్నవి. కుటుంబమునకు వయోధికుడైన పురుషుడు పెద్దగా నుండును. పురుషునకు నివాస స్థానము తండ్రి యిల్లయియుండి, ఆస్తిపిత్ర వంశ పారంపరముగా సంక్రమించును. పితృపత్రుక కుటుంబమైనను స్త్రీని నౌకరుగా వీరెన్నడును చూడరు ముఖ్యమైన అన్ని కుటుంబ వ్యవహారములందు స్త్రీలను సంప్రదించి వారి అభిప్రాయములను గౌరవించెదరు.భార్యాభర్తలిరువురును సంసార పోషణకై వారి, వారికి తగిన రీతిని పాటుపడుదురు. కుటుంబ వ్యవహారములలో, తల్లి దండ్రులకు, పిల్లలు గూడ, పశువులను కాచి, చిన్న పిల్లల నాడించుచూ సహాయపడెదరు.

వీరిలో ఏకవర్గీయుల మధ్య వివాహము నిషేదము. మేనరికపు వివాహము లనిన వీరి కెక్కువ యిష్టము. సంప్రదింపులపై జరుగు వివాహాలే ఎక్కువగా జరుగుచున్ననూ, ఎత్తుకొనిపోయి పెండ్లి జేసుకొనుట, లేచిపోయి వివాహము జేసికొనుట, గూడ వీరియందు గలవు. బాల్య వివాహములందు. వయస్సు వచ్చినవారి వివాహములే ఎక్కువ. బహు భార్యత్వమున్ననూ, ఏక పత్నీవిధానమే ఎక్కువగా వీరి యందమములోనున్నది.భార్యాభర్తలలో ఒకరిపైన

నౌకరికి విశ్వాసము లేనిఎడలను, పిల్లలు లేనికారణముగాను, పొత్తు కుదర కున్ననూ, వీరు విడాకులు పుచ్చుకొందురు. విధివా పునర్వివాహములు గలవు. చనిపోయిన సోదరుని భార్యను పెండ్లి యాడుట, భార్య సోదరిని వివాహము చేసుకొనుటయును రెండు పద్ధతులును అనుమతించబడినవి. ఒరియా బ్రాహ్మణుడు గాని, భగిత పూజారిగాని వీరి వివాహమును జరిపించును. వరుడు, వధువు తల్లిదండ్రులకు బియ్యము, పప్పు, సారాయి, క్రొత్తబట్టలు, మరియు కొంత రొక్కమును కన్యాశుల్కము క్రింద నిచ్చుకొనవలెను. సంప్రదింపులపై జరిగిన వివాహముగాక, మరియే యితర వివాహమునకైనను, వరుడు కులపంచాయితి విధించిన జరిమానాను చెల్లించవలెను. ఇందులో కొంత భాగమును యీ పంచాయితీ శిక్షాపూర్వకమైన విందున కుపయోగించి, మిగిలినది వధువు తల్లిదండ్రులకు కన్యాశుల్కముగానిచ్చి వేయుదురు.

వీరు జీవన క్రమమున కనుసరించు కర్మలన్నియు, మిగిలిన ఆది వాసులకంటె వేరుగా నుండవు. మూలియాల జీవితము కర్మకాండలతోను, కార్యములతోనూ నిండియున్నది. శిశువు జన్మించిన అయిదవ రోజునగాని ఆ తర్వాతగాని "గెద్దెయుత్తాయిచారు" అనుశుద్ధికర్మ జరిపించువరకు తల్లియింట ప్రవేసించరాదు. ఆడపిల్లలు పెద్దమనుషులైన నాలుగు దినములు వేరుగనుంచి ఐయిదవ రోజునశుద్ధి స్నానము చేయించెదరు. చనిపోయినవారిని దహన పరుచుట. పాతిపెట్టుట అను రెండు పద్ధతులును వీరియందు గలవు. వివాహిత డైన పురుషుడు చనిపోయిన ఎడల ఆయన భార్య చేతిగాజులను, పూసలను ఒక ముసలి స్త్రీ పూరివెలుపల బ్రద్దలు గొట్టును. మూడవరోజున "టల్డిపితసిబార్" అనుకార్యము జరుగును. చనిపోయిన వాని వర్గములోని పురుషులందరు తలలు గొరిగించుకుని శుద్ధి స్నానము చేయుదురు. బంధువులకు మాంసముతో విందుపెట్టుదురు. పదవరోజున "దొడొకొబార్" అను కార్యమును జరిపెదరు. ఒక నల్లకోడిని శ్మశానమునందు బలిచేసి దానిని, అన్నమును అచ్చట వండెదరు. ఈ అన్నమును కోడి కూరను శ్మశానమునకు పోవు దారిలో పెట్టెదరు. ఎం కనగా చచ్చిపోయినవారు కాకి రూపమునగాని, కుక్కవలెగానివచ్చి య ఆహారమును తినునని వీరి నమ్మకము. ఇంటివద్ద బంధువులందరకు సారాయి విందు చెసెదరు. మూలియాల దేవతాగణములో సింహాచలపు అప్పల నరసిం స్వామి, పూరి జగన్నాధస్వామిగూడ గలరు. విశాఖజిల్లాలోని ఆదివాసు చేయు పండుగలన్నింటియందును వీరు పాల్గొనెదరు, కాని "దుంచి" పూజ మాత్రము వీరు చేయరు. క్రొతపదాటిని అన్ని సంధర్భములలోను "కొ

అను పండుగను చేసెదరు. కొర్రసామ కొత్త (చిరుధాన్యము లకొత్త), మెట్ట ధాన్యములకొత్త, చిక్కుడుకొత్త మామిడికొత్తమున్నగు పండుగలను వీరు చేయుదురు. వేరు, వేరు మాసములందు వేరు వేరు పండుగలను, నిషాన్, భైరవ, పెద్ద దేముడు. భీమ, జంకిరి, గంగదేవుడు, నందిదేవుడు, నూకమ్మ దేవతలకు జరిపెదరు. ఇటకల పండుగ అను సంప్రదాయక వేటతోగాని, చైత్రిపురబు అను ఉత్సవముతోగాని యీ పండుగలను జరుపుకొనుట మొదలు పెట్టెదరు. ఇవి ప్రకాక దశరా, దీపావళి, సంక్రాంతి పండుగలనుగూడ చేసెదరు. కాని యివి వీరికంత ముఖ్యమైనవిగావు. ఇతర ఆది వాసులవలె వీరు మాంసాహారులేగాని హీనమనియు, పాపమనియు, వీరు గొడ్డు మాంసమునుదినరు. చుట్టూవుండు అడవియందు దొరకు వృక్షపు వ్రేళ్ళు, దుంపలు, పండ్లను దినెదరు. వీరి ముఖ్యాహారము చోళ్ళు (రాగులు), మామిడిటెంకలను పొడిచేసి దానితో గంజి కాచి త్రాగెదరు. వీరు సారాయి త్రాగుట కలవాటు పడినవారు. జీలుగుకల్లు అనిన వీరికి చాల యిష్టము.

ములియాల సామాజిక పద్ధతులను, వృత్తి వ్యవహారములను, పరికించుటకువారికొక కుల పంచాయితీ ఉన్నది. ఈ కులపంచాయితీ యొక్క నిర్ణయము అంతిమమై తిరుగు లేనిదిగా నుండును. కొన్ని విషయములను బారోభాయి అను సంప్రదాయక గ్రామ పంచాయితికిగూడ నెరుకపరచి పరిష్కరింపచేసికొందురు.

# గదబ

| | | |
|---|---|---|
| తెగ | : | గదబ |
| ఉపతెగలు | : | 1. బోడో లేక గుతుబు |
| | | 2. కాతేర లేక కొతర లేక ఒల్లారు |
| | | 3. పరంగి లేక కల్లోయి |
| | | 4. కాపు |
| నివసించు ప్రదేశములు | : | 1. విశాఖపట్టణం జిల్లా |
| | | 2. శ్రీకాకుళం జిల్లా |
| పురుషులు | : | 10,953 |
| స్త్రీలు | : | 10,887 |
| మొత్తం జనాభా | : | 21 840 |

ఈ గదబ తెగ 21,840 జనాభాను గలిగి ఆంధ్రప్రదేశ్‌లోని అతి పురాతన ఆదిమజాతులలో నొకటిగా నెంచబడుచున్నది. వీరెక్కువగా శ్రీకా కుళం జిల్లాలోని సాలూరు, పార్వతీపురం తాలూకాలలోనూ, విశాఖపట్నం జిల్లా లోని పాడేరు, చింతలపల్లి, తాలూకాలలోను నివసించుచున్నారు. ఈ గదబ లందు మూడు ముఖ్య ఉపతెగలు గలవు. అవి 1. బోడు లేక గుతుబు. 2. కాతేర లేక బల్లారు, 3. పరంగి లేక కల్లోయి. కాపు గదబల తెగ కేమియు ప్రాముఖ్యత లేదు. ఎందుకనగా ఈ పేరును, బయట ప్రాంతములందు నివసిం చుచూ, వ్యవసాయము చేయు గదబలందరునూ ఉపయోగించుచున్నారు వీరి యందు గుతుబు కతేరి విభాగములవారు, ఒకరితో నొకరు వివాహసంబంధము లను గలిగియున్నారు. గాని ఈ రెండు విభాగములు, మూడవ భాగమైన పరంగి గదబలతో నెట్టి సంబంధ బాంధవ్యములు కలిగియుండుటలేదు

ఈ ఆదిమజాతిని "గదబ" అను పేరుతో పిలుచుట ఎందువలన గలి నదో యింతవరకు స్పష్టముగా తెలియలేదు. శ్రీ బి సి మజూమ్‌దారు, శ్రీ ఎ యం. సోమసుందరంగార్లు, ఈ గదబలు మొదట గోదావరి ప్రాంతమున నివసి నాచి రనియూ అందుచేత, ఆ నదిపేరు వచ్చియుండవచ్చునని అనుచున్నారు కా డాక్టరు అయ్యప్పనుగారు, యీసిద్ధాంతమున కొప్పుకొనగ గదబ వారెన్నడు

గోదావరి ప్రాంతమున నివసించలేదని చెప్పుచున్నారు. ఆయన. తమిళం ద"కడు" అను పదము చెవిని సూచించునుగాన యీ గదబ జాతిస్త్రీలు, పెద్దవైన చెవిపోగులు వేసుకొనుటచే "కడవ" లనబడి, కాలమార్పున గదబలైనారను అభిప్రాయమును వ్యక్తము చేసినారు. ఇంకను ఆయన, చలన సంబంధపు అర్థము నిచ్చు సంస్కృత పదమైన "గత్స్వరనుండి ఉత్పన్నమైనది అని సూచించినారు ఎందుచేతననగా ఈ "గత్స్వర" అను పదము ఒరియా భాషనందు "గాత్వర" (చలనము)గా నుండి, ఈ గదబల యొక్క వంశవృత్తియైన రాజుల యొక్కయు, దేవుళ్ళ యొక్కయు, పల్లకిలను యేయుటను సూచించుచూ, కాలక్రమమున "గదబ"గా మారియుండవచ్చునని వీరు అభిప్రాయమును వెలుబుచ్చినారు "కడవడ" అను సంస్కృత పదమునుండి ఈ "గదబ" అను మాట వచ్చియుండ వచ్చుననియు, "కడవడ" అనగా అస్పష్టముగా మాట్లాడుట అనియు కొందరు అభిప్రాయపడినారు. ఈ గదబ భాష మిగిలిన ఆదిమ జాతుల భాషకంటె అస్పష్టముగా నుండి పలుకునప్పుడు విని వినబడకుండునట్లుండును.

వీరు మధ్య ద్రావిడ భాషావారనియు, ముండా భాషా వర్గమునించి వెలువడిన రెండు ప్రత్యేక వర్గములలోగా ఉన్నారు. కాతేరి గదబలు మొదటి వర్గమునకును, గుతుబు, పరంగి గదబలు రెండవ వర్గమునకు చెందిన వారైయున్నారు.

గదబల శారీరకపు లక్షణములు, ప్రోటో అస్ట్రొలాయిడ్ జాతికి చెందినవిగా కన్పించును. వీరి కేశములు వంకరనను, వుంగరములు చుట్టుకొనియు, యుండును. వీరు ఎత్తైన నుదురు గలిగి, మూసికొని ఉన్న నాసికములతో, బాగుగా పెరిగి బయటకు వచ్చు పెదవులను గలిగి యుందురు. ఈ గదబలు మధ్యరకపు ఎత్తు, నల్లటి శరీర ఛాయను గలిగియున్నారు.

గదబలలో పురుషులు, ఆర్ధిక పరిస్థితులను బట్టి, గోచీలను, దోవతులను, ధరించుచూ, బనిఎనులను గాని, చొక్కాలుగాని వేసుకొందురు. వీరిస్త్రీల సంప్రదాయపు దుస్తులు ఎరుపు, నీలం లేక నలుపురంగునుగలిగి తెల్లటిచారలతో ఎంతో ఖ్యాతిగాంచినవి. ఈ దుస్తులు రెండుభాగములు ఒకభాగమును లంగాగా (కతకి, నడుమునుంచి మోకాళ్ళ దిగువగా వ్రేలాడునట్లు కట్టెదరు. రెండవ ముక్కను ఒక చేతిక్రిందనుండి తీసి చాతీని కప్పుకొనుచూ, రెండవచేయి భుజముపైనుండి లాగి రెంటి కొనలు ముడివేసుకొందురు. ఈ రెండు ముక్కలను, వీరు అతిపురాతనమైన మగ్గంపైన నేయుదురు. ఈ బట్టలను చేతితోవడికిన నూలుతోను, నారతోను నేయుదురు. వీరు నారను, నూలును, పలికిమరన్ లేక బొడ్డ

మరిన్ చెట్లనుండియు, దూదినుండియు, చేతితోవడికి తీయుదురు. ఇప్పుడిప్పుడే వీరిలోని చిన్నవారు, ఈ సంప్రదాయపు దుస్తుల వాడకము మానివేసి, చీరలను, రవికెలను వాడుట మొదలుపెట్టినారు.


శ్రీకాకుళం జిల్లాలోని గదబ స్థావరములు ఏదైన ఏటివద్ద గాని, లేక చెరువుగట్ల వద్దగాని రెండు మూడు వరుసలలో యిండ్లను గలిగియుండును. ఈ పొడవుగానుండు గుడిసెలలో గోడలుపెట్టి, గదులుగాచేసుకొని, ఒక్కొక్క కుటుంబము నివసించును. ప్రతీ పొడవైన గుడిసెయు అడ్డుగోడలులేని పెద్ద వరండాను గలిగియుండును.

వీరి జీవనమునకు సమతల వ్యవసాయము, పోడువ్యవసాయము, వ్యవసాయపు కూలి ప్రధాన వృత్తులుగా నున్నవి. చిన్నతరహా అటవీసంపద సేకరణ, వేట, చేపలు పట్టుట ముఖ్య ఉపవృత్తులు. వ్యవసాయపు పనులు లేనప్పుడు, వీరు రాళ్ళను పగుల గొట్టుట. మట్టిపని, రోడ్లకు, నిర్మాణములకు గావలిసిన పనులందు, అడవులందు, వెదురు నరుకు కూలీలగాను పని చేయుదురు, సాంప్రదాయకపు వృత్తియైన పల్లకీ మోతను వీరు యించుమించుగా వదలివేసినారు. మాడుగల వద్ద నివసించు కొద్దిమంది గదబలు మాత్రమింకను, అచ్చటి దేవాలయములలోని దేవుళ్ళ పల్లకీలను మోయుచున్నారు.

గదబ సమాజము సాంప్రదాయకముగా ఉపతెగలుగా విభజించబడినవి. అవి మరల పెక్కు వర్గములుగా విభజించబడి మొక్కలపేర్లు, మృగముల పేర్లు, ఆ ప్రాంతమున ప్రకృతి సంబంధించిన పేర్లను గలిగియున్నవి. ఈ విభిన్న వర్గములు మిగిలిన ఆదిమ జాతులలోవలెనే వివాహవిషయములు, బంధుత్వములు మొదలైనవాటిని క్రమబద్ధము చేయును. కాగా యీవర్గములన్నియు మూడు శాఖలుగా ఏర్పాటు చేయిబడినవి. ఇవి తొడములేక దడబాయిశాఖ, సండిక్కిక లేక మంతర శాఖ, పరికల్ లేక పంకినిన్ శాఖ. తొడము వర్గములవారు తామందరమూ ఒకే పూర్వీకుని సంతతి వారమని చెప్పుటచే రక్తసంబంధపు బంధువులుగా నెంచబడుచున్నారు. అందుచే యీ శాఖలోని విభిన్న వర్గముల మధ్య వివాహ సంబంధములు నిషేదించబడినవి. సమిడ్కల్ శాఖకు చెందిన వర్గముల వారికి వేర్వేరు పూర్వీకులుండుటచే, వీరి మధ్య వివాహ సంబంధములు గలవు. పరికల్ శాఖకు చెందిన వర్గముల మధ్య తరతరాలుగా స్నేహములుండటచే రక్త సంబంధపు బంధుత్వము లేకపోయిననూ, వివాహసంబంధములు నిషేదించబడినవి. "తొడము" శాఖతో అన్య శాఖ వివాహములు తప్పనిసరి. దీనిని ఉల్లంఘించిన వారు బహిష్కరించబడుదురు. కాని పరికల వర్గముల మధ్య వివాహములు

సహింపబడును. అందుచే అట్లు చేయకున్నవారు జరిమానాగా జాతికంతకూ విందు నేర్పరచవలసి యుండును.

గదబల సామాజిక వ్యవస్థయందు పితృపాతృక కుటుంబము ప్రతిపాదికగా యుండి, అస్తి మొదలైనవన్నియు పురుషులకే చెంది, తండ్రి యింటనే నివాసముందురు. కాని సేవజేసి వివాహము జేసుకొనువారు, మామగారి యింట యుండుటకూడ గలదు. ఈ పద్ధతి యిల్లరికపు పెండ్లని గదబ సమాజ మొప్పుకొన్నది. వివాహమైన వెంటనే పురుషుడు, తండ్రినుంచివీడి, తనకు వేరు నివాస మేర్పరుచుకొనును, కొన్ని సమయములందు ముసలివారగు తల్లిదండ్రులు వివాహమైన తమ చిన్నకొడుకుతోకలసి నివసించుట కలదు. వివాహితులైన



కుమారులు తల్లిదండ్రులు వేరువేరుగా నివసించుచున్నను, బంధుత్వమును పోగొట్టుకొనక ఒకరికొకరు, కుటుంబ అవసరములకు సహాయ పడుచుందురు. అదియునుగాక వేరు పడునప్పుడు క్రొత్తగా పెండ్లయినవారికి, మిగిలిన కుటుంబ సభ్యులు, బంధువులు, వీరు యిల్లుకట్టుకొనుటకును, కావలిసిన వస్తువుల సమకూర్చుకొనుటకును సహాయపడుదురు. బహు భార్యత్వ మనుమతించబడినను గదబలందిదెక్కువగా కనపడుటలేదు. స్త్రీ సంతాన విహిత యగుట, కుటుంబ వ్యవహారలలో వేరొక స్త్రీ యొక్క అవుసరము, తర్వాత పురుషుని విలాసపుచర్యలు, యిందుకు దారితీయుననియు, యివి సమాజికముగా ఆమేద

యోగ్యమేననియు చెప్పుదురు. గదబ కుటుంబము, సాంఘిక, ఆర్థిక, మత సంబంధమైన కార్యములన్నింటిని జరిపించును ఆర్థికముగా సాయపడుచూ, కుటుంబ వ్యవహారములందు స్వేచ్ఛకలిగియున్నప్పటికి స్త్రీని, పురుషుడు తాను కన్యాశుల్కమిచ్చి కొనుక్కొన్నందు వలన ఆమెను తకుక్కువగా చూచుచూ, అమెనన్ని విధముల క్రమబద్ధము చేయచూచును. గదబ స్త్రీ ఆస్తిలోని భాగమునకుగాని. గ్రామపంచాయితీలోస్థానమునకుగానిహక్కు లేనిదై, తనభర్త నిలువబడి యుండగా కూర్చునుటకుగాని, మంచముపై పండుకొనుటకుగాని అర్హతలేనిదై యున్నది.

ఈ ప్రాంతములనుండు ఇతర ఆదిమ తెగలవలెనె వీరుకూడ తమజీవి భాగస్వాములను సంప్రదింపుల వివాహము, (ఒడరు ద్వారాను, ఒకరినొకరు ప్రేమించి లేచిపోయి పెండ్లియాడుట (ఒడలియా ఒట్టిను లేక ఓరిగందరనము) సేవజేసి పెండ్లియాడుట (యిల్లరికపు సల్లింగు), బంధించి ఎత్తుకొనిపోయి వివాహము చేసికొనుట, (నన్నువీని ఒరిగంధారనము) ద్వారాను సంపాదించు కొందురు. కన్య గర్భిణీ అయినచో తప్ప, వివాహమునకు ముందు లైంగి సంబంధములను తీవ్రమైన సాంఘిక నేరముగా పరిగణించరు. కాని వివాహనం రము పరాయివారితో సంబంధము పెట్టుకొన్నఎడల వ్యభిచారముగా నెం శిక్షించెదరు. వీరిలో సంప్రదింపుల వివాహమే ఎక్కువగా వాడుకలో నున్న ఈ వివాహము ఎన్నియోసార్లు ఒకరింటికొకరు బోవుట డబ్బు ఖర్చు విందులతోను, బహుమతులతోను, బహుమతులిచ్చుకొనుటతోను, కు యున్నది. విధివా పునర్వివాహము, చనిపోయిన భర్తయొక్కసోదరుని వివా మాడుట యీ గదబలందుగలదు. విధివా పునర్వివాహమునందు ఒక పురు డామెను, వితంతువైన పిదప మొదటిసారిగా పెండ్లియాడునప్పుడు, ము తప్పు అను సుంకమును, ఆమె తల్లిదండ్రులకుగాని, అత్తవారికిగాని, వివా సమయమునందామె ఎవరింట ఉన్నచోవారికి చెల్లించవలెను.

తమ పూర్వీకులను. గ్రామ దేవతలను, పుట్టినప్పటినుంచి, చనిపో వరకుగల దశలన్నింటిలోను తమకే అపకారము జరగకుండా కర్మకాండల పూజించుచూ, రక్షింప వేడుకొందురు. ఇదియేగాక ఎన్నోరకములైన సాయపు పండుగలను జేయుచూ, జంకిరి దేవతను, చనిపోయిన పూర్వీకు దిశమ్మవారు, రతల పోలమ్మ. మొదలైన దేవతలను పూజించెదరు. స్వల్ప ప్రాంతీయ వ్యత్యాసములేతప్ప, వీరు జరుపుకర్మకాండలన్నియూ, యితరజా వారు చేయు, కర్మకాండలవలెనే యుండును, గదబ పండుగలలో సాంప్రదా పూర్వకముగా ఉడతవేటకు బోపుట చాల ప్రాముఖ్యము వహించినది.

గదబల మత మంతయు భూతములపై నమ్మకముతో నిండి యున్నది. చనిపోయినవారి ఆత్మ మరల యింకొకచోటికి పోవుననియు, వారు తిరిగి జన్మింతురనియు వీరి గట్టి నమ్మకము. చనిపోయిన తర్వాత మనిషియొక్క ఆత్మవాని బంధువులకు చేరువలోనేఉంటూ తిరిగి పుట్టుట కిష్టపడును. ఇందు వలననే పూర్వీకుల ఆత్మలకు పూజలు చేయుట అనునది గదబల మతమునందు ముఖ్యాంశము.

మిగతా ఆదిమ జాతులవలెనే గదబలందు కూడా ఒకకుల పంచాయితి గలదు. దీనివలన సాంఘీకాచారములను గాపాడుట, తెగలోను, తెగల మధ్యను శాంతి భద్రతలు గాపాడుట జరుగును. నలుగురైదుగురు గ్రామ పెద్దలతో. ఒక పెద్దమనిషిలేక ముడిలి ఆధ్వర్యమునుండు గ్రామ పంచాయితి, సామాజిక భద్రతలను గాపాడుటకెంతయో కృషిచేయును. వరుసగాని స్త్రీసంగ మము, వ్యభిచారము, విడాకులు మొదలైన నేరములను, గ్రామముల మధ్య, తెగలమధ్య వివాదములను విచారించి పరిష్కరించుట, గ్రామ పండుగలను జరుపుట యీ గ్రామ పంచాయితీయొక్క ముఖ్యమైన విధులు. ప్రమాణము, కఠిన పరిక్షలకు గురిచేసి పరీక్షించి, కంటితో చూచిన సాక్షులను విచారించుట మొదలైన పద్ధతులద్వారా న్యాయనిర్ణయము జరుగును.

సాంఘిక కార్యముల నిర్వహణ, గ్రామ పండుగలు, పూజలు, వ్యవ సాయ కార్యక్రమములు, సాంఘిక నిర్వాహణ వ్యవస్థ - ఇవి అన్నియు యితర ఆదిమ జాతులవలెనే గదబ సమాజముయొక్క సంఘజీవనమునకు ప్రబల తార్కాణముగా ఉన్నవి.

# గోండు

| | | |
|---|---|---|
| తెగ | : | గోండు |
| పర్యాయపదము | : | కొయి(టూ)రు |
| ఉపతెగలు | : | 1. రాజగోండులు |
| | : | 2. దుర్వాగోండులు |
| నివసించు ప్రదేశములు | | ఆదిలాబాద్, కరీమ్‌నగర్ జిల్లాలు |
| జనాభా మొత్తం | : | 1,43,680 |
| | : | పురుషులు, 72,218 |
| | : | స్త్రీలు 71,467 |
| | | (1961 వ జనాభా లెక్కల ప్రకారం) |

ఆంధ్రప్రదేశ్ లోని అత్యంత ప్రధానమైన ఆదిమజాతి తెగలలో యీగోం[డు] తెగఒకటి. తెలంగాణా ప్రాంతములోని అదిలాబాద్ జిల్లాకు పరిమితమైఉన్న యీ తెగకు, ఎత్తైన కొండలు మధ్య మధ్య పొలాలు, అడవులు, సువిశాలమై[న] లోయలతో ప్రసిద్ధిచెందిన పర్వత ప్రదేశము ముఖ్యనివాసస్థానము. మురియా, కొండమురియా, బైసన్‌కొమ్ముమురియా, రాజగోండు, దుర్వాగోం[డు] వంటి వివిధ ఉప తెగలన్నింటికిని యీగోండు అన్నది సాధారణ నామమ[ు] ఆంధ్రప్రదేశ్ లోని పెనుగంగ, గోదావరి, నదులమధ్యగల ప్రదేశమునం[దు] నివసించు గోండ్లు రాజగోండ్లని పిలుచుకొనెదరు.

చారిత్రకముగా యీగోండు తెగ భారతదేశములోని ఆదిమజాతుల[లో] చాల ముఖ్యమైనది. వీరు ఒకప్పుడు రాజ్యాధికారములోను, సంపదలలో[ను] హిందూరాజులతో సమానముగా నుండిరి. ఉట్నూరు, సిరిపూర్ ల[లో] శిధిలావస్థలోనున్న కోటలు, గోండు రాజాలపూర్వరాజకీయ ప్రభావము[నకు] ప్రబల నిదర్శనములు. అదిలాబాద్ జిల్లాలోని సరిహద్దు ప్రాంతములలోన[ు] కొద్దిమందితప్ప, గోండులందరూ "గోండీ" భాషనే మాట్లాడుదురు.

వైవిధ్యమధికముగా నుండుటచేత వీరిశారీరక లక్షణములను [...] చించుట కష్టము. వీరి భౌతిక స్వరూపములు అనిర్వచనీయమైననూ ఒకా[...] సారుప్యత యున్నది. సామాన్యముగా మధ్యరకపు కాయము, విస్తృతరం[...]

లతో పొట్టిగా చదునుగా నుండు ముక్కు, వెడల్పుగా సమతలముగానుండు ముఖము, ఎత్తైన దవుడ ఎముకలు, చిన్ననోరు, చిన్నదై మొనదేరిన గడ్డము వీరి ప్రధాన శారీరక లక్షణములు.

వీరి నివాసస్థలములు, లోయలందుగాని, కొండ చరియలందుగాని, అడవినందు ఖాళీచేసిన స్థలములోగాని చాల శుభ్రముగా కట్టబడి ఉండును. ఒక్కొక్క ప్రదేశములో యిరువదినుండి ముప్పది వరకు యిండ్లు కట్టుకొందురు. ఈ యిండ్లకు కొంచెము దూరములో శివార్లవలె కోలములకు లేక ప్రధానులకు లేక, టోటీలకు చెందిన యిండ్లుండును. వీరి యిండ్లు నలుచదరముగా నుండి, తడికలతోగాని, మట్టిగోడలనుగాని గలిగి యుండును.

గోండు సమాజపు వ్యవస్థ రెండు వర్గములుగా విభజనమై యున్నది. హెచ్చు తగ్గుల పరముగాఉన్న మొదటి విభజనలో రాజులు ప్రథమ స్థానము. మొఖాశిన్‌లు లేక దేశ్‌ముఖ్‌లది రెండవ స్థానము. పోయికుటీలు మూడవ స్థానము నాక్రమించి యుండగా, రెండవ విభజన ననుసరించి గోండు తెగ యావత్తు అన్యజాతి వివాహప్రాతిపదికపై నాలుగు విభాగములుగా విభజించ బడినది. అవి ''పహండి కుపార్ లింగావ్'' అను పురాణ వీరునినుండి ఉద్భవించినట్లు చెప్పెదరు. ఈ విభాగములకు పేర్లు లేవు. కాని వీటిని, ఏడుగురు, ఆరుగురు, ఐదుగురు,నలుగురు, సోదర విభాగములని పిలుతురు. వీటికి మూలమైన పురాణ సంబంధపు సోదరులను పూర్వీకులుగానెంచి పూజింతురు. ఈ నాలుగు భాగములు మరల పెక్కు వర్గములుగా విభజించబడినవి. ప్రతీ వర్గము వారును "పరసఫెన్" అను తమ వర్గదేవతను పూజింతురు. పూజాదులు జరిపించుటకు ప్రతీవర్గమునకు "కటోరా'' అను పుజారి ఉండును.

ఈ రాజగోండ్లు ఎత్తుకొనిపోయి వివాహముచేసి కొనుట, లేచిపోయి పెండ్లియాడుట, ఊడిగముచేసి పెండ్లియాడుట, సంప్రదింపులుజరిపి పెండ్లియాడుట అను పద్ధతులద్వారా తమ జీవిత భాగస్వాములను తెచ్చుకొందురు. గోండువారిలో ఎత్తుకొనిపోయి వివాహము చేసుకొను విధానమును ''పిసివత్సి మర్మియయివల్" అని పిలుతురు. పిల్లవానితరపువారు ''నాత్ నూర్ పత్‌లాల్'' అనబడు పిల్లవుండు గ్రామపెద్దకు, తాము వారి గ్రామమునుండి పెండ్లికూతురును అపహరించెదమని కబురు చేయుదురు. నిర్ణయించిన శుభదినమున పిల్లవాని తరుపువారు అనుకొన్న ప్రకారము, పిల్ల ఒంటరిగా అడవిలోనున్నప్పుడు పట్టుకొని తమగ్రామములకు తెచ్చెదరు. ఈ పిల్లనపహరించువిధానము పూర్తిగా

అంగీకరించిన పద్ధతులపై ఆధారపడి యిరుపక్షముల పెద్దలు పిల్లనపహరించుటకు సాయపడుదురు.

(దేవరి) అను వారి పురోహితుడు (మహాజను) అని పిలువబడి వార్తాహారుని సహాయముతో గ్రామ పెద్దలు, పెండ్లికుమారుని తల్లి దండ్రుల ఎదుట, పెండ్లి కుమారుని యింట వివాహమునుజరిపించును. పెండ్లియైన



తర్వాత పిల్ల వాని తల్లి దండ్రులు, పిల్ల తల్లితండ్రులను, బంధువులను ఆహ్వా నించెదరు. అప్పుడు "పరంగిడోస్వాల్" అను కన్యాశుల్కమును ఆచారపూర్వక ముగా పిల్లవాడు వీరికి సమర్పించును. ఈ కార్యమునందు పెండ్లి కుమార్డు, పిల్ల తండ్రికి ఒక ఆవును లేక ఎద్దును, రూ 12 : 50 రొక్కమును, పిల్లతల్లికి

ఎడు చీరలను సమర్పించును. అప్పుడు పిల్ల తల్లిదండ్రులు వధూవరుల నాశీర్వదించి తమయింటికి తిరిగి వచ్చెదరు.

మామూలుగా యువతీ యువకులు, తమ తల్లిదండ్రులు తమ వివాహమున కంగీకరింపక పోయినఎడల "పిసిడితోర్" అను విధానమునలేచి పోయి పెండ్లియాడుదురు. పిల్ల పిల్లవాడు దూర ప్రాంతాలకు పారిపోయి, కొన్ని నెలలతర్వాత తమ నివాసమునకు తిరిగి వత్తురు. తాము వచ్చినవెంటనే, పిల్లవాడు తమజాతివారి కందరికి విందునేర్పాటుచేసి, పిల్ల తల్లిదండ్రులను, వారి బంధువులను ఆహ్వానించును. తర్వాత ఆచార ప్రకారముగా ("పరంగి డోస్వాల్") అను కన్యాశుల్కమును పిల్లవాడు పిల్ల తల్లిదండ్రులకు సమర్పించును.

"లామిసాది" అను విధానము ఊడిగముచేసి పెండ్లి చేసికొనుట. ఇందు పిల్లవాడు తనమామగారియింట అనుకొన్న గడువు వరకు సేవజేసి పెండ్లి యాడును. మామగారికి పురుష సంతానము లేని ఎడల, యితడు వారి యింటి యందే స్థిరపడిపోవును. ఇతని భార్యకు తల్లిదండ్రుల ఆస్థి సంక్రమించును. మామగార్కి మగపిల్లలుండిన ఎడల, తన యింటికి తిరిగివచ్చి సాంప్రదాయ పూర్వకముగా పరంగిడోస్వాల్‌ను వారికిచ్చును.

"పిడితల్ కైన్ సోన్వాల్" అను వివాహ విధానములో, పెండ్లిండ్లు యిరుపక్షముల సంప్రదింపులపై జరుగును. ఇందు ఎన్నో రకములైన వేడుకలు, కార్యములు జరుపబడును. నిర్ణయించబడిన శుభదినమున పిల్లవాని పక్షమువారు, పిల్లవుండు గ్రామమునకుబోయి ఆగ్రామ పెద్దను ("నాత్‌నూర్ పర్‌లాల్") కలుసు కొందురు. గ్రామపెద్ద పిల్లతల్లి దండ్రులను తన యింటికి పిలిపించి, పిల్లవాని పక్షమువారి ఉద్దేశమును మెల్లిగా మాటలలో చెప్పును. పిల్ల తల్లిదండ్రులకు విషయములు నచ్చిన ఎడల "తమ తోటలో పచ్చని ఆకులు చాలగలవు. అందే ఆకు వీరికి కావలెనని" అడిగెదరు. అప్పుడు పిల్లవాని పక్షమువారు తమకే పిల్లగావలెనో చెప్పెదురు. పిల్ల తల్లిదండ్రులు గనుక యీ సంబంధమున కంగీకరించిన ఎడల పిల్లవాని పక్షము వారిని తమ యింటకు విందారగించుటకాహ్వానించెదరు. ఇరుపక్షముల వారు గ్రామపెద్దకు, సంబంధమునిశ్చయించుటకు సాయపడిన గ్రామస్థులకు కొంత నగదును ప్రతిఫలముగా నివ్వవలెను. సంభందము నిశ్చయము గాకపోయినను పిల్లతరపువారు సంప్రదింపులలో పాల్గొన్నందులకు, గ్రామపెద్దలకు కొంతనగదు ముట్టచెప్పవలెను. ఈ రొక్కమును వారందరుగలసి సారాయి త్రాగుటకుపయోగించెదరు,

గ్రామ పుజారిదేవరి, పెండ్లిదినమును నిశ్చయించును. పెండ్లిదినపు ముందురోజు పిల్లవాని పక్షమువారు పిల్లయింటికి జొన్నపిండి, ఒకమేక, చీర, వెండిగాజులు, కాళ్ళకు కడియములు, వుంగరములు తీసుకొని పోవుదురు. పిల్లకు స్నానము చేయించి క్రొత్తబట్టలు కట్టెదరు. పిల్ల తల్లిదండ్రులు, పిల్లవాని పక్షమువారు తెచ్చిన సామానుతో తమజాతివారికి విందు నేర్పాటు చేసెదరు. తర్వాతరోజున పిల్లను, పిల్లవాని గ్రామమునకు తెచ్చి గ్రామ పూజారి (దేవరి), వార్తాహారుడు (మహజను) కలిసి వివాహమునుగావింతురు. పెండ్లియైన తర్వాత ఆచారపూర్వకముగా ("పరంగిడోస్వాల్") అను కన్యాశుల్కమును పిల్లవాడు పిల్ల తల్లిదండ్రులకిచ్చును.

సాధారణముగా గోండువారు బాల్యవివాహములను జరిపించరు అప్పకూతుర్లను పెండ్లి చేసుకొను పద్ధతికూడ వీరియందులే . వీరి సమాజము బహుభార్యత్వము నంగీకరించినది. స్త్రీలను సంపదగా నెంచుటచేత, ఎక్కువ భూవసతి కలిగి యున్నవారు, ఒకరికంటె ఎక్కువమంది స్త్రీలను పెండ్లియాడుట గలదు. చనిపోయిన భర్తసోదరుని పెండ్లియాడు ఆచారము (త్రంగబం కోతుర్ తోను) వీరియందు గలదు. విడాకులు (పరకత్), మరియు విధవ పునర్వివాహములు వీరి సమాజమంగీకరించును.

ఆంధ్రప్రాంతములోని అటవీజాతి స్త్రీలకన్న యీ రాజగోండు స్త్రీలపై ఆంక్షలెక్కువ. సాదారణముగా వీరిని సంతలకు పంపరు. సం దాయపు నృత్యములైన "డండరి" లేక "గుసాడి" లలో వీరి స్త్రీ పాల్గొననివ్వరు. పండుగ సమయములలో బాలురే ఆడువారి వేషములు ధరి నృత్యములలో పాల్గొనెదరు. అంతర్ తెగల వివాహములనిన రాజగోండ్లక యిష్టముండదు. పూజా పునస్కారములు చేయుటకు దేవాలయములలో స్త్రీలను ప్రవేశింపనివ్వరు. స్త్రీలు గుడిబైటనుండియే ప్రార్థించవల స్త్రీలకువచ్చు నెలసరి ముట్టుమొదలైనవానివలన చెడుగలుగునని భావించి స్త్రీలపై యీ ఆంక్షలను పెట్టినారు

గోండువారు ముఖ్యముగా వ్యవసాయముపైన, దానికి సంబంధి వృత్తులపైన ఆధారపడి యున్నారు. అడవియందుదొరకు చిన్నతరహా వస్తు సేకరించి అమ్ముకొనుట, అడవులందు కూలిపనిచేయుట వీరి ఉపవృత్తు ఉన్నవి. వీరికి భూమిపై పట్టాహక్కులున్ననూ, ఎవరోకొద్దిమంది రా మొకానులుతప్ప తక్కినవారు పూర్వాచార పరాయణత్వముచేత, న వ్యవసాయ పద్ధతులనవలంభించకుండుటచేత, చాలీచాలని ఆదాయముతో

పడుచున్నారు. ఇవిగాక మరట్వాడానుంచివచ్చు అప్పులిచ్చువారు, వ్యాపారులు, గ్రామ నగరప్రాంతములనుండివచ్చు వ్యవసాయదారులు, వీరి భూములను చాలా వరకు మాయోపాయములుచే సొంతముచేసికొని వీరిలో చాలమందిని వ్యవసాయపు కూలీలుగా మిగిల్చినారు. అందుచేత గోండ్లు 1940 వ సంవత్సరములో ఏ స్థితిలో ఉన్నారో అదేస్థితిలోఉన్నారు. వీరి ఆర్థిక పరిస్థితి మిగిలిన అడవి జాతులకంటె ఏమియు బాగుగాలేరు. వీరి ముఖ్యచరాస్తులేవనగా రకరకములైన నాగిళ్ళు (సిపున్, సిర్, దేరా, దాత్రా). కొడవళ్ళు, యిత్తడి సామానులు, మరియు వాద్య పరికరములు. వీరి ముఖ్యాహారము జొన్న. జొన్న, ప్రత్తి,



మొక్కజొన్నను పండింతురు. ఈ పంటనైననూ ప్రకృతి వైపరీత్యములకు, పిట్టలు, క్రిమి కీటకాలు, జంతువుల విధ్వంసకచర్యలకు లోనగు చుండును.

గోండువారు ఎక్కువ మూఢనమ్మకములతోనూ, అధిక ఖర్చులతోను, వివిధ వర్గదేవతలను, గ్రామదేవతలను, పూర్వీకుల ఆత్మలను పూజింతురు. గోత్రదేవత పరసపెన్నునేగాక, మిగిలిన ముఖ్యదేవతలైన ''ఆకిపెన్'' (గ్రామమును కాపాడటకు) అవల్, గ్రమదేవతను పూజింతురు. వీరి గుడులు ప్రతీ గోండు గ్రామమునందును కన్పించును. ఈ దేవతల పూజారిని దేవరి అని పిలుతురు. ఇతను గ్రామ పటేలుగాను, యీగ్రామ దేవతలనుపాసించువానిగాను వ్యవహరించును. ఇవిగాక కుటుంబదైవములైన, భీమన్న, జంగుబీ, భోఅని,

బజుల్ పేను, అను దేవతలుకూడా శ్రీమంచిచెడ్డలు నిర్ణయించునని నమ్మెదరు. గోండు వారందరు గలసి భూమాతను, షంభుపెనుశేక శ్రీషంబును లేక మహాదేవుని ఫేగభగవానుని ఉపాసింతురు.

రాజగోండ్లందరును. ముఖ్యముగా ఏడుగురు సోదరుల వర్గమువారు, మహారాష్ట్ర సరిహద్దులతోసహా గోండు ప్రాంతాలన్నిటినుండి ప్రజలు పుష్య మాసములో కేసలాపూర్ గ్రామమునకు పోయి "నాగుభా" అను సర్వ దేవతను పూజింతురు. కేసలాపూర్ అను గ్రామము, బ్లాకు, తాలుకా కార్యా లయస్థానమైన ఊట్నూర్‌నకు 15 మైళ్ళ దూరములోనున్నది. ఈ నాగుబా ఎడుగురు సోదరుల వర్గపుగోండు జాతివారికి ప్రధానదేవత, మెసరామ్ వర్గము వారు వీరికి సాంప్రదాయక పూజారులు. వేలాదిమంది రాజగోండ్లు ఎడ్ల బండ్లపై కేసలాపూర్ చేరుకొని నాగుబాను, ఆయన ప్రక్కనుంచబడిన తమ పూర్వీకుల ఏడురాతి విగ్రహములను పూజించివత్తురు.

రాజగోండ్లకు అపారమైన సేవజేసిన ప్రొఫెసర్ హేమండార్ఫ్ యీ కేసలాపూర్ ఉత్సవ సమయములందు దర్బార్ అను నొక నూత అంశమును ప్రవేశ పెట్టినారు. నాగుబా దేవుని పూజలైన తర్వాత గోం వారందరును యీ దర్బారునందు సమావేశమవుదురు. సాధారణముగా యిం ఒక రాష్ట్ర మంత్రిగాని, ఆదివాసి సంక్షేమ కమీషనర్‌గాని, ఎవరైన ము రాజకీయ నాయకుడుగాని ప్రసంగించెదరు. ఆదివాసీ సంక్షేమ, సాంఘిక సం మశాఖాధిపతులు, గిరిజనసంస్థ ప్రధానాధికారి, జిల్లా కలెక్టరు, తదితర జి అధికార్లు యీ దర్బారునందు పాల్గొందురు. ఇందు గోండువారు తమ సమ లను, కష్టనిష్ఠూరములను రాష్ట్రాధికారులతోను జిల్లా అధికారులతోను మ చేసికొందురు. ఆ అధికారులు సమస్యలను చర్చించి వీరికి తగినరీతి సహాయ చేయుటకు ప్రయత్నించెదరు. ఈ విధముగా ఉద్యోగులు, ఆదిమజాతివా పాల్గొను సమావేశములు అధికారులకు, ఆదిమజాతివారి మంచిచెడ్డలను తెల కొనుట కెక్కువ అవకాశమిచ్చి, అధికారులకు, ఆదిమజాతి వారికిమధ్య యితో సామరస్యము నేర్పరుచును.

అదిలాబాద్ లోని గోండువారు మహారాష్ట్రము నుంచి వ "సంత్ తుకుడోజి మహారాజ్" వారి మతభోధనవలనపరి వర్తన చెందుచునా ఇదివరలో వీరు నాగుబా దేవునిముందు దున్నలను, మేకలను, కోళ్ళను బ అర్పించెడివారు. కాని యిప్పుడు పువ్వులతోను, పండ్లతోను, కొబ్బరికాయ

కొట్టి పూజించుచున్నారు. సంత్ తుకడోజి మహారాజ్ వారి శిష్యులందరు మాంసాహారమును మానివేసి ఎంతోనిష్ఠతో జీవించుచున్నారు. ఊటనూరుకు 20 వది మైళ్ళదూరమునున్న మహాగాము గ్రామములోని వారందరు మాంసాహారులును, మధ్యమును పూర్తిగా మానివేసి సంత్ మహారాజ్ వారి సిద్ధాంతము లనునమ్మి నవజీవనముచేయు చున్నారు. వీరిదైనందిక జీవిత క్రమము చాల ఆసక్తికరముగా నుండును. ప్రతి దినము ఉదయము 5 గంటలకులేచి ఇండ్లు, యింటియందలి వీధులను శుభ్రము చేయుదురు. వారు మొదట గ్రామమును పరిశుద్ధమునుగావించెదరు. తర్వాత అందరు స్నానము చేసి ఒక్క చోటుచేరి భగవన్నామస్మరణచేసి పోవుదురు. సంతువారి ముఖ్యశిష్యులలో ఒకరు తమమతములో వేదాంతమునుగురించి మాట్లాడును. ఈ విధముగా చాల మంది గోండ్లు యీ క్రొత్తమత వేదాంతముచే నాకర్షింపబడి నూతన ఆచార వ్యవహారములతో జీవించుట మొదలు పెట్టినారు

విద్యాభ్యాసములో వీరు చాల వెనుకబడి యున్నారు. వీరిలో 2.5 శాతముగూడ చదువుకున్నవారులేరు. గోండువారింకను మూఢనమ్మకముల తోను, నానావిధ దేవతార్చనలతోను, సంప్రదాయ బద్ధులుగానుండినందు వలన, వారు ప్రధాన నాగరికతా ప్రవాహములో కలిసిపోవుటకింకను చాలకాలము పట్టును.

# గౌడు

| | | |
|---|---|---|
| తెగ | : | గౌడు |
| ఉపతెగలు | : | 1. గోపిక గౌడు |
| | | 2. ఆపాటు గౌడు |
| | | 3. చిట్టి గౌడు |
| | | 4. ముస్త గౌడు |
| | | 5. సొల్లకొండియా గౌడు |
| | | 6 కోసియ గౌడు |
| | | 7. బెహర గౌడు |
| | | 8. బొలొడియా గౌడు |
| | | 9 దొంగ యాతో గౌడు |
| | | 10. దమాలో గౌడు |
| | | 11. గొప్పడియా గౌడు, లేక గొప్ప గౌడు |
| | | 12. దుడ్డుకొసిరియా గౌడు |
| | | 13. బంఠిక గౌడు |
| | | 14. జారియ గౌడు |
| | | 15. లచిమ గౌడు |
| | | 16. కొండ గౌడు |
| | | 17. క్రిష్ణ గౌడు |
| నివసించు ప్రదేశములు | : | 1. విశాఖ పట్టణంజిల్లా |
| | | 2. శ్రీకాకుళం జిల్లా |
| జనాభా | : | 3,392 |
| పురుషులు | : | 1,688 |
| స్త్రీలు | : | 1,704 |

ఈ గౌడులు పశువులను మేపుకొను జాతివారు. వీరు విశాఖపట్టణం జిల్లాలోని అనుసూచిత ప్రాంతములందెక్కువగా కన్పడుదురు. శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలలోని అడవులందును కొండచరియలందును వీరు కొంత వరకు గన్పడుదురు. విశాఖజిల్లాలో తూర్పుకనుమలపై నున్న మిట్టప్రాంతము లందెక్కువగా నివసించు చున్నారు.

ఈ తెగ ఒకదానికొకటి సంబంధములేని, ఎన్నో చిన్న విభాగములుగ విడదీయబడియున్నది. గోపిక గౌడులు, మిగిలిన భాగము లకన్న మిన్నయనియు, తాము శ్రీకృష్ణభగవానుని సంతతివారమని చెప్పుకొనుచూ, ఆయన తమను, తమగోవులను ఎల్లప్పుడు కాపాడునందురు.

నగర ప్రాంతములందుగూడ యిటువంటి "గౌడు" అను నామముతో మరియొక జాతివారు "గౌడ" లేక "గవుండ్ల" వారు గలరు. కర్నూలు జిల్లాలో వీరిని 'యీడిగ' వారందురు. కాని కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలందు వారిని "కలాలి"లు అని పిలుతురు. ఇతర ప్రాంతము లందు నివసించు గౌడులు కల్లుగీచువారును, ఆంధ్రప్రాంతపు అనుసూచిత ప్రదేశములందు నివసించువారు పశువులను మేపుకొను వృత్తిగలవారునూ అయి వున్నారు ఈ రెండు ప్రాంతములందు నివసించువారిమధ్య భోజన వివాహ సంభందములులేవు. ఈ రెండుజాతులు, రెండు విభిన్న తరగతులకు చెందినవై, సాంస్కృతికముగను, జీవన విధానములోను ఎన్నో వ్యత్యాసములను గలిగి యున్నవి. అనుసూచిత ప్రదేశములందు నివసించువారు తక్కిన ఆదిమ జాతుల వలె అక్కడి ఆచారములను, సాంఘిక కట్టుబాటులను పాటింతురు. కాగా, యితర ప్రాంతములలో నివసించు గౌడులు, హిందూజాతుల ఆచారములను, కట్టుబాటులను గలిగియున్నారు.

అను సూచిత ప్రాంతములోని గౌడు జాతిలోని విభాగములన్నియు మరికొన్ని భిన్నమైన గోత్రములు వర్గములుగా విభజించ బడినవి. ఈ దిగువున కొన్న ఉదాహరణముగా నివ్వబడినవి. ఈ వర్గములను "బేసీ" లని పిలుతురు.

| వరుస సంఖ్య | వర్గము పేరు | ఇంగ్లీషులో సమానపదము |
|---|---|---|
| 1. | కొర్ర | సన్ |
| 2. | పంగి | కైట్ |
| 3 | కిల్లో | టైగర్ |
| 4. | వంతల | స్నేక్ |
| 5. | గొల్లురి లేక హనుమాన్ | మంకీ |
| 6. | సమర్థి | ఫ్లవర్ |
| 7. | స్వాబి | బేర్ |
| 8. | కర్తారి | ఏంట్ |

ఈ వర్గముల పేర్లు, వీరియొక్క వ్యక్తిగత నామములకు చేర్చు
కొందురు. ప్రతి వర్గపు సభ్యులు తమ పూర్వీకులపై నెంతో భక్తితోనుండి, తమ
జాతిని సూచించు వస్తువునకెంతో గౌరవము చూపుదురు. విశాఖ జిల్లాలోని
అదిమ జాతులుండు ప్రదేశములన్నింటియందును యీగౌడులు మిగిలిన వారితో
గలసి జీవించుచున్నారు. వీరు తెలుగును ధారాళముగా మాట్లాడ గలిగి
కొంచెము ఒరియాభాషనుగూడ మాట్లాడుదురు. వీరిలో కొంతమంది పెద్ద
జంధ్యములు ధరించి, రుద్రాక్షమాలలును వేసుకొనుటయు గలదు.

బంధించి ఎత్తుకొనిపోయి పెండ్లిచేసికొనుట, ప్రేమించి లేచిపో
వివాహమాడుట, సేవజేసి పెండ్లిచేసుకొనుట మరియు సంప్రదింపులుజ
వివాహము జేసికొనుట అను పద్ధతులద్వారా వీరు తమ జీవిత భాగస్వాము
తెచ్చుకొందురు. సాధారణముగా వయస్సు వచ్చిన యువతీ యువకులందరు
"గోత్ బంద్ బార్" అను స్నేహబంధమును గలిగియుందురు. ఈ స్నేహ
పెరిగి వివాహార్హత వయస్సు గలిగి ఒకే వర్గముగానివారైన పెండ్లిజేసికొంద
మేనరికపు వివాహము వీరియందెంతో ప్రాముఖ్యత వహించి, యీ వివాహ
జేసికొనుటలో యువతీ యువకుల వయస్సుల తారతమ్యతను లెక్కచేయ
పిల్లతల్లిదండ్రులు, పిల్లమేనమామగాని, తండ్రిసోదరిగాని కొడుకును కనిన
ఆమెకు వివాహము జేయక వుంచెదరు. పిల్లవానికి పెండ్లియాడు
పోయిననూ, పిల్లగనుక పెద్దమనిషి అయిన ఎడల, ఆమెకే పిల్లవానినిచ్చి
చేసెదరు. చనిపోయిన భర్తయొక్క సోదరుని వివాహమాడు పద్ధతి
మందని లేక బొబిబా) ని వీరి సమాజ మంగీకరించినది. విడాకుల నిచ్చి
కుందురు. విడాకుల అభియోగమును, కుల పంచాయితీ, వారి సా
నిబంధనల ప్రకారము విచారించి పరిష్కరించును. ఈ పద్ధతి మిగిలిన
జాతుల పద్ధతులవలెనే యుండును. ఏ పురుషుడైన తమకన్న తక్కువజాతి
పెండ్లియాడిన ఎడల వానిని కుల బహిష్కారముచేయుదురు. అతను
కులమునందు ప్రవేశింపవలెనన్న తాను తెచ్చుకొన్నస్త్రీని వదలి, కొన్ని
కాండలుచేసి శుద్ధిపడవలెను. ఈ విధముగానే యీ జాతిస్త్రీ తక్కువ జాతి
లేచిపోయిన ఎడల. కర్మకాండలతో శుద్ధిచేసి, కులమున కంతయు విం
గాని మరల జాతిలో చేర్చుకొనరు.

స్త్రీ ప్రసవించినంతనే ఆమెకు కోడిమాంసముతో అన్న
సారాయిత్రాగుట కిచ్చెదరు. తల్లిబిడ్డలను వేరొకగదిలో, ఆచార
ముగియునంతవరకు వుంచెదరు. ఐదవరోజునగాని, లేక తొమ్మిదవ

గాని గ్రామములోని స్త్రీలందరును వేడినీటిని, ప్రసవస్త్రీని స్నానము చేయించుటకు తెత్తురు వీరు ప్రసవస్త్రీ వంటికి పసుపుతో నలుగుపెట్టి, నూనెరాసి స్నానము చేయించెదరు. బిడ్డను వేరుగా స్నానము చేయింతురు.

"సుతరానిడొకరి" అను వారి సాంప్రదాయ మంత్రసాని బిడ్డకు నామకరణము జేయును. ఏదైన పేరుపెట్టి పిలచినప్పుడు బిడ్డగనుక ఏడ్చిన ఎడల ఆపేరు మార్చివేసి యింకొక పేరు పెట్టుదురు. ఈ కర్మకాండల ముగింపుతో, తల్లి బిడ్డలపైనుండు నిషేదము లన్నియు తొలగును. బిడ్డ పాలు విడుచువరకు, సాధారణముగా భర్త, భార్యతో లైంగిక సంబంధములను గలిగి యుండడు.

గౌడులలో కేవలము అవివాహితలైన బాలికలు శయనించు నిమిత్తము "దంగిడబస" అను ఏర్పాటు చేయు పద్ధతిగలదు దీనిని యీ గౌడుల గ్రామములన్నింటియందును చూడవచ్చును. ప్రతిరోజును భిన్నజాతులకు చెందిన అవివాహితకన్యలు సాయంకాలము పొలము పనులనుండి తిరిగివచ్చి ఏదో ఒక కన్యయింటివద్ద గుమిగూడెదరు. వీరు జానపద నృత్యములు చేయుచూ పాటలు పాడెదరు. కొన్ని సమయములందు అవివాహితులైన యువకులతో, వీరు దేశీయ ఆటల నాడుచూ ఒక్కొక్క యువకుని శక్తిసామర్థ్యములను పరీక్ష చేయుదురు ఇటువంటి కలియకలు ఒక్కొక్కప్పుడే యువతీ యువకులకు తమ జీవిత భాగస్వాముల నెన్నికొనుట కవకాశములనిచ్చును. కాని యివి వర్గ నిబంధనలననుసరించియే జరుగును.

పశువులను మేపుట యీగౌడులకు ఆచారముగా వచ్చుచున్నవృత్తి. గ్రామ మందలి పశువు లన్నింటిని ప్రోగుచేసి తోలుకొని పోవునందు, పులి దేవతను "బారాడిని" ని ఉపాసింతురు. తమతో వంటకు గావలసిన సామగ్రిని తీసుకొనిపోయి, అడవులందు నెలల పర్యంతముపుండి వత్తురు క్రూర మృగముల భయమెల్లప్పుడు నుండుటచే, వీరు తమ పశువులకు, వాటిని అవి సంరక్షించు కొను పద్ధతులను నేర్పుదురు. ఒక పాలికాపు పులితోలు కప్పుకొని. పులివలె పశువుల నెదుర్కొన్నప్పుడు, మరియొకడు, యీ పశువులన్నింటిని, ఆ పులి వేషధారిపైకి తోలును. ఈ విధముగా వీరు యీ పశువులను పులి మొదలైన క్రూరమృగములను, అన్నియు కలిసి ఒకేసారి ఎదుర్కొని పారద్రోలువరకు శిక్షణనిత్తురు. తమ పాలికాపుల పెద్ద వేణువు ఊదినవెంటనే, ఆయనవద్దకు పశువులన్ని తిరిగి వచ్చునట్లు పశువులకు శిక్షణనిత్తురు.

ఈ గౌడులు తమ పశువుల పాలనుదీసి, సమీపమునున్న నగరము
లందమ్మెదరు, తమవద్ద సమృద్ధిగానుండు పెరుగునుండి, నెయ్యినిదీసి వర్తకుల
కమ్మెదరు. గ్రామమునందలి పశువులనన్నింటిని మేపు వారికి వస్తు రూపమున
వారి జీతములు లభించును. వీరిలో పెద్దపెద్దజాతులనుండి వండిన ఆహారమును,
మిగిలిన చిన్న జాతులనుండి తిండి ధాన్యమును ప్రతిరోజును ప్రోగు చేయును.
ఇప్పుడిప్పుడు వీరిలో చాలమంది వంశాచారముగావచ్చు యీ పశువులను మేపు
వృత్తిని మానివేయుచున్నారు. ఆదిమవాసులుండు ప్రాంతములలో. పాలకు
పెరుగునకు ఎక్కువ గిరాకి లేకపోవుటయే యిందుకు కారణము. ఇప్పుడు వీరు
వ్యవసాయము జేసికొని లేక వ్యవసాయ కూలీలుగా పనిచేసి జీవించుచున్నారు.
ఈ ప్రాంతములలో, లోపలనుండు గ్రామములలో నివసించు గౌడులు కొంత
మంది పోడు వ్యవసాయమునుగూడ చేయుచున్నారు.

గౌడజాతిలోని పురుషుడుకుగాని, కొంతమంది సోదరులుకుగాని
ప్రధాన వారసత్వ విధానమెట్టిదనగా, అప్పటివరకు తాము ఆచారముగా
నుపయోగించుచున్న, లేక తాము అప్పటికి సొంతదార్లయి వున్న ఆస్తిని
మాత్రమే వారు పొందగలరు. ఆచారములు, సంప్రదాయములు స్వంతముగా
తెలిసి యుండుట, జ్ఞాపకము మొదలైన విషయములు స్థిర, చరాస్తుల సంక్ర
మణమునందెంతో ప్రాముఖ్యత వహించినవి. గౌడులు యింకను బ్రతుకు
దెరువు చూచుకొను అవస్థలోనే యున్నారు కాబట్టి ఆస్తులుగా చెప్పుకొన దగి
నవి, వీరికిచాల తక్కువగా నుండును వీరికుండు ఆస్తులు పూరి గుడిశె, పశువులు,
కొంత భూమి, కొద్దిపాటి నగలు మొదలైనవి. కుటుంబ పెద్దగనుక తాను
బ్రతికి యుండగా పంపకము చేసిన ఎడల తాను కొంత భాగమునుంచుకొని
చిన్నకొడుకుతో కలసి నివసించును. తండ్రి మరణమువరకు ఆయనను కనిపెట్టి
చూచి నందులకు చిన్నకొడుకునకు తండ్రియిల్లు లభించును. పశువులను సమా
నముగ పంచుకొందురు. మామూలుగా సోదరులందరు విడివిడిగా జీవించుచూ,
భూములను కలసి సాగుచేయుచూ, వచ్చినపంటను సమానముగా పంచుకొనెదరు.
ఈ ఆస్తిగురించి వచ్చు వివాదములన్నింటిని, వీరి సంప్రదాయపు గ్రామ
పంచాయితి "బరోబాయి" పరిష్కరించును.

ఈ గౌడుతెగవారు మిగిలిన ఆదిమ తెగలవలెనె, వారి సంప్రదాయపు
దేవతలైన సంకుదేవత, నిశాని దేవత, సారు మంగల, జకరదేవత, నందిదేవత,
టాకురాని, బారాడిని మొదలైన వారిని పూజించుచూ మిగిలిన గ్రామస్తు
లందరితో గలసి ప్రతీ సంవత్సరము పండుగలను జేసెదరు. ప్రతీ దీపావళిపండుగ

రోజున తమ పూర్వీకుడైన శ్రీకృష్ణ భగవానుని పూజించెదరు. వీరు "గౌడ నాట్" అను జానపద నృత్యమును జేసెదరు. దీపావళి పండుగ రోజున కోలాటములు వేయుచూ, పురుషులందరునూ యీ నృత్యము జేసెదరు. ఈ జానపద నృత్యమును జేయుచూ శ్రీకృష్ణ భగవానుని స్తుతించుచూ, భక్తిపాటలు పాడెదరు. ప్రతీ పండుగ సమయమందును వీరు తమ "గౌడనాట్" తోబాటు, "దిమ్సా" నృత్యమునుగూడ జేసెదరు. అరకు లోయలో నివసించు వీరిలో కొంతమంది జైన మతమును స్వీకరించి, కాషాయ వస్త్రములను ధరించుచున్నారు. వీరు గొడ్డు మాంసము, పంది మాంసము తినరు.

# చెంచువారు

| | | |
|---|---|---|
| తెగ | : | చెంచు |
| నివసించు ప్రదేశములు | : | 1. కర్నూలు జిల్లా<br>2. మహబూబ్‌నగర్ జిల్లా |
| జనాభా మొత్తం | : | 17,609 |
| పురుషులు | : | 9042 |
| స్త్రీలు | : | 8567 |

చెంచువారు తెలుగు మాట్లాడు ఆదివాసులు. నల్లమలి పర్వత శ్రేణులలో కృష్ణానది కిరువైపులనుండు కొండలు వీరి నివాస స్థానములు. వీరిలోకొంత మంది గుంటూరు, నెల్లూరుజిల్లా గ్రామప్రాంతములలోకూడానివసించుచున్నారు. 1961వ సం॥ జనాభా లెక్కల ప్రాకారం మొత్తం 17,609 చెంచులున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం ఆదివాసుల జనాభాలో వీరి సంఖ్య 1.3 శాతంగా వున్నది. వీరుండు ప్రదేశములు సుమారు 300. అ. నుండి 2500 అ. ఎత్తు వరకు గల కొండ చరియలలో గలవు. ఈ ప్రాంతము వేటాడి జీవించె పురాతన జాతి స్థావరమువలె గనబడును.

ఎంతో కాలము కలసి యుండినను వీరందరొక్కరీతిని గనబడరు. మామూలుగా, వీరు బక్కపలుచుగా నుండి, మధ్యరకపు కాయము కలిగి యుందురు. వీరి శరీరములు నలుపు, గోధుమ వర్ణము, చామనచాయలతో నుండును. వీరికండ్లు సాధారణముగా గోధుమవర్ణముతోనుండును. కాని నల్లటి కండ్లవారుగూడ గలరు. వీరియందు గనబడు విపరీతమైన పురాతనపుటలవాట్ల వలన సాంస్కృతి అభివృద్ధిచెందక ఒక రకమైన దేశద్రిమ్మరులువలె గన్పడుదురు.

చెంచువారు యిదివరలో ఆకులతో తమ వంటని గప్పుకొన్నను యిప్పుడు మొగవారు గోచీలను ధరించుట, ఆడవారు చీర, రవికను, ధరించుట మొదలుపెట్టినారు. నల్లమల కొండలందుండు చెంచువారు గోచీలను మాత్రముపయోగించుచున్నారు. గత రెండు దశాబ్దములనుండియు, కృష్ణానది ఉత్తర గట్టుపైనుండువారు, నగర, గ్రామప్రాంత వాసులమాదిరిగనే బట్టలు వేసుకొనుట నేర్చినారు. ఈ రోజులలో ఆడువారు, మొగవారు, బజార్లలోను, వీధి

అమ్మకపుదార్ల వద్దను కొన్నబట్టలను నగలను ధరించుచున్నారు. పురుషులు మొల త్రాడుపైనుండి చిన్న గుడ్డముక్కను గోచీమాదిరిగా పెట్టుకొందురు. దీని చివరలు పెద్దగాయుండి, వెనుక పిరుదలపైనను జారవిడుతురు. దీని కొరకై వేరే బట్ట కొనక తమ స్త్రీలు ధరించు చీరలనుండి చించిన పీలికలను ధరింతురు. ఈ గోచీలను వీరి స్త్రీలే చించి తయారుచేసి తమ పురుషులకిత్తురు.



చెంచువారు తేనె పట్టువలెనుండు తడికల గోడలు కల గుడిశెలందు నివసింతురు. ఇవి వీరి భార్యా బిడ్డలకు చాలీచాలక నుండును. సంవత్సరములో కొంత భాగమైనను వీరిలో కొన్ని కుటుంబములు, చిన్నచిన్న నివాస స్థావరములలో నివసించుచూ తమ జాతివారికి దూరముగా నుందురు. తేనెప్రోవు చేయుటకు పోవునప్పుడు వీరు తమ సహోదరులకంటె, బంధువులవెంట పోవుట విశేషము. తేనెను ప్రోవుచేయు కాలమునందు వీరు బంధువులతో నివశించుటగలదు.

వీరు పితృసంక్రమణ మాచారులైననూ, తేనె ప్రోవుచేయు కాలమందు అత్త
వారి యింటనుండుట కలవాటుపడినారు.

చెంచువారిలో ఎక్కువమంది నల్లమల కొండలలోని ఎత్తైన ప్రదేశములలో
నివసించుచూ అందలి అడివినందు దొరకు పండ్లు, వ్రేళ్ళను, యితర అట
సంపదనుతిని జీవించుచున్నారు. చెంచువారు తమ ఆహారమునిమిత్తము ప్రోవుచే
నిలువ చేసుకొను బుట్టపైనను, తమ తవ్వుగోలపైనను ఎక్కువగా నాధార
యుందురు. దొరకు పండ్లు, చిన్న మొక్కలు మొదలైనవి ఋతువులను
మారుచుండును. చెంచువారి ముఖ్యాహారము దుంపలు, తీగలు, తలవ్రేళ
చిన్నచిన్న మొక్కలు. వీనిలో కొన్ని సంవత్సరమంతయును, అన్ని అడవుల
దొరుకును మిగిలినవి కొన్ని ఋతువులలో, కొన్ని ప్రాంతములలో
కును. ఈ దుంపలన్నింటిలో ముఖ్యమైనది నల్లగడ్డ అను పెద్ద ఆకులను గలి
పసుపువర్ణపు మొక్కయొక్కదుంప. ఈదుంప శీతాకాలము మొదటినుండి వ
కాలము వచ్చువరకు దొరకును. అందుచేత చెంచువారు ఆర్థిక సంవత్సరమ
మూడు ఋతువులు గలవని చెప్పవచ్చును. అవి ఏవనగా 1. జనవరి, ఫి
మార్చినెలలో ఎక్కువగా ఆహారము దొరకు సమయము. 2. రెండవది ఏ
మే, జూన్ మాసములు. ఇది తగు మాత్రపు ఆహారము దొరుకు కా
3. మూడవది సంవత్సరాంతమువరకు ఉండును. ఇది చాలీచాలని తిండితో క
మాడియుండు కాలము.

కొన్ని ఋతువులలో చెంచువారు తమ ఆహారమును తాము ప్రో
తేనెతోబాటు వాడుకొనుట గలదు. కొండ శివార్లలో నుండు తేనెపట్టు
మే, జూన్ నెలలో వీరు తేనెను ప్రోగుచేయుదురు. తేనెను ప్రోగు చేయ
మంచి నైపుణ్యము, ధైర్యము ఉండవలెను. ఇటువంటి తరుణములలో
లొంటరిగా బయలుదేరక, యిద్దరు లేక ముగ్గురు బయలుదేరుదురు. ఈ
చరియలనెక్కుటకు పెద్దపెద్ద మోకులనుపయోగింతురు. కొండ శిఖర
కొంచెము వంపు గలిగినచోటున యీ తేనెపట్టులుండును. ఈ త్రాళ్ళను
శిఖరాగ్రమునున్న చెట్టుకుగట్టి, బావమరిదియో, అల్లుడో లేక మరియొక
కాపలా కాయును. జ్ఞాతులకంటే వీరియందే వీరికెక్కువ నమ్మకము. ని
నమర్చిన వెదురునొకదానిని యీ త్రాటినుండి క్రిందికి వ్రేలాడదీయుదురు
వాత చెంచు యీ త్రాటినుండిజారిఈవెదురుపై నిలచి గట్టిగాదానికిచుట్టుకొ
నుపయోగించుటకు వీలుగలుగ జేసికొనును. శిఖరముపై నున్నవారు ఒక
కొక్కెములు గలిగినవెదురుకర్రను వీనికందునట్లు పైనుంచి క్రిందికి వదు

ఈ కఱ్ఱను చేతితో పట్టుకుని, తానున్న త్రాటిని తాను తేనెపట్టు చేరువరకు, వెనుకకు ముందుకువూపును తాను దగ్గరకొచ్చిన వెంటనే, దూరమునుచూచి, తేనె పట్టునందు, యీ ముళ్ళవెదురును గ్రుచ్చి వదిలివేయును. ఈ వెదురుని గట్టిన త్రాటిచివర పై నున్నవారిచెంత యుండును. తర్వాత యితడొక కఱ్ఱ కత్తిని బట్టుకొని ఊగుతూ యీ తేనెపట్టును కొండనుంచి తొలగించును. తేనె పట్టు ముళ్ళకఱ్ఱను యిదివరకే గ్రుచ్చబడి యుండుటవలన, కొండనుండి విడిన వెంటనే గాలిలో వ్రేలాడుచూ పైకితోడివేయబడును. రెండవ విధానమేమనగా యీతేనెపట్టు కొండ శిఖరములపై నున్నప్పుడు, చెంచులు నడుముకుకట్టిన బుట్టతో కొండకెగబ్రాకెదరు. తమతో తెచ్చిన ఆకులను కఱ్ఱలకు కట్టి కాల్చి



పొగపెట్టి తేనెటీగలను పారదోలెదరు. తర్వాత కత్తితోగాని, చెక్కతోగాని యీ తేనెపట్టునుతీసి బుట్టయందుంచి క్రిందికి వచ్చెదరు మూడవరక మేమనగా యీతేనెపట్టులు గనుక చెట్లకొమ్మలలో నుండిన ఎడల, మామూలుగ చెట్లెక్కి తేనెటీగలను పొగబెట్టి పారదోలిన తర్వాత, చెయ్యితో చిన్నచిన్న ముక్కలుగా తేనెపట్టును బయటకు దీయుదురు. నాల్గవరక మేమనగా, ఎక్కుటకవకాశము లేని స్థావరములలో తేనెపట్లుండిన ఎడల, బాణములకు త్రాళ్ళనుగట్టి, వాటిని పట్టునందు గొట్టెదరు. తర్వాత తమ తేనెబుట్టను మోకాళ్ళసందున బట్టుకొని, త్రాటిద్వారా క్రిందికి జారు తేనెను బుట్టలో పట్టెదరు. ఈ తేనెపట్టులు బట్టు శిఖరాగ్రములు ఈ చెంచు వారిలో కొన్ని గోత్రములవారి ఆదీనములోనుండి,

అవి వారి పూర్వీకులనుంచి సంక్రమించిన ఆస్థిగానెంచెదరు. ఇతరుల నెవ్వరి
యీప్రదేశములందు తేనెను ప్రోవుచేయనివ్వరు.

పిన్నవారు, పెద్దవారు విల్లంబులు ధరించినను, చెంచువారు పెద్ద గ
గాండ్రుగాదు. ఎందుచేతననగా వారికి వేటవలన వచ్చు ఆహారము చాలతక్కు
వీరు ఈ విల్లంబులను, కుందేళ్ళను, ఉడతలను, కోతులను కొట్టుట కుపయో
చుచున్నారు. దట్టించు తుపాకులను, వీరు సాంబరు, జింకలను, అప్పుడప్పు
ఎలుగుబంటి, పులిని వేటాడుటకు ఉపయోగింతురు. వీరికిగాలముతో చేప
బట్టు విధానము గూడ తెలియును. చెంచువారు అడవులందు రోజుకూలి
వెదురు కర్రలను కొట్టియిచ్చెదరు. వీరుచిన్నతరహా అటవీసంపదను ప్ర
చేయుట, బుట్టలనల్లుట, సాంబరు కొమ్ములను సేకరించి అమ్ముట మొద
వాటితో జీవించెదరు. అడవులలో నివసించు చెంచులలో కొద్దిమంది నెలలో
రోజులకు పైగా ఆహారధాన్యములనుపయోగింతురు.

చెంచువారెన్నడును, పశువులను మచ్చిక చేయలేరుగాని, కుక
మాత్రము వీరివెంట వుండును. కాని యిప్పుడప్పుడే, అమరాబాద్ ప్రాం
లోని చెంచు గూడెములలో బర్రెలను పెంచుటకు అలవాటు పడినారు. క
నది దక్షిణపు గట్టున, నల్లమల అడవులందు నివసించువారికి వ్యవసాయ
గురించి తెలియదు. కాని అమరాబాద్ ప్రాంతములోని చెంచులు వ్యవ
మును నేర్చినారు.

తొలినుండి స్వతంత్రవర్గముగా నుండుటచేత చెంచు సమాజము
నేరమునైననూ ప్రాయశ్చిత్తముద్వారా పరిష్కరించవచ్చును. ఉపనొల్ల
నకుపరిహారము పెద్దలకువిందుజరుపుట. నేరస్థుడు కులపెద్దలకు విందునిమి
ఖర్చును భరించవలెను. ఈ కులపెద్దల సంఘమునందు నేరములేక తగాదా
అన్ని గోత్రముల పెద్దలు పాల్గొందురు. గ్రామనాయకుడు పెద్దమ
వ్యవహరించును. ఈ కుల పంచాయితి నేరస్థుని గ్రామమందు జరుప
అతను అక్కడకు వచ్చిన పెద్దలందరకు భోజనమేర్పాటు చేయవలెను
స్థుడు గనుక అట్లంగీకరించనిచో, పెద్దలు వానికుండు మేకనో లేక ద
లాగుకొని, మేక అయిన దానిని అక్కడేచంపెదరు. దూడ అయిన
ధాన్యమున కమ్మెదరు. ఈవిధముగా విందు ముగిసినతర్వాత నేరస్థుడు
లుగా సమాజమునందు చేర్చుకొనబడును. ఎవరి భార్యనైన ఎత్తుకొని
ఎడల నేరస్థుడు, ఆమెభర్తకు వివాహకాలమందయిన ఖర్చును తిరిగి యి
వలెను. వివాహకాలమందేమి రొక్కము ఖర్చుచేయనిఎడల, భార్యను

కున్నవాడు, నేరస్తుడిచ్చు సారాయినిత్రాగి ఉపశమనము పొందును. అంతేకాని అనురాగముభంగమయినందుకుగాని, మానసిక వ్యధకుగాని పరిహారమిప్పించుట అనెడిదేదిలేదు.

చెంచువారికి గర్భనిరోధకపు పద్ధతులు తెలియనందువలన, వీరిస్త్రీలు వివాహమైనంతనే గర్భవతులగుచున్నారు. ఎవరైన స్త్రీ చాలకాలము వరకు గర్భవతిగాని ఎడల, యీ గొడ్డుమోతు తనముతమ కుటుంబదైవపు అలకవలన కలిగెనని భావించి, ఉపహారములు చేయుదమని మొక్కుకుందురు. గర్భవతు లుగా నున్నస్త్రీలు తాము తినుతిండిలోజాగ్రత్తతప్ప వేరు విధములైన ఆంక్ష లను, నిబంధనలను పాటింపరు. వీరి గుడిసెలయందే మంత్రసాని, మిగిలిన స్త్రీల సహాయముతో, స్త్రీలు ప్రసవించెదరు. చెంచువారికి నామకర్ణము చేయు ఉత్స వము లేకపోవుటచే తల్లిదండ్రులే తమ బిడ్డలకు పేరుబెట్టెదరు.

వీరిలో బాలబాలికలు పెద్దవారగువరకు తల్లిదండ్రులు వీరి వివాహ ములను తలబెట్టరు. అడవులలో యువతీయువకులు కలసి తిరుగుటచే, వివాహము నకు ముందే, చాలమంది యువతులు యువకులతో శారీరక సంబంధమును గలిగి యున్నారు. వివాహమునకు ముందే యిటువంటి స్త్రీ పురుష సంబంధములను, పిల్ల తల్లిదండ్రులుగాని, పెద్దలుగాని ప్రోత్సహించరు. కాని ఆడపిల్లలను, మగ పిల్లలతో తిరగవద్దని ఆంక్షలెప్పుడును పెట్టరు. సాధారణముగా సంప్రదింపులతో జరుగు వివాహమే వీరియందు ప్రాముఖ్యత వహించియున్నది యువతీ యువ కుల యిష్టముపై వారి తల్లిదండ్రులు, సంప్రదింపులుజరిపి వివాహమును గావిం తురు చనిపోయిన సోదరుని భార్యను వివాహమాడుట గూడ వీరియందుగలదు. "మారుమనువు" అను విధివా పునర్వివాహములుగూడ వీరు చేసికొందురు.

చెంచువారు కంటికి కనుపించని శక్తులపై ఎంతయో నమ్మకముంచి, వీటిని ఎన్నో విధములైన ఉపహారములతో నర్చింతురు. వీరికి దేవుడన్న బహు నమ్మకము. కాని మతోన్మాదముకాని భయోపభయములుగాని లేవు వీరు పూర్వపు భాషను మర్చిపోయి తెలుగుకు అలవాటు పడుటచే, వీరిదేవతలుగూడ వారి పాతపేర్లనుపోగొట్టుకొని, తెలుగుమాటలచే పిలువబడుచున్నారు. గారెల మైసమ్మ, గొలుసమ్మ, గంగమ్మ, ఎల్లమ్మ, లింగయ్య, వీరభద్రుడు, పోలేరమ్మ మరియు పోతురాజులను పూజింతురు. దీనినిబట్టి హిందూమత సంబంధమైననూ చెంచుల మౌలికావిశ్వాసములింకను తమ ప్రాముఖ్యతను కోల్పోలేదని స్పష్ట మగుచున్నది.

దురదృష్టవశాత్తు చెంచులు పిరికివారుగా పరిగణించ బడుత
నిజానికి వారెంతో ధైర్యము తో అడవులలో నిశరాత్రులందు ఒంటరి
రించుచుందురు. కాని క్రొత్తవారిని చూచినప్పుడు వీరుబిడియము, సం
చూపుటవలన యితరులు తమ ననోన్యత భావముతో చూసెదరన్న భ
వలన, బయటవారు యీ తెగవారినీవిధముగ నెంచిరి. కాని ఎవరైనను
వారిమధ్య నివసించి, పరిశీలించినచో చెంచుల చిరునవ్వుతో వెలిగిన
ముఖములను గమనించవచ్చును. స్త్రీ పురుషులు పని చేయుచున్నప్
విశ్రాంతి తీసుకొనుచున్నప్పుడు, ప్రదర్శించు హావభావములు ఎంతయో ఆహ్
కలిగించును.

# తోటీలు

| | | |
|---|---|---|
| తెగ | : | తోటీ |
| నివసించు ప్రదేశములు | : | అదిలాబాద్ జిల్లా |
| జనాభా | : | 546 |
| పురుషులు | : | 285 |
| స్త్రీలు | : | 261 |

ఈ తోటీలు మామూలుగా తోటీలు అనబడి చిన్నచిన్న తెగల సమూహాములతో 546 నుంచి జనాభాను కలిగియున్న తెగ. వీరు అదిలాబాద్ జిల్లాలోని అనుసూచిత ప్రదేములలో గోండువారు, ప్రధానులమధ్య నివసించు చున్నారు. మట్టితోగాని, లేక తడికలతో నిర్మించిన గోడలతో వేసిన పూరి పాకల్లో వీరు నివసింతురు. ప్రధానుల వలనే వీరుకూడా గోండుజాతిలో కొన్ని కుటుంబములకు వాధ్యగాండ్రుగాను, శుభకార్యములందు పాటలు పాడువారు గాను పనిచేయుదురు. సామాజికంగాను చేయు వృత్తులలోను గోండువారితో సరిపోవునట్లున్నను వీరు ప్రధానులకంటె తక్కువవారిగా పరిగణించబడు చున్నారు. శారీరకముగా చూచిన వీరు ప్రధానులకన్న ఎక్కువ పురాతనముగా నుండి నల్లని శరీరచాయ వర్ణముగా నుండును. వీరు ప్రధానులకంటె తక్కువగా నుండుటచే యీ ప్రాంతములోని తెగల సామాజిక వ్యవహారములలో క్రింది మెట్టునందున్నారు. ప్రధానుల యింఢ్లయందు మరాఠీ వాడుక భాషయైనా, వీరిది గోండీభాష. ఇదికాక వీరుప్రధానులకంటే గోండువారితో ఎక్కువకాలము నుంచి సంబంధముగలిగియున్నామని చెప్పుదురు. వీరు పాడెడి పాటలు, చెప్పెడి కథలు, ప్రధానులు చెప్పెడి మాదిరిగా నున్ననూ భీమన్న గురించి వీరు చెప్పు కథలలో ఎక్కువ ప్రాముఖ్యతను వహించి యున్నారు.

వీరి సామాజిక వ్యవస్థ ప్రధానుల వలెనుండి గోండువారి సామాజిక వ్యవస్థపై నాధారపడియుండి సోదర గోత్రములను గలిగి యున్నది. వీరి యొక్క సామాజిక ఆచారములు, దేవతలు, వారికగు పూజాపునస్కారము లన్నియు గోండువారితో ప్రతీ అంశమును పోలి యుండును. అనాది నుండివచ్చు గాయకులు, వాద్యకార్ల వృత్తులేకాక వీరు వెధురుతో వస్తువులనల్లి జీవింతురు.

దురదృష్టవశాత్తు చెంచులు పిరికివారుగా పరిగణించ బడుతున్నారు. నిజానికి వారెంతో ధైర్యముతో అడవులలో నిశరాత్రులందు ఒంటరిగా సంచరించుచుందురు. కాని క్రొత్తవారిని చూచినప్పుడు వీరుబిడియము, సంకోచము చూపుటవలన యితరులు తమ ననోన్యత భావముతో చూసెదరన్న భావముల వలన, బయటవారు యీ తెగవారినీవిధముగ నెంచిరి. కాని ఎవరైనను చెంచు వారిమధ్య నివసించి, పరిశీలించినచో చెంచుల చిరునవ్వుతో వెలిగిన పెక్కు ముఖములను గమనించవచ్చును. స్త్రీ పురుషులు పని చేయుచున్నప్పుడును, విశ్రాంతి తీసుకొనుచున్నప్పుడు, ప్రదర్శించు హావభావములు ఎంతయో ఆహ్లాదము కలిగించును.

# తోటీలు

| | | |
|---|---|---|
| తెగ | : | తోటీ |
| నివసించు ప్రదేశములు | : | అదిలాబాద్ జిల్లా |
| జనాభా | : | 546 |
| పురుషులు | : | 285 |
| స్త్రీలు | : | 261 |

ఈ తోటీలు మామూలుగా తోటీలు అనబడి చిన్నచిన్న తెగల సమూహాములతో 546 నుంచి జనాభాను కలిగియున్న తెగ. వీరు అదిలాబాద్ జిల్లాలోని అనుసూచిత ప్రదేములలో గోండువారు, ప్రధానులమధ్య నివసించు చున్నారు. మట్టితోగాని, లేక తడికలతో నిర్మించిన గోడలతో వేసిన పూరి పాకల్లో వీరు నివసింతురు. ప్రధానుల వలనే వీరుకూడా గోండుజాతిలో కొన్ని కుటుంబములకు వాద్యగాండ్రుగాను, శుభకార్యములందు పాటలు పాడువారుగాను పనిచేయుదురు. సామాజికంగాను చేయు వృత్తులలోను గోండువారితో సరిపోవునట్లున్నను వీరు ప్రధానులకంటె తక్కువవారిగా పరిగణించబడు చున్నారు. శారీరకముగా చూచిన వీరు ప్రధానులకన్న ఎక్కువ పురాతనముగా నుండి నల్లని శరీరచాయ వర్ణముగా నుండును. వీరు ప్రధానులకంటె తక్కువగా నుండుటచే యీ ప్రాంతములోని తెగల సామాజిక వ్యవహారములలో క్రింది మెట్టునందున్నారు. ప్రధానుల యిండ్లయందు మరాఠీ వాడుక భాషయైనా, వీరిది గోండీబాష. ఇదికాక వీరుప్రధానులకంటే గోండువారితో ఎక్కువకాలము నుంచి సంబంధముగలిగియున్నామని చెప్పుదురు. వీరు పాడెడి పాటలు, చెప్పెడి కథలు, ప్రధానులు చెప్పెడి మాదిరిగా నున్ననూ భీమన్న గురించి వీరు చెప్పు కథలలో ఎక్కువ ప్రాముఖ్యతను వహించి యున్నారు.

వీరి సామాజిక వ్యవస్థ ప్రధానుల వలెనుండి గోండువారి సామాజిక వ్యవస్థపై నాధారపడియుండి సోదర గోత్రములను గలిగి యున్నది. వీరి యొక్క సామాజిక ఆచారములు, దేవతలు, వారికగు పూజాపునస్కారము లన్నియు గోండువారితో ప్రతీ అంశమును పోలి యుండును. అనాది నుండివచ్చు గాయకులు, వాద్యకార్ల వృత్తులేకాక వీరు వెధురుతో వస్తువులనల్లి జీవింతురు.

ఇదిగాక అడివియందు దొరకు మందుమాకులకు పనికివచ్చు వృక్షవేళ్ళను, దుంపలను సేకరించి నగర ప్రాంతము లవారి కమ్ముదురు. తోటీ స్త్రీలలో పచ్చ బొట్టు పొడుచుటలో చాల ఆరితేరినవారు. యీ స్త్రీల చేతులమీదను, వంటి మీదను ఎక్కు వగా కనబడు పచ్చబొట్లు వీరు వేసినవే, తోటీ స్త్రీలు గోండి గ్రామము లకుపోయి పనలు చేసుకొని డబ్బు సంపాదింతురు. ఇప్పుడిప్పుడే కొంతమంది తోటీలు వ్యవసాయము చేయుటకు, వ్యవసాయపు కూలి చేయుటకు స్థిరపడుచున్నారు. కాని వ్యవసాయము నభివృద్ధిచేయుటలో వీరు చాల వెనుకబడి యున్నారు. కారణమేమనగా వ్యవసాయమే ముఖ్య జీవనోపాధిగా వారంగీక రింపలేక పోపుటయే.

అదిలాబాద్ జిల్లాలోని అనుసూచిత ప్రదేశములలోనుండు తోటీల మధ్యను, నగర గ్రామ ప్రాంతముల నివసించుచూ వృత్తివలన తోటీలని పిలువబడి కులాల తెగల మధ్యను ఎంతయో వ్యత్యాసము గలదు. విశాఖజిల్లాలో రెల్లి జాతివారికి, వారివృత్తి పాకీపని అగుటవలన తోటీలని, కర్నూలు, నెల్లూరు జిల్లాలోని యానాదులను వూడ్చి పాకి పనిచేయుటచే తోటీలని పిలుచుచున్నారు. యిదే విధముగా రాయిలసీమలోని అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలలోని మాలమాదిగలకు, విశాఖజిల్లాలో గ్రామసేవకులైన రెల్లి వారికిని ఉపయోగించు చున్నారు. ఈ గ్రామ నౌకర్లు శవములను పూడ్చుటకు గోతులను, త్రవ్వుటకు, శవదహనము చేయుటకు, సత్రములు శుభ్ర పరుచుటకు, తదితర హీనమైన పనులు చేయుటకు వీరి నుపయోగింతురు. ఇందుచేత, సామాజికంగాను, సాంస్కృతికముగాను వృత్తులలోను అదిలాబాద్‌లోని తోటీలకు వృత్తి చేత తోటీలను పిలువబడి ఆంధ్రప్రాంతకుల తెగలకు వీరితో భేదము గలదు. తోటీ అను పేరుకుతప్ప యీ రెండును రెండు విభిన్నజాతులకు చెందినవి.

# నాయకపోడు

| | | |
|---|---|---|
| జాతి | : | నాయకపోడు |
| పర్యాయపదములు | : | నాయక్, పాండవనాయక్, పద్మనాయక్ |
| నివసించు ప్రదేశములు | : | తూర్పు, పశ్చిమ గోదావరి, ఖమ్మము, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలు. |
| జనాభా : నాయకులు | : | 2902 |
| పురుషులు | : | 1,454 |
| స్త్రీలు | : | 1,448 |

మహారాష్ట్రములోని కిన్వత్‌నుండి ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరిజిల్లాలోని కన్నాపురమువరకు గోదావరి గట్లపైనుండు అడవులలో వ్యవసాయమే ముఖ్యాధారముగా జీవించు నాయకులు లేక నాయకపోడులను అనుసూచిత తెగ నివసించుచున్నది. వరంగల్, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలో నాయకపోడులని, ఖమ్మం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో నాయకులని వీరిని పిలిచెదరు. తెలంగాణాజిల్లాలలో వీరు తాము పద్మనాయకులమని, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో పాండవ నాయకులమని చెప్పుకొనెదరు. 1961వ జనాభా లెక్కల ప్రకారము వీరి మొత్తం జనాభా సంఖ్య 2902. వీరెక్కువగా కరీంనగర జిల్లాలోని మహదేవపూర్ ప్రాంతపు అడవులలోను, అదిలాబాద్, వరంగల్, ఖమ్మం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో అచ్చటచ్చటను గలరు.

నాయకపోడులు ఊరిశివార్లనున్న ప్రత్యేకముగా చిన్నపల్లెలలో నివశింతురు. ప్రతినాయకపోనియిల్లు రెండు చిన్న యిల్లులుగా విభజించబడియుండును. ఒకదానిలో యావత్తు కుటుంబమును, రెండవదానిలో వీరికున్న పశుసంపదయు నివశించును. వీరు సాధారణముగా తెలుగును మాట్లాడుదురు. గాని అదిలాబాద్ జిల్లాలోనివారు మాత్రమింకను వారి స్వభాషయైన నాయకపోడిమాట్లాడుదురు. వీరు చామనఛాయనుండి నలుపువరకు శరీరచ్ఛాయను కలిగి మధ్యరకపుఎత్తులో, బక్కపలచనైన శారీరకాకృతిని కలిగియున్నారు. గోండ్లు, కోలములులకన్న అందమైన సన్నటి ముక్కులతో చిన్న శరీరముతో వీరు కన్పడుదురు.

నాయకపోడి జాతియందు యావత్తు సామాజిక వ్యవస్థ కుటుంబమే ప్రాతిపధిక. ప్రతీ వ్యక్తి పెండ్లి అయినకొద్ది కాలమునకు వేరు కాపురముపెట్టి తన కుటుంబము నిర్వర్తించుకొనును. అధికారములన్నియు పితృ సంక్రమణ మైనవి కనుక, తండ్రి తర్వాత పెద్ద కుమార్డు యింటికి పెద్ద యవును. భార్యా భర్త లిరువురు కుటుంబమునకు అవసరమైన పోషణగురించి సమానముగా కష్ట పడుదురు. వ్యవసాయము నందలి కష్టమైన పనులు, అటవియందలి పని, వ్యవ సాయపుకూలిపని, వేట మొదలైనవి మగవారికిని, వ్యవసాయమునందుండు చిన్న తరహాపనులు, పిల్లల పెంపకము, వంటచేయుట, పశువులను కాచుట మొదలైన నవి ఆడువారిపనిగను విభజించబడెను. ఒక వంశకర్తయొక్క సంతానమునకు చెందిన వారమనుకొను కుటుంబాల వారందరును ఒకే యింటిపేరు కలిగి యుందురు. ఇంటిపేరు అనునది అస్యవర్గ వివాహ ప్రాతిపధికగా పితృ-లేక బంధువర్గం కాని యింటిపేర్లన్ని వివాహములు గావించుటకు పనికిరావు. కొన్ని ప్రత్యేకమైన యింటిపేర్లుకలవారి మధ్య మాత్రమే వివాహములు జరుగు టకు అనుమతించబడెను. ఎందుచేతనగా, ఒకేయింటి పేరుగల వారెచ్చట నున్నను స్త్రీ పురుషులు మిగతా అన్నిజాతుల వలెనే వీరుకూడా సోదరి సోదరు లుగ నడుచు కుందురు. వర్షాలు మొదలైన మానవాతీత ప్రకృతి శక్తులపై వ్యవసాయం ఆధారపడి ఉండడంచేత నాయకపోడులలో మత విశ్వాసం మెండు. వారి సాంఘిక ఆర్థిక జీవనములో మతము పూర్తిగా చోటుచేసుకొనిఉంది. వీరియొక్క మత సంబందమైనది వివాహములో మంత్రముల ప్రమేయము, మానవరూపములో నున్న దేవతలు, దెయ్యములు, అనేకమైన దేవతలను పూజించుట, జంతువులనుకూడా దేవతలుగా భావించుట, మొదలైన వాటితో నిండి యున్నది. చనపోయిన పూర్వీకుల గురించి పూజలను జరిపి వారి ఆత్మ లను రప్పించి మాట్లాడుట, వివిధ ఆచారాలకు, కట్టుబాటులకు సంప్రదాయము లకు పౌరాణికగాథలు ప్రాతిపధిక ఉండుట మొదలైనవి వారి నిత్యజీవితములోని విషయములు! నాయకపోడు జీవితంలోని ప్రతి నిత్యావసరంలోను ఏదోఒక దేవత ప్రమేయములో ఉండాలని భావించుట విశేషము అందుచేతనే భూదేవి, ముత్యా లమ్మ, గంగమ్మ, మైసమ్మ, సమ్మక్క, సరలమ్మ, పోలిగాడు, పెద్దమ్మ, వన దేవత మొదలైన దేవతలు వీరి నిత్య జీవితంలో ఎంతో ప్రాముఖ్యత వహించి యున్నారు. యీ ప్రాముఖ్యము చేతనే దేవతాగణములు 1. దయగల దేవతలు 2. దుష్ట దేవతలు అని విభజించినారు. మొదట చెప్పబడిన వారిని ప్రేమచే పూజించియు, రెండవరకము వారిని భయపడి వారికి వలయు పూజ పునస్కార ములు చేసి సంతృప్తి పరచియు, వారిని కొలచుచున్నారు. వీరికి ముఖ్యమైన

దేవత లక్ష్మీదేవత పాండవులను కూడ వీరు కొలచుటకలదు. చచ్చిన తర్వాత ప్రాప్తించు నను స్వర్గ నరకములగురించి వీరికి బహుతక్కువ తెలియును. కాని చనిపోయినవారు తిరిగి మరల ఉద్భవించెదరని పునర్జన్మ, ఆత్మ ఒకచోటినుంచి వేరొక చోటికి పోవునను నమ్మక మెంతయో గలదు. ప్రతి నాయకపోడి గ్రామమునందును వీరియొక్క దయగల దేవతలనుంచుటకై ప్రత్యేకమైన గుడిశె ఒకటి గ్రామమధ్యన ఉండును. పూజారియో లేక గణాచారి ప్రతి గ్రామమును యుండుట తధ్యము ఇతను వీరి సాంఘిక, మతవ్యవహారము లన్నింటిలోను ప్రముఖపాత్ర వహించును. వీరు ఆచార కర్మలననుసరించునప్పుడు ఎంతయో శుచిగానుండి మడి పట్టుదురు. కుల పండుగజేయు నెలరోజులును గ్రామములోనుండు యువకులందరును పనులుమాని అన్నతమ్ముల వరుసలో ఉండు యింటి పేర్ల వారి దేవతల నూరేగింతురు.

నాయకపోడులందు ఏకపత్నిత్వమే బహు భార్యత్వముకన్న ఎక్కువ ప్రాముఖ్యముగానున్నది. జీవిత భాగస్వాములనెన్నిక చేయుటలో మగవారితో పాటు ఆడువారికిగూడ సమానహక్కుగలదు. కాని పురుషుడు, పిల్ల తల్లి తండ్రులకు కన్యాకట్నము (వోలి) యివ్వవలసి యున్నది. వివాహిత గనుక మొదటి వానిని వదలి వేరొకని తిరిగి వివాహము చేసికొనినచో, మొదటి భర్త యీ కన్యకట్నమును తిరిగి పొందును. వీరిలో చనిపోయిన సోదరుని భార్యను వాని తమ్ములలో నొకరు వివాహము చేసుకొను ఆచారము కలదు. గనుక, అట్టి విధముగా జరుగక ఆ విధవరాలు గనుక బయట వారి నెవరినైన పెండ్లిచేసి కొనినచో ఆమె చనిపోయిన భర్తసోదరులు. ఆమెనుంచి రొక్కము సోదరుడిచ్చిన కన్యాకట్నమును అడిగి తిరిగి పొందెదరు. స్త్రీ తండ్రి, భర్తల ఆస్తి యందు భాగములేదు. స్త్రీలు ఆచార కర్మలలోగాని, మత సంబంధ విషయములలో గాని, పాల్గొనరాదు. విగ్రహములను తాకరాదు. సాధారణముగా యీ విష యములనుంచి వీరు దూరముగా నుందురు. వీటివలన స్త్రీలకు పురుషులతో నాయకపోడు సాంఘిక జీవనమునందు సమాన హక్కులు లేవని తెలియు చున్నది. పెద్దల సంప్రదింపులతో వివాహమాడుట ఎక్కువ ప్రచారములో నున్ననూ, నిర్బంధవివాహము, లేచిపోయి పెండ్లి యాడుట, యింటియందు నౌకరీచేసి వివాహమాడు టకూడ వీరి వివాహ పద్దతులలో ప్రాముఖ్యత వహించి యున్నది. నిర్బంధ వివాహము చేసికొనిన లేక లేచిపోయి పెండ్లియాడిన ఆపెండ్లికుమారుడు జాతివారందరకు విందుచేసి, కన్యాకట్నమును పెండ్లి కూతురు తల్లితండ్రులకిచ్చి అందరి మెప్పుబడయవలెను. చనిపోయిన అన్న

భార్యను తమ్ముడు వివాహమాడుట. భార్య చెల్లెలినికూడా భార్యగా స్వీకరించు ఆచారము వీరియందుకలదు. పునర్వివాహములు, విడాకులు పొందుటకు స్త్రీ యొక్క వ్యభిచార గుణనిరూపణము గొడ్రాలై యుండుట, పురుషుని నపుంసకత్వము మొదలైనవి నిరూపించవలెను. ఈ విదముగా విడాకులు పొందువారు రెండవవారికి కొంతపరిహారమిచ్చి సంతృప్తి పరచవలెను. క్రమముః ప్పిన వివాహముల వలన వ్వీరి ఆర్థిక పరిస్థితి ఎంతయో దెబ్బతినుచున్నది. ఏలనన యీ వివాహమాడిన వ్యక్తి ఎంతో ఖర్చుతోకూడిన విందు కులపువారందరికిచ్చి, ఆపైన కన్యాసుల్కము స్త్రీ యొక్క తండ్రికిచ్చి (ఆమె అవివాహిత అయిన) లేని



ఎడల పూర్వపు వివాహ ఖర్చులను మొదటి భర్తకిచ్చి వారిని సంతృప్తిపరచి, తమ వివాహమునకొప్పుకోలు సంపాదించవలెను.

నాయక పోడులు బంధుత్వమునకు, చుట్టరికముల కుపయోగించు సాంప్రదాయపు మాటలు వర్ణనతోనూ, విభజనకీయములుగాను యుండును. ప్రతీ బంధువును రెండువిధములైన మాటలతో సంభోదించెదురు. అవి ఏవనగా ఒకటి వానిని గురించి, రెండవది అతడు సూత్రాలను సూచించునట్టి పదములు నవ్వులాటకుపయోగించు పదజాల మొకరినొకరు సమానముగా సంభోధించుట యును వారిమధ్య బంధుత్వమును తెలుపుటకు ఉపయోగ పడుచున్నది. ఉదాహరణగా బావమరుదులు, బావమరదళ్ళ మొదలైన గ్రామపుచుట్టుప్రక్కల

బంధువులమధ్య వాడుకలోనున్నవి పెద్దమ్మదేవత పసుగణములను రక్షించి వాటి నభివృద్ధిపరచునని ఆమె పండుగనెంతో కోలహలముగా చేయుదురు.

మంత్రవిద్యల అభ్యాసము, చేతబడులుచేయుట నాయకపోడులకు కూడ నలవాటే. రోగముగాని, చావుగాని దుష్టదేవతల మూలమున గలుగునని వీరి గట్టి నమ్మకము. దీనికై వారు మంత్రగాళ్ళ సహాయము నర్థింతురు. వారు యీ రోగములకుగాని, చావులకుగానిగల కారణములు తెలుసుకొని దానికి వలయు ఆచార కర్మలను చేయించి ఆయా దేవతలను తృప్తిపరచి రోగములు పోగొట్టుటకు ప్రయత్నించుదురు. శిశు జననమైన పదమూడవ రోజున ఆ శిశువుయొక్క పితామహునిచే నామకరణోత్సవము జరుపబడును. పుట్టువెంట్రుకలు తీయుట, చెవులుకుట్టి పోగులు పెట్టుటకూడ ఎంతయో వేడుకలతో చేయుదురు చనిపోయినవారు వివాహితులైన వారి శరీరములను దహనము చేయుదురు. అవివాహితులైనవారి శరీరములను ఖననము చేయుదురు. పదకొండవదినమున దినకార్యము జరుపుదురు. దగ్గిరబంధువులందరు తలవెంట్రుకలు గడ్డములు తీయించుకొని దగ్గర నదిలోగాని ప్రవాహములోగాని స్నానము చేసి మిగతా మిత్రులు, జాతివారితో కలసి దినభోజనము చేయుదురు.

నాయకపోడుల పంచాయితీని కుల పంచాయితి అనిపిలుతురు. ఇందు వూరిపెద్దలలో కొంతమంది సభ్యులుగానుండి వంశపారంపర్యముగా వచ్చు కుల పెద్ద యీ పంచాయితికి అధ్యక్షుడుగా నుండును. ఇందలి సభ్యులకు పెద్దమనుష్యులని పిలుతురు. ఈ పెద్దమనుష్యులచే అంగీకరింపబడి, కులపెద్దచే నివ్వబడిన ఏ తీర్పునైనను జాతివారంతయు ఒప్పుకొనవలసినదే. కాని జాతివారు యీ తీర్పుపై యింకను న్యాయము కావలెనన్న నాయకపోడుల గ్రామ సమూహముల పంచాయితీకి అర్జీ పెట్టుకొనవలెను. ఇందిచ్చిన తీర్పుతో అన్ని తగాయిదాలు ఆఖరయినట్లు భావించుట తప్ప వేరు మార్గములేదు. ఈ తీర్పుల నిరాకరించినవారిని జాతినుంచి వెలివేసి కుల బహిష్కరణ శిక్ష విధింతురు. ఈవిధముగా కుల బహిష్కరణ శిక్షననుభవించువారు మరల కులములోన చేర్చుటకగు జరిమానాను చెల్లించి, వానికవసరమగు ఆచారకర్మలను జరిపించవలసి యుండును. జాతికవసరమగు మంచి నడవడిక, స్త్రీ పురుష సంబంధములు క్రమము తప్పకుండుట, ఆదివాసులందరు కలిసి యుండునట్లు చేయుట, న్యాయవిచారణము, క్రమశిక్షణ, జాతికి సంబంధించు పండుగలు జరుపుట యీ పంచాయితీల ముఖ్యమైన పనులు.

నాయకపోడులు ఎక్కువగా వ్యవసాయమె ముఖ్య జీవనోపాది చేసికొనుటచే ఎల్లప్పుడు సేద్యము చేసి బ్రతుకుచుందురు. ఒకప్పుడు వేట మూల

ముసే ఆహారము సంపాదించు వీరికి, అటవీశాఖవారి నియమముల మూలమున, జంతుజాలము సన్నగిల్లిపోవుట చేత, యీ ఉపాది యిప్పుడు రెండవ వృత్తిగా వీరిచే పరిగణింపబడ చున్నది. వ్యవసాయమున కవసరమగు నీరు, వానలనుండియె పొందవలయును గనుక వర్షాలుపడని సంవత్సరములు వీరికి బహుకష్టముగా నుండును. సకాలములో వర్షములు కురియకపోవుట వలన వీరి వ్యవసాయ ఆదాయము బాగా దెబ్బతిసుచున్నది. మామూలు ప్రదేశములలోకూడ వీరు మార్పిడి వ్యవసాయము చేయుట వీరి ముఖ్యలోపములలో నొకటి. కాని యిప్పుడిప్పుడే వీరు దేశపద్ధతిన వ్యవసాయము చేయుట మొదలుపెట్టినారు. కాని, పురాతనకాలపు పనిముట్లనే ఉపయోగించుట, పంటలకు వచ్చు తెగుళ్ళ నరికట్టు విధానములు తెలియకుండుట, సమయమున కవసరమగు దనము వీరివద్ద లేకుండుట, యిందు నిమిత్తమై వీరికి అప్పులు పుట్టకుండుట, విపరీతముగా మంత్రతంత్రములపై నెక్కువ నమ్మిక కలిగియుండుటందు నిమిత్తమెక్కువ ఖర్చులు చేయుటవలన వీరివ్యవసాయఫలసాధనమొంతయొ తక్కువగా నుండును. వీరు కరువు రోజులలో చిరుధాన్యములను వృక్షవేరులు, మామిడిటెంకలను తిని జీవించెదరు. చాలమంది నాయకపోడులు ఋణబాధలవలన తమకున్న భూములనీ ఋణదాతల పరంచేసియో లేక అమ్మివేసి ఋణములు తీర్చియో భూములను కోల్పోయినారు వీరుచెట్లనుకొట్టి కట్టెలను తయారు చేయుటలో సిద్దహస్తు లవుట వలన, చాలమంది అటవీ కూలీలుగా జీవించుచున్నారు. భూములు లేని వారు, వ్యవసాయపు కూలీగాకూడా చేరి జీవించుచున్నారు వీరు అడవినందు దొరకు తేనె, పండ్లు ఆకులు మొదలైనవి అమ్మి తమకు కావలసిన నిత్యావసర సరుకులను కొంతవరకు చేర్చుకొనగలుగుచున్నారు. వీరు వడ్రంగము, కమ్మ రము, నేత నేయుట యందుకూడ నిపుణత సంపాదించియున్నారు.

జొన్న, రాగి వీరి ముఖ్యమైన ఆహారము. మామూలుగా రెండు పూటలు భోజనము చేయువారైనను, కరువు రోజులలో ఒకపూట గంజి త్రాగి రెండవపూట భోజనము చేయుదురు. అడవులలో దొరకు పండ్లు, వృక్షపువేళ్ళు, దుంపలను, యింటివెనుకపండించు కాయగూరలు, వీరు ఆహారముతోపాటు తీసు కొనెదరు.రకరకములైన ఆచార కర్మలు, పండుగలు, అప్పుడప్పుడు వేట వీరికి మాంసముదొరకు సమయములు. చేపలనినకూడ వీరికెంతయో యిష్టము. కాని గొడ్డుమాంసము తినని కారణముగా, వీరు కోయ , గోండ్లు, కోలములు, ప్రదానులు మొదలైన పశుమాంస భక్షు జాతుల నుంచి భోజనమంగీకరించరు.

# ప్రధానులు

| | | |
|---|---|---|
| తెగ | : | ప్రధాని |
| నివసించు ప్రదేశములు | : | ఆదిలాబాద్ జిల్లా |
| మొత్తం జనాభా | : | 9701 |
| పురుషులు | : | 4589 |
| స్త్రీలు | : | 5112 |

ఆంధ్రప్రదేశ్ లోని అదిలాబాద్ జిల్లా ప్రధానులుండు ప్రదేశము. వీరి మొత్తం జనాభా 9701. ఈ జిల్లాలోని కొండచర్యలు, అటవీ ప్రాంతములు వీరుండు ముఖ్యస్థలములు వీరుగోండ్లుండు ప్రదేశమునకు దగ్గరలో చిన్నచిన్న గ్రామములు కట్టుకొని నివసించుచున్నారు. వీరు గోండ్లవలె యిండ్లు కట్టుకొనెను వాటికంటె చాల చిన్నవిగానుండును. శారీరకముగా వీరు గోండు జాతికంటె అభివృద్ధి చెందినట్లు కనబడుచూ పొడవైన ముఖములతో, ఎత్తైన నాశికములతో బక్కపలుచగా కనబడుదురు. సాంస్కృతికముగా వారు అనుసూచిత తెగలకు చెందినవారైనను వారిజాతి ఎచ్చటినుండి వృద్ధిచెందినదో తెలియదు

వీరు గోండి భాషయందెక్కువ ప్రవీణతగలిగి మరాఠీనుగూడ మాట్లాడెదరు. ఇతర వెనుకబడిన తెగలవలెనే వీరుకూడా చరిత్రలో చాల వెనుకబడినవారై చదువుకున్నవారి సంఖ్య 4.7 శాతమునకు మించకున్నది.

కోలముల వలెనే, ప్రధానుల సమాజంలో గోండ్లులోని చిన్న చిన్న జీతాలు వర్గముల మాదిరిగా విభజింపబడి యున్నది. కానికోలముల వలెగాక వీరు గోండువారిని వారి వివాహములు సామాజిక వ్యవహారములలోను అనుసరించుచున్నారు. కాని యిందు వీరు పాడు పాటలుమాత్రము మరాఠీలో నుండును. కోలములవలె వీరికి సొంత దేవతలు, గ్రహములు లేకపోవుటచే గోండువారి దేవతలనే పూజించుచూ, వారి పండుగలలో పాల్గొందురు. కాని పూజారిపాత్ర వీరెప్పుడూ నిర్వహించరు. ఈ విధముగా వారు గోండువారితో కలిసి పూజ పునస్కారములు చేసినను వీరిని తమకు సమానముగా గోండువారు

చూచుకొనరు. వీరిచే వండిన అన్నమునుగాని తదితరాహారమును గ
రంగీకరింపకపోగా యింటి లోపలిభాగములకు వీరిని ప్రవేశింపనివ్వ
సామాజికముగా ప్రధానుల కేమియు తక్కువస్థితి గలుగలేదు. వీరు
వారితో కలసిమెలసి తిరుగుతూ, వారిని తాకుతూ, యిండ్ల వరండాలలో
తెగలవారు కూర్చుండినట్లే వీరును కూర్చుందురు.

ప్రధానులు, గోండువారి శుభకార్యములందు పండుగలందును
కులుగాను, వారి ఆచారములను కాపాడువారుగాను వంశ పారంప
వ్యవహరించుచున్నారు. గోండివారి సాంస్కృతిలో ప్రధానులపాత్ర చాల
మైనది. వారి సంస్కృతి గురించి వీరు పాడు పాటలు, కథలు ఒకరినుండియ



రికి నోటిద్వారా నేర్పబడి గోండు ఆచార వ్యవహారములను చాటుచుందును
ప్రతిగోండు సభ్యుడు తమ గోత్రపు ప్రధానినొకనిని కలిగియుండును. ఇతన
వీరి వంశపు పూర్వపు ఆచారములు గొప్పతనములను గురించి పాడుచు, శుభ
కార్యములందు, పండుగలకు వాద్యము వాయించును. ఇతనికి గోండువారు
వంశపారంపర్యముగానిచ్చు ఆదాయమును, తర్వాత ఎవరైన పురుషుడు మిగిల్చి
పోయిన చరాస్తిలో భాగము నిత్తురు. కాని ఇప్పుడిప్పుడే వీరిలో చాలామంది
వ్యవసాయము తదితర వృత్తులనుచేపట్టి పురాతనవృత్తులకు స్వస్తిచెప్పుట ప్రారం
భించినారు. ఇదికాక గోండు వారి హోదాలు, పదవులు, భూములు పోవడం

చేతను వీరికొచ్చు వంశపారంపర్య ఆదాయం పోయి. వ్యవసాయాలు, మరియు ఇతర వృత్తులు చేపట్టి పోషించుకోవలసి వస్తున్నది. అందుచే వీరిలో చాలా మందికి పాటలపాడుట, పురాణాలు యితిహాసాలు గానముచేయుట వంటి వంశాచార శక్తి తగ్గిపోయినది.

వీరి ముఖ్యమైన వాద్యము కింగ్రే అనునది, ఫిడేలు మాదిరిగా తీగలతోనుండి తోలుతో మూయబడిన నలుచదరపు శబ్దమువచ్చు చిన్న పెట్టెను గలిగియుండును. దీనిని వీరు పిరీసపెను కార్యములు జరుపునప్పుడుగాని, యితిహాసములు గానముచేయునప్పుడుగాని, వాయించెదరు. పండుగలలో మామూలుగా ప్రధానులలో పెద్ద యీ కింగ్రేని వాయించును. ఇతర ప్రదానులు డప్పులను వాయించుచు బాకాలూదెదరు.

గోండువారివలె వీరుకూడ చాల వెనుకబడిన అనుసూచితపు తెగ. వీరి పురాతనపు సామాజిక వ్యవస్థ అనారోగ్యకరములైన స్థలములు, చాలీచాలని ఆర్థిక వ్యవస్థ, తర్వాత ఆచార్య పూర్వకముగావచ్చు వృత్తులు వీరభివృద్ధి చెందుటకాటంకములైనవి. శారీరకముగా నెంత అభివృద్ధిచెందినను వీరు అటవీ జీవితమునకే అలవాటుపడియున్నారు.

# పొరజలు

తెగ : పొరజ

ఉపతెగలు : 1. జోడియ పొరజ (దోమజోడియా)
2. పెంగు-పొరజ లేక పెంగు జోడియా
8. పరంగి పొరజ
4. బొండా పొరజ
5. సానూ పొరజ
6. జనరగపొరజ
7. తగర పొరజ
8. కురు పొరజ
9. నంగ లేక లంగ్లపొరజ.

నివసించు ప్రదేశములు : 1. విశాఖపట్టణం జిల్లా
2. శ్రీకాకుళం జిల్లా
8. తూర్పుగోదావరి జిల్లా

మొత్తం జనాభా : 9,850

పురుషులు : 4,778

స్త్రీలు : 4,[illegible]77

ఈ పొరజలకు విశాఖ పట్టణం జిల్లాయందలి దట్టమయిన అడవులలో నుండు కొండప్రదేశములు ముఖ్య స్థావరములుగానున్నవి. ఈ ప్రాంతమంతయు ఎత్తయిన కొండలతో నిటారుగా నుండు చరియలతో 3000 నుండి 6000 అడుగులు ఎత్తువరకు నుండి దట్టమైన అడవులతో నిండియున్నది.

పొరజ అను పదము "ప్రజ" (ప్రజలు) అనెడి సంస్కృత పదమునకు వికృతి అని చెప్పుచునారు. ఈ పొరజ అను పేరు ఒరియా బాషలో "పొ" (కొడుకు), "రాజ" (రాజు) అను పదములనుండి వచ్చి రాజు కొమరులని అర్థము నిచ్చును. ఈ అభిప్రాయమును సమర్థించుచూ యీ పొరజల జాతిలో నొక జానపద గాథ గలదు. దీని ప్రకారము పూర్వకాలమున ఒక రాజు గారికి యిద్దరు కొడుకులు గలరు. ఆ రాజుగారు తన కుమారులిద్దరిని గుఱ్ఱపుస్వారీ చేయమని ఆజ్ఞాపించెను. పెద్దకొడుకందు కంగీకరించలేదు. కాని చిన్నకొడుకు

అందుకంగీకరించి గుఱ్ఱపుస్వారీని ఇతర యుద్ధవిధానమునుకూడా నేర్చుకొనెను దానిపై రాజుగారు తన పెద్దకొడుకు గుఱ్ఱపుస్వారీ చేయలేనందున రాజగుటకు పనికిరాడని అడవులందు బుట్టలల్లుకొని బ్రతకమని పొమ్మనెను. చిన్న తమ్ముడు రాజై పెద్దవానిని అడవులలోనికి తరిమివేసెను. పెద్దవాడు అడవులందు బుట్టలనల్లుకొనుచూ కట్టెలు మోసుకొని బ్రతుకుచూ కాలక్రమమున పొరజగా మారెను. పొరజ భాషలో పొరజ అనగా కావిడి (బాంగే) మోయువాడని అర్థము. చిన్నవాడు రాజు గనుక, తన రాజ్యంలోని ముటాదారుడు తనకు బహుమానముగా నంపదలచిన నారింజపండ్లను మోసుకొని రమ్మని తన అన్నగారిని, అతని కుమారులను ఆజ్ఞాపించెను. మోసుకొని వచ్చుచూ వారికిపండ్లను తినవలెనని ఆశ పుట్టెను వారు ఒక కాలువ ప్రక్కన విశ్రాంతికై కూర్చుని కావడినుండి తీసి కొన్ని పండ్లనుతినిరి. వారు నారింజపండ్లను తినుచున్నప్పుడు, ముటాదారుడిచ్చిన ఉత్తరమును భూమియందుదాచిరి. తర్వాతబుట్టలనుపట్టుకొని వారురాజుగారి వద్దకుబోయి నారింజ పండ్లను, ఉత్తరమును యిచ్చిరి రాజుగారు బుట్టలోని నారింజపండ్లను లెక్కబెట్టి తక్కువైన పండ్లను గురించి వీరినడిగిరి. తాము భూమిలో దాచినప్పటికిని యీ ఉత్తరము రాజుగారికి నిజము నెట్లు చెప్పగలిగినదని ఆశ్చర్యముపొంది, అప్పటినుంచి వారికి విధేయతతోను నమ్మకముగాను ఉందుమని ప్రమాణము జేసిరి.

పొరజజాతి అంతయు ఎన్నియో ఉప తెగలుగా విభజించబడినది. తమ తెగలవారికే వివాహము చేసుకొంట ఈ తెగలవారి ఆచారము కొంతమంది కొండదొరలు తమను తాము కొండ పొరజలని గూడ పిలుచుకుందురు, కొండపొరజలు, కొండ దొరలు అను రెండును ఒకే రీతిగనుండు పదములు గాని యివి పొరజ జాతినుంచి ఎంతో భిన్నముగా నుండు వేరుజాతి. పొరజలు, కొండదొరలమధ్య సాంస్కృతికముగాను, భాషలలోను చాల వ్యత్యాసము ఉన్నది. అరకులోయలో నివశించు కొండ దొరలు మాత్రము కొండ పొరజలనిపించుకొందురు. గాని మిగిలినప్రాంతములందు నివసించు కొండదొరలకు ఈ కొండ పొరజ అనుమాట సరిపడదు. పొరజ జాతిలోనున్న విభాగములన్నియు పొరజభాషలోనే మాట్లాడుచుండును. ఈ భాష ద్రావిడ భాషల సమూహామునకు చెందినది తమ పొరజ భాషయేకాక వీరు తెలుగును, కొంతవరకు ఒరియా భాషనుగూడ మాట్లాడెదరు. పాడేరు చింతపల్లి ప్రాంతములలోనుండు పొరజలు, తమభాషను పూర్తిగా మరచిపోయి తెలుగునే మాతృభాషగా వాడుచున్నారు. ఈపొరజ తెగలో ప్రతి విభాగము మరికొన్ని చిన్న వర్గములుగా విభజించబడి

యున్నది. అవి కిల్లో (పులి), కొర్ర (సూర్యుడు), సమర్ది (ఎలుగుబంటి), (ఎలుగు) మజ్జి (నీరు), ఓంతల (పాము), పంగి (గ్రెద్ద), జనుము (ఆవు), సు (పులి), మొదలైన పేర్లతో వ్యవహరించబడు ఈ వర్గములలో ఒక వర్గమ మరొక వర్గము వారిని వివాహము చేసుకొనుట ఆచారము.

స్త్రీలు తమకు పూర్వము నుండి వచ్చు పద్ధతుల ప్రకారమే లను ధరింతురు. చీరయొక్క ఒక భాగమును గోచి మాదిరిగా బిగించి, రె భాగమును కుడిచేతిక్రిందనుండి పోనిచ్చి ఎడమ భుజము పైకిలాగి రెండుకొ ముడివేయుదురు. కొన్ని సమయములందు చీరను రెండు ముక్కలుచేసి భాగమును మొలనుండి క్రిందకుచుట్టుకొనెదరు రెండవభాగమును నడుమున తీసి కుడిచేతిక్రిందనుండి ఎడమభుజముపై వేసుకొని చాతీని కప్పుకొందురు, రకరకములైన రంగురంగుల పూసల హారములను కంఠములందు వేసికొంద వీరి కేశాలంకరణము చాల అందముగానుండును. జుట్టును తల వెనుక వేయుదురు. ఈ జుట్టుముడులపై అడ్డముగామీదనుంచి చిన్నచిన్న గొలుసుల పెట్టుకొందురు. ఇటువంటి కేశాలంకరణ యొక్క పొరజ స్త్రీలలో నేతప్ప ( గూడా జోడియా పొరజలలోనే మరేతెగల స్త్రీలయందు గాన్పించదు. ర దారులకు దగ్గరగా నివసించు జోడియ పొరజలీ అలంకరణలను చేసుకొను మానివేసినారు. పురుషులు గోచీలను ధరింతురు. ఎప్పుడైన వారపు సంతల గనుక వెళ్ళుచున్న ఎడల చొక్కాను తొడుగుకొనెదరు.

పొరజల వివాహపు పద్ధతులు, కుటుంబవ్యవహారములు అరకులోం లోని యితర ఆదిమజాతి తెగలవారివలెనే యుండును. పొరజల సమాజము బహ భార్యత్వము నంగీకరించినను వీరిలో ఎక్కువమంది ఏకపత్నీకులు. సాధారణ ముగా ధనవంతులై, భూములెక్కువగానున్నవారు ఒకటికంటె ఎక్కువ భార్య లను గలిగియుందురు. ఎందుకనగా స్త్రీలు పొలమునందు పనిచేయుదురు. కాని పేదవారిలో గూడ భార్య సోదరిని వివాహమాడుటచే ఒకరికంటె నెక్కువగా భార్యలున్నవారు గలరు.

మిగిలిన ఆదిమ జాతులవలెనే బంధుత్వమె యీ పొరజలందు గూడ వివాహసంబంధముల నేర్పరుచును. సగోత్రికులు వివాహమాడుట వీరిసమాజము ఖచ్చితముగా నిషేదించినది. ఎందుకనగా సగోత్రికులు సోదరులగుదురనియు ఒకే తల్లిపాలను త్రాగినవారని వీరి గట్టి నమ్మకము. ఒకవేళ అటువంటి వివాహము లేమయిన జరిగిన ఎడల పూర్వమునుండి వచ్చు బరోబాయి పంచాయితీలు వెంటనే యీ వధూవరులను విడదీసి శిక్షించును. వీరిలో పిల్లతండ్రి తనబిడ్డను వయసుతో

నిమిత్తము లేకుండనే తన సోదరి కుమారునకుగాని, భార్య సోదరుని కుమారునకుగాని వివాహము జేయజూపుట ఆచారమైయున్నది.

వీరిలో జీవిత భాగస్వామిని తెచ్చుకొనుటకు, సంప్రదింపులపై జరిగిన వివాహములు, లేచిపోయి పెండ్లియాడుట, ఎత్తుకొనిపోయి వివాహము జరిపించుకొనుట, సేవజేసి వివావాము చేసికొనుపద్ధతులు వీరి సామాజికపు ఒప్పును బడసియున్నవి. సంప్రదింపుల వివాహములో వరుని పక్షమువారు రెండు కుండలతో సారాయిని వధువుండు గ్రామమునకు తీసుకొనిపోయెదరు. వధువు తల్లిదండ్రులుగనుక యీసంబంధమున కంగీకరించిన యిరు పక్షములవారును యీ సారాయిని త్రాగెదరు. నాలుగురోజుల తర్వాత "జొల్డిబికొన్" అను వివాహమున కంగీకరించినట్లు తంబూలములు పుచ్చుకొను శుభ కార్యము జరుగును వరుని పక్షమువారు, యిరువదిశేర్ల బియ్యము, ఒక మేక, రెండుచీరలు, రెండు రవికె గుడ్డలు, నూలుత్రాటి దండ, ఒక వెండి వుంగరమును తెచ్చెదరు. చీరలు, రవికె గుడ్డలు వధువు తల్లికి బహూకరించెదరు. గ్రామ పెద్దలు యీ నూలు వడికిన దండను వధువుమెడలో వేసి వెండి వుంగరమునామెకు బహుకరించెదరు. మేకను కోసి జాతివారందరకు విందు చేయుదురు. కొన్ని నెలల తరువాత ఆర్థిక పరిస్థితులను బట్టి వరుని యింట వివాహ కార్యములు జరుగును. ఈసంప్రదింపుల వివాహము నందు, వరుని యింటను, వధువుయింటను జరుగు మొత్తం పెండ్లి ఖర్చులన్నియూ వరుడే భరించును ఏమియు ఖర్చు చేయకపోయినను, వధువు తల్లిదండ్రులు కన్యాశుల్కమును (వోలి లేక జొల్ల) వరునినుంచి పొందెదరు. ఆర్థికముగా బాగున్న పొరజలే బహు ఖర్చుతోగూడిన యిటువంటి సంప్రదింపుల వివాహములను జేసికొందురు

ఆచారముగావచ్చు గోతుబంద్ బార్ అనుస్నేహబంధము గూడ ఈ పొరజల దుగలదు. పెండ్లిగాని యువతీయువకులు వారపు సంతలందుగాని, గ్రామములందు జరుగు పండుగలందు గాని ఒకరికొకరు బహుమతులిచ్చి యీ స్నేహబంధము నేర్పరుచుకొందురు. ఈ స్నేహబంధములోనున్న యువతీ యువకులు ఒకే గోత్రీకులు లేనిఎడల పెండ్లి చేసికొనుటకు నిర్ణయించుకొనవచ్చును. వారు తమ నిర్ణయమును తమ తల్లిదండ్రులంగీకరించక పోయిన ఎడల దూరప్రాంతములకు లేచిపోవుటయో లేక బంధువులుండు గ్రామమునకు పోవుటయోజరుగును. పిల్లవాడు కన్యాశుల్కమును (వోలి లేక జొల్ల) పిల్ల తల్లిదండ్రులకు పంపును. పిల్ల తల్లిదండ్రలు ఈ విధముగా వచ్చిన ధనముతో జాతివారందరికి విందు చేయుదురు, ఈ విధముగా ప్రేమ వివాహములాక

రగును. ఎత్తుకొనిపోయి వివాహము జేసికొని పద్ధతి ఆచారముగాను ఎంతో ప్రచారములో నున్నది. పిల్లవాని పక్షమువారు పిల్లను ఎత్తుకొని పోయి పిల్లవాని యింటికి తెచ్చెదరు. సాధారణముగా అవివాహితులైన కన్యలు తమ పద్ధతుల ప్రకారము అందముగా నలంకరించుకొని వారపు సంతలకు, గ్రామగ్రామములందు జరుగు సామాజిక మత సంబంధపు పండుగలకు వత్తురు. ఏ పిల్లవాడైన ఒక కన్యను పెండ్లిచేసికొనవలెనని ఆశ యున్నయెడల తన స్నేహితుల కామెగురించి చెప్పును. పిల్లవాని స్నేహితులును, బంధువులు వారపు సంతలందుగాని, అడవి ప్రాంతము లందుగాని పిల్ల ఒంటరిగా నుండుట జూచి ఆమెను బంధించి పిల్లవానియింటికి తీసుకొనిపోయెదరు. ఆ పిల్లగనుక యీ పిల్లవానిని చేసికొనుట కంగీకరించని యెడల ఆమెను తల్లిదండ్రులవద్దకు బంపివేసెదరు. పిల్లగనుక యిష్టపడిన యెడల, తాము పట్టుకొని తమ యింటికి వివాహ నిమిత్తమై వారి కుమార్తెను తెచ్చితిమన్న సంగతి తెలియజేయుచు, కన్యాశుల్కమును పిల్ల తల్లిదండ్రులకుబంపెదరు. పిల్లతల్లిదండ్రులీ ధనముతో జాతికి విందుచేయుదురు. ఈ ద్ధతి పెండ్లి ఎక్కువకాలము ఖర్చు లేకుండనగును

పొరజలలో వివాహమైనంతనే కొడుకు తన తల్లితండ్రులనుంచి వేరు బడి, తన సంసారము నేర్పరుచుకొనును. సాధారణముగా కలసి కుటుంబములో అత్తగారి అధికారము క్రింద యీ కొత్త పెండ్లము నివసించుట కంగీకరింపదు. స్త్రీ కొంతవరకు స్వేచ్ఛనుభవించును. తనను సరిగా చూడకపోయినను సామాన్యపు జీవితమునకు కావలిసిన వస్తువులు తెచ్చి యివ్వక పోయినను భార్యతాను యింకొకనితో పొయెదనని భర్తను బెదిరించును.

వీరు వివాహబంధమును పవిత్రబంధముగా నెంచరు. మామూలుగా విడాకులు పుచ్చుకొను సమస్య స్త్రీలనుండి వచ్చును. తను మంచిగా చూడ పోయినను, నిత్యావసరాలైనా యివ్వలేని భర్త యొక్క భార్య. వేరొకనితో సంబంధ మేర్పరుచుకొనుటయో లేక తల్లి తండ్రుల యింటికి పారిపోవుటయో జేయును. ఈ విధముగా ఏ పురుషుడైన. (వివాహితుడైనను) ఒక స్త్రీతో అక్రమ సంబంధము లేర్పరుచుకొనిన ఎడల అతగాడామెను పెండ్లియాడునట్లు జేతురు. పూర్వపు భర్త కొంత పరిహారమునడుగును. మొదటి వాడును రెండవవాడు విందులో సహపంక్తిని కూర్చుని ఒకరి విస్తర్లు ఒకరు తమమధ్య వైరము లేనట్లు సూచించు విధముగా మార్చుకొందురు. ఈ విధముగా వి జందు విడాకులు తగాయిదా స్నేహపూర్వకముగాముగియును.

వీరు బొడ దేవత, సంకుదేవత, కికనిసానిదేవత, జకరదేవత, నందిదేవతలను పూజించుచూ తమ పూర్వీకుల ఆత్మలను గూడా ఉపాసింతురు. పొరజల మత జీతమందు ప్రతి పండుగ సమయమందుగూడ పూర్వీకుల పూజించుటచాల ప్రాముఖ్యము వహించియున్నది. ప్రతీ పండుగనాడు భార్య స్నానముచేసి పవిత్రమైన ఆహారము "బొనము"ను తయారు చేయును. కోళ్ళనుపహారము చేసి పితృ దేవతలకు బలిపెట్టి కూరలను వండెదరు. భార్యాభర్త లిరువురును ప్రక్క-ప్రక్కల గూర్చుని "కుదుమ" వద్ద అడ్డాకులను పరిచెదరు. భర్త తన పూర్వీకుల ఆత్మలకు పుపాసనము చేయుచూ అన్నపు ముద్దలనీ ఆకులందుంచును. కోడికూరలను గూడ యీ ఆకులందుంచుచూ ప్రతీముద్దపై సారాయిని చల్లును. అప్పుడు భార్య తన తండ్రితరపు పూర్వీకులను పూజించుచూ యీ పవిత్రాన్నమును, కోడికూరను సారాయిని వారికి పుపహారము చేయును. భార్యాభర్త లిరువురును యీ పవిత్రాన్నమును, కోడికూరను, సారాయిని గ్రామభూతములకు పుపాహారము చేయుదురు. గ్రామభూతములను పూజించిన తర్వాత భర్త యింటి వెలుపలకువచ్చి యీ పవిత్రాహారమును దూరముగ నెచ్చటనో చనిపోయిన తన పూర్వీకుల జ్ఞాపకార్థముంచును. భార్యగూడ యీ విధముగానే చేయును అప్పుడు భార్యాభర్త లిరువురును యింటిలో తమ పూర్వీకులకు ఉపాహారముచేసిన అన్నమును తినెదరు. వీరివుపాసన కార్యమును, ముఖ్యపండుగలైన ఖైత్రిపరచు (వేట పండుగ), పోటుపూజ (నాటులపండుగ), గోత్నకియ (పొలముదున్నపండుగ, ఆమిసుకవ (క్రొత్తమామిడిపండ్ల పండుగ), బందపపొరచు. నందిపొరచు, వొల్వోడి. బలిదేవత పండుగల జరుపుముందుగా జేయుదురు. పొరజలీ పండుగలన్నియూ మిగతా ఆదిమజాతులతో బాటే చేయుదురు.

పొరజలలో ముఖ్యముగా జోడియా విభాగము "జోడియానాట్" లేక జిల్లినాత్ లేక నందినాత్ అను అటవి నృత్యములను చేయుదురు, ఈ ఆటవిక నృత్యములుచేయుట యిందు వీరెంతో ప్రావీణ్యతగలవారు. ఈ జొడియతులను నృత్యము నందిదేవతపండుగ సమయములందు జేసెదరు. ఈ నృత్యము నందిగుడి యందుచేయుటచే నందినాత్ అనియు, ఈ నృత్యము చేయు సమయమునందు ప్రేమవిరహములు గురించి పాడు పాటలవలన జిల్లినాత్‌అనియు పేర్లు వచ్చినవి. జిల్లి అనునది పొరజ భాషయందు విరహము, ప్రేమను తెలియ జేయును. దింశా నృత్యంవలెను. యిందు పాల్గొను స్త్రీలు చేతులుబట్టుకొని గుండ్రముగా నిలుచుందురు. ఇద్దరు ముగ్గురు పురుషులు వీరి మధ్యలోనిలువబడి తగువాద్యములైన

లోయిలి. సారంగలము వాయించుచూ పాటలు పాడుదురు. ఈ నృత్యపు
నివేదికలు దింసా నృత్యపు కదలికలవలెనే యుండును. ఆడువారు పాట
పాడుచూ నృత్యము చేయుదురు. నృత్యము చేయు సమయములలో
నృత్యమువలె వీరు చేతులు విడవరు. పొరజల అటవీ నృత్యములందు పురు
పాల్గొనక పోయినను యిద్దరు ముగురు వాద్యములను వాయించుచూ
లను పాడుదురు. వీరి మధ్యన నిలబడి సంగీతము నేర్పరుచుదురు.

పొరజులవారి ప్రచారమందు ఈ క్రింది జానపద గాథ సంప్రదా
వృత్తులనుగూర్చి తెలియజేయును.

పూర్వము భగవంతుడు పొరజల పూర్వీకులకు ఒక కర్రనిచ్చి భూ
యందు పాతమనెను. దానిని పాతిన తర్వాత అది ఒక పెద్ద వెదురు క
తుప్పవలె మొలచెను. చాలమంది పొరజలు తమ అనాది వృత్తి అయిన బు
లల్లుటమాని, వ్యవసాయము నాధారము చేసుకొని జీవించుచున్నారు.
పొరజ కుటుంబములు మాత్రము బుట్టలల్లి వారపు సంతలనందమ్మి జీవిం
చున్నారు. అరకు పంచాయితీ సమితిలోని కొత్త భల్లుగుడ, రిగ రిగి నింగు
లోని పొరజలు స్థిరవ్యవసాయమును చేయుచున్నారు. లోపల ప్రదేశములలో
నున్న పొరజలలో చాలమంది పోడు వ్యవసాయముచేయుచూ, అడవులంద
చిన్నతరహా సంపదనేరికొని జీవించుచున్నారు. వీరు రకరకములైన వృక్షవేర్లన
దుంపలను, ఆకులను తినెదరు. పొరజలు పందులను పెంచుదురు వీరు గొడ్డ
మాంసము, పందిమాంసము తినెదరు. దామన్ జూడియా అను విభాగమువార
పాములను గూడా తినెదరు.

పింగు పొరజలు, జూడియా పొరజులు కాపు సారాయిని తయారు
చేయుటలో చాల నేర్పరులు. ఈ నాటు సారాయిలకు పిండము, లండా అని
పేర్లు. ఈ పిండము (ధాన్యపు సారాయి) వారమురోజులు నిలువ యుంచి వండిన
అన్నమునుండి తీసిరి తేక 10 దినముల తర్వాత చిన్నచిన్న బియ్యపు పిండి
ముద్దలను, నిషానిచ్చు రకరకాల చెట్ల వేర్లను చెట్లపై చెక్కలునూ అన్న
మందు గలిపెదరు. ఈ అన్నములో నీరుగలిపి నిలువచేసి ఒక గుడ్డద్వారా వడ
కట్టి సారాయిని తీసెదరు దీనిని పిండము, మడ్డికల్లు అని పిలుతురు. మరొక
రకమైన సారాయిని చోడి అన్నమునుండి తీసెదరు. చోళ్ళను దంచి చిన్నచిన్న
ముద్దలను తయారు చేసెదరు. ఈ ముద్దలనే చోడన్నము నందుంచి రెండు
మూడురోజులు నిలువ యుంచుదురు. ఈ అన్నము పులిసిన తర్వాత నీటిని

కలిపి సారాయిని తీయుదురు. ఈ సారాయి, పిండము సారాయికంటె నెక్కువ నిషాగా నుండును. వీరు ప్రతీ పండుగకు దీనిని తయారుచేసి వుపయోగింతురు తర్వాత యితర తెగలకుగూడ నమ్మెదరు.

సమాజాభివృద్ధి పథకములను ప్రవేశ పెట్టిన తర్వాత అనుసూచిత ప్రదేశములలోనుండు యీ పౌరజల సాంఘిక, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ నారంభించినవి. వీరు అరుకు పంచాయతీ నీటిపారుదల ప్రవేశ పెట్టబడిన సాధారణ పథకములవలవ చాల లాభమును పొందియున్నారు. వీరు ఎక్కువ దిగుబడి నిచ్చు మొక్కజొన్న, జొన్న, ఆలుగడ్డలను పండించుచున్నారు. వ్యవసాయమునందు కొత్త పద్ధతుల నలవరుచుకొనుచున్నారు. డి.బి. కే రైల్వేలో కూలీలగా పనిచేయుచుగూడ వీరు జీవించుచున్నారు. ఈ క్రొత్త రైల్వే మార్గము వలన వీరి ఆర్థిక స్థితిలోనేగాక, సాంఘిక, సాంస్కృతిక జీవితములోగూడా చాలా మార్పులొచ్చినవి.

# భగతలు

తెగ : భగత

పర్యాయ పదములు : భగత, రణ, రోణ

నివసించు ప్రదేశములు : 1. విశాఖపట్నంజిల్లా
: 2. శ్రీకాకుళంజిల్లా

జనాభా : 55,154

విశాఖపట్నంజిల్లాలోని ఆదిమవాసులలో ప్రముఖమైన ఒక ఆదిమ జాతి తెగకు, భగతలు, రోణ, రణ అను పేర్లు పర్యాయ పదములుగా వాడ బడు చున్నవి 1961 వ సం॥ జనాభా లెక్కలప్రకారం వీరి జనసంఖ్య 55,154. వీరు ఎక్కువగా విశాఖపట్నం జిల్లాలోని పాడేరు శృంగవరపుకోట, చింతపల్లి తాలూకాలలోను, శ్రీకాకుళంజిల్లా నైరుతి ఏజెన్సీ ప్రాంతములలోను నివ సించుచున్నారు. ఈ భగతయను పదము "భక్తి" నుండి యుద్భవించినది. వీరు సైనికులుగా ఒకప్పుడు గోల్కొండ రాజులనెంతో భక్తితో సేవించుటచే "భక్త"లను పేరువచ్చి, కాలక్రమమున భగతలుగా వాడుకలలోనికి వచ్చినదని ఊహించుచున్నారు. అదే విధముగా రణ, రోణ అను పదములు యుద్ధమును సూచించునుగాన, ఒకప్పుడు యుద్ధ వీరులుగా ప్రసిద్ధికెక్కిన వీరికాపేర్లు వచ్చి యుండవచ్చని అనుకొనుచున్నారు.

వీరికి సొంతమైన భాషలేదు. అందరునూ తెలుగునే మాట్లాడుచూ, ఒరియా రాష్ట్ర సరిహద్దులలోనున్నవారు, ఒరియా భాషనుగూడ కొంతవరకు మాట్లాడెదరు. వీరు విద్యావిషయములలో నెంతయొ వెనుకబడినవారు వీరిలో చదువువచ్చినవారు 5.9 శాతము మాత్రమే ఉన్నారు.

భగతలు, సాధారణముగా యితర ఆదిమజాతులతోగలసి కొండల దిగువననూ, అడవులను కొట్టివేసిన ప్రదేశములలోను, సమీపగ్రామ, నగరప్రాంత ములందును నివసించుచున్నారు కాని వీరు తమయిండ్లన్ని యు గ్రామములోనొక భాగమందునో లేక వేరే చిన్న గ్రామమును నిర్మించుకొని తమ జాతి అం కృతను చాటు కొందురు. వీరి యిండ్లు నలుచదరముగాను, దీర్ఘచతురస్ర

గాను యుండి, మట్టిగోడలతోగాని, వెదురు తడికలతోగాని కట్టబడి, యిం. కప్పులు చొప్ప మొదలైన వాటితో నేయబడి యుండును.

ఆయా ప్రాంతములలోనుండు ఆదిమ వాసుల సామాజిక వ్యవస్థలో భగతలకు అత్యున్నత స్థానమున్నది. ఈ తెగవారు బయటివానిని వివాహము చేసి కొనరు. అయితే యీ తెగలో 1. కొఱ్ర (సూర్యుడు) 2. పులి (కిల్లో లేక బాగ్), 3. గొల్లరి (కోతి) 4. పంగి (గ్రద్ద) 5. మజ్జి, 6. బండి మొదలగు పెక్కు వర్గములు, లేక వంశములు గలవు. ఒకే వర్గములోని వారి మధ్య వివాహములు నిషిద్ధము. ఈ వర్గములు, యింటి పేర్లతో మరికొన్ని విభాగములు చేయబడినవి.



అయితే ప్రకృతి పూజలు వీరియందు కానరావు. ఒక విశేషమేమనగా, వీరిలో ఉన్న శాఖలు. యీ ప్రాంతములోని మిగిలిన ఆదిమజాతులందుగూడ గలవు. కుటుంబమే వీరి సామాజిక వ్యవస్థకు ప్రాతిపదిక. ఈ పితృపాలక కుటుంబము లలో, అధికారము, నివాసము పితృక్రమము సంక్రమించును. వివాహ పద్ధతు లలో సేవజేసి పెండ్లియాడుటగూడ ఒక పద్ధతిగా గుర్తించుటచే మామగారి యింట నివాసమేర్పరుచుకొన్న ఉదాహరణలు లేకపోలేదు. వీరిలో చిన్న కుటుంబములే ఎక్కువగా యున్నవి ఎందుచేతనగా, వివాహములైనంతనే కుమారులు, వేరుకాపురం పెట్టుదురు. వేరుపడిన తర్వాతగూడ వివాహితులైన సోదరులు, తల్లిదండ్రులు. కుటుంబ వ్యవహారములందొకరికొకరు సాయము చేసి

కొందురు. స్త్రీకి ఆ ఆస్తియందు భాగము లేక పోయిననూ, యింటి పనులు చూచుట యోగాక, కుటుంబ వ్యవహారములలో గూడ, ఆర్థికముగా సహాయ పడును.

భగతలలో జీవిత భాగస్వాముల నెంచుకొను విధానములు సాధారణముగా 1. సంప్రదింపుల వివాహము, 2. ప్రేమించికొని, లేచిపోయి పెండ్లి చేసికొనుట, 3. బంధించి తీసుకొనిపోయి పెండ్లిచేసికొనుట, 4. అత్తవారింట సేవచేసి పెండ్లి చేసుకొనుట యని నాలుగు రకములు. భార్య చెల్లెలను, చనిపోయిన భర్త తమ్ముని పెండ్లియాడుట వీరియందు గలదు. కాని విధివా పునర్వివాహములందు భర్త అన్నగార్ని పెండ్లియాడుట నిషిద్ధము. విడాకులు సామాజికముగాగూడ యోగ్యమే. కాని ఒక వివాహిత భర్త నొదిలిపెట్టిన, లేక వేరొకనితో లేచిపోయిన సంధర్భములో ఆమె తల్లిదండ్రులు, లేక రెండవ భర్త, మొదటి భర్తకు (మగనాలి) నష్టపరిహారము నివ్వవలసి యుండును. వివాహప్రయత్నములు, వరుని పక్షమువారిచే ప్రారంభించబడి, విందులు బహుమతులిచ్చి పుచ్చుకొనుటద్వారా చాలరోజులు వేడుకలు జరుగును. వరుడు "ఓలి" అను కన్యాశుల్కమును వధువు తల్లి దండ్రులకు చెల్లించవలసి యుండును.

వీరి ముఖ్యవృత్తి స్థిరవ్యవసాయము. కాని భూమిలేని భగతలు పోడు వ్యవసాయము గూడ చేసెదరు. వ్యవసాయము, వ్యవసాయకూలి వీరి ముఖ్య వృత్తులుకాగా, అడవులందలికూలి, అడవులందలి చిన్నతరహా సంపదనేరి అమ్ముకొనుట యను వీరి ముఖ్య సహాయక వృత్తులుగా నున్నవి. వ్యవసాయమునకు పనికివచ్చు భూములలో ఎక్కువ భాగము భగత ముటాదార్ల చేతులలోనే యుండెను. వీరు ప్రభుత్వము వారిచే వంశానుగతముగా నియమితులగుదురు. వీరు గ్రామములకు అధిపతులుగానుండి, అందలి పొలములపై పన్నులు వసూలు చేసి, శాంతి భద్రతలనుగాపాడుటకు బాధ్యతవహింతురు. వీరు చేయు సేవలకు కౌలులేకుండనే కొన్ని భూములననుభవించెదరు కాని భగతలలో ఎక్కువ మంది అనిశ్చిత వర్షములు, రాతి ప్రదేశములోని నిస్సారమైన భూములు పశు పక్ష్యాదుల దాడుల వలన సాగునందు తక్కువ రాబడి మూలమున చాలీ చాలని ఆదాయముతో బాధపడుచున్నారు.

సాంఘీకముగను, ఆర్థికముగను, రాజకీయముగను, మతపరముగాను, యీ భగతలు, మిగిలిన ఆదివాసులకంటే పైన వున్నారు. వీరు ఊరి మునసబులుగా గ్రామ పెద్దలు, చెప్పనలవిగాని అధికారములను చెలాయించెదరు.

ఈ రోజువరకుగూడ వీరి సాంఘిక ఆధిపత్యము అనునది బరోబాయి అను నొక సంస్థ చేతులోనున్నది. బరోబాయి అనగా పన్రెండు మంది పెద్దలతో కూడుకున్న ఒక మండలి. కుటుంబ వ్యవహారములతో, తగవులు, తప్పుడు నాటకాలు నడుచువారు, దొంగతనము, రంకుతనము, బహిష్కరణ మొదలైన అభియోగము లన్నిటిని యీ "బరోబాయి" పరిష్కరించును. గ్రామ వేడుక దినముల నిర్ణయించుట, వాటి నిర్వాహణము, వ్యవసాయపు పనులను మొదలు బెట్టుటకు తగిన కాలనిర్ణయముగూడ యీ "బరోబాయి" యే చేయును. ముటాదారునిచే పరిష్కరించబడు తగవులందు (అనగా గ్రామములమధ్యగాని, తెగల మధ్యగాని వచ్చునవి) యీ బరోబాయి, ఆయా గ్రామస్తుల పక్షము వహించును. బరోబాయి కార్యక్రమములు సాధారణముగా గ్రామ పెద్దఅయిన ఊరి మునసబు లేక ముటాదారుని సలహానను సరించి జరుగును. నేరస్థులనుండి జరిమానాను వసూలుచేసి ఆ మొత్తములను గ్రామపెద్దలకు విందుచేయు నిమిత్తం వాడెదరు. 1962 వ సం॥ తర్వాతనుంచి పంచాయతీ రాజ్ పద్ధతిని ప్రవేశపెట్టినప్పటికిని భగతల సాంఘిక జీవనమునకు సమస్త వ్యవహారములులోను బరోబాయిదే పైచెయ్యిగా నున్నది. ఇంకా అనేక గ్రామములందు యీ సంప్రదాయకముగా వస్తున్న నాయకులనే గ్రామపంచాయితికి సభ్యులుగా నెన్నుకొనుచున్నారు. శాసనాత్మకముగా వచ్చిన పంచాయితీ ప్రభుత్వ సంస్థగా పరిగణించబడు చున్నది. అది తమకును, ప్రభుత్వమునకు మధ్యఅను సంధానముగా పనిచేయు సంస్థ అనియు, కొన్ని పౌరసౌకర్యములు గలుగచేయుట కేర్పడినదనియు వీరు భావింతురు.

భగతలకు, దేవతలు, భూతములు, తదితర ప్రకృతి అతీత శక్తులపట్ల ప్రగడ విశ్వాసము గలదు. అవే తమ జీవితములను నడిపించుచున్నవని భావించి తదనుగుణముగా వ్యవహరింతురు. తమ పూర్వీకుల ఆత్మల స్మారక సేవలు చేయుచూ, గ్రామదేవతల ఆగ్రహమునకు గురికాకుండా చేసుకొనే నిమిత్తము వాటిని ఆరాధింతురు. తమను, తమ పశువులను పైర్లను కాపాడమనుచూ నిషానుదేవత, జంకిరి దేవత, సంకుదేముడు, గంగదేముడు, హండిదేముడు, మొదలగు దేవతల నుపాసించుచూ రక్తబలులు చేయుదురు. సమస్త రోగములకు యీ దుష్టశక్తులు, లేక అలక్ష్యము చేయబడిన దేవతలు, భూతముల ఆగ్రహామే కారణమని నమ్మి జంతు బలులతోనుపాసింతురు. మిగిలిన ఆదిమజాతులవలెనే భగతలుగూడ, నిషాను దేవతకు బలిచేసిన జంతువులయొక్క రక్తముతో ధాన్యపు విత్తులను మంత్రించనిదే, ఆవిచేలయందు నాటుటకు పనికిరావని నమ్మె

దరు. క్రొత్తగా వచ్చిన ఆహారధాన్యములనుగూడ వీరు తమ పూ
నై వేద్యము పెట్టకుండా తినరు.

భగతలు యీమూఢనమ్మకములతో, సాంప్రదాయ భద్దు
ఆచారములకు, నమ్మకములకు విరుద్ధముగా నున్న క్రొత్త పద్ధతులను
టించెదరు. ఈ భగతలు, గ్రామ, నగర ప్రాంతపు కాపు కులస్థులతో స
మని చెప్పుకొనుచూ, కాపుకులస్థులతో వివాహ సంబందము లేర్పరుచు
గమనించదగ్గ విషయము. అడ్డతీగల, రాజువామంగి బ్లాకులలో విచారి
సాంఘీకముగా యీభగతలకును, కాపులకు వివాహ సంబంధములు మేర
మై నవని తెలియుచున్నది. తూర్పు గోదావరి జిల్లా రాజువామంగి సమి
వనకరాయి గ్రామస్థుడులోత తమ్మయ్య విశాఖ జిల్లాలోని కొయ్యూరు
లోని ధుర్రెవాడగ్రామపు భగత స్త్రీని పెండ్లియాడెను. ఈ విధమ
అంతాడ గ్రామస్తుడు మామిడి అబ్బాయిదొర (భగత) తన కుమార్తెను,
వామంగి సమితిలోని వనకరాయి గ్రామస్తుడైన లోత్త జోగయ్యదొర (
న కిచ్చి పెండ్లి చేసెను.

(తూర్పుగోదావరిజిల్లాలోని అనుసూచిత (ఏజెన్సీ) ప్రదేశము
నివాసము లేర్పరుచుకొన్న కాపులు, తాముకొండ కాపులమని చెప్పుకొ
చున్నారు. దీనివలన వీరు కొండ జాతికి చెందిన వారుగా పరిగణించబడి
వాసులకుండు సౌకర్యములు, సదుపాయములు వీరుగూడ పొందునవక
ముండును.)

గమనిక :— 1961 వ జనాభా లెక్కల ప్రకారము ప్రస్తుత ఆదివాసు జాబి
తాలో రోణ, రణ అని రెండు వేర్వేరు జాతులు పేర్కొన
బడినవి. కాని శాస్త్రీయముగాను, సాంస్కృతికముగాను యీ
రెండును ఒకేఒక జాతికి చెందినవి.

# భిల్లులు

జనాభా : 88

నివసించు ప్రదేశములు : అదిలాబాద్, మహబూబ్‌నగర్, హైద్రాబాద్ జిల్లాలు.

ఉత్తర మధ్య భారత దేశములో యీ భిల్లులు చాల ఎక్కువగా నివసించు చున్నారు. కాని ఆంధ్రప్రదేశ్‌లో వీరి సంఖ్య చాల తక్కువ. 1961 వ సం॥ జనాభా లెక్కలప్రకారం వీరి సంఖ్య 88 మాత్రమే. వీరు అదిలాబాద్, మహబూబ్‌నగర్ హైద్రాబాద్ జిల్లాలలో నివసించుచున్నారు. వీరిశారీరక లక్షణములలో పెద్ద వ్యత్యాసము కన్పించును. నగర ప్రాంతములలో నివసించువారు మంచి ఒడ్డు, పొడవు గలిగి ఎత్తుగా నుందురు. అడవులందును, కొండచరియలందు కనిపించువారు నల్లటి వర్ణముతో, ఎత్తైన దవడ ఎముకలు, వెడల్పైన ముక్కుపుటాలను గలిగియుందురు. లోగడ బంధిపోటు దొంగలుగా పేరు మోసిన యీ భిల్లులను లొంగదీసుకోవడానికి ప్రభుత్వము చేసిన ప్రయత్నము లన్నింటిని వారు నిరోధించి యున్నారు. మహమ్మదీయ, మరాఠీ ప్రభుత్వము వీరితో చాల క్రూరముగా ప్రవర్తించినది. బ్రిటిష్ ప్రభుత్వమువారు గూడ వీరిని క్రూరమైన శిక్షలకు గురిచేసిరి. అనేక మందికి పలుతావులలో స్థిరనివాసములు కల్పింబడినవి, వీరికి బాల్యవివాహముల పట్ల గౌరవము మెండగుటచే, బాలికలకు, రజస్వలవుటకు ముందే వివాహముజరిపింతురు. బహుభార్యత్వము నిషిద్ధము కాదు. వీరిలో విడాకులు, విధివా పునర్వివాహములు గలవు.

భిల్లులయొక్క మతములో పశుపూజ, హిందూ సాంప్రదాయము రెండూ మిళితమై యుండును. వీరు మహాదేవుడిని, ఆయన భార్య భవానిని పూజింతురు. తాముండు ప్రదేశములలోనుండు, బైరోబా, కండోబా, హనుమాన్, అలిమాత, సీతలల వంటి స్థానిక దేవతలనుగూడ ఉపాసింతురు. వీరికి సరియైన గుడులు, గోపురములు లేకపోయిననూ ఒక పురాతన వృక్షముచుట్టూ ఒక తిన్నెను ఏర్పాటుచేసి, దానిపై రాతివిగ్రహములను, మట్టి విగ్రహములను అమర్చెదరు.

భిల్లులకు దయ్యములన్ననూ. చనిపోయినవారి ఆత్మలన్ననూ నమ్మక మున్నది. సమస్త రోగములకు మాంత్రికుల ప్రభావమే కారణమని నమ్మెదరు. అందుచేత దుష్ట శక్తుల వారినుండి రక్షణ కొరకు మంత్రవైద్యులను నియోగింతురు సాధారణముగా చనిపోయిన వారిని భూస్థాపితముచేయుట వీరికలవాటు. కాని కొన్ని సందర్భములలో దహనపరచుటగూడ గలదు. కర్మకాండకు మొదట శవమును నీటితోకడిగి, కొత్తగుడ్డలు తొడిగి, తలకు పాగాచుట్టుదురు. తర్వాత శవమునొక వాహనముపై వుంచి, వండిన అన్నము దాని ప్రక్కనవుంచి శ్మశానము నకు గొనిపోవుదురు. శవమును గోతియందుంచి, నోటిలో అన్నముపెట్టి, శవముపై నీరును చల్లి, శ్మశానమునకు వచ్చినవారంతరూ కలసి మట్టితోమూసి తిరిగి వచ్చెదరు.

భిల్లులు మొదట దోపిడిదార్లుగా వుండెడివారు. వీరిపట్ల ఎంతయో సానుభూతి చూపి వీనిని మామూలు దారికి తెచ్చినారు. వీరిలో చాలమంది వ్యవసాయ దార్లుగను, వ్యవసాయ కూలీలగను స్థిరపడినారు. వ్యవసాయము వలన లభించు తమ స్వల్పాదాయమునకు తోడుగా, అడవిలో దొరకు కట్టెలు తేనె మొదలైనవాటిని సేకరించు కొందురు. వీరిలో కొందరు గ్రామ కాపలా దార్లుగ కూడ పనిచేయుచున్నారు.

# మన్నె దొరలు

| | | |
|---|---|---|
| తెగ | : | మన్నె దొరలు |
| పర్యాయ పదము | : | మన్నెరాజులు |
| నివసించు ప్రదేశములు | : | 1. విశాఖజిల్లా<br>2. శ్రీకాకుళం జిల్లా |
| జనాభా | : | 8476 |
| పురుషులు | : | 3,950 |
| స్త్రీలు | : | 4,526 |

మన్నె దొరలు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలలోగల అనుసూచిత ప్రాంతములలో మన్నెరాజులను పేరుతో పిలువబడుచు నివసించుచున్నారు. 1961వ జనాభా లెక్కల ప్రకారం యీ మన్నెదొరల జనాభా మొత్తం 8476. వీరు యీ అటవీప్రాంతములకు ప్రభువులమను భావముతో నుందురు.

వీరు మామూలుగా గ్రామములో మిగతా తెగలవారితో కలసి గాని లేక దగ్గరగాగాని నివసింతురు. వీరి యిండ్లు భగతలు. మూకదొరల యిండ్లను పోలియుండి చిన్నవిగా నుండును. శారీరక సౌష్ఠములో కొండదొరలు, పొరజలు, మెట్టకమ్మర్ల తీరునుండి మధ్యరకపు ఎత్తులో చామనచాయను గలిగి చిన్న నాసికములను గలిగియుందురు.

వీరు ఎక్కువగా తెలుగును మాట్లాడుదురు. ఒరిస్సా రాష్ట్రపు సరిహద్దులలో నుండు వారు ఒరియా భాషకూడ ధారాళముగా మాట్లాడుదురు. చదువు సంధ్యలలో చాల వెనుకబడిన వారైనందువలన వీరిలో చదువు వచ్చిన వారు 1 శాతముకన్న తక్కువగా నున్నారు. వీరికి వ్యవసాయము ముఖ్యవృత్తి విశాఖ జిల్లాలోని తూర్పు కనుమల చెరియిలలో వీరు పోడు వ్యవసాయము చేయుచున్నారు. ఇప్పుడిప్పుడే వీరు తప్పెగోల, కర్రలను వదిలిపెట్టి పార మొదలైన నూతన పరికరములను ఉపయోగించుచున్నారు. కాని నాగలితో వ్యవసా

యము చేయు పద్ధతిని వీరింకను నవలంబించలేక కొద్ది మంది కార్యోటాలాంటి చెట్టునుండి కల్లుతీసి యితర తెగలవారి కమ్ముకుందురు.

మన్నె దొరల సామాజిక వ్యవస్థ అన్యజాతి వివాహ ప్రాతిపదికపై పితృవంశానుగతవర్గముగా "కులమని" పాడేరు ప్రాంతములలోను, "బొంసో" అని అరుకు, కిలోగడలయందును, "గోత్రమని" మిగతా ప్రాంతములందును వ్యవహరించబడుచున్నది. మన్నె దొరల "కులములు" మిగతా తెగలలోని జాతుల కనుబంధముగా నుండును. వీనిలో ముఖ్య కులములు. 1. కిల్లో లేక పులి (2) మత్య లేక చేప, (3) గొల్లొరి లేక హనుమంతు (కోతి), (4) రంచి (పిట్ట), (5) పంగి (గ్రద్ద), (6) కొర్ర లేక సూర్య, (7) పాము లేక నాగ, ఒకే కులములోని స్త్రీ పురుషులు పెండ్లి యాడుట చాలతప్పు మరియు యిటు వంటి విషయం మొత్తం తెగ నాశనమునకే దారితీయునని వీరి నమ్మకము. కాని,కులమనునది ప్రత్యేకముగనున్నను మొత్తం కులములన్నియు వివాహ యోగ్యములైనవి కావు. కొన్ని కులముల సోదరభావము గలవి. అదిగాక "నేస్తమ"ను బంధము గట్టుబడిన కులములలో యిటువంటి పొత్తు కుదరదు. "గొతబందచారు" అను పూర్వాచార స్నేహబంధమీ తెగలందు ముఖ్యముగా అరకు, కిల్లోగుడ బ్లాకులోనుండు వారికి గలదు. ప్రతి కుటుంబముకూడా పితృ సంక్రమణాచారముపై నాధారపడి అందుగల పురుషులలో పెద్దవాని యందు అధికారముండును. స్త్రీలు, పురుషులకులోబడి కొన్ని నిబంధనలతో నుందురు. స్త్రీలు, కార్యములలోను, పూజలలోను పాల్గొనరాదు. ఈ నిబంధనలు స్త్రీల యొక్క పరపతినేమి తగ్గించవుగాని స్త్రీలకుండు నెలసరిముట్టు మొదలైన అంట రాని తనముల వలన గలుగు పరిణామముల గురించి తెలియచేయును. సంసార పోషణకై భార్యాభర్త లిరువురు కష్టపడి పనిచేయుదురు. ఎదిగిన పిల్లలు, గొడ్లను కాచుట, చిన్నపిల్లలను సాకుట, నీరు తెచ్చుట మొదలైన పనులలో తల్లిదండ్రులకు సాయపడుదురు. స్త్రీ భర్తకు వ్యవసాయపు పనులలో సాయ పడుచు, అడవులలో దొరకు రకరకములైన వేరులు, దుంపలు, ఆకులు కాయలు యితర చిన్నతరహా అటవీ సంపదను ప్రోగుచేసి వారపు సంతలలో నమ్మును.

వివాహములలో మేనరికపు సంబంధములు చాల యిష్టమైనవి. కా మామ అక్కకూతుర్ల వివాహములు అయిష్టతతో కూడినవి. ఎత్తుకొని పోం పెండ్లి యాడుట, వధువుకొరకు పనిచేసి పెండ్లియాడుట, లేచిపోయి పెం యాడు వివాహ పద్ధతులను వీరంగీకరించినను, పెద్దలు సంప్రదించి నిర్ణయించి

వివాహములే వీరికత్యంత యిష్టము. వీరిలో బహు భార్యాత్వము చాల తక్కువ. చనిపోయిన సోదరుని భార్యను పెండ్లి యాడుట వీరికాచారము విడాకు లను నది వ్యభిచార అభియోగము మీదను, సంతాన విహీనురాలగుట వలనను, సంసార సుఖముల కయోగ్యుడగు పురుషుడను అభియోగము మీదను యివ్వ బడును. విడ కులు యిద్దరి సమ్మతముపై లేక ఒకరే కోరినఎడల, కోరినవారు రెండవ వారికి నష్టపరిహారము చెల్లించవలెను.

పెండ్లి కుమారుడు వివాహనిమిత్తమై "ఓలి" అను కన్యాశుల్కమును పెండ్లి కుమార్తె తల్లి దండ్రుల కివ్వవలెను. ఇందు బియ్యము, పప్పు, సారాయి, పెండ్లికుమార్తెకిచ్చు బట్టలు, ఆమె తల్లిదండ్రులకిచ్చు ధనముయుండును. లేచిపోయి పెండ్లియాడినవారి, ఎత్తుకొనిపోయి పెండ్లియాడినవారి వివాహము లపై కొంత జరిమానా విధించి అది చెల్లించిన ఆవివాహములను పెద్దలొప్పు కొందురు. ఈ జరిమానా ధనములోని కొంతపైకము నష్టపరిహారముగ విందార గించుటకు ఖర్చు చేసి మిగిలినది పిల్ల తల్లి దండ్రుల కిచ్చెదరు.

వివాహములు భగతల పూజారియె జరిపించును. మిగిలిన కార్య ములు. పండుగలకు వీరి "గురు" అనునతడు జరిపించును. వీరి జీవిత చరిత్రము లోని కార్యములన్నియు కొండదొరలను పోలియుండును. స్త్రీ పురుషులు, స్త్రీ గర్భవతిగానున్నప్పుడు తర్వాత బిడ్డకు 6వ మాసం వచ్చువరకు తిండి విషయ ములోను, లైంగిక విషయములలోను కొన్ని నిబంధనల నవలంభింతురు బిడ్డకు 6వ రోజు వచ్చిన తర్వాత జరుగు శుద్ధికార్యములైన తర్వాతనే తల్లిని యింటి లోనికి ప్రవేశింపనిత్తురు. వివాహము పెండ్లి కుమారుని యింట జరుగును. పిల్ల వాని బంధుమిత్రులకు వివాహముయందు పెద్ద విందుజరిపించి సారాయి త్రాగుట కిత్తురు. వివాహ కాలమందు పెండ్లికూతురు, పెండ్లికొడుకు తమ యిష్టము వచ్చినవారితో నేస్తము కట్టుదురు ఈ నేస్తమను స్నేహబంధము వీరి జీవితకాల మంతయు నుండును. పెండ్లి కుమారుని తరపువారు తాము తెచ్చిన వస్తువులు, బహుమతులు పెండ్లికుమార్తెకు, ఆమె తల్లిదండ్రులకిచ్చి, ఆమెను తమ గృహ మునకు తీసికొనిపోయి వివాహము జరిపింతురు.

వీరు చనిపోయినవారిని భూస్థాపితముగాని దహనముగాని చేయుదురు. పెండ్లి అయిన పురుషుడు చనిపోయిన ఎడల, అతనిభార్యను గ్రామము వెలుప లకు తీసుకొనిపోయి ఒక ముసలిస్త్రీచే ఆమె గాజులు బ్రద్దలుచేసి, పూసలు మొదలైన హారములను తెంపించెదరు. మూడవదినమున చిన్న దినము జరిపి

పురుషులందరు తలలుగొరిగించుకొని స్నానముచేయుదురు. ఒక సాధారణ
మాత్రమీ బంధువుల నిమిత్తమూరోజు జరుగును. పదవ రోజునగాని, ఆ త
గాని పెద్ద దినము జరుగును. ఆ రోజు గ్రామస్థులు, బంధువులు వీరికి క
గూరలు ఆ రోజు జరుగచున్న విందునకై పంపెదరు. ఈ రోజున చనిపో
వానికిష్టమైన కూరగ యలు మొదలైనవి వాని బిడ్డలువండి శ్మశానమునకు
కొనిపోయి అచ్చట పెట్టి వచ్చెదరు.

మన్నెదొరలు కొలుచు దైవతాగణము నకు, మిగత తె
వారి దేవతలకు పెద్ద వ్యత్యాసమేమీలేదు. వీరు కష్టములు, రోగములు, వె
లైనవి జంకిరిదేవత, గంగదేవత, సంకుదేవత మరియు బలియీా దేవతలు అ
హించుటవలన వచ్చునని నమ్మకము కలిగియున్నారు. అందుచేత ఏడాదికి
సారి వీరందరికి పండుగలు చేసి పూజలు చేయుదురు, వీరిపండుగలలో ముఖ్య
లైనవని చెప్పగలిగినవి నిషాన్‌పండుగ, జంకిరిపండుగ, నందిపండుగ, బో
దేవత పండుగ, సంకుదేవతపండుగ, గంగదేవుడి పండుగ ఇవిగాక అన్ని కో
పండుగలను జరుపుకొందురు. అనగా కొర్రసామకోత, మెట్ట ధాన్యములకో
చిక్కుడుకోత, మామిడికోత మరియు గుమ్మడికోత, ఇప్పుడిప్పుడే దీపావ
సంక్రాంతి, దసరా పండుగలను జరుపుట మొదలుపెట్టినారు. కాని యీ పండ
గలు వీరి దైనందిక జీవితమునకు సంబంధము లేనివి.

వీరు మాంసాహారులు, మాంసము, చేప, కోడి, పంది మాంసము
గొడ్డు మాంసము మరియు అడవినందు దొరకు వివిధ రకములైన జంత
మాంసములను భుజింతురు. వీరి ముఖ్యాహారము చోళ్ళు, సాములు, ఇవిగాక
అడవినందు దొరకు వేరులు, దుంపలు, పండ్లు, ఆకులుకూడ తినెదరు. కరువు
మాసములలో మామిడి, పనస, అడ్డపండ్ల విత్తనములను తినెదరు. వీరు దేవతల
సంతృప్తికై చేయు విపరీతమైన జంతుబలులద్వారా వీరికి మాంసము సమృద్ధిగా
దొరకును.

మన్నెదొరలకు "కులపంచాయితి" కలదు. ఇందు కొంతమంది
పెద్దలు సభ్యులుగాను, ఒక పెద్ద కులపెద్దగాను ఉండును. ఈ పంచాయితియొక్క
అధికారము, వివాహసంబంధమైన అభియోగములు, తేలిపోయిన వ్యవహార
ములు, రంకుతనము, స్త్రీలను చెరచుట, ఆస్తి మొదలైన వన్నింటిని విచారించి
శిక్షించువరకు గలదు. ఈ పంచాయితీ యొక్క ముఖ్యోద్దేశమేమనగా తెగనం
తయు ఒక్కటిగా కాపాడుట, తెగకు సంబంధించిన పండుగలను నిర్వహించుట,
కట్టుబాటులకై ఉండు నిబంధనలను జరిపి శాంతి కాపాడుట.

# మాలీలు

వర్యాయ పదము : మహలీలు

ఉప తెగలు : I బోడుమాలి

(1) కాంద్యయమాలి
(2) పోంద్రమాలి
(3) కోసల్యమాలి
(4) తాగుడ్ మాలి

II సానోమాలి

(1) పనన్ని మాలి
(2) సౌంకువమాలి
(3) డొంగుండియమాలి

విశాఖపట్నం జిల్లాలోని అరకులోయనందు యీ మాలీలు విస్తారముగనున్నారు. తమ పూర్వీకులు కాశీనుండి వలసవచ్చిన వారనియు, తమవృత్తి తోట పనియే అనియు చెప్పుదురు. శివార్చనకై వీరి పూర్వీకులు ప్రత్యేకంగా మల్లెపూలను పెంచుటచే వీరికి ముందు మల్లీలు అని తరువాత మాలి అని లేక మహాళి అని పేరు వచ్చియుండును. వీరు రెండు ఉప తెగలుగా విభజించబడి బొడుమల్లి (పెద్దమాలి), సానుమల్లి (చిన్నమాలి) అను పేర్లతో పిలువబడుచుందురు. ఈ రెండు ఉప తెగలు పెక్కుసజాతి వివాహ ఉప వర్గాలుగా విభజించబడి ఉన్నాయి. ప్రతి ఒక్క ఉపవర్గం అన్యవర్గ వివాహ ప్రాతిపదికపై కిల్లో, (పులి) ఓంతల (పాము), గొల్లరి (కోతి), కొర్ర (సూర్యుడు) పంగి (గ్రద్ద), గమ్మల (పాము) మొదలైన పేర్లతో అనేక వర్గాలుగా విభజించబడివున్నవి.

బొడొ మల్లీలు తాము సానోమల్లీలకంటె ఎక్కువ వారమని చెప్పుదురు. బొడోమల్లి తెగలోని స్త్రీ, పురుషులందరు జంధ్యమును ధరింతురు. దీనిని వారి వివాహకాలమునుంచి ధరించుట ప్రారంభింతురు. సాధారణముగా జంధ్యములేని బొడొమల్లి స్త్రీ నుంచి వీరి మొగవారు ఆహారమును స్వీకరింపరు. స్త్రీలుకూడా జంధ్యము ధరించుజాతి మాలీల దొక్కటేఅని చెప్పవచ్చును,

జంధ్యముతోబాటు వీరు తులసిమాలలనుగూడా ధరింతురు. ఈ మాలీలు
భగతలుకంటెకూడ జాతిలో ఎక్కువవారమని చెప్పుకొనుచూ వారి వ
వండిన ఆహారమును స్వీకరించరు. వీరు కోళ్ళను తినకపోయినను, పా
లను, బాతులను, మేకలను తినెదరు. వీరిలోని పెద్దలందరు రోజూ
పూటలు స్నానముచేసి సంధ్యావందనము చేయుదురు.


వీరు ఎక్కువగా అరకు పంచాయితీ సమితిలోని మాలి వలస,
సింగారం, రణజిల్డ, సొవ్వ అను గ్రామములలో విస్తారముగానున్నారు.
ఖండు నది దక్షిణ తీరములో ఒరిస్సా రాష్ట్రపు సరిహద్దుగ్రామములలో క
వీరు గలరు. అరకులోయనందు మాత్రం వీరు మిగతా ఆదిమవాసులతో
యున్నారు కాని జోలాపూట్ ప్రాంతములో వీరు తమ నివాసము
వేరుగా నేర్పరుచుకొని యున్నారు. వీరు తమ నివాసములను సామంత
సవరలు నిర్మించు విధానముగా వీరు సక్రమముగా లో నిర్మించెదరు. తమ గృ
ములనెంతో శుభ్రముగా నుంచుదురు పండుగలకు గోడలను పేడతో ర
లను కలిపి ఎంతో అందముగా పూసెదరు గోడలను జంతువులయొక్క చి
పటములతో నలంకరించెదరు.

శిశువు పుట్టిన 5వ రోజుగాని, 9 వ రోజునగాని వీరి పూజారి నా
కరణమొనర్చును. నిర్ణయించబడిన రోజున గ్రామములోనుండు స్త్రీ లంద
వేడినీటిని తెచ్చి తల్లిబిడ్డలను స్నానము చేయించెదరు. తల్లిబిడ్డలకు పసుపు
నలుగుజెట్టి స్నానము చేయింతురు. తర్వాత తల్లి తన గుడ్డలను సమీపమునగ
యేటియ దుతికి యింటికి తెచ్చును అదే రోజున వారి పూర్వీకులలో ఒక
పేరును ఆ శిశువుకు పేరుగా పూజారి నిర్ణయించును. పేరు పెట్టినప్పుడు
గనుక శిశువు ఏడ్చిన ఎడల ఆపేరు ఆ శిశువునకు సరిపోదని వేరొక పేరుపెట్టి
పిలుతురు. ఈ కార్యములన్నియు పూర్తియైన పిమ్మట, బాలింత మీదనుండు
ఆంక్షలన్నియు తొలగి, ఆమె యేటినిదాటుట, ఇంటిపనులు తాను స్వయంగా
చేసుకొనుట మొదలైనవి సాగించును.

ఎవరైన ఒక బాలిక పెద్ద మనిషియైన ఎడల ఆమెను వేరుగా
నుంచెదరు. ఆడువారందరు కలసి ఆమెకు పసుపును, పూవులను యిచ్చెదరు.
బాలికయొక్క తల్లితండ్రులు, కలవారైన ఎడల పెద్దలందరుకు విందుపెట్టి,
సారాయి త్రాగుటకిచ్చెదరు. పిన్నలు, పెద్దలందరు కలసి అటవి నృత్యములు
చేయుచూ ఎంతో ఆనందముగా గడిపెదరు. అయిదవ రోజున యీ బాలికకు

స్నానము చేయించి, ఆమెనప్పటినుంచి అందరితో కలిసి యుండుటకు వీలుగలుగ జేయుదురు.

ఈ మారీలజాతియందు బాల, బాలికలకు వేరువేరు వసతి గృహములు కలవు. బాలురవసతిగృహమునకు కుప్పఅనియు, బాలికబసలకు దంగిడిబస అనియు పేర్లు. ఈబాల, బాలికలబసలు మధ్యప్రదేశ్‌లోనుండెడి మరియు, మురియాగోండు జాతివారి బసలంత ప్రాముఖ్యముగా లేవు. ఈ కుప్పులనబడి వసతి గృహములలో జాతిలో పెండ్లి కాని ఈయువకులందరు రాత్రిపూట పరుండెదరు. ఇవి శీతాకాలము లోనే ప్రాముఖ్యమునకు వచ్చును. ఈ గృహముల ద్వారములెంతో యిరుకుగా నుండి పదిమంది కంటె ఎక్కువమంది నేలమీద పరుండుటకు వీలుగా నుండదు.



ఇందు ప్రవేశించునప్పుడు వెనుకకు ప్రాకుతూనూ, బయటకు వచ్చునప్పుడు కప్ప గంతులు వేయుచును వచ్చెదరు. ఈ "కుప్ప" లందు సమావేశమైనప్పుడల్లా బాలురు ఎన్నో రకముల ఆటలను ఆడుచు ఎంతయో వినోదింతురు బాలికలు మాత్రము మామూలుగా ఒక పెండ్లకాని పిల్లయింటి వద్ద సమావేశమై రక రకములైన ఆటలనాడుదురు. యిందు బాలురుగూడ పాల్గొనెదరు. పాటలను పాడుచూ అటవీ నృత్యములు చేయుదురు. మామూలుగా నాడు ఆటలలో బాలురొక పక్షము. బాలికలొక పక్షమౌదురు. ఈ బాలబాలికలు కలసి ఆడు ఆటలను "కందకూన" మరియు "బోంగ్‌చెలి" అను పేర్లతో పిలుతురు, రాను

కాను నగర వాసులతో కలియక ఎక్కువగుటచే యీ వసతి గృహముల
ప్రాముఖ్యత తగ్గి కొన్నిచోట్ల అవి కన్పించకుండా పోవుచున్నవి.

బాలిక పెద్ద మనిషి అయినంతనే తగినవానికిచ్చి పెండ్లిచేయుట
మాలీల ఆచారము. పూర్వకాలం, తగిన సంబంధము దొరకనిఎడల పెం
జరిపినట్లు తంతుజేసి కత్తికిచ్చి పెండ్లి జేసెడివారు. కన్యలనెత్తుకుపోయెదర
భయముచే బాల్యావస్థయందే వివాహములు జరిగెడివి. పెద్దలచే నిర్ణయింప
వివాహము జేసుకొనుటగాని, లేక వారి యింటపనిజేసి గడువు పూర్తి అయ
తర్వాత పెండ్లియాడుట అనునది ముఖ్యమైన వివాహ పద్ధతులైనను,
పోయి పెండ్లి యాడుట, ఎత్తుకొనిపోయి పెండ్లి యాడుట కూడ
సమ్మతమై యున్నది. మేనరికము వీరి వివాహములందెక్కువ ప్రాము
వహించినది. ఎందుచేతనగా సోదర సోదరి బిడ్డలు ఒకరికొకరు తగుదరని
నమ్మకము. మేనమామకుగాని, తండ్రి సోదరికిగాని బిడ్డలు లేనప్పుడు రె
వారు పై సంబంధముల కొరకై వెదుకెదురు. చనిపోయిన సోదరుని భార
పెండ్లియాడుటగూడ వీరి ఆచారములలోనున్నది.

సాధారణముగా మాలీలు, తమ జాతిలో చనిపోయిన వారిని
పరుతురు. కాని పెండ్లికాని వారిని మట్టుకు పాతి పెట్టెదరు. శవము
కాలి బొటన వేళ్ళను కట్టి చాపమీదగాని, మంచముమీదగాని పరుండ బెట్టె
కొద్దిగా బియ్యము తలవద్దను, వేళ్ళవద్దను వుంచి వత్తులను వెలిగించి
బియ్యము నందుంచెదరు. తర్వాత జాతి వారందరు యీ శవమును మోసి
పోయెదరు. చనిపోయినవాని భార్య వీరందరికన్న ముందుండును. శ్మశా
నకు దారి మధ్యలో నెక్కడో ఒకచోట యీ శవమును దింపెదరు. అప్పు
ఆఖరుసారిగా, ఆఖరి అన్నపు ముద్ద నా శవము నోటయందుంచి తిరిగి
తర్వాత శవమును మోసుకు పోయి దహనపరిచెదరు. దిన కార్యమున
రోజుగాని, 11 వ రోజుగాని, లేక 21 వ రోజునగాని వారివారి స్థితిగతు
జరిపెదరు. ఆ రోజున చనపోయిన వాని బంధువులు జాతికంతకు
సారాయి త్రాగుట కిచ్చెదరు.

మాలీలు స్వతహాగా మంచితోట పనివారగుటచే ఆవాలు,
పాయలు, చెరకు మొదలైన పంటలను పండించుటలో ఆరితేరినా
మామూలుగా రెండు పంటలను కలిపి వేయు పద్ధతి నవలంభింతు
పొలమునందు రకరకములైన పంటలను, ఒకేసారి పండింతురు. ఈ
పైరులలో ముఖ్యమైనవి ఆవాలు, చోళ్ళు, అముదాలు, నల్ల పెసలు,

కందులు ఈ కలగలపు వ్యవసాయమును పోడు భూములందు కూడ చేతురు. కాని వ్యవసాయము చేయుటలో వీరింకను పురాతన పద్ధతులనే అవలంభించుట వలన వచ్చుపంట వీరు తినుటకే సరిపోవునట్లులేదు. కూలివలన, మాలిసింగం నందున్న ఎంతోమంది కూలీలు అప్పులవాళ్ళ, షాహుకార్ల చేతులలో చిక్కుకొని భూములను తాకట్టు పెట్టుకొనియున్నారు. వీరు ఋణవిముక్తులౌ వరకు ఈ షాహుకార్లు, అప్పులవాళ్ళు, వీరి భూములను సాగుచేయుచూ వచ్చిన పంటనంతను తీసుకొనెదరు.

వీరికి బోడిగాని, రాగిగాని యిష్టమైన ఆహారము. వీరి అన్నమును పండుగలనాడు, గాని శుభకార్యములయందు గాని తినెదరు. అడవి యందు దొరకు సరుకంద, నాగరకంద, పిట్‌కంద, కోసకంద, సత్తకంద మొదలైన వానిని విస్తారముగా తినుదురు. అడవియందు దొరకు రకరకములైన ఆకులతో కూరలను వండికూడా తినుచుందురు.


మాలీలు బోడ దేవత (పెద్దదేవత), జక దేవత (కొండదేవర), సంకు దేవత లేక నిశాని దేవత (గ్రామదేవత) మొదలైన దేవతలను పూజింతురు. ఇవి గాక ప్రతిపండుగకు "దుంబ" లనబడు తమ పూర్వీకుల ఆత్మలకుగూడ పూజలు చేయుటాచారము. తమ పూర్వీకులకు బోనమును అచార పూర్వకమగు నాహారము పెట్టనిదే యే పండుగను చేయరు. తమతమ గ్రామములో యితర తెగల వారితో కలిసి మాలీలు రకరకములైన పండుగలను జరుపుకొందురు.

# మూకదొరలు

| | | |
|---|---|---|
| తెగ | : | మూకదొర |
| పర్యాయపదములు | : | 1. మూకదొర<br>2. మూగదొర<br>3. రెడ్డిదొర<br>4. మూకరెడ్డి<br>5. రాచరెడ్డి<br>6. మూకరాజు<br>7. సెబరులు |
| నివసించు ప్రదేశములు | : | 1. శ్రీకాకుళం జిల్లా<br>2. విశాఖపట్టణం జిల్లా |
| జనాభా | : | 9,965 |
| పురుషులు | : | 5,141 |
| స్త్రీలు | : | 4,824 |

ఈ మూకదొరలు విశాఖజిల్లాలోని అనుసూచిత ప్రదేశములం
గాను, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలోగల అనుసూచిత ప్ర
లందు కొద్దిగాను కనబడుదురు. ఆంధ్రప్రదేశములో వీరు వేరువేరు
వివిధప్రాంతములందు నివసించుచున్నారు. అరకు ప్రాంతమందు మూ
లేక మూకదొరలు తమను మూకరాజులనియు, పాడేరు ప్రాంతమునంద
దొరలనియు పిలిపించుకొందురు. చింతపల్లి ప్రాంతములందు వీరిని ము
లేక రాచరెడ్లనిపిలుచుట వాడుక. ఈవిభిన్ననామములన్నియు ఒకే
నవి. సాంఘిక, మత, చారిత్రకపరిస్థితులవలన ఈపేర్లువచ్చినవి. వీరు త
సొబరు అను భగవత్ స్వరూపుడైన పూర్వీకుని సంతతికి చెందినవార
మామూలు వాడకమునందు జెర్ర అన అడివి అని అర్థము. ఈ దైవా
కుడు అడవులందు నివసించుచూ పచ్చి మాంసముదినుచు, కొండ
నివసించుటచే యీయనకు "జెర్రసొబరు" అను పేరు వచ్చెను.
"అడివిరాజని" పిలుచుటగూడ గలదు. ఒకరోజున శ్రీకృష్ణభగవాన

గుపు బిడ్డలును ఆడుకొనుచుండిరి. వీరు భృగుమునిని నారదుని, పరస ఋషి కొంత దూరమునుండి చూచి హేళనచేయు చిన్న ఆటనాడదలంచిరి. పిల్లలలో నొకడు తన పొట్టకొక బుట్టను గట్టుకొని గర్భిణి స్త్రీవలె వేషము వేసుకొనెను. తర్వాత యీ పిల్లలా గర్భిణీ వేషధారినీ మునులవద్దకు తీసుకొనిపోయి యీమెకు మగబిడ్డకలుగునా, ఆడుపిల్లకలుగునా అని అడిగిరి. మునులీ హేళన కార్యమునకాగ్రహము చెంది యీ గర్భిణీ వేషధారికి మీవంశమునంతటినీ నాశనము చేయు యినుపముసలము పుట్టును అని శపించిరి. ఆ పిల్లవాడి కడుపున ఆ యినుప ముసలము పుట్టెను. కృష్ణభగవానుడది తెలుసుకొని భీముని పిలచి ఆ ముసలమును సముద్రమునందరగదీచి కలిపివేయమని చెప్పెను. భీముడు చాల



కష్టపడి దానినంతయు నరగదీసి చిన్నముక్క మాత్రము మిగులగా దానిని సముద్రమునందు విసరివేసెను. దానినొక చేపమ్రింగెను "దిబ్బరు" అను పేరు గల పల్లెవాడాచేపను పట్టుకొనెను. దాని కడుపును చీల్చిచూడగా వానికా యినుపముక్క దొరికెను ఈ దిబ్బరు యినుపముక్కను నొక సాబలునకిచ్చి బాణపు అస్త్రమును తయారు చేయమనెను. ఈ శబరుడా అస్త్రమును తయారుచేసి వేటకు పట్టుకొనిపోయెను. కృష్ణభగవానుడా అడవియందొక చెట్టుకొమ్మపై పరుండి తన కాలునాడించుచుండెను. కదులుచున్న కాలును జంతువనుకుని యీశబరుడు బాణముతో కృష్ణభగవానుని కాలి బొటనవ్రేలును కొట్టెను. దగ్గరకు పోయిన తర్వాత తాను చేసిన తప్పిదము తెలుసుకొని భగ

వానుని కాళ్ళపై బడి జరిగిన తప్పుకు తనను, తనవారందరిని చంపమని కోరెను. కృష్ణభగవానుడు చనిపోవుచూ యీ శబరునకు తనను పూజించుమని, వానిజాతి నందరిని ఆశీర్వదించెదనని చెప్పెను. యీశబరునియొక్క సంతతియె యీ శబరులు. వీరినే మూకదొరలని పిలుచుచున్నారు.

దారబందాల చంద్రయ్య నాయకత్వమున, బ్రిటిషువారి పరిపాలన సమయమునందీ రెడ్డిదొరలు ప్రభుత్వముపై తిరుగుబడిరి. ఈ తిరుగబాటు "దార బందాల చంద్రయ్య పితూరి" అని వాడుకలో నున్నది. బ్రిటిషు సైనికులు అఖరున చంద్రయ్యను, ఆయనతో నున్నవారి నందరిని చంపివేసిరి. తెల్ల సైనికుల బారినుండి తప్పుకొనుటకై వీరు తమ పేరును మూక దొరలుగా మార్చినారు. ఈ మూకదొర అను నామము వీరు ప్రమాణపూర్వకముగా స్వీకరించిన పేరుగ పరిగణించిరి. స్వాతంత్ర్యమొచ్చిన తర్వాత సంఘములో ఎక్కువ స్థానము పొందుటకై తమ పేర్లకు రాచలని, రాజులని చేర్చుకున్నారు. చింతపల్లి సమితి లోని కొంతమంది భగతలు, యీమూక దొరలు, ఒక భగతవానికిని, తక్కువ జాతి స్త్రీకిని పుట్టిన సంతతివారని చెప్పినారు. అందుచేతనే "మూక" అను పదము తక్కువ సమూహమునకు పేరు. కాని కొన్ని ఆదిమవాసుల గ్రామములలో యీ మూకదొరలు భగతలతో సమాన ప్రతిపత్తి గలిగియున్నారు. వీరు జంధ్యముతేసుకొని రుద్రాక్షమాలను మెడలందు అలంకరించుకొందురు. వీరు స్థూలముగనుండి ఒకమాదిరి ఎత్తునుగలిగి వెడల్పయిన చిన్నముక్కులతోను, ముందుకు వచ్చిన దళసరి క్రిందపెదవులతోను చామనచాయ నుంచి చాకిలేటు రంగు శరీరచ్ఛాయను గలిగియుందురు. వీరి కేశములు వుంగరములు జుట్టుకొని యుండును. వీరు శ్రమజీవులు.

మూక దొరలజాతి అన్యవర్గ వివాహ ప్రాతిపదికపై పెక్కు వర్గములుగా విభజించబడి యున్నవి. అవి నాగ (పాము), కొర్ర (సూర్యుడు), కిల్లో (పులి), తంగుల (పక్షి). సుంకిరి (ఆవు), బురిడి (మేక) మొదలైన పేర్లతో వ్యవహరించబడు చున్నవి. ప్రతి వర్గము కొన్ని యింటి పేర్లుగా విభజింప బడినది. అవి బెడ్డ, ముసిరి, వెలగ, కాకర్ల, దిప్పల, మండ్ల, మామిడి మొదలైనవి. వీరి కుటుంబ వివాహవిధానములన్నియు యితర అనుసూచిత తెగలవమాదిరి గానే యుండును. ఎత్తుకొనిపోయి వివాహము చేసికొనుట (ఏకరాత్రిపెండ్లి); ప్రేమించి పారిపోయి పెండ్లియాడుట (యాతకట్టు), సేవజేసి పెండ్లియాడుట (యిల్లరికపు వివాహము), సంప్రదింపులపై జరిగిన వివాహములు, వీరి సామాజిక ఒప్పునుబడసినవి. వీరి వివాహమునకుసంబంధించిన కార్యములు, కర్మలు అన్ని

విశాఖ జిల్లాలోని అడవి జాతులుండు ప్రాంతములో నుండు పద్ధతులను పోలి యుండును. మేనరికపు వివాహము వీరియందెక్కువ. వయస్సు తారతమ్య మెక్కువగ నున్నను బంధుత్వమును బలపరుచుకొనుటకై వీరు మేనరికపు వివాహములు జేసికొందురు. బహుభార్యత్వము వీరియందెక్కువ ఎందుకనగా స్త్రీ ఆర్థికముగా తోడ్పడునని వీరిభావము భార్య సోదరిని పెండ్లియాడుటయూ వీరియందు గలదు. కాని నగరప్రాంత వాసులలో సంబంధము లేర్పడిన తర్వాత యీ పద్ధతి వివాహములు సన్నగిల్లినవి ఎందుకనగా భార్య అప్పగారు తల్లితో సమానమను సూక్తి గలదు. స్త్రీ చెడునడత ఋజువైన సందర్భములో తప్ప విడాకుల ఆచారములేదు.



శిశు జననమైన తొమ్మిదవ రోజున నామకరణము చేసెదరు. ఆరోజుకు బంధుమిత్రులనందరిని ఆహ్వానించెదరు. గ్రామములోని స్త్రీలందరును వేడినీళ్ళను తెచ్చి తల్లి బిడ్డకు గానుగనూనె పూసి, పసుపుతో నలుగుబెట్టి స్నానము చేయించెదరు. ఇది అయిన తర్వాత తల్లి ఒక ఏటివద్దకు పోయి బట్టలన్నింటిని వుతికి తెచ్చును. వారి సంప్రదాయ పురోహితుడు ఒక బంతిని కర్రను తయారు చేయును ఈ కర్రను, బంతిని యీబిడ్డ చేతియందుంచి పూజారి వారి పూర్వీకుల పేర్లన్నింటిని వల్లెవేయును. ఈ పేర్లు చెప్పుసమయమందు యేదోఒక పేరు వచ్చునప్పుడు బిడ్డకనుక తన చేతిని మూసిన ఎడల ఆవేరు తగినదని, ఆ పేరుతో బిడ్డను పిలిచెదరు. ఈ కార్యము అయిన తర్వాత తల్లిపైనుండు నిషేదము

లన్నియు తొలగి ఆమె పొలము పనులకు, అడవులకు వంట చెరకు తెచ్చుట
పోవచ్చును.

కొండల దిగువనుండు మూకదొరలే పోడువ్యవసాయము చేయుదు
గాని మిగిలిన వారందరు స్థిర వ్యవసాయమును చేయుచున్నారు. తమకువచ
తక్కువ ఆదాయంతోను అడవియందుదొరకు చిన్నతరహా అటవీసంపదనేరి అవి
జీవించెదరు. మిగతాజాతులవలెనే వీరును, అనేకవృక్షముల వ్రేళ్ళను, దుంపల
ఆకులను తినెదరు. చాలమంది మూకదొరలు మందులిచ్చువారు (పాంగి
యాలు)గా కూడ పనిచేయుచున్నారు వీరు వృక్షసంబంధపు మందులు (మూ
కలు) ఇచ్చుటలో చాల ప్రవీణతగలవారు. 19వ శతాబ్దములోగాని, యిరువద
శతాబ్దారంబములోగాని ఆదిమవాసులజీవితాలలో భౌగోళికముగాగాని, సాంఘి
ముగాగాని ఆర్థికముగాగాని ఏమి మార్పురాలేదు కాని గత రెండో దశాబ్దమ
లలోమాత్రము అరకులోయ ప్రాంతములోనున్న మూకదొరల ఆర్థిక వ్యవస్థ
ప్రాంతమందు జరుగుచున్న అనేక అభివృద్ధికార్యక్రమములవలన వారిలోమారు
చెందుచున్నది. నీటి పారుదల, భూసంరక్షణ పధకములు యీ ఆదిమవాసు
గ్రామములలో సాంఘిక ఆర్థికమార్పులెన్నింటినో తెచ్చినవి జాతీయ అభివృద్ధి
కార్యక్రమములను ప్రవేశపెట్టినతర్వాత మూకదొరలు మిగిలిన ఆదిమ తెగలైన
భగతలు, కోటియాల వలెనే అభివృద్ధి చెందిన వ్యవసాయమునకు పనికివచ్చే
పైరులను పండించుచున్నారు. ఎక్కువ దిగుబడినిచ్చు మొక్కజొన్న, మరి
యితర రకములను వీరు తమ పొలములందు పండించుచున్నారు. వీరిలో కొంత
మంది ఆలుగడ్డలను, కాబేజీ, టీ గింజలనుగూడ పండించు చున్నారు. డి. బి. కె
రైల్వే వీరికి పనులు చేసుకొనుటకు నూతన అవకాశమిచ్చెను. రైల్వే కట్టకు
పదిమైళ్ళ మేరకు చేరువనున్న మూకదొరలందరును, యీపనియందు కూలీలుగా
పనిజేయుచున్నారు. హైస్కూళ్ళ విద్యకూడ లేని చాలమంది మూకదొరల
పిల్లలు మేస్త్రీలుగాను, కూలీలుగాను యీ డి. బి. కె. పధకము నందు నియ
మితులైనారు.

ఈ మూకదొరలు బోడదేవత, జకరదేవత, సంకుదేవత లేక నిశాని
దేవత, గంగ దేవత మొదలైన దేవతలను పూజించుచూ తమ పూర్వీకులనుగూడ
ఉపాసింతురు. బోడదేవత లేక పెద్దదేవత యొక్క పండగను, వైశాఖమాసము
నందు జేసెదరు. నిర్ణయించబడిన పుణ్యదినమున ఒక దున్నపోతును, ఒక నల్ల
మేకను, ఒక ఎర్రకోడిని వీరు దేవతకు బలిచేయుదురు. బలి యిచ్చిన జంతువుల
రక్తమునొక కుండయందు పట్టి బోడ దేవత గుడియందుంచెదరు. దేవత ఎలుక

రూపమున వచ్చి యీరక్తమును త్రాగునని వీరి నమ్మకము. గొడ్డుమాంసమును తిను తెగలైన వాల్మీకులకు, కొండ దొరలకు, పొరజలకు యీబలి చేయబడిన దున్నపోతును యిచ్చివేసెదరు. మేక మాంసమును, భగతలకు తమవారికి పంచి పెట్టెదరు. ప్రతీ సంవత్సరములో శ్రావణమాసమునందు. జకరదేవతను సంతోష పెట్టుటకై పండుగ చేసెదరు. వరుసగా మొదటి మూడు సం॥ ఆవులను బలిచేసి తర్వాత మూడు సం॥ పందులనుపహారము చేయుదురు ఈ విధముగా యీ పండుగ మూడు సం॥ల కొక వుపహారమార్పుతో జరుగును. పంది మాంసము, గొడ్డుమాంసము అదితిను ఆదిమవాసులకు పంచిపెట్టి ఎముకలను మాత్రమందరికి తమ పొలములనందు పాతిపెట్టుట కిచ్చెదరు. ఈ బలి చేయబడిన జంతువుల ఎముకలు తమ పైర్లను కీటకములనుండి రక్షించునని వీరి నమ్మకము. గ్రామ దేవతయైన సంకు దేవత లేక నిశాని దేవత వీరిని అన్నిరోగములనుంచి రక్షించును. ఈ దేవతకు సంక్రాంతి పండుగులలో కర్మకార్యములను చేతురు వీరి పూజారి గ్రామములోని అన్నియిండ్లనుండి రకరకములైన ధాన్యపు విత్తనములను సంకుదేవత గుడికి తెచ్చును.

గ్రామస్థులందరును, సంకుదేవత గుడివద్ద గుమిగూడెదరు. పూజారి పందినిగాని, కోడినిగాని బలిచేసి దాని రక్తమును పట్టును. ఈ రక్తమును ధాన్యపు విత్తనములతో కలిపి గ్రామపెద్దకు నాయుడు పూజారియిచ్చును. గ్రామపెద్ద ఎత్తయిన ప్రదేశమున లిలువబడి యీ విత్తనములను ప్రజలపై చల్లును. గ్రామస్తులందరును తమపై గుడ్డలతో యీ విత్తనములను పట్టుకొందురు. తమ గుడ్డలందు పడిన గింజలను నాటిన తమకు మంచి పంటలు పండునని వీరందరి నమ్మకము. ఈ విత్తనములను దాచి, తాము నాటబోవు విత్తనములతో కలపి పొలములందు నాటెదరు. ఈ మూడు ముఖ్య దేవతలనే గాక, తమ పూర్వీకులనుగూడ వుపాసించి పూజింతురు. ప్రతి పండుగ సమయము నందును భార్యాభర్తలు పవిత్రాహారమును "బోనము"లను తమ పూర్వీకులకు పెట్టిన తర్వాతనే మిగిలిన కర్మకాండలను జేయుదురు. ఈ మూక దొరలకు చైత్ర పండుగ లతిముఖ్యమైనవి. ఈ పండుగ మిగతా ఆదిమవాసులందరను జరుపుదురు. ఈ పండుగ సమయమునందు వయస్సు తారతమ్యములు లేక పురుషు లందరును జంతువులను వేటాడుటకై అడవికి బోయెదరు. ఆడువారందరును గ్రామములలో నుండి వెదుర్లతో చేసిన ఉయ్యాలల నూగుచూ ఎంతో ఆనందించెదరు. మగవారు కనుక ఏ మృగమును సంపాదించక వట్టిచేతులతో తరిగి వచ్చిన యెడల ఆడువారు వీరిని ఎన్నో రకములైన హీనపదములతోను పనుల

తోను అవమానించెదరు. అప్పుడు మగవారందరును మరల వేటకై పోవుదురు. తమకు దొరికిన మృగములకు పువ్వులతో నలంకరించి డప్పులను వాయించుచూ గ్రామమునకు తెత్తురు. అప్పుడు యిదివరలో తమను అవమానించిన స్త్రీలను పట్టుకొని దూలగుండ అకును వారి శరీరములకు రాచి బదులు తీర్చుకొందురు ఈ ఆకును రాచిన ఎడల శరీరమంతయు దురదపుట్టునుగాన మగవారావిధముగా బదులు తీర్చుకొందురు. ఈ పండుగను వీరొక మాసము రోజులు ఎంతో వినోదముగా జరుపుకొందురు.

ప్రతీ సోమవారము, లక్షివారము చాలమంది స్త్రీలు కర్మకాండలను చేయుదురు. తమ యిండ్లను ఆవుపేడతో అలికి ముగ్గులుబెట్టి శుభ్రముగా నుంచెదరు. ఈ రెండురోజులు స్నానముచేసి లక్ష్మీదేవికి పూజచేసి వుపవాపముండెదరు. ఈ సమయములందు తమ కుమార్తెలను భర్తల యిండ్లకు పంపరు. ఈ రెండు రోజులలో వీరు ధనమునుగాని ధాన్యమునుగాని అప్పుగాని ఇవ్వరు.

వీరులో నెవరైన దొంగతనము చేసిన ఎడల కుల పంచాయితి "బరోబాయి" నిందుతుని పిలిపించును. నూనెను మరగకాచి కులపంచాయితీ సభ్యులలో నొకరు నిందితుని వ్రేళ్ళపై పోయును. అతని చేయి కాలిన ఎడల అతను తప్పు చేసినట్లుగాను, లేనిఎడల లేనట్లుగాను, నిర్ణయింతురు. నేరస్థుని పట్టుటకు మరియొక నాటు పద్దతి గలదు. ఇందు ఒక మట్టి పాత్రయందు నీరుపోసి చిన్న చిన్న ఆవుపేడముద్దలు అనుమానమున్న వారి పేర్లను చదువుతూ వేయుదురు. ఏదైన ఒక ముద్ద ఎవరి పేరైనను వినబడినప్పుడు తేలినట్టయిన అతనే నేరము చేసినట్లుగా నిర్ణయించి, శిక్షించి తప్పును వసూలు చేయుదురు. ఇప్పుడిప్పుడు, క్రొత్తఅలవాటుల వలన మూకదొరల తమ పూర్వాచారములను, పద్దతులను పాటించుటలేదు నేరస్థుని పట్టకొనుటకు శిక్షించుటకు పూర్వపు పద్దతులు ఇప్పుడు అనుసరించుటలేదు. మూకదొరలలో మార్పు చాల వచ్చుచున్నది. వారు సాంఘికముగా భగవతులకన్న మిన్న స్థానమును కోరుచున్నారు. పెద్ద అందరును జంద్యములు ధరించి, రుద్రాక్షమాలలు వేసుకొని, సంధ్యావందనములు చేయుచున్నారు. నగర ప్రాంతవాసుల వలెనే వీరిలోని కొంతమంది స్త్రీలు చీరలు గట్టుచున్నారు.

# యానాదులు

పర్యాయ పదము : ఇరుళన్ లేక ఇరులు

ఉప తెగలు : 1. మంచి-యానాది (రెడ్డియానాది)
2 చల్ల-యానాది (కొవ్వలియానాది)
8. అడవి-యానాది

నివసించు ప్రదేశములు : ఆంధ్రప్రదేశ్ అంతటను

జనాభా : 2,(5,381

పురుషులు : 1,06,484


స్త్రీలు : 98 897

ఈ యానాదులందరును ఒకేరకమునకు చెందిన సమూహములోని వారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలోను నగర, గ్రామప్రాంతములందు వీరు నివసించుచున్నారు. 1961 జనాభా లెక్కల ప్రకారము వీరి మొత్తం జనాభా 2,05,381 అయి వుండగా యిందు 74.29 శాతము నెల్లూరు, గుంటూరు జిల్లాలలోనే ఉన్నారు. వారిలో 35,270 మంది నెల్లూరు జిల్లాలోను 1,17,504 మంది గుంటూరుజిల్లాలోను నివసించుచున్నారు. శ్రీ ఇ. తరస్టన్ గారి అంచనా ప్రకారము యీ యానాదులు పుట్టక ప్రదేశము నెల్లూరిలోని శ్రీహరికోట ప్రాంతము. వీరిని ఇరులన్ లని మద్రాసు రాష్ట్రములోని ఉత్తర ఆర్కాట్ జిల్లాలో పిలుతురు. ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరుజిల్లాలో వీరిని యిరులరులు అని పిలుతురు. ఈ యిరులరులు మైసూరు రాష్ట్రమందలి నీలగిరి యందుగూడ కలరు.

కాని వీరిజాతి పుట్టుకను గురించి వింతవింత గాథలు గలవు. "యానాది" అను పదము హ్యాదమ్ అనగా "సముద్రమును లొంగదీయుట" అను పదమునుండి ఉద్భవించి యుండవచ్చును. ఈ పద మా విధముగా వాడుకలోనికి వచ్చుటకు కారణము మొదట యానాదులు శ్రీహరికోట ద్వీపములోనుండి తర్వాత యివతలకు వచ్చి యుండుటవలనని అనుకొనుచున్నారు. వేరొక అభిప్రాయమేమనగా యానాది అను పదమునకు సముద్రపుఒడ్డు అను అర్ధముగలదు అందుచే వీరు యానాదులైనారుఅనెదరు. అభిప్రాయమును సమర్ధించు

చున్నట్లుగా చాలమంది యానాదులు సముద్ర తీరములనందే నివసించుచున్నారు. వేరొక ఊహ ఏమన యీతెగ బహుపురాతన కాలమునుండి వుండుటచే యానాది అను నామము "మొదలులేనిది" అనునర్ధమునిచ్చు అనాది అను పద మునుండికూడ వచ్చి యుండవచ్చును.

తమ వంశంలోపలనే వివాహములుచేసుకొనే, ఈ యానాది తెగ మూడు ప్రధాన వర్గములు, అనగా మంచియానాది, చల్లయానాది, అడవి యానాదులుగా విభజించబడినది. మంచియానాదులను రెడ్డి యానాదులనియు, చల్లయానాదులను కప్పలయానాదులని పిలుచుట వాడుక గలదు. ఈవర్గములు మరల అన్యవర్గ వివాహ ప్రాతిపధికపై పెక్కుశాఖలుగా కాక వర్గీకరించబడి



నవి. యింటిపేర్లు అని బండి, చిలకల, దొడ్డి, ఈగల, యిండ్ల, కత్తుల, మేకల, టెంకాయల, తోట్ల, ఉడుముల, మర్రిగుంట, తుపాకుల, మొదలైన పేర్లతో ఉన్నవి. వావి వరుస లేని స్త్రీ పురుష సంబంధముల నాపుటకై ఒకే యింటి పేర్లవారు సోదర సోదరి లౌదురనియు, కాని వారు బావలు, మరదలలు అవుద రనియు వీరు నిబంధన చేసిరి. వివాహ సంబంధములకై యీ యానాదులు కొన్ని యింటిపేర్లు తమ దృష్టినందుంచుకొని వారినుండియే పెండ్లిండ్లు చేసు కొందురు.

వీరిలో బహుభార్యత్వ మెక్కువగనే యున్నది. వారిలో ఏడుగురు భార్యలుగలవారుకూడా ఉన్నారు. వివాహమైన తర్వాతనే కన్యలు పెద్ద మనిషి

అగుదురు. తెగనందు వివాహమునకై ఒక రకమైన కట్టుబాటుతో వధూవరుల నెన్నిక చేయు పద్ధతికి వీరలవాటు పడలేదు. బాలబాలికలు యిష్టమొచ్చినట్లు కలసి తిరిగెదరు వివాహమునకు ముందే స్త్రీ పురుషుల సంబంధములు కలిగియుండుట అనునది వీరిసమాజముయొక్క ఒప్పుదల పొందియున్నది. సంబంధమనునది యిరుపక్షముల యిష్టముపైనుండును ఇతరులతోగాని బంధుమిత్రులతోగాని, సంప్రదించకుండానే విషయమంతయు నిర్ణయింపబడును తర్వాత వీరందరును సమావేశమౌదురు. తమలపాకులు వక్కలు అందరికి యివ్వబడును. వివాహపు పసుపుత్రాడు పెండ్లికుమార్తె మెడలోకట్టి ఆమెను పెండ్లికుమార్డు తన యింటికి గొనిపోవును. కాని రెడ్డి యానాదులు మాత్రము



యిరుపక్షముల తల్లితండ్రులు వివాహమున కంగీకరించిన ఎడల పూర్తిగా వివాహ కార్యక్రమమును జరిపింతురు. పెండ్లి, పెండ్లి కుమార్తెయింట జరుగును. పెండ్లి కుమారుడు పిల్లతల్లితండ్రులకు రొక్కము రూ 6/- కన్యాశుల్కమిచ్చి, అత్తగార్కి చీర, రవిక సమర్పించును. తిరిగి వారు పెండ్లి కుమారునకొకజత బట్టలును పెండ్లికూతురుకు ఒక చీరనిత్తురు. వివాహకాలమందు పెండ్లికుమార్తె మేనమామ రొక్కము రూ 1/- కన్యాశుల్కమునందు తన భాగముగా పొందును.

వివాహపుదినము ఒక పక్షపు దినముల ముందుగానే నిర్ణయించబడి బంధువులందరకు చారులద్వారా వార్తలనంపుదురు. వివాహము మూడు

రోజులు జరుగును. పెండ్లి రోజున పెండ్లి కుమార్తెయింటిముందు మామిడాకుల తోను, మొగలి రేకులతోను, అలంకరింపబడిన పందిరి వేయుదురు. చెక్క పీటలపై వధూవరు లిరువురు ఒకరికొకరెదురుగా కూర్చుందురు. వీరి మధ్యగా తెల్లటి వస్త్రమునొకటి పరచి దానిమీద బహుమతులు, తమలపాకులు వక్కల నుంచుదురు. వధూవరులమధ్యనొక తెర నేర్పాటుచేయుదురు. అప్పుడు వరుడు, వధువుయొక్క కాలిబొటనవ్రేలిని తన బొటనవ్రేలుతో నొక్కును, తర్వాత పసుపుత్రాడును వధువు మెడలో కట్టును. పెద్దలు వీరిద్దరిని ఆశీర్వదించి వారిపై పువ్వులను, బియ్యమును, కుంకుమను చల్లెదరు. వధూవు చీరకొంగు వరుని దోవతితో ముడివేయుట జరిగి వారు భార్యాభర్తలైనట్లుగా భావించబడి వివాహకార్యము ముగియును.

యానాది తెగకు సంబంధించు విధులను నిర్వహించుటకు, నిబంధనములు జరుపుటకుగాని వీరికి కుల పంచాయితిగాని, పెద్దల సంఘముగానిలేదు. ఇతరులెవరైన ఒక ఏనాదినిగాని, వాని కులమునుగాని అవమానించినను, వారి ఆచారములను దెప్పినను తెగ అంతకి హాని జరిగినట్లు భావింతురు. ఎవరైన ఒక యానాదికిటువంటిది జరిగిన అది వాని సొంత విషయముక్రింద భావించి యితర యానాదులు జోక్యము చేసికొనరు.

వీరు కేవలము ఆహారమును ప్రోగుచేసికొనిపోషించు కొను తెగగా భావించబడుతున్నది. ఇప్పటికి గూడ వీరు పలురకములైన, వృక్షవ్రేళ్ళను, దుంపలను ప్రోగుచేయుదురు. సాంబర్, జింక, అడవిమేక, ఎలుగుబంటు, ముళ్ళపంది, అడవిపంది, మెట్టతాబేలు, కుందేలు, పందికొక్కు, ఎలుక, ముంగీస, బల్లి మాంసములను తిందురు. తాటిపండ్లను, యాములను, పండ్ల టెంకలను ఉడికించి తినెదరు. యానాదులు గోతులుత్రవ్వి కట్టెనుపయోగించు టలో అనుభవము గలవారు. వీరు "యాత" అనగా వేట అను పర్యాయ పద ముతో పిలువబడు ఎలుకలనుబట్టు విధానములో రోజంతయుగడిపి ఆనందింతురు. వీరికి అడవి ఎలుక మాంసమనిన చాలప్రీతి. చేపలపట్టుట అనునది వీరి ముఖ్య వృత్తికాదు. కాని అప్పుడప్పుడు చెరువులలోను, గుంటలలోను చిన్నచిన్న చేపలను పట్టి తినెదరు. వీరి సంపాదన రోజువారిగా నుండును. యానాది స్త్రీలలో చాలమంది యిళ్ళలో అంట్లు తోముటకు, పాచిపనిచేయుటకు పోవుదురు. వీరి ఆర్థిక విధానము ఆరోజుతిండి సంపాదన కొరకే ఆలోచించునది నుండుటచే, తిండిని వెదికి, తిను పద్దతిలోనే యున్నది. స్త్రీ పురుషులు ఆసర యము మెప్పుడును వీరిని ఆర్థిక బాధలనుండి తొలగించలేక చాల వెనుకబడి యున్నారు.

# రెడ్డి దొర

| | | |
|---|---|---|
| తెగ | : | రెడ్డి దొర |
| పర్యాయపదము | : | దొర-తనాలు మరియు రాచరెడ్లు |
| ఉండు ప్రదేశములు | : | విశాఖ పట్నము జిల్లా |
| జనాభా | : | 3,132 |
| పురుషులు | : | 1,565 |
| స్త్రీలు | : | 1,587. |

రెడ్డి దొరలు, రాచరెడ్లని, దొరతనాలని కూడ పిలువబడుచూ విశాఖ పట్టణము, శ్రీకాకుళం జిల్లాలలోని అనుసూచిత ప్రదేశములలో నున్న దట్టమైన అడవులందు నివసించుచున్నారు. 1961 వ జనాభా లెక్క ప్రకారము వీరి సంఖ్య మొత్తం 3,132 మన్నె దొరలవలెను వీరును గుంపులు గుంపులుగా తెగలలో గలసి గ్రామాలలోను లేక వారికి దగ్గరగా చిన్న గ్రామములందు నివసించుచున్నారు. వీరి యిండ్లు నలుచదరములుగా నుండి ఎర్రమట్టితోగాని, పేడతోగాని పూయబడిన తడికల గోడలతో కట్టబడి తాటి యాకులతో గాని, గడ్డితోటి గాని కప్పబడిన యింటి కప్పును గలిగియుండును. ఈ ఇళ్ళన్నియు ఎక్కడో ఒక్క చోట తప్ప ఒక గదిని గలిగియుండి భగతల యిండ్ల కంటె చిన్నవిగా నుండును.

జాతిలో వీరు కొండ దొరలను. పోరజలను మెట్టు కమ్మర్లను, మన్నె దొరలను పోలియుండి మధ్యరకపు దేహముతో, బూడిద వర్ణము గలిగి చిన్న ముక్కులతోనున్న గుండ్రని ముఖములు గలవారుగ నున్నారు వీరిలోని పురుషులు తలపాగాను, చొక్కాను ధరించినను గోచీను ధరించుట ఎక్కువ అలవాటు, స్త్రీలు చీరను ధరింతురు. గాని రవిక తొడుగుకొనరు. చేతులకు గాజులు తొడుగుకొని, అల్లూమినపు; యిత్తడి కంఠహారములను ధరింతురు.

ఈ రెడ్డి దొరలు తెలుగు మాట్లాడేవారు. ఒరిస్సా నీలి హాయదలో నుండు వారు ఒరియా భాషను గూడ బాగా మాట్లాడెదరు. వీరు విద్యయందు

చాల వెనుకబడి మొత్తం జనాభా అంతటి యందును ఐదు (5) గురు మాత్రమే చదువుకున్నవారు గలరు.

వీరికి వ్యవసాయము ముఖ్యవృత్తి. పోడు వ్యవసాయమనిన మిక్కిలి యిష్టము అందెక్కువ ప్రావీణ్యత గలవారు. భూసార రక్షణ, అటవీ సంరక్షణ చర్యల ఫలితమున వీరి పోడు వ్యవసాయము చాలవరకు తగ్గిపోయినది. కాని పాడేరు, అరకులోయలలో అనిచ్ఛితపు అడవులందు ఇప్పటికిని వీరు పోడు వ్యవసాయము చేయుచున్నారు. వీరికున్న నిడుపాటి చేతి కర్రగల పార గొడ్డలి వీరిని పొడు వ్యవసాయమునుండి నెమ్మదిగా దుక్కిదున్ను వ్యవసాయపు పద్ధతికి పంపినవి. పొడు పొలములందు స్వారలు, కొర్రలు, రాగులు, కందులు, అయుదాలును, మాములు భూమిలందు వీరి, రాగుల్సు, సారులు, వేరుశెనగ, మొక్కజొన్న పండించుచున్నారు. చిక్కుడు కాయలు గుమ్మడి కాయలు వీరు పండించు కాయగూరలలో ముఖ్యములు మామిడిపండు, పనస పండ్లు వీరి ఆహారములో చాలాముఖ్య స్థానము గలిగి యున్నవి. సంవత్సరములో నికరపు సమయములందు గంజిత్రాగుటకై యీ మామిడి టెంకలను, పనస గింజలను దంచి, పిండిచేసి యుంచుదురు, వీరు వేట యాడును. చేపలను పట్టుట యందును మంచి నిపుణత గలిగి యున్నారు. వ్యవసాయము వలన వచ్చు చాలీ చాలని ఆదాయములో, అడవినందు దొరకు చిన్నతరహా సామగ్రిని ప్రోగుచేసి అమ్మి కలసి జీవించెదరు. అడవులందు కూలీలగ గూడ వీరుపనిచేసెదరు.

వీరి ముఖ్యాహారము రాగులు, సామలు, ఆహారమును ఆనపగాయలు అనేక రకముల వేళ్ళు, దుంపలు ఆమలతో కలపి చేసిన మారులో కలుపుకు తినెదరు. వీరికి మాంసమనినను, చేపలనిన యిష్టము మాంసములు, కోడిని తినె దరు. గొడ్డు మాంసమును తినరు. ఉప్పు మిర్చి తప్ప మరే విధమైన మసాల దినుసులు వాడరు. సారాయితో పాటు, తియ్యటి కల్లును త్రాగెదరు పుగాకును కాల్చెదరు.

రెడ్డి దొరల సామాజిక వ్యవస్థ గోత్రములు, లేక వంశములు, లే రూమ్‌సా అను పిత్రానుసారిత పద్ధతులపై ఆధారపడి ఉన్నది. రెడ్డి దొర గోత్రములు ప్రక్కనున్న ఆదిమ జాతి వారికున్న గోత్రములవలెనే యుండును యందులోని ముఖ్యమైనవి. 1 నాగ లేక బంతలు (పాము) 2. చేపలేక మత 3. పంగి (గ్రెద్ద) 4. కిల్లోలేక పులి 5. పెయ్య (దూడ) 6. ఎలుగుబంటి లే బల్లు 7. కొర్ర లేక సూర్య సగోత్రముల వివాహములు నిషిద్ధములు. అట్లు జరిగిన ఎడల నియతలను జాతినుండి వెలివేయుదురు. సగోత్రికుల వివాహ

మాతృ ద్రోహమువంటిదని దానివలన మొత్తం జాతికి ముప్పువచ్చునని వీరి
నమ్మకము. గోత్రములన్నియు వేరువేరుగ నున్నను అన్ని వివాహయోగ్య
ములు గావు. కొన్ని గోత్రములు సోదర గోత్రములని (అన్నదమ్ముల గోత్రాలు
మిగిలిన వరుస గోత్రములని అవియే వివాహ యోగ్యములని వీరి నిబంధన.
ఇదిగాక నేస్తమను స్నేహబంధము గూడ యీగోత్రములను వివాహములకు
పనికి రానివ్వదు. పూర్వపాచారములును గొత్ బంద్ బార్ అను నేస్తము ఒరిస్సా
రాష్ట్రపు సరిహద్దులందు గల రెడ్డి దొరలందు గలదు. ఒక గోత్రమందు రక
రకములైన పితృ సంక్రమణ విభజనలుండును. కుటుంబములో పెద్దయై
యింటికి పెద్దగా వ్యవహరించుచూ అన్ని అధికారములను గలిగియుండును.
కుటుంబ ఆస్థి అంతయు అతనికి చెందియుండును. మిగిలిన వారు తాము సంపా
దించిన దంతయు యాతనికి తెచ్చి యివ్వవలెను. స్త్రీ పురుషులు సమాన హక్కు
లను గలిగి యున్నారు. కాని స్త్రీలపై కొన్ని నిబంధనలు గలవు. వారు మత
సంబంధమైన కార్యములందు పాల్గొనరాదు. ఈ రకమైన నిబంధన,
వారుండు నెలసరి ముట్లవలన చేటు గలుగునని వీరు భావించుటవలన చేయబడినది.
కుటుంబ వ్యవహారములందు ఆడు వారి అభిప్రాయములకు నేరము మన్నన
గలదు, భార్యా భర్తలిరువురును కుటుంబ పోషన నిమిత్తం పాటుబడెదరు,
బహు భార్యత్వము కన్న ఏక పత్నీత్వమే వీరియందెక్కువ గలదు. యిరు
వైపున మేనరికము మామ, మేనకోడల వివాహము వీరు అంగీకరింతురు.
లేచిపోయి, ఊడిగముచేసి, ఎత్తుకొనిపోయి, మార్పుచేసుకొని చేసుకొను
వివాహములను వీరొప్పుకొన్నను. సంప్రదింపుల ద్వారా చేసికొని వివాహమనిన
వారికెక్కువ యిష్టము. చనిపోయిన సోదరుని భార్యను వివాహమాడుట, భార్య
చెల్లెలను వివాహమాడుటయూ కలదు కుటుంబ జీవితంలో సుఖము లేకను,
స్త్రీ పురుషుల యొక్క చెడు నడకలలోను, పిల్లలు పుట్టుటలేదను అభి
యోగములపై వీరు విడాకులను పుచ్చుకొందురు. యిరు పక్షముల యిష్టముపై
గాక కేవలం భర్తయే విడాకులు గోరిన ఎడల భార్య నీతిచేత నుండునంత
కాలము గాని, లేక యింకొకని పెండ్లియాడునంత వరకు గాని ఆమె పోషణకు
సరిపోవు ధనము నివ్వవలసి యున్నది. ఎవరైన పెండ్లి యాడిన ఎడల క్రొత్త
వాడు పాతవానికి పూర్వపు పెండ్లి ఖర్చుల నివ్వవలెను

ఒక్క సేవచేసి వివాహమాడు పద్ధతిలో తప్ప యితర వివాహముల
న్నింటి యందును వరుడు వధువు తల్లి దండ్రులకు కన్యాశుల్కము నిచ్చుకొన
వలెను. సంప్రతింపుల వివాహములు, యిచ్చిపుచ్చుకొను వివాహములు, సేవ

జేసి వివాహము జేసికొనుట తప్ప యితర వివాహములన్నింటిని కుల పంచాయితీ కుల తప్పుల విధించి, శిక్షా పూర్వకమైన విందు చేయించి సరిచేయును స్త్రీలు గర్భవతిగా నున్నప్పుడు బిడ్డ పుట్టిన కొంతకాలము వరకు భార్యా భర్తలిరువురును ఆహారములోను, లైంగిక వ్యవహారములందు కొన్ని నిబంధనలతో నుందురు వివాహము వరుని యింట జరుగును. వివాహ సమయమందు వధూవరు లిద్దరును తమ ఇష్టము వచ్చిన వారితో నేస్తము గట్టెదరు. ఈ నేస్తము వీరి జీవితాంత కాలముండును. సమయమును బట్టి, చనిపోయినవారిని దహనపరచుటయో పాతి పెట్టుటయో జరుగును. గ్రామము వెలుపల ముసలి స్త్రీ చనిపోయిన వాని భార్య చేతి గాజులును బ్రద్దలు చేయును. మూడవ రోజున చిన్న దినము చేసి శుద్ధి చేయుదురు. చనిపోయిన వాని గోత్రపు మొగవారందరును తల వెంట్రుకలను తీయించుకొని స్నానములు చేయుదురు. పదవ రోజున గాని ఆ తర్వాత గాని పెద్ద దినము చేయుదురు. శుద్ధి కర్మలన్ని ముగిసిన తర్వాత మాంసముతో గాని, కోళ్ళతోగాని మంచి విందు బెట్టి సారాయి త్రాగుటకిచ్చెదరు.

రెడ్డి దొరలను మత సంబంధములైన విషయములలో నమ్మక మెక్కువ. వీరు బహుళులగుటచే వీరికుండు దేవతల సంఖ్య చాలఎక్కువ. ప్రతి కార్యము వెనుకను ఎవరో ఒక దేవత యుండుననియు, వీరిలో కొంతమంది వీరి జీవిత క్రమములను నడుపుచుందురనియు, వీరి నమ్మకము. ఈ విధముగా వీరి దేవతలు జంకిరి దేవత, గంగదేవుడు, సంకు దేవుడు, దుర్గ దేవత, నంది జోడ్డి దేవతలను పూజించుచున్నారు. వీరి దేవతల యొక్క కోపములనే రోగములు, జాడ్యములు, అశుభము గలుగునని నమ్మి ప్రతియొక్క దేవతను గౌరవసూచకముగా పండుగలు చేయుదురు. వీరిముఖ్యమైన పండుగలు, జంకిరి. పండుగ, నంది పండుగ, గంగ దేవుడు పండుగ, సంమదేవుడి పండుగ, ఇవియే గాక అన్ని కోతల పండుగలను (వీరు జరుపుకొందురు.) (మొదటి సారిగా సం॥లో పండ్లు దినుట). అది కొర్రసాలు కోత పండుగ. మెట్టధాన్యపు కోత పండుగ, మొదలైనవి. ఈ పండుగలను మిగిలిన తెగల వారివలెనే చుక్క మూహూర్తమునాడు నిర్ణయించిన రోజులందే వీరుచేయుదురు.

రెడ్డి దొరల జాతి సభను, మల పంచాయితీ అందురు. దీనికి తెగ నాయికుడు పెద్దగానుండి తెగలోని పెద్దవారి సహకారమును. పొందును బరో బాయి అను పూర్వాచార గ్రామ పంచాయితీ గూడ రెడ్డి దొరల వ్యవహా ములను పరిష్కరించును. తెగవారు అంతర గ్రామ రెడ్డిదొర పంచాయతిలయంద గూడ అభియోగమును దేవచ్చును. వీరి సమాధానము పరిష్కారము తప్ప

సరిగా అనుసరింపవలెను, వ్యతిరేకించిన వారిని సంఘ బహిష్కరణము గావించి జాతినుండి వెలివేసెదరు. వెలివేయబడిన రెడ్డి దొరలు చేసిన తప్పులను చెల్లించి, శిక్షా పూర్వకమైన విందులను జాతివారికేర్పాటు చేసిన పిమ్మట కులమునందు చేర్చుకొనడుబడురు. ఈ రెడ్డిదొరల పంచాయితీలు తెగ నిబంధనలను సరిగ నమలు జరిపి, స్త్రీ పురుషుల లైంగిక వ్యవహారములను సరియైన మార్గమునుంచి, తెగ తమ శాంతి భద్రతలను గాపాడి. పండుగలను జరిపించి తెగ నంతయు ఒక్క తాటిపై నడిపించుటకు ప్రయత్నించును. ఈ పంచాయితి ఆస్థి, వివాహము, స్త్రీ, సామాజిక వ్యవహారములపై వచ్చు అభియోగములన్నింటిని న్యాయ స్థానమువలె విచారించి పరిష్కరించును.

# వాల్మీకులు

| | | |
|---|---|---|
| జాతి | : | వాల్మీకి |
| పర్యాయపదములు | : | పైడి, డోము, పానో |
| ఉప తెగ | : | కప్పియ, దోంబు |
| నివసించు ప్రదేశములు | ; | తూర్పుగోదావరిజిల్లా<br>విశాఖపట్టణము జిల్లా<br>శ్రీకాకుళంజిల్లా |
| జనాభా | : | 22,354 |
| పురుషులు | : | 11,090 |
| స్త్రీలు | : | 11,264 |

ఆంధ్రప్రదేశ్‌లో, వాల్మీకులు, శ్రీకాకుళం, విశాఖ, తూర్పు గోదావరిజిల్లాలయందుగల అనుసూచిత ప్రదేశములందు నివసించుచున్నారు. 1961 వ సంవత్సరపు జనాభా లెక్కలప్రకారము వీరి మొత్తం జనాభా 22,354 గా అంచనా వేయబడి ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తపు కొండజాతుల సంఖ్యలో నూటికి 1.7 గా పేర్కొన బడినది. వీరు నివసించు ప్రదేశములను బట్టి వీరిని యితర పర్యాయపదములలో పిలుచుచున్నారు. ఉదాహరణకు అరకులోయలో నివసించువారిని పైడీలు. వాల్మీకులని ఒరిస్సాలోని కోరాపుట్టునందుండువారిని దొంబులని, పర్లాకిమిడి ప్రాంతమునుండు వారిని పానోలని, చింతపల్లి, రంప చోడవరం గ్రామము లవద్దనుండువార్ని వాల్మీకులని పిలుచుచున్నారు. శ్రీకా కుళముజిల్లాలో నివసించువారు పైడులు, లేక దొంబులని పిలవబడుచున్నారు. వాల్మీకులు, పైడిలు, డొంబుల పానోలు అందరుకూడా ఒకేజాతికి చెందినవారు కాని భిన్నమైన ప్రదేశములందు నివశించుటచే వేరువేరు పేర్లు వచ్చినవి. కాని ఆంధ్రప్రదేశ్‌లోని కొండజాతి సామాజిక వ్యవస్థలో ఆఖరివారుగాను, కడజా వారుగాను పరిగణించబడు చున్నారు. అరకులోయలోను, పాడేరునందు ని శించు వాల్మీకులు పైడి, దొంబ్ అను పర్యాయ పదములు తమకు అవమా కరమని, ఆ పేర్లచే పిలువబడుట కంగీకరించరు. అరకులోయలోని వా దాదాపు మూడు దశాబ్దములక్రిందట చింతపల్లి ప్రాంతములోని వారిత

పరిచయము కలిగినప్పటినుంచి వాల్మీకిఅను పదమునే తమకు కూడ వర్తింపి కొన్నారు.

వాల్మీకులు, పురాణ కావ్యమైన రామాయణమును రచించిన వాల్మీకి మహర్షి సంతతి వారమని చెప్పుకొనెదరు. శ్రీకృష్ణపరమాత్ముడు తన వివాహములో డప్పులు వాయించుటకై వాల్మీకిని పిలిచి ఒకడోలును తయారు చేయమని చెప్పెనట. ఆ వాల్మీకి ఎద్దునొకదానిని చంపి దాని చర్మముతో యీడోలును తయారు చేసెను. కాని చర్మము వలచిన తర్వాత ఆ ఎద్దు మాంసముమీద ఆశపుట్టి తినుట మొదలు పెట్టగా కాకి ఒకటిచూచి వాల్మీకి గొడ్డుమాంసము తినుచున్నాడని అరచుట మొదలు పెట్టెనట. ఆ సమయము నుండి వీరికి దొంబులలు పశుమాంసము తినువారను పేరు వచ్చెను. ఈ చర్మముతో తయారు చేసిన అడోలుతో ఆ వాల్మీకి లక్ష్మి, శ్రీకృష్ణుల వివాహానందు డప్పులు వాయించెనట, వాల్మీకి సంతతివారు అప్పటినుంచి వివాహములనందును, పండుగల నందును డప్పులు వాయించుచున్నారు. కాని మరియొకగాధ ప్రకారము, వీరు వివాహములందును, పండుగలందును డప్పులను వాయించి దొం, దొం, అను శబ్దము చేయుదురు, కాబట్టి దొంబులని పేరువచ్చెననికూడా చెప్పెదరు. దొంబుఅను పర్యాయపదమును దుంబా అను పిశాచమును సంభోదించుటకుకూట వాడెదరు. ఈ వాల్మీకులు దుంబాఅను పిశాచాలను ప్రతీ పండుగ దినమున ముఖ్యముగా దీపావళి దినమున కొలిచెదరు. దీనినిబట్టికూడా వీరికి దొంబులని పేరువచ్చియుండవచ్చును. అరకు పంచాయితీ సమితి యందు గల దుమ్మిరెగుడ, ఖిల్లుగుడ, లినిటిపుట్టు, గుంటశీమ గ్రామ వాల్మీకులు, "కుప్పయ" అను భాషను మాట్లాడుచూ తాము కప్పయ దొంబులమని చెప్పకుందురు. మామూలు దొంబులకును యీ కుప్పయ దొంబులకును వివాహ సంబంధములలో సామాజిక నిర్భందములేవియును లేవు. వీరు, తమ పూర్వీకులు బంగారు వ్యాపారులనియు అందుచేత బంగారము అను అర్థము వచ్చు పదముపై శిడి అనునది వారికి వృత్తిశ్య వచ్చిన పేరనియు, కాలక్రమమున అది పైడిగా మారినదని చెప్పెదరు. కాని వీరిలో యిప్పుడెవ్వరును బంగారు వ్యాపారులు లేరు. కొంతమందిమాత్రము వారపు సంతలయందును, యితర వ్యాపారము లందును మధ్యవర్తులుగా యీ అనుసూచితపు ప్రదేశములందు వ్యవహరించుచున్నారు

ఈ వాల్మీకి జాతి (పైడి, దొంబు, పానో) అన్యవర్గ వివాహ ప్రాతిపధికపై యీ క్రిందనీయమడిన విధముగా విభజించబడినది.

| వరుస నెం. | గోత్రము లేక బౌసు పేరు | ఆంగ్ల అనువాదము |
|---|---|---|
| 1. | నాగ బౌసు | Snake |
| 2. | మత్స్య బౌసు | Fish |
| 3. | పంగి బౌసు | Kite |
| 4. | జిల్లా బౌసు | Tiger |
| 5, | వంతల బౌసు | Monkey |
| 6. | కొర్రబౌసు | Sun |
| 7. | భల్లు బౌసు | Bear |
| 8. | ఫూల్ బౌసు | Flower |
| 9. | చెల్లి బౌసు | Goat |

స్థానికముగా ఈ వర్గమును బౌసు అనియు, గోత్రమనియు పిలిచెదరు. ప్రతీ గోత్రమువారు పూర్వీకులకు తమకు పౌరాణికముగా సంబంధమున్నదని చెప్పెదరు. ఇతర జన సమూహాముల వుండు విధముగనే వాల్మీకిజాతి యందలి గోత్రములుకూడ వివాహసంబంధములను క్రమబద్ధము చేయును. వీరియందు మామూలుగా నాలుగు పద్ధతుల వివాహములు అమలులో నున్నవి. అవి నిర్భందవివాహము, లేచిపోయి పెండ్లి యాడుట, ఊడిగముచేసి పెండ్లియాడుట మరియు సంప్రదింపులతో వివాహమాడుట, కాని నిర్భంధ వివాహమై (గీకియ నబారు లేక ఏకరాత్రి పెళ్ళి) వీరిలో ఎక్కువ ప్రాముఖ్యత వహించి యున్నది స్త్రీ పురుషులు ఒకరినొకరు ప్రేమించి లేచిపోయి పెండ్లి యాడుట ("ఉరి రియాజిబార్ లేక యాత్ర వెళ్ళుట") అనునది జీవిత భాగాస్వామిని పొందుటకు సామాజికముగా అంగీకరించబడినది. ఎవరైన యువతీ యువకుల ప్రేమించి పెండ్లి చేసు కొనదలిచిన, వారి తల్లి తండ్రులీ పెండ్లి కంగీకరించ నిచో దూర ప్రాంతములకు పోయి కొన్ని నెలలయిన తర్వాత తిరిగి వచ్చెదరు యువకుడు పిల్ల తండ్రికి ఓలికిజొల అను కన్యా రుసుమును చెల్లించిన తర్వా వీరిరువురు భార్యాభర్తలుగా నంగీకరించ బడెదరు. అత్తమామల యింట నౌక చేసి పెండ్లి చేసుకొను పద్ధతిని "గొరుజవాయి" అనెదరు. ఈ వివాహము యువకుడు కన్యారుసుము పిల్లతండ్రికి చెల్లించలేని పేదవాడైనచో, కాబో మామగారి యింట దీనికి సరిపోవునంతకాలము సేవ చేయును. అనుకున ప్రకారము సమయము తీరిన వెంటనే పిల్లతండ్రి అన్ని ఖర్చులును త భరించి, యీ యువకునకు తన కుమార్తెనిచ్చి వివాహముజేయును. వెనుక రోజులలో నిర్భంధ వివాహములు, లేచిపోయి పెండ్లి చేసుకొను రెండు విధ



తర్వాత రెండవ వారు వివాహ నిశ్చిదార్థమై కలసి సారాయిని సేవింతురు. సారి పోయి ఒక చీర, తీపి పదార్థములు, యిరువది శేర్ల బియ్యము, ఒక మేకను పిల్ల తల్లితండ్రులకు బహూకరింతురు. గ్రామపూజారి నిర్ణయించిన మంచి రోజున వారందరు పిల్ల యింటికిపోయి ఆమెను పెండ్లికుమారుని యింటికి తెచ్చెదరు. పూజారి వివాహముగావించిన తర్వాత యిద్దరు బలమైన మనుష్యులు పెండ్లి కుమారుని, కుమార్తెను భుజములపై నెక్కించుకొని భాజాలు, బాకాలు వెంటరాగా గ్రామమందలి వీధులన్నింట యూరేగింతురు. ఊరేగింపు తిరిగి వచ్చిన వెంటనే పెండ్లికుమారిని యింట, పెండ్లి కుమారునకు, కుమార్తెకు భోజనము వడ్డింతురు, వీరిద్దరు ఒకే పాత్రలో భుజించుచు ఒకరికొకరు భోజన

లైన పెండ్లిళ్ళు ఎంతయో ప్రాముఖ్యముగా నుండెడివి. కాని యిప్పుడు కొద్ది మంది సంప్రదింపులుద్వారా వివాహములు జరిపించుకొనుచున్నారు. కాని యీ వివాహమునకు ఎంతో ధనము, కాలవ్యయమగను కనుక డబ్బుగల వారు మాత్రమే యిట్టి వివాహములును తల పెట్టు చున్నారు. ఈ వివాహమందు పిల్లవాని తల్లిదండ్రులు, బంధువులు, గ్రామపెద్దలు కలసి ఒక మంచి రోజున పిల్ల యుండు గ్రామమునకు వెళ్ళెదరు. వారియొక్క అభిమతమును పిల్ల తండ్రికి కొన్ని సలహాల పూర్వకముగా తెలిపెదరు. అది ఎట్లన, పిల్లవాని జట్టువారు పిల్ల తండ్రిని, తన తోటలో ఒక పువ్వుపూచినదినియు, దానిని తమ కుమారునికిత్తురా అని అడుగుదురు. పిల్లతండ్రి అంగీకరించిన రెండుజట్ల



మందించు కొందురు. అటు పిమ్మట వివాహపు విందు మొదలగున
భోజనాలు చేయన పెద్దజాతులు భగతలు, కోటియాలు, కొండదొ
మొదలైన వారికి ఆహార ధాన్యములిచ్చి సంతృప్తి పరచెదరు. కాని
వాల్మీకులు, విందు భోజన భగతలచే వండించి మొత్తం గ్రా
ఒకేసారి పెట్టెదరు. ఎందుచేతననగా భగతలచే తయారు చేయబడిన
అనుసూచిత ప్రదేశములలోనున్న అన్నికొండ జాతులవారు తినెద
రాత్రి మొత్తమంతయు నృత్య వినోదములతో గడిపెదరు.

వాల్మీకులందు, వ్యభిచారము, నపుంసకత్వము తరువాత
కవసరమగు నిత్యావసరములను చేకూర్చలేక భార్యను తృప్తిపరచ
యనునవి విడాకులకు ముఖ్యకారణములుగా చెల్లుచున్నవి. సాధ
భార్యవలవనే సంసారము విడాకులకు దారితీయును. స్త్రీ గనుక
తృప్తిపడని ఎడల వేరొకని యందు ప్రేమను చూపి వానితో
నుండుటకు ప్రయత్నించును కాని యెడల తనకన్న వారింటికి భర్త
కుండా పోవును. భార్యగనుక మరొకనితో నివసించుట ప్రారంభించిన,
యీ రెండవ వానినుండి తాను చెల్లించిన కన్యా రుసుమునకు స
ప్రతిఫలమును గోరును. మోసపోయిన భర్త తన భార్య వేరొకనితో
చున్న గ్రామమునకు తన బంధువులను, గ్రామ పెద్దలను పిలుచుకొని
యిరుపక్షములవారు విడాకులను, ప్రతిఫలము ఎంత ముట్టవలనో నిర్ణయి
ఈ నిర్ణయమైన తర్వాత వూరి పెద్దలలో ఒకరి యింట భోజన వేర్పా
బడును. ఈ రెండవభర్త యీ విందుభోజనార్థమై రెండు కోళ్ళనిచ
కోళ్ళ రెండింటిని "అదురుకోడి", "బెదురుకోడి" అని పిలిచెదరు.
చేతననగా యీ మోసపోయినభర్త ఎప్పుడైనా రెండవవానిని అన్యా
తన భార్యను వుంచుకున్నందుకు బెదిరించ వచ్చును. ఈ మొదటి, రెండ
లిద్దరు యీ గ్రామ పెద్దయింట విందుభోజనములో సహా పంక్తిని క
ఒకరి అన్నపు విస్తరినొకరు తీసుకొని భోజనము చేయుదురు. అసలు
విందుభోజనము యీ భర్తలిద్దరిమధ్య ద్వేషమును విరోధమును బా
ఏర్పాటు చేయబడినది.

వాల్మీకులు, మిగిలిన కొండజాతుల వారివలె చైత్రపురాబ్
పండుగమాత్రము అరకులోయలోను చేయుదురు. గొత్నకియిపురబ్ మొ
పండుగ లన్నియు చేయుదురు. కాని దీపావళి పండుగ చేయుటలో వీరు
విధానము మిగిలిన వారికన్న భిన్నముగా నుండును. వారి పూజారి

గురు దీపావళి పండుగ జరుపుటకు కావలసిన తేదీని నిర్ణయించును. ఈ పండుగ అయిదు రోజులు జరిపెదరు. మొటటిరోజున ఒక పందిని బలిచేయు దురు ప్రతి కుటుంబము తమ యింటిముందు రెండు కర్రలుపాతి చినిగిపోయి గుడ్డముక్కలు వానికిచుట్టి నూనె పోసి సాయంకాలమున అంటించెదరు. ఈ దివిటీలు యింటిముందు ఎంతో వెలుగునిచ్చును. ఈ వెలుతురువలన దేవతలు తమ పూర్వీకుల ఆత్మలు తమ యింట ప్రవేశించునని వీరికి గట్టి నమ్మకము. పందిమాంసమును గ్రామములోని వాల్మీకి కుటుంబములన్నింటికి సమానముగా పంచుదురు. పందియొక్క తల, కాళ్ళు, గ్రామ నౌకరైన బరికియింట యందుం చుదురు. ప్రతీ కుటుంబము బోనమను ఆహారమును పందిమాంసపు కూరను వండి, చిన్న ఆకులలోఉంచి తమ పూర్వీకుల ఆత్మలకు ఉపహారము చేయుదురు. ప్రతి కుటుంబము విసన కర్రలలో అన్నపుముద్దలను, పందిమాంసపు కూరను పెట్టి, ప్రమిదలను వెలిగించి యింటి కప్పుపై పెట్టెదరు. ఇదంతయు జరిపి, భార్యా భర్తలిరువురు తమ పూర్వీకుల ఉపహారము చేసిన అన్నము కూరతిని ఆరోజు ఉపవాసమునకు స్వస్తి చెప్పెదరు. రెండవరోజున తమ పూర్వీకులను ఆహ్వా నింతురు. ఈ కార్యమును "దుంబదెకబార్" అని పిలుతురు. పంది యొక్క మిగిలిన తల, కాళ్ళు గ్రామ నౌకరింట వండుదురు. ఈ కూరను అడ్డ ఆకులలో అయిదు పొట్లములుగా కట్టెదరు. కుల పంచాయితి అయిదుగురు పెద్దలు గ్రామ మధ్యములో కలుసుకొని జాతియొక్క పూర్వీకుల ఆత్మల నాహ్వానింతురు. వారు సారాయిని, తల, కాళ్ళతో తయారయిన కూరను యీ ఆత్మలకు ఉపహా రముచేసి తర్వాత భుజింతురు. మేళతాళములతో పంచాయితీ పెద్దను గ్రామ నౌకరు బరికి యింటికిపెద్ద సమూహాముతో కొనిపోయెదరు.

మూడవ రోజు పండుగను బాసిపురబు అని పిలిచెదరు. ఈ రోజున ఒక ఎద్దును బరికి యింటిముందు బలిచేసి దాని మాంసమును గ్రామములోనున్న వాల్మీకుల కుటుంబలన్నింటికి పంచి పెట్టెదరు. రెండువరోజు చేసిన విధమున నే దాని తల, కాళు బరికి యింటియందుంచెదరు. ప్రతికుటుంబము యీ గొడ్డు మాంసమును వండి ముందు తమ పూర్వీకులకు నుపహారముచేనెదరు. తర్వాత ప్రతీ కుటుంబము యితర కుటుంబములనుండి ఒక్కరినైనను తమ యింట భుజించుట కాహ్వానించి త్రాగుటకు సారాయి నిత్తురు. ఈ విధముగా ప్రతి ఒక్కరును యింకొకరి యింట భోజనముచేసి ఆఖరును "దింసా నృత్యమును" చేసి ఎంతయో ఆనందించెదరు. నాల్గవరోజున రెండవరోజున చేసిన కార్యములనే మరల తిరిగి చేయుదురు.

అరకు ప్రాంతములో యీ అయిదవ రోజును "దొర నాది యాలి" అని పిలుతురు. అయిదవరోజున బరీ డప్పులు వాయించుచూ పండుగ సమయ మును తెలుపును ఇవికాక అతను ప్రతీ కుటుంబమును తన యింటికి నీటిని తెమ్మని చెప్పును ప్రతీ కుటుంబము, నీటిని, పసుపును తెచ్చి అతని యింటి ముందుంచుదురు. కొడుకులు, కూతుళ్ళ తమ పెద్దల పాదములంటి నమస్కరించి గౌరవింతురు. తర్వాత గ్రామములోని పెద్దలకు పూలను పంచుతూ గౌర వింతురు. ప్రతీ కుటుంబము వేరొక కుటుంబమును యీ విధముగా పలుకరించి గౌరవించును. తర్వాత గ్రామములోని ప్రతీ వాల్మీకి కుటుంబము చిన్నపిల్ల లతో సహా బరీక యింటిముందు స్నానము చేయుదురు. పంచాయితి పెద్దలైదు గురు బరీక యింటిముందు పరచిన చాపపై కూర్చుందురు. స్త్రీలు వీరి నుదుటలపైన కుంకుమనుంచి తలపై పసుపు కలిపిన బియ్యపు గింజలను చల్లు దురు. పెద్దలు యీ స్త్రీలకు డబ్బులనిచ్చి సంతృప్తి పరచుదురు.

కులములో పెద్దలైన భగతలు, కోటియాలు తమ పిల్లలను వాల్మీ కుల యిండ్లకు భోజనము చేయుటకై పంపెదరు. ఈ శుభదినమున గనుక యి పిల్లలు వాల్మీకుల యిండ్లముందు భోజనము చేసిన ఎడల వారికి క్షుద్రదేవము వలన గాని జాడ్యముల వలనగాని బాధలుకలుగవని వీరి గట్టినమ్మకము. ఆరో సాయంకాలము వేరొక కప్పను తెచ్చి పసుపుకుంకమలతో నలంకరించబడి కొత్తకుండలో నీరుపోసి అందుంచెదరు ఈ కప్పను వారు ఆత్మగా పరిగణి తురు. వాల్మీకులలో కొకరు యీ కుండను తలపై పెట్టుకొని మిగిలినవా వెంటరాగా గ్రామ పెద్ద యింటికి పోవును, అచ్చట వీరు గ్రామపెద్ద పాటలు పాడుచు నాలుగ్ నృత్యములు చేయుదురు. రాత్రి అంతయు ఈ విధముగా వినోదముగా గడిపెదరు. తెల్లవారిని తర్వాత గ్రామపెద్ద వీరికి మేకనుగాని లేక ఎద్దునుగాని బహూకరించును. వారి జంతువును చ వాల్మీకులందరకు సమముగా పంచెదరు. ఈ విధముగా వాల్మీకులు అ పాడేరు ప్రాంతములలో దీపావళి పండుగను జరుపు కొందురు.

నగరప్రాంతములనుండు వాల్మీకులను, అనుసూచిత ప్రాంత నుండు వాల్మీకులకు మధ్య ఉండు తేడాను తెలుసుకొనుట కొంచెము కష్టమ నుండును. ఎందుకనగా, నగర ప్రాంతములనుండు "బోయాలు" బేదర్లు కూడ వాల్మీకులమని చెప్పుకొనుచు, రామాయణము వ్రాసిన వాల్మీకి వారమని చాటెదరు కాని అనుసూచిత ప్రదేశములలోనుండు వాల్మీ గాని, పైడిలకుగాని, యీ బోయజాతి కలియదు. యిందు చాలా వ్య

మున్నది. 18 వ 19 వ శతాబ్దములో యీబోయలు మంచి విలుకాండ్ల
సైన్యములో చేర్చుకొనబడిరి. ఇందు చాలామంది బందిపోటు దొంగలుగా
నందువలన నేరస్థ తెగల చట్టం క్రింద యీ జాతి నేరస్థజాతిగా ప్రకటించబ
తర్వాత నేరస్థతెగల చట్టంరద్దయినమీదట వీరిని విముక్తి జాతిగా పరిగణిం
జరిగింది. ఈ బోయలలో పెద్దబోయ, చిన్నబోయ, సాదరు మైసాబోయ
నాలుగు విభాగములుగలవు. ప్రతి విభాగమునకు తలా విభాగములని
వివాహములుఆచారములు వీరి యొక్క అలవాట్లు ఆచారములు, వెనుక
హిందూజాతులవలెనుండి అనుసూచిత జాతులలో సంబంధము లేకుండనున్న

ఇదిగాక ఆంధ్రప్రదేశ్‌లోనున్న ఆదిఆంధ్రుల మాలలు, మాది
కును యీ వాల్మీకులకును ఎంతో వ్యత్యాసమున్నది. సామాజికి వ్యవస్థ
ఆఖరునున్నను ఆది ఆంధ్రులు, వాల్మీకులు ఒక్క తెగకుచెందిన వారుల
అంటరాని తనమనునది మాలలకు మాదిగలపై నున్నది. ఇదే విధముగా అ
సూచిత ప్రాంతములకు వలస వచ్చినవారు వాల్మీకులను అంటరాని వారు
చూచుచున్నారు. నగర ప్రాంతపు వారిలో కలయిక ఎక్కువయినప్పటినుం
అంటరానితనమనునది యీఅనుసూచిత తెగలలోనికిగూడ ప్రాకినది. నగ
ప్రాంతములలో మాదిరిగా తక్కువజాతివారు అనుసూచిత ప్రదేశములలో విడిగ
గాని, గ్రామసివార్లలకోగని నివసించక వారిమధ్యనే ఉందురు. పండు
సమయములలో యీ విభేదాలు మరచి ఒకరితో ఒకరు కలసి జయప్రదమ
చేయుదురు. వాల్మీకులు తాము తక్కువతనమును మరచి యితర తెగలన్ని
తోను నేస్తము కట్టుదురు, కాని నగరప్రాంతములందు ఆది ఆంధ్రులంటరా
తనముతో భాదపడుదురు. వాల్మీకులను కొండమాలలని, గాని ఏజన్సి మాలల
గాని యీ వలసవచ్చినవారు పిలుచుటలవాటు. ఎందుచేతననగా వీరు అను
సూచిత జాతులలో చివరనుండుటచే యీపేర్లను పిలువబడు చున్నారు. కాని
నిజముగా వాల్మీకులు, ఆది ఆంధ్రులు ఒక్కటిగాను, వేర్వేరు జాతులు, మరియు
వివాహ సంబంధములనెడివి వారిమధ్యలేవు. సామాజికంగాను, సాంస్కృతికం
గాను, వాల్మీకులు, ఆది ఆంధ్రులు రెండు వేర్వేరు జాతులు.

అనుసూచిత ప్రదేశములోని వాల్మీకుల ముఖ్య జీవనాధారము,
వ్యవసాయము, వీరు పోడు వ్యవసాయము చేయుదురు. ప్రతిగ్రామమందు
పండుగలకు, వివాహాది శుభకార్యములకు వాల్మీకులు వాయిద్యములను
వాయించెదరు. దింశా నృత్యము చేసి సరిపడు సంగీత వాయిద్యములను
వాల్మీకు లేర్పరుతురు. ఈ వంశ పారంపర్య వాద్యకార్లు తమ జీతములను

ధాన్య రూపమున సంవత్సరాంతమున పొందుదురు. అనుసూచిత తెగ
టిలోకి, వాల్మీకులే ఎక్కువగా ఆధునిక పరివర్తనలపట్ల సుముఖులై యునా
మనరాష్ట్రంలో వాల్మీకులలో చదువుకున్న వారిసంఖ్య(10. 6%) శాతము వి
తెగలవారికన్న ఎంతో ఎక్కువగా నున్నది. ఇందులో తెలివిగలవారు. వ
సంతలందు వ్యాపారులకు, తమవారికి మధ్యస్థులుగానుండి ధనమును సంపా
చున్నారు,వీరు షాహుకార్లకు తమవారివద్దనుండి ఆటవీ సంపదను
నేర్పాట్లుచేసి యిరు పక్షములనుండియు ధనమును తీసుకొందురు.

# సవరలు

తెగ : సవర

పర్యాయపదములు : సౌర, సబర, సవర

ఉపతెగలు : 1. అరసిద్ సవర
2. బెసెద సవర లేక బిసింగ స
3. భీమసవర
4. బొబ్బిలి సవర
5. దొండియసవర
6. గొంతర సవర
7. జాదు సవర
8. జారో సవర
9. జాతి సవర
10. జూరాయి సవర
11. కంపు సవర
12. కింటల సవర
13. కితుసిడు సవర లేక కిస్పర్స
14. కుడుంబ సవర
15. కుంబి సవర
16. లానజలింజియ సవర
17. లుంగ సవర లేక యర్ధవర సవర
18. మాల సవర
19. మార సవర
20. మోని సవర
21. ములిసవర
22. ముట్ట సవర
23. సార్ద సవర
24. సుద్ద సవర
25. చెక్కలి సవర
26. కాపు సవర.

నివసించు ప్రదేశములు : శ్రీకాకుళం జిల్లా

| | | |
|---|---|---|
| మొత్తం జనాభా | : | 68,185 |
| పురుషులు | : | 84,516 |
| స్త్రీలు | : | 83,669 |

ఈ సవరలు భారత దేశములోని అతి పురాతన ఆదివాసులలో నొక తెగ. ఆంధ్రప్రదేశ్‌లో వీరి జనసంఖ్య మొత్తం 68,185గానుండి చాలమంది శ్రీకాకుళం జిల్లాలోని అడవులలోని మెట్ట ప్రాంతమునందున్నారు. తర్వాత ఒరియా రాష్ట్రపు సరిహద్దులలో గూడ గలరు. వీరిలో కొంతమంది గ్రామ ప్రాంతముల నివసించుచూ కాపు సవరలని పిలువబడుచున్నారు.

సవరలు స్థితిగతులలో మొదటినుండి యిప్పటివరకెన్నో అభివృద్ధి కరములైన మార్పులు వచ్చినవని, దేశములు తిరుగుచూ ఆహారము నేరుకొని తిను జాతిగానుండినవారు. క్రమీణా కొన్ని ప్రాంతములను సొంతము జేసు కొని రాజ్యము లేలిరని చెప్పుటకు పౌరాణికముగాను, చరిత్రాత్మకముగాను ఎన్నో నిదర్శనములు గలవు. వీరిని రామాయణమందు సవరలనియు, వేదమ మొదలైన ఉపనిషత్తులందు నిషాదులనియు పేర్కొన్నారు. కాని కాలక్రమ మున ఆర్యుల దండయాత్రలనుంచి యిప్పటివరకు ఎన్నో అభివృద్ధి చెంది జాతులు వీరిని నిలువనీయక ప్రవేశించుటకు వీలులేని ప్రాంతములకు తరి వేయుటచే హైందవ సంస్కృతికి చాలకాలమునుంచి దూరముగా నున్నారు అందుచేత చాలీ చాలని జీవనోపాదులతో ఎంతో వెనుకబడిన సంస్కృతిని గ యున్నారు. సవరులు, ఆస్ట్రో ఆసియల భాషల సమూహాములో కొలుము విభాగమునకు చెందిన ఒక బాషను తమ మాతృభాషగా మాట్లాడుకుందు విద్యా విషయములందు వీరు చాల వెనుకబడున్నారు. కేవలం 6.6 శాత మాత్రమే విద్య వచ్చువారు యీ తెగలందు గలరు.

శారీరక లక్షణములందు సవరలు కొంత మంగోలియా వారిని పోలియుందురు. పురుషులు మధ్యరకపు ఎత్తువారై యుందురు. స్త్రీలు షులకన్న కురచగానుందురు. వీరి శరీరచాయ పలుచనయిన పసుపువర్ణము బూడిద వర్ణము వరకు గలదు. శిరస్సునందు కేశములు దట్టముగా గడ్డమూ మీసములు మాత్రము చాల పలుచగా కేశములను గలిగియుం వీరి ముఖములు గుండీ తీరుననుండి పొడవైన లేక ముందుకు వరిగిన ముక్కులతోను గుండ్రటి రంధ్రములను గలిగియుండును.

వీరు ప్రత్యేకముగా నివసించుచూ కొండచరియలందుగాని, అడవుల మధ్య ఖాళీని చేసుకొనిగాని యిండ్లు నిర్మించుకొనెదరు అనుసూచిత ప్రాంతములకు దగ్గరగానుండు నగరప్రాంతములకు సమీపమునగూడ వీరిలో కొందరు నివసించుచున్నారు. వీరు ఎచ్చట నివసించినను పొడవుగా యిరువరసలలో యిండ్లు ఒక వరుసకెదురుగా నింకొకటి నిర్మించి విభాగములు చేసి ఒక్కొక్క విభాగములో ఒక్కొక్క కుటుంబము నివసించును. ఈ నిడుపాటి గృహములుకట్టుట మొత్తం ఆదివాసులందరుకునూ అలవాటే. ఇచ్చటికి వచ్చి వీరితో నివసించ మొదలుపెట్టిన బైటవారుగూడా యీ విధముగానే యిండ్లు కట్టుకుని నివసించుచున్నారు.



ఈ సవరజాతి యిరువది ఆరు (26) అంతరవిభాగములుగా విభజింపబడియున్నది. వీనిలో కొన్ని విభాగములకు వృత్తిపూర్వక నామములు వచ్చినవి అవి కారలెక ములి(కమ్మరిపనివారు), కిండిల్ (బుట్టలల్లువారు), కుంచి (కుండలను చేయువారు), కాపు లేక పల్లపు (వ్యవసాయదారులు) మరికొందరకు వారుండు ప్రదేశములనుబట్టి పేర్లు వచ్చినవి. అవి : జాడు (కొల్లకొత్త, పుట్టసింగిలో నివసించు సవరలు), బొబ్బిల సవరలు (బొబ్బిలి తాలూకాలో నివసించు వారు), శెక్కలి సవరలు (శెక్కలి ప్రాంతమందు నివసించువారు) ఆంధ్రప్రదేశ్ లోని సవరలు రెండు విభిన్న విభాగములకు చెందినవారు. అవి 1, కాపు సవరలు,

2. భీమ సవరలు. మిగిలిన భాగములవారు ఒరిస్సా రాష్ట్రపు సరిహద్దులలో
సించుచూ ఎప్పుడో ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతములకు వలసవచ్చినవ
ఈ సవరలకును మిగిలిన ఆదిమ జాతులకు ఉన్న ముఖ్యమైన భేదమేమ
మిగిలినవారిలో నున్నట్లు వీరిలో గోత్రపద్ధతి లేకపోవుటయే. పూర్వకాలమ
వీరి వివాహ వ్యవహారములు, వీరుండు గ్రామములకు పరిమితమై కొన్ని ప్రక
భౌగోళిక, రాజకీయ విభాగములపై ఆధారపడియుండెడివి. కాని నగరప్రాం
వారితో వీరికికలియిక ఎక్కువైనప్పటినుంచి వీరు వివాహావ్యవహారములన్ని
యింటిపేర్లనుబట్టి సరిచేయబడుచున్నవి. మరియొక వింత ఏమైన వీరిబంధుత
మాటలలో సంబోధించు మాటలెక్కువగా నున్నవి. సామాజిక ఒప్పును బ
వివాహములేవన 1. యువతీయువకులకిష్టమై సంభాషణలపైన జరిగిన వివాహ
2. లేచిపోయివివాహమాడుట, 3. సేవజేసివివాహము చేసుకొనుట, 4. యి
పుచ్చుకొను. వివాహములు నగర ప్రాంతములో నివసించు సవరలిందెక్కువ
రాగా, లేచిపోయి పెండ్లి చేసుకొను పద్ధతి కొండప్రాంతముల నివసించుచు
లందెక్కువగానున్నది. ఎదురు మేనరికపు వివాహములు వీరికెంతో యిష్ట
భార్యసోదరిని పెండ్లియాడుట, చనిపోయిన సోదరుని భార్యను వివాహమాడ
యీ రెండు పద్ధతులును వీరియందు గలవు. విడాకులు, విధివా పునర్వివాహ
లను వీరిసమాజమంగీకరించినది. విడాకులు సామాజికపు ఒప్పును బడసిన
స్త్రీ తిరిగి పెండ్లియాడిన ఎడల రెండవ భర్త మొదటి భర్తకును. స్త్రీ అవి
హితగా నుండినఎడల ఆమె తల్లిదండ్రులను భర్తకు కొంత ధనమును యింటి
భర్తిచేయుటకుగాను యివ్వవలెను. సవరలలో చిన్నకుటుంబములే ఎక్కువ
నున్నవి. ఆచారముగా ప్రతిసవరయు వివాహమైన వెంటనే తాను వేరుపడి
సంసారమును చక్కచేసుకొనును. కాని యీ వేరుపడుటవలన తోబుట్టు
మధ్యనుండు బంధుత్వముల కేమి హానిరాక ఒకరికొకరు సహాయపడి ఎంతర
స్నేహముతో నుందురు. వివాహితులై సోదరులు, తల్లిదండ్రులు తమ కుట
బములమధ్యనుండు బంధుత్వములను, వీరు ఒకరియింటకొకరు వచ్చి చూచిపో
దురు. ఒకరికొకరు సహాయపడుచునూ, కుటుంబ వ్యవహారములందు సాయ
చేసికొనుచూ, పండుగలను కార్యములలోను సహాయపడుచూ వృద్ధిచేసికొందు
ఆస్థి సంక్రమణ, నివాసము, అధికారము మొదలైన కుటుంబ వ్యవహార
లన్నియు యింటికి పెద్దవానికిచెందినవై యుండి పితృసంక్రమణ పద్ధతిపై నడు
చుండును. కాని మారుయింటనుండు పద్ధతిగూడ వీరియందు గలదు. ఎందుచే
ననగా సేవజేసి పెండ్లి చెసుకొనువారు తమ భార్యవున్న యింటియందే చ
వరకు పరిస్థితులనుబట్టి నివాస మేర్పరచుకొనెదరు. బహుభార్యత్వము సామా
ఒప్పును తలిగియున్నను. చాల కుటుంబములకు ఒకే భార్యగలదు.

సవరలయొక్క ఆర్థిక విధానము వ్యవసాయముపై నెక్కువగా నాధారపడి యున్నది. కాని వీరికి వ్యవసాయోగ్యమగు సమతల పొలము లెక్క వగా లేనందునను, వున్నవయినను అప్పులవలన షావుకార్లకు, వడ్డీదార్లకు తాకట్టు పెట్టబడినవి. నగర ప్రాంతములందు నివసించువారు అచ్చటి భూములను కౌలుకు వ్యవసాయముచేసి జీవించుచున్నారు. ఇవియేగాక వీరు తమ ప్రక్క నున్న కులాలవారి వద్దను, ఆదిమవాసుల మధ్యను కూలీలగను, పాలెకాపులగను పనిచేసి జీవించుచున్నారు. వీరు పోడు వ్యవసాయము, మామూలు వ్యవసా యము, మెట్ట వ్యవసాయముగూడ చేయుచున్నారు. కొండ చరియలందు, అడవులందు నివసించు సవరలు పోడు వ్యవసాయమును చేసెదరు. వీరు మెట్లపై పోడువ్యవసాయము చేయు పద్ధతియందు చాల ప్రావీణ్యము గడించినారు. ఈ



పద్ధతిలో వీరి స్వభావసిద్ధమైన యింజినీరింగు కౌశల్యము గాన్పించును. వారి ప్రదే శములలో చదరమైన తెన్నెలను ఒకదానిపైనొకటి పై కెక్కు మెట్లవలె తయారుచేసి వాటిని రాతితో కట్టలుగట్టి కొండపైన వర్షము కురిసినప్పుడు వచ్చు ప్రవాహములను క్రిందికి పోనివ్వక ఆపుచూ తమ చేలకు నీరు బెట్టు కొందురు. ఈ ప్రదేశములలో అన్నిరకములైన పల్లపు పంటలను పండించెదరు. వీరి జీవనమునకు ముఖ్యవృత్తులలో రెండవదైనది అడవులందు చిన్నతరహా అటవీ సంపదను ప్రోగుచేయుట. వీరు దానిని గిరిజను కోఆపరేటివు కార్పొరేషను వారి కమ్మి డబ్బుచేసుకొని జీవించుచున్నారు.

సవరలయొక్క ఆర్థిక పరిస్థితులను తెలుసుకొనుటకై
సం॥లో శ్రీకాకుళం జిల్లాలోని భద్రగిరి అదిమవాసుల అభివృద్ధి
116 కుటుంబములను చూచి పరిస్థితులను తెలిసికొనిరి. ఈ 116 కు
లోను 94 కుటుంబములు (81.04శాతము) వ్యవసాయముపైనను,
బములు భూమిలేక కేవలం కూలీలుగా బ్రతుకుచున్నారు. ఈ 196
సర్వ ఫలితముగా వీరి తలసరి ఆదాయము సంవత్సరమునకు రూ. 84:
అదే సమయములో రాష్ట్రములోని తలసరి ఆదాయము రూ. 354:31
అంచనా వేయబడినది. రాష్ట్రములోని మామూలు ప్రజలకును, యీ
రూ. 268:85 పైసలు తలసరి ఆదాయములో తేడాయుండుటన
రాష్ట్రపు ఆదాయములో ఆకరి మెట్టునున్నట్లు తెలియుచున్నది.

సవరలు ఎన్నోరకములైన భూతములు, దేవతలు, దేవుళ్ళ
నమ్ముచూ రోగములు, చావులు, నష్టములు మొదలైనవి దేవత
అయిష్టతవలనను, చేటుచేయు భూతముల వలనను గలుగునని వీరి న
రోగములు బాగుచేయుటకు వృక్ష సంబంధమైన మందులనేగాక
తంత్రములనుగూడ వీరుపయోగించెదరు. తమపూర్వీకుల ఆత్మలకు స
చేయుచూ తమ పొలమునందు పండిన అన్ని రకములైన ధాన్యపు
ఒక కుండయందుంచి యింటిముందు గట్టెదరు. కుటుంబ నిమిత్తం
గించుటకు ముందే పండిన ధాన్యములన్నింటిని తమ పూర్వీకులకుపహార
గాని తినుట మొదలుపెట్టరు. ఇందువలన మనకు సవరలు భూతముల
సించుటలోనున్న ఆవశ్యకత తెలియుచున్నది. వీరియందొక ముఖ్యాంశ
సుడదేవత అను దేవతని పూజించుట. ఈ దేవత త్రికోణముగా నున్న గు
గ్రామము ముందు నుంచెదరు. సవరలు వారపుసంతలనుండి తిరిగి వచ్చు
తాము తెచ్చుకొన్న సరకులనుంచి కొంతతీసి ఈ దేవతముందుంచుట ఆచా
వీరు మొహోసారాయి (విప్పసారాయి)ని ఎంతో ప్రీతిగా త్రాగెదరు.
వూరు దేవతలను సంతృప్తి పరచుటకై పూజనందుంచెదరు.

సవరలు యితర ఆదిమవాసులవలెనే క్రొత్తవారితోగాని, పు
లతోగాని మాట్లాడుటకు సిగ్గుపడుదురు. ఎందుకనగా వచ్చినవారి ఆలో
గురించి వీరికుండు అనుమానమే!...కాని ఒక్కసారిగనుక మనసిచ్చి
డుట మొదలుపెట్టినచో వచ్చినవారికెంతో స్నేహపూర్వకముగా అన్ని స
యములను జేసెదరు.

మిట్టప్రాంతముపై పంటలు సరిగపండక చాలీచాలని ఆర్థికపరిస్థి
పురాతన సామాజిక వ్యవస్థతో, యితర ఆదిమవాసులవలెనే కర్మకాండ
మత నమ్మకలు గలిగిన యీ సవరలు ఆంధ్రప్రదేశ్ లోని ప్రథమ జాతు
చాల వెనుకబడినవారిలో ఒకరుగా నున్నారు.

# సుగాలీలు

తెగ : సుగాలీ

పర్యాయపదములు : బంజారా, లంబాడి, లంబారి, లబాని, బ్రింజారా, బంజారి, వంజారి, బొయిపారి మరియు సుకాలి.

నివసించు ప్రదేశములు : శ్రీకాకుళం, విశాఖ పట్టణం, తూర్పుగోదావరిజిల్లాలు తప్ప తక్కిన ఆంధ్రప్రదేశ్ అంతటన గలరు.

జనాభా : 96,174

పురుషులు : 49,295

స్త్రీలు : 46,879

సుగారి లేక బంజారా అనబడే యీ ఆదిమజాతి తెగ అనేక చిన్న
విభాగములయున్నది. వీరు దాదాపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటను గలరు.
కాని కృష్ణా, గుంటూరు, కడప, కర్నూలు, వరంగల్ నలగొండ, మహబూబ్
నగర్, అదిలాబాద్ జిల్లాలోనెక్కువగా నున్నారు. 1961వ జనాభాలెక్క
ప్రకారం ఆంధ్రప్రాంతంలో 96,174 మంది గలరు. కాని వీరిని తెలంగాణా
ప్రాంతంలో ఆదిమజాతి తెగక్రింద పరిగణించుటలేదు. 1941వ సం॥ జనాభా
లెక్క ప్రకారం వీరిసంఖ్య 4,04,6!4 అనియు, మొత్తం సుగాలీ (బంజారాలు)ల
జనాభా యిప్పుడు 5.82 లక్షలుండునని అంచనా వేసినారు.

లంబాడీ, లంబాని, కంశారి, బ్రింజార, బంజార, వంజరి, సగాలీ లేక
సుకాలీ అను యీవేర్వేరు పేర్లన్నియు ఒకే నామమునకు చెందినవి. ఈ జాతి
వారినే కర్నాటకమునందు గోహార్-హార్ కెరీ అని పిలుతురు. ఎవరైతే స్థిర
నివాస మేర్పరుచుకోక తిరుగుచుందురో వారిని "వనచెరులని" సంస్కృతమున
పిలుతురు. అందుచే ఈ బంజారులు ఒక చోటినుండి ఇంకొక చోటకు తమ
సరుకులను మోయు ఎద్దులతో దేశద్రిమ్మరులవలె తిరుగుచుండుటవలన వీరిని
సంస్కృతపద ప్రకారము వనచరులని పిలుచుట యీ కాలక్రమమునది బంజారా
లేక వంజారా అను పదముగా మారియుండవచ్చును.

ఈ సుగాలీ మధ్యరకపు ఎత్తును గలిగి బలముగను, స్థూలముగనుండి
మంచి శరీరచ్ఛాయతో రాజపుట్ ప్రజలువలె గన్పింతురు. పురుషులు మంచి
కండర పుష్టిగలిగి కష్టమైన పనులను ఓర్పుతోను, నేర్పుతోను చేయగలరు. వీరి
సాధారణమైన దుస్తులు ఒక రంగుగుడ్డ తలపాగా మరియు ఒక దోవతి స్త్రీల
నెమ్మదిగానుండి; మామూలు స్త్రీలకంటె కొంచమెత్తుగా నుందురు.

స్త్రీలు రంగురంగులు గలిగి, నడుమునందెన్నో మడతలుగలిగి కుట్టు
పని చేయబడిన లంగాను ధరించెదరు. "పడికి" అను గుడ్డను చెక్క దువ్వెనతో
గాని లేక ఏదైన కొమ్ము దువ్వెనతోగాని తమ శిరస్సుపైనుంచి భుజములపై
పడునట్లు వేసుకొందురు. బోరవా అనెడి రవికను ధరింతురు. ఇది వీపుపై



పూసలు గ్రుచ్చిన త్రాళ్ళతో ముడివేయబడును. మెడలో "హాస్లీ" అను వెండి
లేక యిత్తడి హారములను ధరించి గంటలుగల అందెలను కాళ్ళకు వేసుకొందురు
ఈ అందెలు పెండ్లి అయిన స్త్రీయే ధరించును. విధవరాలు కాగానే వానిని తీసి
వేసెదరు. కన్యలు తమ కేశములను నెత్తిపై ముడి వేసుకొందరు. వివాహిత
స్త్రీలు తమ కేశములు జారవిడిచి, వానిని "కవిరి" అను యిత్తడి బొత్తాములో
నొక్కియుంచుదురు. జారుతైన గుజురీలనబడు వెండి, యిత్తడి అలంకరణములు
తల కుచ్చులకు కట్టబడి చెంపలపైన వ్రేలాడు చుండి ఆ స్త్రీ వివాహిత మరియు
ఆమె భర్త జీవించియున్నాడని తెలియచేయును

తెలంగాణా ప్రాంతంలో వీరు "తండాలు" అను పిలువబడు నివాసములతో గ్రామాల ప్రక్కను, లేక గ్రామము లకు కొద్దిదూరములో నివసించుచున్నారు ఈ గుడిశలు వెదురు తడికలను గలిగి ఆకులతో కట్టబడి ఒక గదిని మాత్రము గలిగియుండును. పశువులను మేపుచు వాటిని గుడిశెల వెలుపల పశువుల కొట్టములందు కట్టెదరు.

ప్రతి తండాకును "నాయకు" అనబడు పెద్ద వుండును. ఇతని అధికారము వంశపారంపర్యం వచ్చునది. సామాజిక వివాదములన్నియు కుల పంచాయితి సర్దుబాటు చేయును. కుటుంబములో చిన్న కొడుకునకు పూర్వీకుల ఆస్తిపంపకముతో ముందుగా తన భాగమును ఎన్నుకొను హక్కునిత్తురు. పెద్దవాని వాటాతో బాటు ఒక ఆవునుగూడ నిత్తురు. వీరిలో ఏకపత్నీత్వమె ఎక్కువగా



నున్నది. కాని బహు భార్యాత్వముగూడ లేకపోలేదు. చనిపోయిన సోదరుని భార్యను పెండ్లియాడుట, భార్య చెల్లిలిని వివాహమాడుట గూడ వీరియందు గలదు. వివాహములలో విశేషమేమన, పెండ్లికిసంబంధించిన అన్ని విషయములు రాజపుత్ర స్థాయిలో జరుగును. స్త్రీ తన భర్తను వదలి వేరొకనితో లేచిపోవచ్చును. తర్వాత పాత భర్తకు కొంత పైకమును లోటును భర్తి చేయుటకై రెండువందలిచ్చిన చాలు.

ఈ బంజారుల మతమొక తీరుగనుండి భూతములను, దేవతలను రకరకములైన జంతుబలులుచేసి ఉపాసించెదరు. తండాపెద్ద నాయకుడే వ్యవసాయ

ములకు సంబంధించిన, జంతువులకు సంబంధించిన పండుగలందు
వ్యవహరించును. వీరి ముఖ్యదేవత ప్రతిబింబము భవాని. ఈమెబొమ
చెక్కించి వంశపారంపర్యంగా ఉంచుకొనెదరు.

ఇప్పటి వీరి వృత్తులు వీరుండు ప్రదేశములనుబట్టి వ
తమకు పూర్వముమండివచ్చుచున్న సరుకులను ఎడ్లపై తీసుకొనిపోయ
మానివేసినారు. త్వరితముగా ఒకచోటునుండి యింకొకచోటుకు సర
చేయు సౌకర్యములు గలిగిన తర్వాత వీరి వ్యాపారులు దెబ్బ
కొంతమంది యిండ్లను దోచి, దొంగతనములు చేసి జీవించుచునా
కర్నూలు జిల్లాలోనున్న సుగాలీ లింకను. పశుపులను మేపుకొన
రుల పశువులనుగూడ నల్లమల్లి అడవులలో మేపి జీవించుచున్నారు.
ప్రాంతపు సముద్ర తీరపు జిల్లాలలోనివారు ఉప్పు నమ్మకొనుచు
పేనుచూ, గోనెలను కుట్టుచూ జీవనము చేయుచున్నారు. తెలంగా
ములో కొంతమంది స్థిరపడి వ్యవసాయము చేయుచున్నారు. మహ
జిల్లాలోనివారు ఇంకను పశువులను మేపుటయే జీవనోపాదిగా కలిగి

